అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 07-09-2024
సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి: 10 | సంచిక: 250 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు | వెల: 6.50



kaveri seed company limited

Regd. Office: 513-B, 5th Floor, Minerva Complex, S.D. Road, Secunderabad - 500003, Telangana. Tel: +91-40-27842398, 27842405
Fax: +91 40-27811237 Email: cs@kaveriseeds.in
Web: www.kaveriseeds.in CIN: L01120TG1986PLC006728

37వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్, పుస్తక ముగింపు మరియు ఇతర సమాచారం ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క ఇ-ఏజిఎం నోటీసులో ఇచ్చినట్లుగా వ్యాపార నిర్వహణకు సంబంధించి ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ("ఎంసిఏ")చే జారీచేసిన జిసివలే 09/ 2023 తేది.25 సెప్టెంబర్, 2023తో జనరల్ సర్క్యులర్ నెం.14/2020 తేది.8 ఏప్రిల్, 2020 మరియు ఈ విషయంలో జారీచేసిన తదుపరి సర్క్యులర్లు మరియు సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) (ఉమ్మడిగా సంబంధిత సర్క్యులర్లు"గా పేర్కొనబడును)చే జారీచేసిన ఈ విషయంపై అన్ని ఇతర వర్తించు సర్క్యులర్లు మరియు సర్క్యులర్ నెం.సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి1/సిఐఆర్/పి/2020/79, తేది.12 మే, 2020 మరియు సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎఫ్‌డి-పిఓడి/2/పి/సిఐఆర్/2023/167 తేది.7 అక్టోబర్, 2023తో చదవగల కంపెనీల చట్టం, 2013 మరియు అందులోని రూల్స్ వర్తించు నియమాలు మరియు సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రూల్స్, 2015 (సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్)ను ...

For **kaveri seed company limited**
సం/-
వి.శ్రీలత
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 06 సెప్టెంబర్, 2024

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన-05/2024-25

కొత్త స్పెసిఫికేషన్ నెంబర్లు : 57/24-25, 58/24-25 (ఎస్‌సి కొరకు రిజర్వుడ్)., 59/24-25, 60/24-25, 61/24-25, 62/24-25(ఎస్‌సి కొరకు రిజర్వుడ్)., 63/24-25, 64/24-25, 65/24-25,60/24-25, 66/24-25, 67/24-25,68/24-25(ఎస్‌సి కొరకు రిజర్వుడ్).,69/24-25, 70/24-25, 71/24-25,72/24-25,73/24-25 (ఎస్‌సి కొరకు రిజర్వుడ్)., 74/24-25, 75/24-25 & 76/24-25 మరియు 54/24-25 యొక్క మొదటి విస్తరణ (ఎస్‌టి కొరకు రిజర్వుడ్) & 48/24-25 యొక్క రెండో విస్తరణ (ఎస్‌సి కొరకు రిజర్వుడ్)., సిఇ/ఓపి/రూరల్ జోన్ యొక్క ఈ విధంగా :-

వివరాలు:- కొత్త స్పెసిఫికేషన్ నెంబర్లు : 57/24-25, 58/24-25 (ఎస్‌సి కొరకు రిజర్వుడ్)., 59/24-25, 60/24-25, 61/24-25, 62/24-25(ఎస్‌సి కొరకు రిజర్వుడ్)., 63/24-25, 64/24-25, 65/24-25,60/24-25, 66/24-25, 67/24-25,68/24-25(ఎస్‌సి కొరకు రిజర్వుడ్).,69/24-25, 70/24-25, 71/24-25,72/24-25,73/24-25 (ఎస్‌సి కొరకు రిజర్వుడ్)., 74/24-25, 75/24-25 & 76/24-25 ., సిఇ/ఓపి/రూరల్ జోన్ యొక్క ఈ విధంగా :-

1. బిడ్ డౌన్‌లోడ్ నుంచి ప్రారంభం	09.09.2024 14:00 గం.ల నుంచి
2. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది & సమయం ఆన్‌లైన్	26.09.2024 14:00 గం.ల వరకు
3. బిడ్ సమర్పణకు చివరి తేది & సమయం	26.09.2024 14:30 గం.ల వరకు
4. డిడిలు/బిజిలతో హార్డ్ కాపీలకు చివరి తేది & సమయం	27.09.2024 14:00 గం.ల వద్ద
5. టెక్నికల్ బిడ్ తెరిచే తేది & సమయం	27.09.2024 15:00 గం.ల వద్ద
6. ప్రైస్ బిడ్ తెరిచే తేది & సమయం	05.10.2024 15:00 గం.ల వద్ద

వివరాలు:- 54/24-25 యొక్క మొదటి విస్తరణ (ఎస్‌టి కొరకు రిజర్వుడ్) & 48/24-25 యొక్క రెండో విస్తరణ (ఎస్‌సి కొరకు రిజర్వుడ్)., సిఇ/ఓపి/రూరల్ జోన్ యొక్క ఈ విధంగా :-

1. బిడ్ డౌన్‌లోడ్ నుంచి ప్రారంభం	09.09.2024 14:00 గం.ల నుంచి
2. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది & సమయం ఆన్‌లైన్	18.09.2024 14:00 గం.ల వరకు
3. బిడ్ సమర్పణకు చివరి తేది & సమయం	18.09.2024 14:30 గం.ల వరకు
4. డిడిలు/బిజిలతో హార్డ్ కాపీలకు చివరి తేది & సమయం	19.09.2024 14:00 గం.ల వద్ద
5. టెక్నికల్ బిడ్ తెరిచే తేది & సమయం	19.09.2024 15:00 గం.ల వద్ద
6. ప్రైస్ బిడ్ తెరిచే తేది & సమయం	26.09.2024 15:00 గం.ల వద్ద

తదుపరి వివరాల కొరకు దయచేసి www.tender.telangana.gov.in మరియు www.tgsouthernpower.org చూడగలరు మరియు సంప్రదించుటకు : ఓ/ఓ : సిఇ/ఓపి/రూరల్ జోన్, గగన్‌విహార్, నాంపల్లి, హైదరాబాద్. ఫోన్ నెం. 040-29301311.

సం/- చీఫ్ ఇంజనీర్,
ఆపరేషన్, రూరల్ జోన్, టిజిఎస్‌పిడిసిఎల్,
గగన్‌విహార్, నాంపల్లి, హైదరాబాద్.

DIPR. R.O.No. 3830-PP/CL/ADVT/1/2024-25, Dt. 06-09-2024

NCL HOLDINGS (A&S) LIMITED

NCL GROUP
CIN: U65920TG2018PLC121664
Registered & Corporate Office: 10-3-162, 4th Floor, NCL Pearl, Sarojini Devi Road, East Maredpally, Secunderabad, Telangana- 500026. Phone Number: 040-69041901
Website: www.nclholdings.in Email: csnclholdings@gmail.com

ఏడవ (7వ) వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపునకు సంబంధించిన సమాచారం

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క వాటాదారుల యొక్క ఏడవ (7వ) వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) **సోమవారం, 30 సెప్టెంబర్, 2024న ఉ.గం.11-00 నిమిషాలకు (ఐఎస్‌టి)** వీడియో కాన్ఫరెన్స్ (విసి)/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఎవిఎం) ఏజిఎంలో పేర్కొన్న నియమాలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించబడును.

కోవిడ్-19 విపత్కర పరిస్థితుల దృష్ట్యా, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) జారీ చేసిన సర్క్యులర్స్ తేది:25, సెప్టెంబర్,2023 మరియు దీనితో పాటు చదవదగిన సర్క్యులర్స్ తేది 05 మే, 2022, 13 జనవరి,2021, 05 మే,2020, 13 ఏప్రిల్,2020 మరియు 8 ఏప్రిల్, 2020 (ఉమ్మడిగా "ఎంసిఏ"సర్క్యులర్లుగా పేర్కొనబడును) ప్రకారంవార్షిక సర్వసభ్య సమావేశంను విసి/ఓఎవిఎం ద్వారా సభ్యుల భౌతిక హాజరు లేకుండా ఉమ్మడి వేదికగా నిర్వహించేందుకు అనుమతించాయి. కంపెనీల చట్టం, 2013లోని ప్రొవిజన్లకు సమ్మతిగా ('ది యాక్ట్') కంపెనీ ...

కొరకు మరియు తరఫున
NCL Holdings (A&S) Limited
సం/-
మధుర్ శ్రీవాస్తవ్
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం:హైదరాబాద్
తేది: 05-09-2024

DRS CARGO MOVERS LIMITED

(Formerly DRS. Cargo Movers Limited)
(Formerly DRS. Cargo Movers Private Limited)
CIN: L24232TG2007PLC056660
Regd. Office: 303, Kabra Complex, 61, M G Road, Secunderabad, Hyderabad, Telangana, India, 500003
Email Id: info@drscargomovers.com Phone: +91-40-27711276
Website: www.drscargomovers.com

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క 17వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) సోమవారం, 30 సెప్టెంబర్, 2024న మ.12.30గం.లకు 303, కాబ్రా కాంప్లెక్స్, 61, ఎం జి రోడ్, సికింద్రాబాద్-500003 వద్ద నిర్వహించుటకు షెడ్యూల్ చేయబడినది. సదరు ఏజిఎం నోటీసు, ఇ-ఓటింగ్ యొక్క సూచనలు, వార్షిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఫార్మింగ్ పార్టను కంపెనీ యొక్క సభ్యులకు డిపాజిటరిలో నమోదుచేసిన వారి ఇ-మెయిల్ ఐడిలకు ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా మరియు వారి నమోదిత చిరునామాల వద్ద ఇతర సభ్యులందరికీ భౌతిక విధానంలో పంపబడినవి. వార్షిక రిపోర్టుల డిస్పాచ్/ ఇమెయిల్ ట్రాన్స్‌మిషన్ 06,సెప్టెంబర్, 2024న పూర్తి అయింది. సదరు పత్రాల యొక్క కాపీలు వెబ్‌సైట్‌లో లభించును మరియు కార్యాలయపువేళల్లో కంపెనీయొక్క రిజిస్టర్డు ఆఫీసులో ...

... ఎలక్ట్రానిక్ విధానంచే ఇ-ఓటింగ్ విధానం మరియు ప్రక్రియకు సంబంధించిన, కంపెనీ యొక్క 17వ వార్షిక రిపోర్టు కలిగిన ఇ-ఓటింగ్ సూచనలను సభ్యులు రిఫర్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది.
ఏవేని ప్రశ్నలు లేదా సాధకబాధకల విషయంలో, సిడిఎస్ఎల్ వారిని టోల్ ఫ్రీ నెంబరు 18002005533పై సంప్రదించండి లేదా helpdesk. evoting@india.com కు ఇమెయిల్ చేయాలి లేదా సంప్రదించాల్సిన వ్యక్తి: కంపెనీ సెక్రటరీ &కాంప్లియన్స్ ఆఫీసర్, Ms. వందనా మోదని, కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద లేదా +040 27711276 పై కాల్ చేయండి లేదా info@drscargomovers.com కు ఇమెయిల్ చేయండి.

For **DRS Cargo Movers Limited**
సం/-
అంజనీ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00006982

తేది: 06-09-2024
ప్రదేశం: హైదరాబాద్

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola — Enter a better life
కార్పొరేట్ ఆఫీసు చిరునామా: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54& సి55,4, తిరు విక ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్విండి, చెన్నై-600 032.

స్వాధీనతా ప్రకటన (అనుబంధం)(రూల్ 8(1) క్రింద)

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002), మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, (దిగువ పేర్కొన్న పేర్లు& చిరునామాలుగల) రుణగ్రహీతలను, సదరు నోటీసులో చూపిన బకాయి మొత్తాలను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా దానిపై వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. ఇందు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బకాయి మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ఇందు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనంచేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, దిగువ పేర్కొన్న ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు ఏవేని ఆస్తి లావాదేవీలు మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ కు వడ్డీ& ఇతర చార్జీలతోపాటు పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకులోబడి ఉంటుంది. రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్సును విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర.సం.	రుణగ్రహీతలు పేరు& చిరునామా & రుణఖాతా సంబరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తాలు	స్వాధీనంచేసుకున్న ఆస్తుల వివరణ	స్వాధీనతా తేది
1.	లోన్ ఖాతా నం.లు X0HLHBD00002729638 బత్తుల ఆనంద్ ప్రసాద్, నీలిమ నాయుడు బత్తుల, ఇరువురి నివాసం: ఫ్లాట్ నం.302, మామన్ రామ్ రెసిడెన్సీ, సూర్యనగర్, సైనిక్‌పురి-500094. మరియు: ఫ్లాట్ నం.302, మామన్ రామ్ రెసిడెన్సీ, సూర్యనగర్, సైనిక్‌పురి-500094.	21-06-2024	రూ. 34,17,693/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల పదిహేడు వేల ఆరు వందల తొంభై మూడు మాత్రమే)	మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి మండలం, అల్వాల్ మున్సిపాలిటీ, యాప్రాల్ గ్రామం, సూర్యనగర్ వద్దగల 892.00చ.గ.లకుగాను 30.00చ.గ.లు లేదా 25.08చ.మీ.ల విస్తీర్ణంతో విడదీయలేని ల్యాండ్ భాగంతోపాటు 1080చ.అ.లు (ఉమ్మడి ఏరియా& కార్ పార్కింగ్‌తోసహా) ప్లింత్ ఏరియాతో సర్వే నం.లు 189& 190లో ప్లాట్ నం.లు 26,27,28& 29 పై "జాకీ-క్లాసిక్" (మామన్ రామ్ రెసిడెన్సీ)గా పేరుగల కాంప్లెక్స్ యొక్క రెండవ అంతస్తులో కొంత పూర్తిఅయిన నివాసిత ఫ్లాట్ యొక్క మొత్తం మరియు సరిహద్దులు: ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై 40'-00 వెడల్పు రోడ్డు, దక్షిణం: ఓపెన్ టు స్కై ఫ్లాట్ నం.లు 25&30, తూర్పు: కారిడార్, 40'-00" వెడల్పు రోడ్డు,పడమర: ఓపెన్ టు స్కై, రోడ్డు.	స్వాధీనతా తేది: 02 సెప్టెంబర్-24

ప్రదేశం: రంగారెడ్డి
తేది: 02.09.2024

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున,
అధీకృత అధికారి

कर्मचारी भविष्य निधि संगठन
EMPLOYEES' PROVIDENT FUND ORGANISATION

(Ministry of labour Employment, Govt. of India)
Regional Office, Patancheru, Sangareddy-502319
EPFO

Public Notice

Attention of public at large is being invited that inquiry under section 7A of the Employees' Provident Fund & Miscellaneous Provisions Act, 1952 has been continuing for more than Two years for determination of dues for the period mentioned against the establishment but there is no effective participation in terms of production of all summoned records or through attendance of the summoned persons. Despite efforts, the whereabouts of the employers are not traceable. The Inquiry under section 7A of EPF & MP Act, 1952 is deemed to be judicial proceeding and inquiry authority has the powers vested in a court under Civil Procedure of 1908.

S No.	PF Code No.	Name and address of the Establishments	Inquiry Period
1.	AP/PTC/1009760	M/s Mahalakshmi Enterprises H.No.2-47 Domadugu(Vill) Jinnaram(Mdl), Sangareddy-502313 Proprietor: Sri. M Malla Reddy	01/2019 to 11/2020, 03/2022 and 7/2022
2.	AP/PTC/1974273	M/s Sri Sai Ram Management Services H.No.12-80/1 Lakshmi Nagar, Bollaram, Jinnaram (Mdl), Sangareddy (Dt) – 502325. Proprietor : Sri. B Gajendra	12/2021 to 10/2022
3.	AP/PTC/1976037	M/s.Rani Enterprises H.No 12-152, Laxmi Nagar Colony IDA Bollaram, Jinnaram(Mdl), Sangareddy-502300. Proprietor : Sri. P Krishna Murthy	12/2021 to 02/2022, 4/2022 to 10/2022
4.	AP/PTC/2525012	M/s.Dynamic Security & Facility Management H.No 5-38/2 Gummadidala, Bonthapally, Sangareddy-502313 Proprietor: Sri. Rajoori Gopi Krishna	02/2022 to 04/2023

If any person, who has worked in above cited establishments during the period as mentioned above, has any relevant records in his possession, he may appear in person or through authorized representative and produce all records or send the same by mail or by post, at the Office of Regional Provident Fund Commissioner, Regional office, Patancheru, Sangareddy within 20 days.

(R SRIDEVI)
Regional P F Commissioner-II

Tyche Industries Limited

CIN;L72200TG1998PLC029809
H.No. C-21/A, Road No.9, Film Nagar, Jubilee Hills, Hyderabad, Telangana, Hyderabad - 500096

26వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం నోటీసు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ మరియు జనరల్ సర్క్యులర్ నెం.02/2021 తేది.13 జనవరి, 2021 మరియు 2/2022 తేది.5 మే, 2022, సర్క్యులర్ నెం.10/2022, తేది.28 డిసెంబర్, 2022, సర్క్యులర్ నెం.09/2023 తేది.25 సెప్టెంబర్, 2023 మరియు మాస్టర్ సర్క్యులర్ తేది.11 జూలై, 2023తో చదవగల కంపెనీల చట్టం, 2013 (చట్టంలోని) యొక్క వర్తించు నియమాలు మరియు దానిలో పేర్కొన్న రూల్స్‌ను మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 (లిస్టింగ్ రెగ్యులేషన్స్) మరియు సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ సర్క్యులర్)చే జారీచేసిన కంపెనీచే అండర్‌టేక్‌చేసిన గ్రీన్ ఇనిషియేటివ్ కొనసాగింపుగా ...

For Tyche Industries Limited
సం/-

తేది: 06-09-2024
ప్రదేశం: హైదరాబాద్

శ్రీ గండిమైసమ్మ దేవస్థానం

తెలంగాణ ప్రభుత్వము- దేవాదాయ -ధర్మాదాయ శాఖ
గండిపేట గ్రా॥, మం॥ రంగారెడ్డి జిల్లా

లేఖ. నెం.04/ఎస్‌జిఎండి/2023 తేది:06-09-2024

అందుమూలముగా సమస్త వ్యాపారులకు, స్థానికులకు, భక్తులకు తెలియజేయునది ఏమనగా శ్రీ గండిమైసమ్మ దేవస్థానం, గండిపేట్ గ్రా॥, మం॥ రంగారెడ్డి జిల్లా నందు 2024-2025 సంవత్సరమునకు గాను ఈ క్రింది (6) హక్కులకై బహిరంగ వేలములో 25-09-2024 బుధవారము రోజున ఉ॥ 11.గం॥లకు ఆలయ ప్రాంగణములో నిర్వహించబడును. ఆసక్తిగల వారు ఇట్టి వేలములో పాల్గొనగలరని కోరుచున్నాము. **వేలము వివరములు :** 1. కొబ్బరికాయలు, పూజాసామాగ్రి అమ్ముకొనుట,2. పార్కింగ్ నిర్వహణ, 3. టెంట్ సామాగ్రి సరఫరా, 4. శాశ్వేయ మొక్కుబడులు వసూలు చేయుట, 5. ఒడిబియ్యం సేకరించుట, 6. అమ్మవారి చీరలు సేకరించుకోనుట. **వేలం పాట కాలపరిమితి :** 1. 1 సంవత్సరము, 2. 1 సంవత్సరము, 3. 1 సంవత్సరము, 4. 1 సంవత్సరము, 5. 1 సంవత్సరము, 6. 1 సంవత్సరము. **టెండరు ధర :** 1. రూ. 500/- 2. రూ. 500/- 3. రూ. 500/- 4. రూ. 500/- 5.రూ. 500/- 6. రూ. 500/- **డిపాజిట్ రూపాయలు :** 1. రూ॥ 50,000/- 2. రూ॥ 50,000/- 3. రూ॥ 50,000/- 4. రూ॥ 50,000/-5. రూ॥ 50,000/- 6. రూ॥ 50,000/-
బహిరంగవేలము షరతులు, ఇతర పూర్తి వివరములకు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కార్యాలయములో సంప్రదించగలరు.

DIPR. R.O.No. 3876-PP/CL/ADVT/1/2024-25, Dt. 06-09-2024 కార్యనిర్వాహణాధికారి

sillymonks

Silly Monks Entertainment Limited
CIN: L92120TG2013PLC090132
Registered Office: Survey No.91,3rd Floor, Technical Block, Sundarayya Vignana Kendram,Gachibowli, Hyderabad-500032, Telangana, India.Tele No.: +91-8008121236,
Web: www.sillymonks.com

11వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ యొక్క 11వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్: సర్వే నెం.91, 3వ అంతస్తు, టెక్నికల్ బ్లాక్, సుందరయ్య విజ్ఞాన కేంద్ర (ఎస్‌వికె), గచ్చిబౌలి, హైదరాబాద్-500032, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా వద్ద **సోమవారం, 30 సెప్టెంబర్, 2024న మ.03.00గం.లకు** నిర్వహించబడును. సదరు ఏజిఎంనోటీసు, ఇ-ఓటింగ్ సూచనలు, ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఫార్మింగ్ పార్టను కంపెనీ యొక్క సభ్యులకు డిజిపాజిటరీతో ఇమెయిల్ ఐడిలు నమోదుచేసుకున్న వారికి ఎలక్ట్రానికల్లీ మరియు ఇతర సభ్యులందరికీ వారి నమోదిత చిరునామాలకు భౌతిక విధానంలో పంపబడినవి. వార్షిక రిపోర్టుయొక్క డిస్పాచ్/ ఇమెయిల్ ట్రాన్స్‌మిషన్ **6 సెప్టెంబర్, 2024**న పూర్తి అయినది. సదరు పత్రాల యొక్క కాపీలు వెబ్‌సైట్ నందు అందుబాటులో ఉంటాయి.

... ఐడి: investor@sillymonks.com

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
For Silly Monks Entertainment Limited
సం/-
టేకులపల్లి సంజయ్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-09-2024

KERNEX MICROSYSTEMS (INDIA) LTD.

(AN ISO 9001 : 2015 CERTIFIED COMPANY CIN:L30007TG1991PLC013211)
Regd Office:Plot No.38(part) - 41, Hardware Technology Park, TSIIC Layout, Survey No.1/1, Kanchalmarat, Raviryal (Village), Maheswaram Mandal, Ranga Reddy (Dist.), Hyderabad - 501 510.
Ph: 8414667601, Email: acs@kernex.in ; Website: www.kernex.in


వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి) లేదా ఇతర దృశ్యశ్రవణ మాధ్యమాల ద్వారా నిర్వహించనున్న 32వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలకు అనుగుణంగా మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్ (అప్పటి నుంచి వీటిని ఎంసిఏ సర్క్యులర్స్‌గా పేర్కొనాలి) నెం.20/2020, తేది:5,మే,2020 ప్రకారం కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్ (ద కంపెనీ) వారి యొక్క 32వ వార్షిక సర్వసభ్య సమావేశం వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి)/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఏవిఎం) సోమవారం, 30,సెప్టెంబర్,2024 తేదీన ఏజిఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడును. కంపెనీ వారిని ఏజిఎం నిర్వహించేందుకు వీలుగా ఎంసిఏ మరియు సెబి సర్కులర్ అనుమతిస్తున్నవి. ...

సంప్రదించాల్సిన చిరునామా:
కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్,
రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నెం.38(పార్ట్)-41, హార్డ్‌వేర్ టెక్నాలజీ పార్క్, టిఎస్ఐఐసి లేఅవుట్, సర్వే నెం.1/1, కంచ ఇమారత్, రావిర్యాల (గ్రామం), మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-501510.
Email: acs@kernex.in
Tel : +91 -8414667601

For KERNEX MICROSYSTEMS (INDIA) LIMITED
సం/-
ఎం.వి.నారాయణ రావు,
పూర్తి కాలపు డైరెక్టర్,
DIN - 07993925

తేది:06-09-2024
ప్రదేశం: హైదరాబాద్



అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక


శనివారం 07-09-2024

పాఠకులకు, ప్రకటనకర్తలకు వినాయక చవితి శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా శనివారం పత్రికకు సెలవు.

ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం.

చీఫ్ జనరల్ మేనేజర్ నవతెలంగాణ



సంపుటి : 10 సంచిక : 250 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు వెల : 6.50

చరిత్రను ఎలుగెత్తాలి

వక్రీకరణలను ఎండగట్టాలి : చెరుపల్లి సీతారాములు

వీరుల గాథలకు సాక్ష్యాలే గ్రామాల్లో వెలసిన స్థూపాలు

నాటి పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాలి : జూలకంటి రంగారెడ్డి

చరిత్ర చెరిపేస్తే చెరిగిపోదు : పాశం యాదగిరి

గుండ్రాంపల్లిలో ప్రజానాట్యమండలి శౌర్యయాత్రను ప్రారంభించిన నేతలు

ఆకట్టుకున్న కళాప్రదర్శనలు



నవతెలంగాణ- చిట్యాల

చారిత్రక తెలంగాణా సాయుధపోరాట గాథను ఎలుగెత్తి చాటాలనీ, నేటి తరానికి నాటి వీరుల స్ఫూర్తిని అందించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. తెలంగాణ పోరాట వార్షికోత్సవాలను పురస్కరించుకొని ప్రజానాట్యమండలి చేపట్టిన శౌర్యయాత్రను ఆయన శుక్ర వారం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరీ విముక్తికోసం కులమతాలకు అతీతంగా ప్రజలు సాగించిన పోరాట చరిత్రను వక్రీకరించి హిందూ, ముస్లింల ఐక్యతను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని అన్నారు. ఈ వక్రీకరణలను ఈ యాత్ర ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ...9లో

సాయమందించండి

వరద నష్టం రూ.5438 కోట్లు | **ఏపీతో సమానంగా నిధులివ్వాలి**

- విపత్తు నిధుల వినియోగ నిబంధనలు సడలించండి
- తక్షణ మరమ్మతులకు నిర్దేశించిన రేట్లను పెంచాలి :
- కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం రేవంత్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరద బీభత్సంతో అపార నష్టం సంభవించిందని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీసుకెళ్లారు. రాష్ట్రంలో వరద నష్టం దాదాపు రూ.5,438 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు తెలిపారు. తక్షణమే కేంద్ర నుంచి సాయం అందించాలని కోరారు. ఏపీతో సమానంగా నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర నిధులను వాడుకునే విషయంలో ఉన్న నిబంధనలు సైతం సడలించాలని సూచించారు. అన్ని విభాగాలు క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టం వివరాలు సేకరిస్తున్నాయనీ, సమగ్రంగా అంచనాలు వేసిన తర్వాత ఈ నష్టం మరింత పెరిగే అవకాశముందని వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బండి సంజయ్ శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి సీఎం వెంట ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ...17లో

రాష్ట్ర ప్రజలకు చవితి శుభాకాంక్షలు

సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలని సూచించారు. ఈ నవరాత్రుల ...17లో

రైతులకు అండగా ఉంటాం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో వారిని ఆదుకుంటాం: కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



ఖమ్మం వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే 17లో

త్వరలో తెలుగు రాష్ట్రాలకు కేంద్ర బృందం

తెలంగాణ, ఏపీకి అన్ని విధాలా సాయం 17లో

కేంద్రహోం మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్



నిలకడగా ఏచూరి ఆరోగ్యం



నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఈ మేరకు శుక్రవారం సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఆయన ఆగస్టు 19న ఎయిమ్స్‌లో చేరారు. ప్రస్తుతం చికిత్సకు సాను కూలంగా స్పందిస్తున్నారని తెలిపారు. ఏచూరి పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు. ఏయిమ్స్ ప్రత్యేక డాక్టర్ల బృందం వైద్యం అందిస్తోంది.

టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్

ప్రకటించిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్



వివరాలు 9లో



కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్లు

హస్తం కండువా కప్పుకున్న వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా 9లో..

బీజేపీ వక్రీకరణలను తిప్పికొట్టాలి

సాయుధ పోరాట పక్షోత్సవాలను జయప్రదం చేయాలి

ప్రజల ముందుకు వాస్తవ చరిత్ర

బుక్‌లెట్ విడుదల చేసిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య, డీజీ, సాగర్, జాన్‌వెస్లీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంపై బీజేపీ చేస్తున్న వక్రీ కరణలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఆ పోరాట పక్షోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సభలు, ప్రదర్శనలు జరపాలని నిర్ణయించింది. అందులో భాగంగా రాష్ట్రంలోని పోరాట కేంద్రాలను కలుపుతూ కళాకారుల బృందం శౌర్య యాత్రను నిర్వహిస్తున్నది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సంబంధించి వాస్తవాలను ప్రజలముందు ఉంచడం కోసం 'తెలంగాణ విలీనం వాస్తవాలు- వక్రీకరణలు'అనే పేరుతో బుక్‌లెట్‌ను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, డిజి నరసింహారావు, టి సాగర్, జాన్ వెస్లీ శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పక్షోత్సవాలను ...17లో



నవగ్రహ మహాయాగం

ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ బిజీ

నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలోని తన నివాసంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సతీ సమేతంగా శుక్రవారం వేద పండితులతో నవగ్రహ మహాయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, నాయకులు జీవన్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, ...17లో

అవినీతి సంస్థతో సెబీ చీఫ్ చెట్టాపట్టాల్

వోక్హార్ట్ సంస్థతో మాధబి అద్దె ఒప్పందం



చౌకగా రూ.10.3 కోట్ల షేర్లు సొంతం

ముంబయి : సెబీ చైర్‌పర్సన్ మాధబి పూరి బచ్ అక్రమాలు, ఆర్థిక ఒప్పందాలు రోజుకు ఒక్కోటిగా బయటపడుతున్నాయి. ఇన్‌సైడర్ ట్రేడింగ్ సహా అనేక కేసుల్లో సెబీ దర్యాప్తును ఎదుర్కొంటున్న వోక్హార్ట్ లిమిటెడ్‌కు చెందిన సంస్థతో అద్దె ఒప్పందం చేసుకున్నారని తాజాగా వెల్లడయ్యింది. తప్పుడు కంపెనీలతో ఒప్పందాలు చేసుకోవడం ద్వారా ముంబయిలోని తన ఓ ప్రాపర్టీ నుంచి అద్దెగా లక్షల రూపాయలు పొందుతున్నారు. స్వయంగా సెబీ దర్యాప్తును ఎదుర్కొం టున్న వోక్హార్ట్‌కు చెందిన అనుబంధ సంస్థ క్యారల్ ఇన్ఫో సర్వీసెస్‌కు మాధబి తన ప్రాపర్టీని అద్దెకు ఇచ్చారు. దీంతో ఆమె ఆదాయం పొందుతున్నట్టు కాంగ్రెస్ ఆరోపించింది. ఇది అవినీతికి సంబంధించిన వ్యవహారం కాదా అని విమర్శించింది. దీనిపై ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.

"సెబీ మెంబర్‌గా ఉన్న ...17లో

మాధబి మరో ఆర్థిక మోసం బయటపడింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఉద్యోగి స్టాక్ ఆప్షన్‌లను ఉపయోగించడం ద్వారా 2020 - 2022 మధ్య రూ.10.3 కోట్ల విలువైన షేర్‌లను చౌకగా దక్కించుకుంది. ఇదే విషయం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కు ఆ బ్యాంక్ ఫైలింగ్స్‌లో తెలిపింది. కంపెనీలు సాధారణంగా తమ ఉద్యోగులకు మాత్రమే ఎంప్లాయిస్ స్టాక్ ఆప్షన్స్ లేదా ఇఎస్ఒపిఎస్ ద్వారా మార్కెట్ ధర కంటే తక్కువ మొత్తంతో షేర్లను కేటాయిస్తాయి. 2008లో ఐసీఐసీఐ బ్యాంక్ హోల్ టైం డైరెక్టర్‌గా చేరినప్పుడు ఆమెకు ఈ ఈఎస్ఓపీఎస్ అవకాశం కల్పించారు. 2013లో ఆమె ఆ బ్యాంక్‌ను వదిలేశారు. 2017లో సెబీలో హోల్ టైం మెంబర్‌గా చేరారు. కాగా.. నిబంధనలకు విరుద్ధంగా 2020, 2021 కాలంలోనూ ...17లో

విద్యార్థుల సంక్షేమానికే తొలి ప్రాధాన్యత

పదేండ్లుగా పాతుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తున్నాం

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

గిరిజన విద్యాసంస్థల సేవలపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యార్థుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. విద్యా రంగంలో పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్నో సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. అస్థిత్వానికి, అభివృద్ధికి, ఆత్మగౌరవానికి ప్రతీకలుగా సంక్షేమ పాఠశాలలు, హాస్టళ్లు నిలవాలని ఆకాంక్షించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు, గురుకుల సంస్థల్లో, విద్యాబోధన, మౌలిక వసతులు, భోజన వసతి తదితర అంశాలపై గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ శరత్‌తో కలిసి సీతక్క సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గిరిజన గురుకులాల కార్యదర్శి సీతాలక్ష్మి, గిరిజన శాఖ డిప్యూటీ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, ఐటీడీఏ పీవోలు, డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, డీడీటీవో, ఏటీడీవో, అన్ని రకాల గిరిజన విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, హాస్టళ్ల వార్డెన్లు హాజరైన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సీతక్క మాట్లాడుతూ విద్యార్థులే తమ ప్రజా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యతని చెప్పారు. విద్యా రంగ ...6లో

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఎప్‌సెట్, నీట్, జేఈఈ కోచింగ్ ఉత్తర్వులు విడుదల 9లో...

విస్కీ ఐస్ క్రీంల గుట్టురట్టు..

11.5 కేజీల ఐస్ క్రీం స్వాధీనం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యువతనే కాదు చిన్నారులను సైతం లక్ష్యంగా చేసుకుని మత్తులో ముంచెత్తుతున్న సంఘటన హైదరాబాద్ నగరంలో చోటు చేసుకుంది. చిన్న పిల్లలు తినే ఐస్‌క్రీముల్లో విస్కీని కలిపి తమ అమ్మకాలు పెంచుకుంటున్న ముఠా గుట్టును అబ్కారీ శాఖ రట్టు చేసింది. వివరాల్లోకి వెలితే... హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ ఒకటి, ఐదుల్లో హరికే కేఫ్ ఐస్ క్రీమ్ పార్లర్లను నడుపుతోంది. అధిక సేల్స్ కోసం ఈ షాపుల్లో ...17లో

ప్రాణం తీసిన రీల్స్ సరదా

పాము కాటుకు యువకుడు మృతి



నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

రీల్స్ చేసేందుకు పాము తలను నోట్లో పెట్టుకుని విన్యాసాలు చేయగా.. అది కాటేయడంతో ఓ యువకుడు మృతిచెందాడు. ఈ విషాదకర ఘటన కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. దేశాయిపేట్ గ్రామానికి చెందిన మోచి శివరాజులు(23) తన తండ్రితో కలిసి గ్రామంలో పాములు పడుతుండేవాడు. గ్రామాల్లో ఎక్కడైనా ...17లో

పెరిగిన వర్షాకాలం

- అక్టోబర్‌లోనూ వానలు
- ఫలితంగా పంటకోతపై ప్రభావం
- ఉత్పత్తి తగ్గటంతో పాటు నాణ్యతా పడిపోయే అవకాశం
- దేశంలో ఆహార భద్రతపైనా ఎఫెక్ట్ : వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తల ఆందోళన



న్యూఢిల్లీ : భారత్‌లో అధిక వర్షాలు అనేక రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. భారీ వరదలతో ఇప్పటికే అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ భారీ వర్షాలకు పంటలు కూడా నీట మునిగాయి. రైతుకు కన్నీటిని మిగిల్చాయి. ఈ పరిస్థితులు అక్టోబర్ నెలలోనూ కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) ఈ విషయాన్ని తెలిపింది. సాధారణంగా వర్షాకాలం సెప్టెంబర్‌లో ముగుస్తుంది. అయితే, ఈ సారి అక్టోబర్ మాసం వరకూ వెళ్లనున్నదని ఐఎండీ అంచనా. అయితే, ఇదేమీ అసాధారణ విషయం కాదనీ, గత పదేండ్లుగా ఇలాంటి మార్పులు క్రమక్రమంగా వస్తున్నాయని నిపుణులు చెప్తున్నారు.వర్షాకాల మార్పులు రైతులను, విధానకర్తలను కష్టాలు, సందిగ్ధంలోకి నెట్టేశాయని విశ్లేషకులు అంటున్నారు. ఈ భారీ వర్షాలు, వరదలు, పంట నష్టాలు వంటివి అన్నదాతలకు కష్టాలే మిగిలిస్తున్నాయనీ, నూతన పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా కొత్త వ్యవసాయ పద్ధతులను ఆచరించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

'ఆహార భద్రతకు ప్రమాదం'



వాతావరణ మార్పులు భారత్‌లో రుతుపవనాల నమూనాను మార్చేశాయని పర్యావరణ నిపుణులు అంటున్నారు. అది కాస్తా అస్థిరమైన, విపరీత వర్షాలకు కారణమవుతున్నదని చెప్తున్నారు. అయితే, వర్షాకాలంలో మార్పుల కారణంగా భారత్‌లో ఆహార భద్రతకు ప్రమాదం ఏర్పడుతున్నదని నిపుణులు చెప్తున్నారు. ఖరీఫ్ పంటపై అకాల వర్షాల ప్రభావం పడటంతో ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని అంటున్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం.. ఈ ఏడాది భారత్‌లో 408.72 లక్షల హెక్టార్లలో వరిని నాటారు. ఇది గతేడాది విస్తీర్ణం 393.57 లక్షల హెక్టార్ల కంటే అధికం. అయితే, ఈ భారీ వర్షాలతో పంట నష్టం ప్రమాదమే ఎక్కువగా ఉన్నదని నిపుణులు చెప్తున్నారు. ఫలితంగా మొత్తం ఉత్పత్తి తగ్గి అటు రైతులకు, ఇటు దేశానికి నష్టాన్నే తీసుకొచ్చే ప్రమాదమున్నదని వారు హెచ్చరిస్తున్నారు.

'ఆలస్యంగా నైరుతి రుతుపవనాలు'

వాతావరణ శాస్త్రవేత్తల సమాచారం ప్రకారం.. నైరుతి రుతుపవనాల ప్రారంభం, విరామం నెమ్మదిగా ఉన్నది. ఇది భారత్‌లో ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలో అంచనా వేసినదాని కంటే ఎక్కువ భారీ వర్షాలకు కారణమవుతున్నది. గుజరాత్, రాజస్థాన్ వంటి పశ్చిమ రాష్ట్రాలు గత దశాబ్ద కాలానికి పైగా వర్షపాతంలో 30 శాతం పెరుగుదలను చూశాయి. అయితే, ఈ మార్పుల్లో ప్రత్యేకించి వర్షాకాలం పొడగింపు అక్టోబర్ నెల వరకూ పెరగటం. ఉత్తరాఖండ్, యూపీ, బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాలలో రైతులు అక్టోబర్ ప్రారంభంలో పంట కోతలకు సిద్ధమవుతారు. అయితే, ఇక్కడ కురుస్తున్న అకాల వర్షాలకు అది కాస్తా ఆలస్యమయ్యే పరిస్థితులు ఇక్కడ కనిపిస్తున్నాయి. దీని కారణంగా వరి, జొన్న, తృణ ధాన్యాలు వంటి పంట నాణ్యత తగ్గిపోయే ప్రమాదమున్నదని కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్, వాటర్ (సీఈఈడబ్ల్యూ) సీనియర్ ప్రోగ్రామ్ లీడ్ విశ్వాస్ చితలే అన్నారు.

నవతెలంగాణ

దు:ఖంలోనే ఆశాదీపిక, చీకటిలోనే తారాగీతిక! కాలం మనదే, లోకం మనదే అది తెచ్చే రుచులన్నీ మనవే - శ్రీశ్రీ

శనివారం 07 సెప్టెంబరు 2024
www.navatelangana.com

సంపాదకీయం

జీవితం ప్రశ్నే కాకూడదు!

పశువుల్ని రక్షించే పేరుతో మనుషుల్ని మృగాలుగా మారుస్తున్నారా? హర్యానా ముఖ్యమంత్రి తీరు చూస్తే అవుననే చెబుతోంది. "సెంటిమెంట్లు దెబ్బతింటే, ఎవరినైనా ఎలా ఆపగలం" అంటున్నారాయన! "గోరక్షక" ముఠాల చేతిలో అమాయకుడైన ఆర్యన్‌మిశ్రా దారుణ హత్యోదంతంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ స్పందన ఇది. ఈ ఘటన పట్ల వెల్లువెత్తుతున్న విమర్శలకు సమాధానంగా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు వారి బాధ్యతారాహిత్యాన్ని సూచిస్తున్నాయి. భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలనే సవాలు చేస్తున్న ఈ గోదాడుల పట్ల పాలకవర్గాల ఉదాసీనతకు పరాకాష్టగా నిలుస్తున్నాయి. దశాబ్దకాలంగా ఈ దేశంలో ఇలాంటి హింస సర్వసాధారణమైపోయిందంటే అందుకు కారణం ఈ భావజాలమే కదూ!

> ఈ ప్రశ్నలు వృధాకాకూడదు. మస్తిష్కాల్లో విద్వేషాన్ని నింపుకొని, ధర్మం పేరిట చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్న ఈ స్వయంప్రకటిత గోరక్షక ముఠాలతో దేశానికి మహా ప్రమాదమని హెచ్చరిస్తున్న ఈ ప్రశ్నలు సమాధానాలు లేనివిగా మిగిలిపోకూడదు. ఈ మతపరమైన అసహనాలు, మనిషిని మనిషిని విడదీసే క్రూర పరిహాసాలు ఇలాగే కొనసాగుతుంటే.. మనమింకా సంజాయిషీలమో, సముదాయింపులమో కాకూడదు. సమాధానాలం కావాలి. లేదంటే నిత్యం విభజన గోడల మధ్య, భయాల నీడల మధ్య జీవితాలే ప్రశ్నార్థకమవుతాయి.

పన్నెండో తరగతి చదువుతున్న ఆర్యన్‌మిశ్రా ఓ పందొమ్మిదేళ్ల పిల్లాడు. తన మిత్రులతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా.. గోమాంసం రవాణా చేస్తున్నాడన్న అనుమానంతో హర్యానాలోని ఫరీదాబాద్ సమీపంలో ముప్పయి కిలోమీటర్లు వెంటాడి వేటాడి మరీ కాల్చి చంపారు. ఈ దేశంలో ఆవులకున్న రక్షణ మనుషులకు లేకుండా పోయింది. గోరక్షణ పేరుతో ఓ అమాయకుడైన పసివాడిని పొట్టనబెట్టుకున్నారు. ఇప్పుడా ఆర్యన్ బ్రాహ్మణ బాలుడని తెలిసి బాధపడుతున్నారట! అంటే అతను ఏ ముస్లిమో, క్రిస్టియనో అయితే పర్వాలేదా!! హర్యానా ముఖ్యమంత్రి "సెంటిమెంట్" వ్యాఖ్యల "అంతస్సారం" ఇదేనా? అని సీపీఐ(ఎం)నేత బృందాకారత్ ప్రశ్నిస్తున్నారు. ఏలినవారి ఈ భావజాలమే ఆర్యన్ మిశ్రా హత్యకు దారితీసిందని మృతుని కుటుంబం సైతం ఆమెతో గొంతుకలపడం గమనార్హం.

గురువారం ఫరీదాబాద్‌లోని ఆర్యన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం బృందా మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ



ప్రతినిధులెవరూ బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు రాకపోవడాన్ని ఎత్తిచూపారు. బీజేపీ ప్రభుత్వం దీనికి మూల్యం చెల్లించేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. గోవు పేరుతో జరుగుతున్న హత్యలపై ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల మౌనాన్ని నిలదీశారు. మరోవైపు బాధిత కుటుంబం సైతం "హర్యానా ప్రభుత్వం తమ కుమారుడికి న్యాయం చేస్తుందన్న ఆశ లేదు. ప్రభుత్వం నిందితుడి వెంటే ఉంది. మేము ఒంటరిగా ఉన్నాం" అని బృందా ముందు ఆవేదన చెందడం వారి నిస్సహాయ స్థితికి అద్దం పడుతోంది. 'నిందితుడు మంచివాడని, పొరపాటున తప్పు చేశాడని, మీరు మౌనంగా ఉండాలని' పోలీసులు తనతో చెప్పారని ఆర్యన్ తండ్రి సియానంద్ మిశ్రా బృందా ముందు తన గోడును వెల్లడించాడు. ఈ నేపథ్యంలో వారికి పూర్తి న్యాయ సహాయం అందించేందుకు బృందాకారత్ ముందుకు రావడం అభినందనీయం.

సియానంద్ వేదన విన్నవారెవరికైనా గుండె తరుక్కుపోతుంది. ఆలోచింపజేస్తుంది... "నా కొడుకు హిందువు. ఆయన అయోధ్యకు నడిచాడు. ఢిల్లీ జామా మసీదులో జరిగిన ఈద్ విందులోనూ పాల్గొన్నాడు. అక్కడ తన ముస్లిం స్నేహితులతో కలిసి భోజనం చేశాడు. వాళ్లిచ్చిన ఖర్జూరాలు, జీడిపప్పు ఇంటికి తెచ్చేవాడు. మా పూజా ప్రసాదాలనూ అంతే ప్రేమతో వారికి పంచేవాడు. అలా అన్నదమ్ముల్లా కలిసి బతికేవారిలో ఆవు పేరుతో విద్వేషాలనెందుకు రేపుతున్నారు? ఆవు పేరుతో మనిషిని చంపే క్రూరత్వం ఏ ప్రయోజనాల కోసం? ఆర్యన్ ముస్లిం అని అనుకున్నామని, అతను బ్రాహ్మణుడని తమకు తెలియదని నిందితులంటున్నారు. అంటే ముస్లింలయితే చంపడమేనా? అసలు వారికి మనుషులను చంపే స్వేచ్ఛ ఎవరిచ్చారు?" అంటూ ఆయన గుండెను గొంతులోకి తెచ్చుకుని నిలదీస్తున్నారు. ఎవరు ఏమి తినాలో నిర్ణయించే హక్కు వీరికెక్కడిదని ప్రశ్నిస్తున్నారు.

ఈ ప్రశ్నలు వృధాకాకూడదు. మస్తిష్కాల్లో విద్వేషాన్ని నింపుకొని, ధర్మం పేరిట చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్న ఈ స్వయంప్రకటిత గోరక్షక ముఠాలతో దేశానికి మహా ప్రమాదమని హెచ్చరిస్తున్న ఈ ప్రశ్నలు సమాధానాలు లేనివిగా మిగిలిపోకూడదు. ఈ మతపరమైన అసహనాలు, మనిషిని మనిషిని విడదీసే క్రూర పరిహాసాలు ఇలాగే కొనసాగుతుంటే.. మనమింకా సంజాయిషీలమో, సముదాయింపులమో కాకూడదు. సమాధానాలం కావాలి. లేదంటే నిత్యం విభజన గోడల మధ్య, భయాల నీడల మధ్య జీవితాలే ప్రశ్నార్థకమవుతాయి.

అసమానతల తలమే కులం



రామ్ పునియానీ

కులగణన నిర్వహణ, గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రధాన సమస్యల్లో ఒకటిగా ఉంది. ఇండియా కూటమి ఈ సమస్యను చాలా బలంగా ముందుకు తీసుకొస్తే, బీజేపీ దాన్ని వ్యతిరేకిస్తూ వచ్చింది. ఈ వ్యతిరేకత చాలా స్పష్టంగా, నిస్సందేహంగా ఉంది. హిందూ మితవాద రాజకీయాల్ని బలోపేతం చేయడంలో కుల సమస్య ప్రధానమైన అంశంగా ఉంది.

అణగారిన వర్గాల దోపిడీకి సంబంధించిన అవగాహనను జ్యోతీరావ్ ఫూలే, భీమ్‌రావ్ అంబేద్కర్‌లు గుర్తించారు. దీనికి ప్రతిస్పందనగా అగ్రకుల సంఘాలు, వారి ఎజెండాలో భాగంగా మనుస్మృతి విలువల్ని హిందూరాజ్య భావనతో కలిపి వైభవోపేతమైన గతాన్ని గురించి వివరించడం మొదలుపెట్టాయి. ముఖ్యంగా గడిచిన కొన్ని దశాబ్దాల్లో, అన్ని కులాలు సమానమే అంటూ వారి సిద్ధాంతకర్తలు, కుల సమానత్వానికి సంబంధించిన వివిధ కులాల చరిత్ర రచనలతో బయటకు వచ్చారనే కథనాన్ని ఆరెస్సెస్ ప్రచారం చేస్తుంది. ఈ కులాలు విదేశీ దురాక్రమణదారుల అకృత్యాల వల్లే ఉనికిలోకి వచ్చాయనీ, ఇంతకు ముందు హిందూ మతంలో వీటి ఉనికే లేదని ఆరెస్సెస్ నాయకులు వాదించారు. ముగ్గురు ఆరెస్సెస్ అగ్రనాయకులు, దళితులు, గిరిజనులు, ఇతర అనేక సమూహాల మూలాలను మధ్యయుగాల్లో "ముస్లింల దండయాత్రకు ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారు.

ఆరెస్సెస్ అగ్రశ్రేణి నాయకుడైన భయ్యాజీ జోషి చెప్పిన మాట ప్రకారం, హిందూ గ్రంథాల్లో 'శూద్రులు' ఎప్పటికీ అస్పృశ్యులుగా లేరు. మధ్యయుగాల కాలంలో జరిగిన ఇస్లాం దారుణకృత్యాల ఫలితంగానే అస్పృశ్యులు, దళితులు ఆవిర్భవించారు. 'చన్వర్వంశీయ క్షత్రియుల (హిందూ మతంలో ఒక కులం) హిందూ స్వాభిమానాన్ని (గౌరవాన్ని) ఉల్లంఘించడానికి, అరబ్ నుండి వచ్చిన విదేశీ దురాక్రమణదారులు, ముస్లిం పాలకులు, గోమాంస భక్షకులు, ఆవులను చంపడం, వాటి తోలు ఒలవడం, నిర్జన ప్రదేశాల్లో వాటి కళేబరాల్ని విసిరి వేయడం లాంటి అసహ్యకరమైన పనులను వారితో బలవంతంగా చేయించారు.ఆ విధంగా విదేశీ దురాక్రమణ దారులు, గర్వించ దగిన హిందూ ఖైదీలకు శిక్షగా అలాంటి పనులు అప్పజెప్పడం ద్వారా చర్మ-కర్మ (చర్మానికి సంబంధించిన) అనే ఒక కులాన్ని సృష్టించారని' జోషి వివరించాడు.

> ఆరెస్సెస్ అగ్రశ్రేణి నాయకుడైన భయ్యాజీ జోషి చెప్పిన మాట ప్రకారం, హిందూ గ్రంథాల్లో 'శూద్రులు' ఎప్పటికీ అస్పృశ్యులుగా లేరు. మధ్యయుగాల కాలంలో జరిగిన ఇస్లాం దారుణకృత్యాల ఫలితంగానే అస్పృశ్యులు, దళితులు ఆవిర్భవించారు. 'చన్వర్వంశీయ క్షత్రియుల (హిందూ మతంలో ఒక కులం) హిందూ స్వాభిమానాన్ని (గౌరవాన్ని) ఉల్లంఘించడానికి, అరబ్ నుండి వచ్చిన విదేశీ దురాక్రమణదారులు, ముస్లిం పాలకులు, గోమాంస భక్షకులు, ఆవులను చంపడం, వాటి తోలు ఒలవడం, నిర్జన ప్రదేశాల్లో వాటి కళేబరాల్ని విసిరి వేయడం లాంటి అసహ్యకరమైన పనులను వారితో బలవంతంగా చేయించారు.ఆ విధంగా విదేశీ దురాక్రమణదారులు, గర్వించ దగిన హిందూ ఖైదీలకు శిక్షగా అలాంటి పనులు అప్పజెప్పడం ద్వారా చర్మ-కర్మ (చర్మానికి సంబంధించిన) అనే ఒక కులాన్ని సృష్టించారని' జోషి వివరించాడు.

ఇప్పుడు కులవ్యవస్థను ఒక సానుకూల దృష్టితో, ఈ జాతిని (హిందూ) రక్షించే వ్యవస్థగా చూపించే ఒక కొత్త ప్రయత్నం జరుగుతోంది. కులగణన చెయ్యాలనే డిమాండ్ పెరుగుతుండడంతో ఆరెస్సెస్ పత్రిక 'పాంచజన్యం' ఆగస్ట్ 5, 2024 న 'ఓ నాయకా, నీవు ఏ కులానికి చెందినవాడివి' అనే శీర్షికతో హితేష్ శంకర్ రాసిన వ్యాసాన్ని ప్రచురించింది.

విదేశీ దురాక్రమణదారులు కుల గోడలను బద్దలు కొట్టలేకపోయారనీ, కాబట్టి మత మార్పిడులు చేయలేకపోయారు. కులం, హిందూ సమాజం ప్రధానమైన పునాదిని కలిగి ఉంది. విదేశీ దురాక్రమణ దారులున్నప్పటికీ కూడా కులం, జాతిని ఆరోగ్యంగానే ఉంచిందని ఈ వ్యాసం వాదన. బొంబాయికి చెందిన మాజీ బిషప్, లూయిస్ జార్జ్ మిల్నే రచన'మిషన్ టు హిందూస్: ఏ కాంట్రిబ్యూషన్ టు ది స్టడీ ఆఫ్ మిషనరీ మెథడ్స్' లోని ఒక అంశాన్ని ఆమోదిస్తూ ఉదహరించాడు. అది : 'అప్పుడు, అది (కులం) అవసరం కొద్దీ సామాజిక నిర్మాణంలో ఒక భాగంగా ఉంది. ఇప్పటికీ అన్ని ఆచరణాత్మక ప్రయోజనాల కోసం కులం, మిలియన్ల ప్రజలకు మతాన్ని నిర్మిస్తుంది. అది ఒకరి స్వభావానికి, మతానికి మధ్య ఒక అనుసంధానంగా వ్యవహరిస్తుంది. (హిందీ వ్యాసం నుండి అనువాదం).

రచయిత చెప్పిన మాట ప్రకారం, అప్పుడు మిషనరీలకు వచ్చిన బాధే, ఈస్టిండియా కంపెనీకి, లార్డ్ ఏ.ఓ.హ్యూమ్‌ల వార సత్వం గల భారత జాతీయ కాంగ్రెస్ బాధ. దురాక్రమణదారులు కుల గోడల్ని బద్దలు కొట్టలేకపోయారు కాబట్టి వారు (ముస్లింలు), ఆగ్రహంతో ఉన్న కులాలకు చెందిన వారిని సఫాయి పని చెయ్యాలని ఒత్తిడి చేశారు. ఇంతకు ముందు సమాజంలో ఇలాంటి వ్యవస్థకు సంబంధించిన ప్రస్తావన లేదు. మిషనరీలు చెప్పేదాని ప్రకారం, వారు సామాజిక వెనుకబాటుతనాన్ని కుల వ్యవస్థకు ఆపాదించారు. హితేష్ శంకర్ చెప్పేదాని ప్రకారం, బ్రిటీష్ వారి వలె భారత జాతీయ కాంగ్రెస్ కూడా కులాన్ని, ఈ వ్యవస్థలో పక్కలో బల్లెం వలె చూసింది.

ఈ వ్యాసం అబద్ధాల సంకలనం. మనుస్మృతిలో కుల వ్యవస్థను చాలా బలంగా వివరించారు. (క్రీ.శ.2 వ శతాబ్దం, విదేశీ దురాక్రమణ దారులు రావడానికి చాలా ముందుగా). అట్టడుగు కులాల వారు అగ్రవర్ణాల వారికి దూరంగా ఉండాలని అనేక పవిత్ర గ్రంథాలు పేర్కొన్నాయి. అదే అంటరానితనానికి మూలం. దీని వ్యక్తీకరణే సఫాయి పని. ఇది స్వచ్ఛత-కలుషిత ఆచారాలలో, పునర్జన్మ సిద్ధాంతంలో కూడా స్వభావికంగా ఉంటుంది. దీనికి సంబంధిం చిన ఇంతకు ముందు ప్రస్తావనలు నారద సంహిత, వాజసనేయి సంహితలో ఉన్నాయి. నారద సంహితలో అస్పృశ్యుల కోసం చేర్చబడిన 15 విధుల జాబితాలో మానవ మలమూత్రాలను ఎత్తివేయడం ఒక విధిగా ఉంది. వాజసనేయి సంహితలో మానవ మలమూత్రాలను ఎత్తివేసే పనిలో ఉన్న బానిసలను చండాలురుగా పేర్కొన్నారు.

అంబేద్కర్, కులాన్ని సమాజంపై బ్రాహ్మణీయ విధింపుగా భావించాడు. ఆరెస్సెస్ పత్రికలోని వ్యాసం కులవ్యవస్థను కీర్తిస్తుంటే, రాడికల్ దళిత మేధావులు, కార్యకర్తలు కులాన్ని హిందూ సమాజానికి పట్టిన చీడగా చూస్తున్నారు. అందుకే అంబేద్కర్, తన అనేక రచనల్లో 'కుల నిర్మూలన' కోసం పిలుపిచ్చాడు.

దామాషా పద్ధతిలో ప్రాతినిధ్యం, కులగణనలు ఆరెస్సెస్ నేతృత్వంలోని హిందూ జాతీయవాదులకు కంటగింపుగా ఉన్నాయి. దాని మూలాలు పూణేలో గాంధీ, అంబేద్కర్‌ల



మధ్య జరిగిన ఒడంబడికలో ఉన్నాయి. ఆ తరువాత అది తన స్థానాన్ని భారత రాజ్యాంగంలో పొందింది. దీనిని వ్యతిరేకించడానికి చాలా నేర్పుగా, ప్రత్యక్షంగా 1980, 1985లలో అహ్మదా బాద్‌లో అల్లర్లు జరిగాయి. 1990లో మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేసినప్పుడు, రామ మందిరం ఉద్యమం మరింత ఉగ్రరూపం దాల్చింది.

ఈస్ట్ ఇండియా కంపెనీ, హ్యూమ్‌ల వారసత్వంగా భారత జాతీయ కాంగ్రెస్ కు సంబంధించినంతవరకు, దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి దూరంగా ఉండి, ఇప్పుడు భారతదేశ బహుళత్వ భావనను, దేశ వైవిధ్యాన్ని వ్యతిరేకిస్తున్న వారు

> దామాషా పద్ధతిలో ప్రాతినిధ్యం, కులగణనలు ఆరెస్సెస్ నేతృత్వంలోని హిందూ జాతీయవాదులకు కంటగింపుగా ఉన్నాయి. దాని మూలాలు పూణేలో గాంధీ, అంబేద్కర్‌ల మధ్య జరిగిన ఒడంబడికలో ఉన్నాయి. ఆ తరువాత అది తన స్థానాన్ని భారత రాజ్యాంగంలో పొందింది. దీనిని వ్యతిరేకించ డానికి చాలా నేర్పుగా, ప్రత్యక్షంగా 1980, 1985లలో అహ్మదాబాద్‌లో అల్లర్లు జరిగాయి. 1990లో మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేసినప్పుడు, రామ మందిరం ఉద్యమం మరింత ఉగ్రరూపం దాల్చింది.

మాత్రమే ఈ కల్పనను సృష్టించగలరు. తిలక్ నుండి గాంధీ వరకు భారత జాతీయ కాంగ్రెస్, హ్యూమ్ భాగస్వామిగా ఉన్న బ్రిటిష్ పాలనకు పూర్తి వ్యతిరేకంగా ఉంది. హ్యూమ్ దానిని సేఫ్టీ వాల్వ్‌గా భావించాడని ఆరోపించారు. లోతుల్లోకి వెళితే, మద్రాస్ మహాజన్ సభ (స్థాపకుడు, పానపాకం ఆనందాచార్యులు), బొంబాయి అసోసియేషన్ (స్థాపకుడు, జగన్నాథ్ శంకర్ షెట్) పూనా సార్వజనిక్ సభ (స్థాపకుడు, రణడే) లాంటి భారత జాతీయ సంస్థలు, వాటి డిమాండ్లు బ్రిటీష్ పాలకులకు చేరేందుకు ఒక రాజకీయ వేదిక కోసం ఎదురుచూశాయని ఎవరైనా గ్రహిస్తారు.

భారతదేశం డిమాండ్లను ముందుకు తీసుకొని వెళ్లడానికి ఒక జాతీయ వేదిక కోసం వారు ప్రయత్నం చేశారు కాబట్టి వారు భారత జాతీయ కాంగ్రెస్ పిలుపుకు స్పందించారు. ఇది, ప్రారంభంలో భారతదేశంలో ఐసీఎస్ కేంద్రాలను తెరవడానికి పిలుపునిచ్చింది.

భారత జాతీయ కాంగ్రెస్, భూస్వాములకు ఆంక్షలు విధించాలని పిలుపునిచ్చింది, దాని వల్ల బందీలుగా ఉన్న కార్మికశక్తి విడు దల అవుతుంది. దానితో పాటు పెరుగుతున్న పారిశ్రామికీకరణను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ మరిన్ని సౌకర్యాల కోసం డిమాండ్ చేసింది. అదే భారత జాతీయ కాంగ్రెస్ 'సంపూర్ణ స్వాతంత్ర్యం', 'బ్రిటీష్ క్విట్ ఇండియా' కోసం పిలుపునిచ్చింది. అంబేద్కర్ బలంగా ముందుకు తెచ్చిన సామాజిక న్యాయం అంశాన్ని తీసుకొని జాతీయోద్యమానికి నాయకత్వం వహించింది కూడా పాంచజన్యం లక్ష్యంగా పెట్టుకున్న ఆ కాంగ్రెస్సే.

భారత రాజ్యాంగ విలువలకు ప్రాతినిధ్యం వహించే అంబేద్కర్, హిందూ జాతీయవాదానికి ప్రతినిధిగా ఉంటున్న ఆరెస్సెస్ ల మధ్య గల వైరుధ్యం చాలా స్పష్టంగా ఉంది. అంబేద్కర్ మనుస్మృతిని తగులబెట్టాడు. ఈ పవిత్ర గ్రంథంలో పేర్కొనబడిన కుల అసమానతలను ఆరెస్సెస్ సమర్థిస్తుంది. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచిస్తే, ఆరెస్సెస్ ఆ రాజ్యాంగాన్ని చాలా కాలంపాటు ప్రత్యక్షంగా వ్యతిరేకించి, ఇప్పుడు పరోక్షంగా వ్యతిరేకిస్తుంది.

("ది వైర్" సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451



ఈ పాపం ఎవ్వరిది?

అప్రకటితంగా విరుచుకుపడే
ప్రకృతి ఆగ్రహ యుద్ధాన్ని
ఆపగలిగే విరుగుడు
ఆయుధాలను
మనిషెన్నడూ
కనుగొనజాలడనేది నిజం!

మూడొంతుల భూగోళమై
కోట్లాది జీవరాశులను
కడుపులో దాచుకున్న
అందమైన మరోలోకం సముద్రం
నేడు మానవస్వార్థంతో
బలిసిన దేశాలు కావాలని
వదిలే మలినాలతో కలుషితమై
జలచరాలు జీవజాలం
కనుమరుగవుతున్నందుకు
మౌనంగా తనలో తానే
రోధించే ప్రశాంత సాగరం
రౌద్రరూపం దాల్చి
ఉప్పెనలై తీరాలను
తీర ప్రాంత జనాలను
గ్రామాలను కబళిస్తుంటే...

మనిషి బతికేందుకు
నీడని వర్షాన్ని ఊపిరినిచ్చే
పచ్చటి జీవదాతలైన అడవుల్ని
స్వార్థపరులు దిగమింగేస్తుంటే...
అడవి కడుపున దాగి బతికే
అమాయక గిరిజనులను
నిటారు కొండల్ని నిలువునా
స్వార్థం తొలిచేస్తూ
పర్యావరణానికి
తూట్లు పొడుస్తూ వచ్చే
వానకు కదిలే
రుతుపవనాలకు అడ్డునిలిచి
వాతావరణాన్ని తలకిందులు
చేస్తున్నందుకు
మనం బతికే నేలదేహాన్ని
బోరుబావులంటూ ఛిద్రం
చేస్తుంటే....

నేలారాలిన చినుకు
మట్టిని తడిపి భూగర్భ జలంగా
నిలవనీయని కాంక్రీట్
జనారణ్యంలో
వర్షపు నీరు మురికి
కాలువలై వరదలై
రోడ్లను ఇళ్లను ముంచేస్తుంటే...

కనిపించిన చెరువులను
నాలాలను ఆక్టోపస్‌లా ఆక్రమిస్తూ
కబ్జాలు చేసి అనధికార
అనుమతులతో
ఆకాశహర్మ్యాలు నిర్మిస్తుంటే
అతివృష్టికి అకాల వర్షాలకు
కురిసిన
కుండపోత ధారలకు దారిలేక
వరదలై చెలరేగి ఆనకట్టల్ని
తెంచుకొని
ఊర్లను నగరాలను
ముంచేస్తుంటే...

చేతికందే పంట వరదపాలై
రైతు కంట కన్నీరై కారుతుంటే
జలప్రళయానికి నివాసాలు కూలి
నిలువ నీడలేక దిక్కుతోచని
అభాగ్యులు
హాహాకారాలు చేస్తుంటే..

కక్కుర్తితో అన్నీ తామై
అనుమతించి
మేల్కొన్న వ్యవస్థ ఆలస్యంగా
హైడ్రా రూపంలో టెంటకిల్స్
లాంటి బుల్డోజర్లతో
అక్రమ కట్టడాలను కూల్చేస్తుంటే
తెలియక కొనిమోసపోయిన
అమాయక సగటుజీవులు
గొల్లుమంటున్న దీనదృశ్యాలను
చూసి జాలి వేస్తుంటే
ఈ పాపం ఎవ్వరిదంటూ
నిగ్గదీసి అడగాలనుంది!

అధికారం రంగులు మారినా
మారని ప్రజా చైతన్యం
మనిషి ఉనికికి జీవం పోసే
నీరు నేల ఆకాశం అందరిదని
కడుపులో దాచుకుని కాపాడే
ప్రకృతికి కడుపుకోత రాకుండా
ఇకనైనా హద్దుగోడలై
అడ్డుకుందాం!

- డా.కె.దివాకరాచారి
9391018972

వెర్రి వేయి విధాలు...

చెప్పేటోడు చెప్పుకుంటూ పోతున్నా.. వినెటోడికి వివేకం ఉండాలంటారు విజ్ఞులు. సాంకేతికత బాగా పెరిగి, సంపాదన చుట్టే పరుగులు పెడుతున్న నేటి జనాలకు ఇలాంటి మంచి మాటలు చెవికెక్కవు. అందుకే మన చుట్టూ ఏం జరుగుతుందో గమనించకుండా వాట్సాప్‌లు, ఫేసుబుక్కులు, యూట్యూబ్‌లు, ఇతర సామాజిక మాధ్యమాల్లో ఎవరో ఏదో చెప్పారని.. దాన్నే ఫాలో అవటం రివాజుగా మారింది. పిచ్చిముదిరి పాకాన పడ్డట్టు ఆటల గురించో, సినిమా స్టార్ల గురించో సోషల్‌మీడియాను నమ్మితే ఫరవాలేదు. కానీ ఏకంగా జీవితాలనే ప్రభావితం చేసే ఆర్థిక పరిస్థితులు, ఆదాయమార్గాలు, ఆరోగ్య సూత్రాలు, దీర్ఘకాలిక వ్యాధులకు నివారణోపాయాల గురించి సామాజిక మాధ్యమాల్లో చెప్పిన దాన్నే బలంగా నమ్ముతున్న కొన్ని అమాయక జీవులు... చివరికి అవన్నీ బూటకమని తేలిన తర్వాత అంతే అమాయకంగా బలైపోతున్నారు, బలవన్మ రణాలకు పాల్పడుతున్నారు. ఇటీవల ఆంధ్రాలోని కృష్ణా జిల్లాలో ఓ గృహిణి తమకున్న అప్పులు తీర్చాలన్న ఉద్దేశంతో రుణం కోసం సోషల్ మీడియాలో వచ్చిన ఓ ప్రకటన చూసింది. అందులోని నియమ నిబంధనల ప్రకారం రూ. పది వేలు, ఇరవై వేలు, ముప్పై వేలు... ఇలా లక్షన్నర వరకూ కట్టి, ఆ తర్వాత అది మోసమని తేలటంతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆ ఘటనను మరవకముందే తెలంగాణలోని ఓ జిల్లాలో 'కేవలం మేం పంపే యాడ్స్ చూడండి...నెలకు పది నుంచి పదిహేను వేలు సంపాదిం చండి...కాకపోతే మీరే ముందు ఓ ఐదువేలు కట్టండి...' అంటూ వచ్చిన ఓ ప్రకటన చూసి, వందలాది మంది ఐదువేల చొప్పున కట్టి, జేబులు గుల్ల చేసుకున్నారు. తీరా విషయం తెలిశాక లబోదిబోమంటున్నారు. ఇవేగాదు... ఇటీవల రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు పెరగటంతో వాటిపై యూట్యూబుల్లో వెతికేవారి సంఖ్య లక్షల్లో ఉంటోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దగ్గర్లో ఉన్న ఆస్పత్రుల్లో చూపించుకోకుండా యూట్యూబ్‌లో చెప్పినదాని ప్రకారం మందులు వాడితే... ప్రాణాల మీదికి కొని తెచ్చుకోవటమేనని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఇక రీల్స్ చేయటం కోసమని యువత రకరకాల ఫీట్లు చేస్తూ ప్రమాదాల బారిన పడుతుండటాన్ని రోజూ పేపర్లలో చూస్తూనే ఉన్నాం. అందుకే సామాజిక మాధ్యమాలను ఎంతవరకు వాడాలో అంతవరకే వాడదాం. వాటిలో వచ్చే కంటెంట్‌ను ఎంతవరకు నమ్మాలో అంతవరకే నమ్ముదాం...

-బి.వి.యన్.పద్మరాజు

అమీబా...హైడ్రా...మట్టి గణపతి



జంధ్యాల రఘుబాబు
9849753298

నేను..మిత్రుడు యాదగిరి అడవిలోకి పోక చాలా రోజులయింది అనుకొని దగ్గరలో ఉన్న జన్నారం పోదామనుకొని బయలుదేరాం. మేము పూర్తిగా లోపలికి పోము కాని చీకటి పడేలోగా బయటకు వచ్చేయాలని మిత్రులు చెప్పిన మాట బాగా గుర్తు పెట్టుకొని పోతూ ఉన్నాం. అడవిలోని అందాలను, అంటే ఇంకా కొద్దో గొప్పో మిగిలినవి, మిగిలినవి అంటే తప్పు, మిగిలించినవి. మానవులు ఎక్కడ కాలుపెడితే అక్కడ వినాశనమే అని మా మిత్రుడు చెప్పే మాటలు గుర్తొస్తున్నాయి. అయితే అందరు మానవులు నాశనం చేసేవారే కాదు ఈ ప్రపంచానికి మంచి చేసే వాళ్లూ ఉన్నారని మిత్రుడు పేర్లతో సహా వాళ్ల చేసిన మంచితో సహా చెబుతాడు వినేవాళ్లుంటే.

ఎదురుగా ఓ విచిత్ర జీవి, ఇంతలో హఠాత్తుగా ఒక పెద్ద ఆకారం, మనిషెత్తు ఉంది ఒక రూపం లేదు, చేతులు, కాళ్లు, తల, మొండెం ఇలా ఎలాంటి అవయవాలు లేవు.అయినా ముందుముందుకొస్తోంది స్పీడుగా, కోపంతో ఉన్నట్టుంది, బుసలు కొట్టినట్టు శబ్దం వినిపిస్తోంది కాని నోరు, ముక్కు లేవు మరి ఆ సౌండు ఎక్కడినుండి వస్తోందో సమఝౌతలేదు. అది మా వైపే వస్తోంది, మేము కొద్దిగా నిదానంగా నడుస్తున్నాం, పారిపోదామంటే కూడా భయంగా ఉంది. అసలు అదొక్కటే ఉందో ఇంకా తన వాళ్ల అంటే అలాంటి జీవాలు ఉన్నయేమో అన్న భయం లోలోన ఉంది. ఎక్కడినుండి అలాంటి జీవులు ఎక్కువ సంఖ్యలో వచ్చి మీదపడి చంపేస్తాయోనన్న అనుమానం, గందరగోళం. ఇంతలో అది 'ఆగండి, భయపడకండి.. నేను మిమ్మల్నేమీ చేయను' అనింది. మాకు ఆశ్చర్యంతో పాటు రకరకాల ఫీలింగులు కలిగాయి. అసలు ఆ జీవీ మాట్లాడుతుందని, అందులోనూ తెలుగులో మాట్లాడుతుందని తెలియదు. ఇంతకు అది స్త్రీ జంతువా, పురుష జంతువా అని కూడా తెలీకుండా ఉంది. మంచిదా, మంచోడా లేక చెడ్డదా, చెడ్డోడా అనుకుంటూనే మమ్మల్ని తినకపోతే చాలునని లోలోన అనుకుంటున్నాము. కొన్ని మాటలు బయటికే అనేస్తున్నాము.

అది మళ్ళీనోరు విప్పింది, అయితే మాకు నోరెక్కడా కనిపించలేదు. తనే మళ్లా ఇలా చెప్పింది "నేను అమీబాని" అని. ఎప్పుడో బడిలో చదువుకున్న అమీబా ఇలా మాకెదురై మాట్లాడుతుందని అనుకోనే లేదు. ఆ పాఠం చెప్పిన మా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు నరసింహారావు సారు గుర్తొచ్చారు. అమీబా మన పూర్వ అవతారమని, అది ఏకకణ జీవి అంటే మొత్తం శరీరం ఒకే కణమని, దానికి కాళ్ళు చేతులూ ఉండవని, ఒక ముద్దలా ఉంటుందని, కదలడానికి ఒక మిద్యాపాదాన్ని తానే తయారు చేసుకొని దాన్ని ముందుకు చాపి అందులోకి తన ముద్దలాంటి పదార్థాన్ని పంపించి, మళ్లీ ఇంకో మిద్యా పాదాన్ని తయారు చేసి అదే విధంగా తన పదార్థాన్ని అందులోకి పంపించి అలా అలా ముందుకు పోతుందని సారు చెప్పిన విషయాలు ఒక్కొక్కటీ గుర్తొస్తున్నాయి.



అమీబా తరువాత హైడ్రా గురించి చెప్పాడు సారు. అయితే అది కొద్దిగా అభివృద్ధి చెందిన జీవి. దానికి ఒకే కణం కానుండా ఎక్కువ కణాలుంటాయి అంటే బహుకణ జీవి అది. దాని శరీరం ఒక స్టెం అంటే కాండం మీద నిలబడి ఉంటుంది, దానికి టెంటకిల్స్ అంటే టెంటకిలములు అనే చేతులు, కాళ్ల లాంటి అవయవాలుంటాయి. వాటిని ముందుకు పంపి వాటి మీద నిలబడి, కాండాన్ని పైకెత్తి మళ్లీ ముందుకు వంచి పెట్టి దానిపై నిలబడుతుంది. అలా ముందుకు ముందుకు పోతుంటుంది. అది ఏకకణ జీవి కావచ్చు, బహుకణ జీవి కావచ్చు చలనమే జీవానికి ముఖ్యసూత్రం అని సారు చెప్పిన మాటలు గుర్తొస్తూ ఉన్నాయి. ఇంతలో ఆ అమీబా మళ్లీ మాట్లాడింది, హైడ్రాకంటే ముందు పుట్టిన నన్ను వదిలేసి మీరు అక్రమ కట్టడాలను పడగొట్టే పనికి హైడ్రా అని పేరు పెట్టుకుంటారా, ఎంత అన్యాయం? అందుకే నేను మీపై దాడి చేయడానికే వస్తున్నాను అంది. యాదగిరికి, నాకు భయమేసింది. పారిపోవడానికి లేదు, అక్కడే ఉండడానికీ లేదు. చెప్పండి ఎందుకలా చేశారు? అనేసరికి ఇంక సమాధానం చెప్పాల్సిందే, లేకుంటే మమ్మలిద్దరినీ మింగేస్తుందన్న భయంతో నోరు విప్పాల్సి వచ్చింది. 'అది కాదు అమీబా గారూ, హైడ్రా అంటే మీ తరువాత పుట్టిన ఆ హైడ్రా కాదు, ఇది హైదరాబాదు పేరుతో ముడిపడి ఉంది. హైదరాబాదు నగరాన్ని వరదలు, తుపానులు, భూకంపాలు మొదలైన ప్రకృతి వైపరీత్యాలనుండి కాపాడే సంస్థ అది. అందుకే హైడ్రా అన్న పేరు పెట్టాము కాని ఇంకోలా అనుకోవద్దు' అని చెప్పేసరికి అది కొద్దిగా శాంతించి నట్టుంది, ఆ బుసబుసలు ఆగిపో యాయి. 'అయినా అమీబా అని మీ పేరొచ్చేలా పెట్టల్సింది, బాగుంది మీ పేరు. మా ముఖ్యమంత్రికి చెప్పి పేరు మార్చే ఏర్పాటు చేస్తాము అమీబా గారు' అనేసరికి అది కొద్దిగా శాంతించింది.



'మాటలు బాగా నేర్చారు మీ మానవులు' అనింది. 'మీరూ మాట్లాడుతున్నారుగా' అన్నాడు యాదగిరి. 'నేను మీదగ్గర నేర్చుకున్నవే అవి' అనింది అమీబా. 'అయినా ఈర్ష్యా అసూయలు ఇవి మీకు కూడా ఉన్నాయా, అందుకే మాకూ వచ్చాయన్నాడు' యాదగిరి. 'ఎవరినుండి ఎవరికొచ్చాయన్నది కాదు, కాని ఇప్పుడు సరిచేయవలసినవి చూడండి' అంది అమీబా. అవును అవును అని వెనుకనుండి మాటలు వినిపించాయి. ఒక హైడ్రా, తన టెంటకిలములతో పల్టీలు కొట్టుకుంటూ వస్తోంది. 'నీవూ వచ్చేశావా' అనింది అమీబా, 'అవునంది' హైడ్రా. 'ఇకనుండైనా చెరువుల్లో, కాలువల్లో, నదుల్లో ఇండ్లు కట్టొద్దు. ప్రభుత్వ స్థలాలని ఆక్రమించొద్దు. దానివల్ల మీకే ఇబ్బంది. మీరే వరదల్లో మునిగిపోతారు. మరీ ముఖ్యంగా వరదలొచ్చినప్పుడు నువ్వా నేనా అని ఒకరినొకరు విమర్శించుకోవద్దు, మీ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నాయకుల్లాగ. అక్కడ కేరళలో చూడండి ముఖ్యమంత్రి ఇలాంటి సమయాల్లో అన్ని పార్టీల నాయకులని తన వెంట తీసుకుపోతారు, వాళ్లూ వస్తారు. ఎన్నికలప్పుడు మాత్రమే వాళ్ల పోట్లాటలు. ఇక్కడ ఐదేళ్లూ ఎన్నికల ప్రచారంలాగే సాగిపోతున్నాయి. ఇంకో ముఖ్య విషయం, వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను మాత్రమే పెట్టండి. లేదంటే ఇప్పటికే కాలుష్యంతో ఉన్న ట్యాంకుబండు, ఇతర చెరువుల్లో ఇంకా కాలుష్యాన్ని పెంచొద్దు. అడవుల్ని నరికితే ఇతర జంతువులు, మాతో పాటు మీరూ పోతారు. మేము జాగ్రత్తగా పెంచి పోషించిన ఈ భూమిని మీ తరువాత తరాలకు మంచి కానుకగా ఇవ్వండి. అంతే కాని వేడెక్కి పోయిన భూమిపై వాళ్లు కష్టాలు పడేలా చేయొద్దు' అంది అమీబా. నిజంగానే యాదగిరి, నేను అమీబా తెలివికి ఆశ్చర్యపోయాము. ఇక చీకటయిందని వాటికి సెలవు చెప్పి ఇంటికి బయలుదేరాము. 'మీ జీవితాలు చీకటిమయం కాకుండా చూసుకొండి అంది మళ్లీ'. ఆ ఏకకణ జీవికే ఈ భూమండలంపై అంత బాధ్యత ఉంటే మరి మనుషులకెంత ఉండాలి అనుకుంటూ మేము ఇల్లు చేరాం.

> 'ఇకనుండైనా చెరువుల్లో, కాలువల్లో, నదుల్లో ఇండ్లు కట్టొద్దు. ప్రభుత్వ స్థలాలని ఆక్రమించొద్దు. దానివల్ల మీకే ఇబ్బంది. మీరే వరదల్లో మునిగిపోతారు. మరీ ముఖ్యంగా వరదలొచ్చిన ప్పుడు నువ్వా నేనా అని ఒకరి నొకరు విమర్శించు కోవద్దు, మీ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నాయకుల్లాగ. అక్కడ కేరళలో చూడండి ముఖ్యమంత్రి ఇలాంటి సమయాల్లో అన్ని పార్టీల నాయకులని తన వెంట తీసుకుపోతారు, వాళ్లూ వస్తారు. ఎన్నికలప్పుడు మాత్రమే వాళ్ల పోట్లాటలు. ఇక్కడ ఐదేళ్లూ ఎన్నికల ప్రచారంలాగే సాగిపోతున్నాయి. ఇంకో ముఖ్య విషయం, వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను మాత్రమే పెట్టండి. లేదంటే ఇప్పటికే కాలుష్యంతో ఉన్న ట్యాంకుబండు, ఇతర చెరువు ల్లో ఇంకా కాలుష్యాన్ని పెంచొద్దు. అడవుల్ని నరికితే ఇతర జంతువులు, మాతో పాటు మీరూ పోతారు. మేము జాగ్రత్తగా పెంచి పోషించిన ఈ భూమిని మీ తరువాత తరాలకు మంచి కానుకగా ఇవ్వండి. అంతే కాని వేడెక్కి పోయిన భూమిపై వాళ్లు కష్టాలు పడేలా చేయొద్దు' అంది అమీబా.

కరెంటుతో జాగ్రత్త

గణేష్ మండపాల నిర్వాహకులకు సీఎమ్‌డీ సూచనలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం నిర్వాహకులు కచ్చితంగా భద్రతా ప్రమాణాలు పాటించాలని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ సూచించారు. శుక్రవారంనాడాయన డిస్కం ఉన్నతాధికారులతో ఈ అంశంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. డైరెక్టర్ ఆపరేషన్స్ డాక్టర్ నర్సింహులు, చీఫ్ ఇంజినీర్లు కే సాయిబాబా, వీ శివాజీ, పీ ఆనంద్‌తోపాటు సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. గణేష్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ కల్పిస్తున్నదని తెలిపారు. విద్యుత్ సిబ్బంది, సెక్షన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అదే సమయంలో సామాన్య ప్రజలు, భక్తులు, మండపాల నిర్వాహకులు విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలని కోరారు. మండపాలకు విద్యుత్ సరఫరా కనెక్షన్ కోసం సామాన్యులు స్తంభాలు ఎక్కకూడదనీ, సంస్థ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ పొందాలని చెప్పారు. ఐఎస్ఐ మార్క్ కలిగిన ప్రామాణిక విద్యుత్ వైర్లను మాత్రమే వాడాలనీ, ఎలాంటి జాయింట్ వైర్లు వాడవద్దని సూచించారు. దానితో పాటు తగిన కెపాసిటీ ఉన్న ఎమ్‌సీబీలను తప్పనిసరిగా వాడాలనీ, ఇది విద్యుత్ ప్రమాదాల నుంచి రక్షణ కల్పిస్తుందని వివరించారు. విద్యుత్ వైర్లు, కరెంటుపోల్స్‌తో పాటు ఇతర విద్యుత్ పరికరాలకు పిల్లల్ని దూరంగా ఉంచాలనీ, ప్రమాదవశాత్తు ఎవరికైనా కరెంట్ షాక్ తగిలితే వెంటనే వైద్య సహాయం అందించి, ఆ ప్రమాదం గురించి దగ్గర్లోని విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. కరెంటు వైరింగ్‌లో ఎక్కడైనా లీకేజీ ఉంటే, వర్షాలు కురిసినప్పుడు తేమ వల్ల షాక్ కలిగే అవకాశముటుందనీ, మండప నిర్వాహకులు ప్రతి రోజు తప్పనిసరిగా వైరింగ్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ లైన్లు తెగినా, లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వెంటనే 1912 లేదా 100 లేదా సమీప ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పూర్తి భక్తి శ్రద్ధలతో ప్రజలు వినాయకచవితి వేడుకలు చేసుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం నిధికి శ్రీచైతన్య భారీ విరాళం



విజయవాడ : రాష్ట్రంలో తీవ్ర వరదల వల్ల ఇబ్బందులకు గురైతున్న ప్రజలకు మద్దతును ఇచ్చేందుకు శ్రీచైతన్య విద్యా సంస్థలు ముందుకు వచ్చాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అండగా ఉంటామంటూ ఏపీ సీఎం సహాయ నిధికి రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చింది. ఈ మొత్తం విలువ చేసే చెక్కును సీఎం చంద్రబాబు నాయుడుకు శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్లు శ్రీధర్, నాగేంద్ర అందజేశారు. ఇప్పటికే శ్రీచైతన్య బృందం సహాయక చర్యల్లో పాల్గొంటూ వరద బాధితులకు అహారం పంపిణీ చేస్తుందని ఆ సంస్థ తెలిపింది.

కరెంటోళ్లు లంచం అడిగితే కంప్లైంట్ చేయండి

- సీఎమ్‌డీ ఆఫీస్‌లో ప్రత్యేక విభాగం : ముషాంఫ్ ఫారూఖీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ ఉద్యోగులు లంచం అడిగితే వినియోగదారులు నిర్భయంగా తమకు ఫిర్యాదు చేయాలని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్‌పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం సీఎమ్‌డీ కార్యాలయంలో ప్రత్యేక ఫోన్ నెంబర్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. వాట్సప్, ఎక్స్, ఫేస్‌బుక్ సహా అందుబాటులో ఉన్న సాంకేతిక మార్గాల ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఇటీవల విద్యుత్ ఉద్యోగులపై వచ్చిన పలు ఫిర్యాదుల ఆధారంగా ఇప్పటికే నలుగురు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నేరుగా ఇలాంటి ఫిర్యాదుల్ని పరిశీలించేందుకు సీఎమ్‌డీ ప్రధాన కార్యాలయంలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. "విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడానికి అత్యున్నత ప్రమాణాలను పాటిస్తుంది. కొంతమంది సిబ్బంది, అధికారులు అవినీతికి పాల్పడుతూ సంస్థకు చెడ్డపేరు తెస్తున్నారు. ఈ నేపథ్యంలో వినియోగదారుల సమస్యలు/ఫిర్యాదులు నేరుగా తీసుకొని వాటిని పరిష్కరించి అక్రమాలను అడ్డుకునేందుకు ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ఉద్యోగులు వినియోగదారులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించినా, విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా సహించేది లేదు"అని సీఎండీ హెచ్చరించారు. ఇప్పటికే నూతన సర్వీసుల మంజూరు, కేటగిరి మార్పు, టైటిల్ ట్రాన్స్‌ఫర్, బిల్లింగ్ లోపాలు ఇతర సేవలు పొందేందుకు సంస్థ వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో అవకాశం కల్పించామని వివరించారు.

విద్యుత్ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే 040 - 2345 4884 లేదా 7680901912 నంబర్లకు ఫోన్ చేయాలి. వాట్సప్ ద్వారా కూడా కంప్లైంట్ చేయొచ్చు

గిరిజన మహిళకు న్యాయం చేయాలి : ఐద్వా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆసిఫాబాద్ జిల్లా జైనూరులో గిరిజన మహిళపై ఆటో డ్రైవర్ అఘాయిత్యానికి పాల్పడి, ఆమె పై విచక్షణారహితంగా దాడి చేసి, కొట్టడాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణా రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దోషిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి వెంటనే కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గిరిజన మహిళను ఐద్వా బందం శుక్రవారం పరామర్శించింది. సూపరిటెండెంట్‌ని కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నట్టు నేతలు తెలిపారు. బాధిత మహిళకు మెరుగైన వైద్యం అందించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆమెకు, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలనీ, నిందితుడిని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు కె. ఎన్ ఆశలత, సహాయకార్యదర్శి ఎమ్. వినోథ, నాయకులు పద్మ వ్యవసాయ కర్మిక సంఘం నాయకులు బి. పద్మ తదితరులు ఉన్నారు.

మతోన్మాద ప్రమాదాన్ని హెచ్చరించిన ఏజీ నూరానీ

- ఎస్‌వీకే ఆన్‌లైన్ సంతాప సభలో ప్రొఫెసర్ హరగోపాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేశంలో మతోన్మాద ప్రమాదం ముంచుకొస్తున్న వైనాన్ని ఏజీ నూరానీ ముందుగానే పసిగట్టి హెచ్చరించారని ప్రొఫెసర్ హరగోపాల్ గుర్తు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయకోవిదుడు ఏజీ నూరానీ సంతాప సభను ఆన్‌లైన్‌లో జరిగింది. దీనికి ఎస్‌వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ ఏజీ నూరానీ భావాలను భయం లేకుండా స్వేచ్ఛగా చెప్పేవారని గుర్తు చేశారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ హిందూత్వ భావజాలాన్ని తన రచనల ద్వారా తీవ్రంగా వ్యతిరేకించేవారని చెప్పారు. ఎన్నో క్లిష్టమైన సమస్యలను సరళంగా వివరించే నైపుణ్యం ఆయన సొంతమని గుర్తు చేశారు. పర్యావరణ, సామాజిక వేత్త మేధాపాట్కర్ ఒక కేసులో ఓడిపోయినప్పుడు ప్రజా కోర్టులోకి వెళ్లాలని ఏజీ నూరానీ ధైర్యం చెప్పారని తెలిపారు. స్వేచ్ఛకు, అధికారానికి మధ్య ఘర్షణ తలెత్తినప్పుడు ఆయన స్వేచ్ఛ వైపే ఉండేవారని చెప్పారు. అటువంటి క్లిష్ట సమస్యలపై అనేక పుస్తకాలు రాశారని చెప్పారు. రాజ్యాంగానికి, ప్రజలకు మధ్య అనుబంధం బలపడితేనే మెరుగైన సమాజం నిర్మాణమవుతుందని బలంగా నమ్మేవారని చెప్పారు. బతికున్నంత కాలం ఆయన లౌకికవాదిగా ఫలప్రదమైన జీవితాన్ని గడిపారని తెలిపారు. దేశంలో మతసామర్యం కోసం అర్థవంతమైన చర్చలు చేసేవారని కొనియాడారు.

సమాజ మార్పు కోసం ప్రజాస్వామిక విలువలను కాపాడేందుకు ఆయన తపించారని గుర్తు చేశారు. దేశంలో రోడ్ ప్రమాదాలకు డ్రైవర్లే కారణమనే వాదన వచ్చినప్పుడు డ్రైవర్ల స్థితిగతులను అధ్యయనం చేసి ప్రభుత్వానికి కొన్ని సిఫారులు చేశారని తెలిపారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర అధ్యక్షులు జీ.విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ఏజీ నూరానీ చరిత్రకారుడిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత పరిస్థితులను బేరీజు వేసుకుని ఆయన కేసును విశ్లేషించేవారని చెప్పారు. సమాజంలో వస్తున్న మార్పులు ప్రజలకు అనుకూలంగా లేవని చెప్పారనీ, అప్రమత్తంగా ఉండాలని సూచించేవారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలను ప్రభుత్వాలు గుర్తించకపోయినా ఆయన ప్రజలకు దగ్గరగా ఉండేందుకే ఇష్టపడేవారని కొనియాడారు.

సర్వే అకాడమీలో శిక్షణ

- దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సర్వే అకాడమీ ఆఫ్ తెలంగాణలో శిక్షణ కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ సర్వే ట్రైనింగ్ అకాడమీ జాయింట్ డైరెక్టర్ ఎ.భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు వారాల పాటు శిక్షణకు ఎమ్‌టెక్ సివిల్, బీటెక్ సివిల్, డిప్లొమో సివిల్, ఐటీఐ డ్రాఫ్ట్ మెన్ సివిల్ విద్యార్హత కలిగిన వారు 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం మొబైల్ నెంబర్ 88788 01888లో సంప్రదించవచ్చు.

డెంగ్యూతో విద్యార్థిని మృతి



నవతెలంగాణ-బిచ్కుంద

డెంగ్యూ జ్వరంతో పరిస్థితి విషమించి విద్యార్థిని మృతిచెందింది. ఈ ఘటన కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో జరిగింది. బిచ్కుంద మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న మండల కేంద్రానికి చెందిన చాప్ల సిద్దేశ్వరి(13)కి జ్వరం వచ్చింది. జూన్ నెలలో అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు నిజామాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. చికిత్స అనంతరం సిద్దేశ్వరి కోలుకోవడంతో తిరిగి పాఠశాలకు వెళ్లింది. ఆగస్టు నెలలో సిద్దేశ్వరికి డెంగ్యూ జ్వరం వచ్చింది. కుటుంబ సభ్యులు నిజామాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స అందించారు. కానీ ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో హైదరాబాద్‌కు తరలించి ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. అక్కడ పరిస్థితి విషమించి విద్యార్థిని గురువారం మృతిచెందింది. మండల కేంద్రంలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు.

ఒకట్రెండు నెలల్లో ఉస్మానియా ఆస్పత్రి భవనానికి శంకుస్థాపన

మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే ఒకట్రెండు నెలల్లోనే ఉస్మానియా జనరల్ ఆస్పత్రి నూతన భవనానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రాంగణంలో రూ.121 కోట్లతో జూనియర్ డాక్టర్ల కోసం నూతనంగా నిర్మించనున్న హాస్టల్ బిల్డింగ్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా ఆస్పత్రిలో సిబ్బంది, మౌలిక సదుపాయాలు, ఇతర కొరత ఉన్నా తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆ ఆస్పత్రి ప్రతిష్టను కాపాడుతూ పూర్వ వైభవం తెచ్చేందుకు అంకితభావంతో పని చేయాలని వైద్య సిబ్బందికి పిలుపునిచ్చారు.

30 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను జూడాలు ఓపికతో సాధించుకున్నారని అభినందించారు. నూతన హాస్టల్ భవనం, ఏ నెలకు ఆ నెల ఉపకారవేతనాల చెల్లింపును ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించిందని గుర్తుచేశారు. 32 ఎకరాల్లో రూ.2000 కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనం రాబోతుందని చెప్పారు. పదేండ్లలో గత ప్రభుత్వం చేయని పనులను చేసి చూపెడుతున్నామని తెలిపారు. కోర్టులో కేసు ఉన్నప్పటికీ తాము కొత్త స్థలంలో నిర్మించేందుకు తీసుకున్న నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. నూతన హాస్టల్ బిల్డింగ్‌కు నిధులు విడుదల చేసినందుకు జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వానికి ధన్యవాదాలు



282 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు

ఉస్మానియా మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఎంపికైన 282 మంది మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. వీరు కాకుండా 1,284 మందిని నియమించడానికి నోటిఫికేషన్ జారీ చేసినట్టు తెలిపారు. వారు కూడా త్వరలోనే నియామక పత్రాలు అందుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. 1,300 పోస్టులను మరో ఏడాదిలో నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జెడ్ చొంగ్తూ, టీఎస్‌ఎంఐడీసీ ఎండీ హేమంత్ కుమార్, డీఎంఈ వాణి, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి

- పలువురి సంతాపం
- స్వగ్రామంలో అంత్యక్రియలు



నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మాయిపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి చెందారు. బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడు తున్న ఆయన కొంతకాలం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందారు. పరిస్థితి విషమించ డంతో శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులు భువనగిరికి తరలించారు.

తెలంగాణ ఉద్యమ కారుడిగా జిట్టా బాలకృష్ణారెడ్డికి గుర్తింపు ఉంది. టీఆర్‌ఎస్ ఆవిర్భావం తర్వాత జిట్టా పార్టీ అనుబంధ యువజన సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. కానీ, 2009 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టికెట్ దక్కకపోవడంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తక్కువ ఓట్లతో ఓడిపోయారు. 2014, 2018 ఎన్నికల్లోనూ పోటీ చేసిన ఆయన ఓటమి చవి చూశారు.

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం

జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి పట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సందేశం పంపారు.

పలువురి సంతాపం

జిట్టా మృతదేహాన్ని నేరుగా భువనగిరి పట్టణ పరిధిలోని ఫామ్‌హౌస్‌కు తరలించి ప్రజల సందర్శ నార్థం ఉంచారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు తన్నీరు హరీశ్‌రావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంపీలు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండ రామ్, తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, తెలంగాణ ఉద్యమకారులు చెరుకు సుధాకర్‌గౌడ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ సందర్శించి నివాళి అర్పించారు. మాజీ జెడ్పీ చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రంథాలయ సంస్థల మాజీ జిల్లా చైర్మెన్ జడల అమరేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి పాండు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, కళాకారులు నివాళు లర్పించారు.

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పేరబోయిన నర్సింహ, ముత్యాల జలంధర్ సంతాపం తెలిపారు. అనంతరం ఫామ్‌హౌస్ నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర జిట్టా సొంత గ్రామమైన బొమ్మాయిపల్లి వరకు సాగింది. అక్కడే దహన సంస్కారాలు నిర్వహించారు.

మంచి మిత్రుడిని కోల్పోయా

సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంచి మిత్రుడిని, సన్నిహితుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను ఐక్యం చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన కుటుంబసభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

రాష్ట్ర సాధనలో జిట్టా పాత్ర మరువలేనిది: కేసీఆర్

తెలంగాణ ఉద్యమ కారుడు, పార్టీ సీనియర్ నేత, జిట్టా బాలకష్టారెడ్డి మరణం పట్ల బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. రాష్ట్ర సాధన కోసం సాగిన పోరాటంలో జిట్టా క్రియాశీల కంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆయన మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిట్టా కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అంకిత భావంతో పనిచేసే వ్యక్తి : దత్తాత్రేయ

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణరెడ్డి ఏ పనిచేసినా అంకిత భావంతో చేసేవారని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువజన నాయకునిగా అనేక కార్యక్రమాలు నిర్వహించి తనను ఆహ్వానించే గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు

జిట్టా మరణం బాదాకరం: కేటీఆర్, హరీశ్

జిట్టా బాలక్ష్ణారెడ్డి మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. ఆయన మతి పార్టీకి తీరని లోటని అన్నారు. సొంత ఆస్తులను కూడా లెక్క చేయకుండా తెలంగాణ ఉద్యమ నిర్మాణానికి తన వంతు కృషి చేశారని గుర్తు చేశారు. జిట్టా ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

జేఎల్ నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి

- 30 వరకు దరఖాస్తుల స్వీకరణ
- ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లు (జేఎల్) నుంచి డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందడానికి అర్హులైన అధ్యాపకుల నుంచి ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 30 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. 2023, ఫిబ్రవరి ఆరో తేదీ నాటికి మూడేండ్ల సర్వీసు ఉన్న వారే దరఖాస్తు చేసేందుకు అర్హులని వివరించారు. అర్హులైన జూనియర్ లెక్చరర్లు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారికి సంబంధించిన సబ్జెక్టుల్లో పీజీలో 55 శాతం మార్కులు సాధించాలని కోరారు. నెట్, స్లెట్‌తోపాటు పీహెచ్‌డీ కలిగి ఉండాలని తెలిపారు. అన్ని అర్హతలున్న వారిలో సీనియార్టీ ఆధారంగా ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. గతంలో జేఎల్ నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొంది తిరిగి జూనియర్ లెక్చరర్‌గా వెళ్లిపోయిన వారు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు కాదని వివరించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లైబ్రరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లు (పీడీ)గా పనిచేస్తున్న వారు డిగ్రీ కాలేజీల్లో లైబ్రరియన్లు, పీడీలుగా పదోన్నతి పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అతి త్వరలో డీఎస్సీ ఫలితాలు!

- తుది కీ, తుది రెస్పాన్స్ షీట్ల విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ) రాతపరీక్షలకు సంబంధించిన తుది కీతోపాటు తుది రెస్పాన్స్ షీట్లను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండితులు, సెకండరీ గ్రేడ్ టీచర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులకు సంబంధించిన ప్రశ్నాపత్రాలకు మాధ్యమాల వారీగా వేర్వేరుగా తుది కీని విడుదల చేశామని తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలు www. schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచామని పేర్కొన్నారు. అతి త్వరలోనే డీఎస్సీ రాతపరీక్షల ఫలితాలను విడుదల చేసే అవకాశమున్నది. జులై 18 నుంచి ఆగస్టు ఐదో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేయగా, 2,45,263 (87.61 శాతం) మంది అభ్యర్థులు రాతపరీక్షలకు హాజరయ్యారు. 34,694 (12.39 శాతం) మంది గైర్హాజర య్యారు. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.

రాష్ట్రంలో 29 వరద ప్రభావిత జిల్లాలు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

హైదరాబాద్: రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో 29 జిల్లాలను వరద బాధిత జిల్లాలుగా ప్రకటిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ఇప్పటికే నాలుగు జిల్లాలను వరద ప్రభావిత జిల్లాలుగా ప్రకటించి వెంటనే తగు సహాయ పునరావాస చర్యలు చేపట్టేందుకు సంబంధిత జిల్లా కలెక్టర్లకు నిధులను విడుదల చేసినట్టు తెలిపారు. అదేవిధంగా మిగిలిన 25 జిల్లాలకు రూ.మూడు కోట్ల చొప్పున సంబంధిత జిల్లా కలెక్టర్లకు నిధులను విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. భారీ వర్షాలు, వరదల వల్ల సంభవించిన నష్టాలపై సవివర నివేదికను సోమవారం మధ్యాహ్నంలోగా సమర్పించాలని కోరుతూ శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్లతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకష్ణారావు, అరవింద్ కుమార్, వికాస్ రాజ్ లతోపాటు పలువురు ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ఈ టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 3వ తేదీల మధ్య కురిసిన భారీ వర్షాల వల్ల నమోదైన వర్షపాతం ఆధారంగా ఈ 29 జిల్లాలను వరద బాధిత జిల్లాలుగా ప్రకటించినట్టు వెల్లడించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సిరిసిల్ల జిల్లాలు మినహా అన్ని జిల్లాలను వర్ష ప్రభావిత జిల్లాలుగా ప్రకటించినట్టు వివరించారు. ఈ జిల్లాలకు వెంటనే తగు తక్షణ పునరావాస చర్యలను చేపట్టేందుకు జిల్లాకు రూ. మూడు కోట్ల నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని ఆమె తెలిపారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ నియమ నిబంధనలను అనుసరించి ఈ నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాలు వరదల వల్ల ఏర్పడ్డ నష్టాలపై, చేపట్టాల్సిన పునరావాస కార్యక్రమాలు, అందించాల్సిన సహాయం, పునర్నిర్మాణ కార్యక్రమాలపై సీఎం అధ్యక్షతన సోమవారం ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. వరదలు, వర్షాల వల్ల జరిగిన నష్టాల వివరాలను నిర్ణీత నమూనాలో సమర్పించేందుకుగాను జిల్లాల వారీగా సీనియర్ అధికారులను ప్రత్యేకంగా నియమిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 29 మంది మరణించారని వీరికి ఎక్స్‌గ్రేషియా అందించేందుకు వివరాలు పంపాలని తెలిపారు. జిల్లాల వారీగా జరిగిన పంట నష్టం, పాడి పశువుల మరణాలు, ఇతర వ్యవసాయ సంబంధిత నష్టాల వివరాలతో పాటు దెబ్బతిన్న రాష్ట్ర, జిల్లా, పంచాయతీ రహదారుల వివరాలు, దెబ్బతిన్న కల్వర్టులు బ్రిడ్జిలు, పాఠశాల భవనాలు, తాగునీటి సరఫరా పైప్ లైన్‌ల వివరాలతో కూడిన నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

వరద సాయంగా 3 నెలల జీతం అడ్వాన్సుగా ఇవ్వండి

- టీజీఎస్‌ఆర్టీసీ ఎమ్‌డీకి ఎస్‌డబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల ఇండ్లు కోల్పోయి, నిరాశ్రయులు అయిన ఆర్టీసీ కార్మికులకు మూడు నెలల జీతం అడ్వాన్సుగా ఇవ్వాలని టీజీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌ను కోరింది. ఈ మేరకు బస్‌భవన్‌లోని ఎమ్‌డీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించినట్టు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు తెలిపారు. గత వారం రోజులుగా రాష్ట్రంలో కురిసిన వర్షాలు, వరదల వల్ల ఆర్టీసీ కార్మికుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. ప్రధానంగా మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా వర్ష ప్రభావం తీవ్రతకు అనేకమంది ఆర్టీసీ కార్మికుల ఇండ్లు కూడా మునిగిపోయి, బురదమయం అయ్యాయని తెలిపారు. కొంతమంది ఆర్టీసీ కార్మికులు డ్యూటీలో ఉండడంతో వారి కుటుంబ సభ్యులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వేరే ప్రాంతాలకు తరలివెళ్లారనీ, ఇండ్లలోని ముఖ్యమైన సామాన్లను భద్రపరచుకునే అవకాశం కూడా దొరకలేదన్నారు. వరద సహాయంగా ఆర్టీసీ కార్మికులకు మూడు నెలల జీతాన్ని అడ్వాన్స్ రూపంలో ఇచ్చి, 10 నెలల్లో రికవరీ చేసుకొనేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. దీనివల్ల ఆయా కార్మికుల కుటుంబాలు పునరావాసం పొందేందుకు సహకరించినట్టు అవుతుందని సూచించారు.

విద్యార్థుల సంక్షేమానికే తొలి ప్రాధాన్యత

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలను పరిష్కరించేలా అంతా కృషి చేయాలన్నారు. పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేశామని చెప్పారు. బోధన, ఇతర సిబ్బందికి సంబంధించి ఇంకా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలంలో టీచర్లు, వార్డెన్లు పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. విద్యార్థులు హాస్టళ్లు విడిచి వాగుల వద్దకు, అటవీ ప్రాంతాల్లోకి వెళ్లకుండా చూడాలని చెప్పారు. వారు జ్వర బారిన పడితే ఇంటికి పంపకుండా వసతి గృహాల్లోనే మెరుగైన వైద్యం అందించాలన్నారు. అమ్మ ఒడిలా, సొంత ఇంటిలా విద్యార్థులు భావించే స్థాయిలో హాస్టళ్లను తీర్చిదిద్దాలని సూచించారు. నాణ్యమైన వేడి బోజనాన్ని, వేడి చేసి చల్లార్చిన తాగు నీటిని విద్యార్థులకు అందజేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆహార మెనూను వసతి గృహాల్లో అమలు చేయాలన్నారు. సరుకుల సరఫరా సరిగా లేకపోతే టెండర్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రత్యేక పరిస్థితుల్లో విద్యార్థుల భోజన అవసరాల కోసం టీచర్లు ఖర్చు చేయాల్సి వస్తే.. ఆ నిధులను ఐటీడీఏల ద్వారా ప్రత్యేకంగా చెల్లించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. అందుకే ఖర్చుకి వెనకాడకుండా.. విద్యార్థుల బాగోగులే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలన్నారు. చిన్న చిన్న సమస్యలను బూతద్దంలో పెట్టి చూపే ప్రయత్నాలు జరుగుతు న్నాయనీ, ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు, ఉద్యోగుల స్థైర్యాన్ని దెబ్బ తీసేందుకు కొందరు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టీచర్లు, వార్డెన్లు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవరించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేననీ,..అందుకే మానవత్వాన్ని జోడించి మంచి విద్యను, నాణ్యమైన సేవలను అందించాలని కోరారు. ఉన్నతాధికారులు తరచూ వసతి గహాలను సందర్శించాలని సూచిం చారు. ప్రతిరోజు డ్యూటీ టీచర్ ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉందనీ, అందుకే ఎస్టీ విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని మంత్రి సీతక్క ఈ సందర్భంగా తెలిపారు.

జెఎన్‌జేతోపాటు మిగతా జర్నలిస్టులకు ఇండ్లస్థలాలివ్వాలి

- సీఎంకు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

హైదరాబాద్‌లోని జెఎన్‌జే జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం చొరవతీసుకుని జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు కేటాయించడం పట్ల సీఎంకు, ప్రభుత్వానికి దన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఈనెల ఎనిమిదిన హైదరాబాద్‌లో రవీంద్రభారతిలో సీఎం జర్నలిస్టుల సమ్మేళనాన్ని నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జెఎస్‌జేకు స్థలం అప్పగింత ఉత్తర్వులను అందజేయడంతోపాటు మిగతా జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలకు, సొసైటీల్లో లేని జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇచ్చేందుకు అవసరమైన కొత్త విధానాన్ని ముఖ్యమంత్రి ప్రకటించాలని కోరారు. దాదాపు 40 ఏండ్ల తర్వాత రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇండ్లస్థ లాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. హైదరాబాద్‌తోపాటు జిల్లాలు, మండలాల్లో జర్నలిస్టులకు ఇండ్లస్థ లాలు ఇవ్వాలని కోరారు. ఈమేరకు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

సీఎం సహాయనిధికి విరాళాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వరదబాధితులను ఆదుకునేందుకు పలువురు ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందించారు. జీఎంఆర్ గ్రూపు రూ.2.50 కోట్లు, కెమిలాయిడ్స్ కంపెనీ చైర్మెన్ రంగరాజు రూ.ఒక కోటి, శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు రూ.ఒక కోటి, విర్కో ఫార్మా రూ.ఒక కోటి, అపోలో హాస్పిటల్స్ జేఎండీ సంగీతారెడ్డి రూ.ఒక కోటి విరాళాలు అందజేశారు. తెలుగు రాష్ట్రాల్లో వరదబాధితులను ఆదుకునేందుకు రూ.ఒక కోటి విరాళంగా ఇస్తున్నట్టు సురేష్ ప్రొడక్షన్స్ ప్రతినిధులు వెంకటేశ్ దగ్గుబాటి, రానా దగ్గుబాటి తెలిపారు. ఆర్వీఆర్ ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ ఎండీ రాయల రఘు రూ.ఒక కోటి విరాళాన్ని అందజేశారు.

కార్పొరేషన్లు విరాళాలివ్వాలి :సీఎం రేవంత్

తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రూ.రెండు కోట్ల విరాళాన్ని అందజేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. మిగిలిన కార్పొరేషన్లు కూడా విరాళాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. కార్పొరేషన్ చైర్మెన్ పొందెం వీరయ్య రూ.2 కోట్ల చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు.

ప్రయివేటు టీచర్లు, లెక్చరర్ల సంక్షేమానికి ప్రత్యేక విధానం కావాలి

టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర సదస్సులో ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి

టీచర్లు, లెక్చరర్లు, ప్రిన్సిపాళ్లకు ఉత్తమ గురువులుగా సన్మానం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల సంక్షేమానికి ప్రత్యేక విధానం కావాలని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ విధానాన్ని రూపొందించే దిశగా కృషి చేయాలని కోరారు. తెలంగాణ ప్రయివేట్ టీచర్ల లెక్చరర్ల ఫెడరేషన్ (టీపీటీఎల్ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన లింబాద్రి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులది కీలకపాత్ర ఉందని చెప్పారు. విద్యారంగ ప్రగతి, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందిని రిజిస్ట్రేషన్ చేయాల్సిన అవసరముందని చెప్పారు. వారికి ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. ఉన్నత విద్యామండలిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య బీమా కల్పించామని గుర్తు చేశారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. విద్యార్థులకు టీచర్లు రోల్‌మోడల్‌గా ఉండాలని సూచించారు. ప్రయివేటు టీచర్లు, లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఉంటుందని చెప్పారు. విజ్ఞాన దర్శిని వ్యవస్థాకులు, రాష్ట్ర అధ్యక్షులు టి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆలోచనను రేకెత్తించేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలని అన్నారు. వారిని మర యంత్రాలుగా తయారు చేయొద్దని కోరారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటుపడుతున్నారనీ, దాన్ని నిర్మూలించాలని డిమాండ్ చేశారు. బాలోత్సవం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కావొద్దనీ, సమాజాన్ని అధ్యయనం చేసి విద్యార్థులకు బోధించాలని చెప్పారు. ఉపాధ్యాయుల్లేకుండా భవిష్యత్తులో ఏఐ ద్వారా రోబోలతో బోధన సాగించాలన్న ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. ఏఐ, గూగుల్, ఆన్‌లైన్ బోధన ఏదైనా ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదన్నారు. అనురాగ్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మహీపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్కుల కోసం మార్పు కోసం బోధించాలని చెప్పారు. ప్రొఫెసర్ వినయ్‌బాబు మాట్లాడుతూ నూతన విద్యావిధానం-2020ని అధ్యయనం చేయాలని సూచించారు. అందరికీ ఉచిత విద్య అందించాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని చెప్పారు. రాష్ట్రంలో 24 లక్షల కోట్ల విద్యావ్యాపారం జరుగుతున్నదని విమర్శించారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు బాగుపడుతున్నాయని అన్నారు. కానీ వాటిలో పనిచేస్తున్న వారు సరైన జీతాలు, ఇతర సౌకర్యాల్లేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధ్యక్షత వహించిన టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ, కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంవత్సరం మధ్యలో తొలగించొద్దనీ, రక్షణ కల్పించాలని కోరారు. ప్రభుత్వ సెలవులన్నీ ప్రయివేటు విద్యాసంస్థల్లో వర్తింపచేయాలని చెప్పారు. ప్రమాదం జరిగితే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని అన్నారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారికి రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. అనంతరం ప్రయివేటు విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులను ప్రశంసాపత్రం, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, టీపీటీఎల్ఎఫ్ నాయకులు కొమ్ము విజయ్‌కుమార్, పుట్టపాగ విజయ్, సైదులు, యువరాణి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే హెల్ప్‌లైన్ 139 వాడుకోండి

ప్రయాణీకులకు ద.మ.రైల్వే విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రైల్వేకు సంబంధించిన అన్ని రకాల ఫిర్యాదులు, సహాయం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 139కి ఫోన్ చేసి సేవల్ని వినియోగించుకోవాలని దక్షిణ మధ్య రైల్వే శుక్రవారంనాడొక పత్రికా ప్రకటన ద్వారా తెలిపింది. రైల్వేతో సంప్రదింపులను సులభతరం చేయడానికి అన్ని రకాల హెల్ప్ లైన్ నెంబర్లను ఏకీకృతం చేస్తూ, వన్ స్టాప్ కాంటాక్ట్‌గా "139" హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. 139 హెల్ప్‌లైన్ ఫోన్ నెంబర్ 12 భాషల్లో అందుబాటులో ఉన్నదనీ, ప్రయాణీకులు ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐవీఆర్ఎస్) ను ఎంచుకుని, కాల్-సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో నేరుగా మాట్లాడవచ్చని వివరించారు.

సీఎంతో మాదిగ మేధావుల భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డితో మాదిగ మేధావులు భేటీ అయ్యారు. శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని మాదిగ, మాంగ్, చమర్, అనుబంధ కులాల గ్లోబల్ ఇంటలెక్చువల్ ఫోరమ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఫోరమ్ జాతీయ అధ్యక్షులు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కె. బాబు రావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు కె.రత్న ప్రభ, డాక్టర్ విద్యాసాగర్ తదితరులున్నారు.

సచివాలయంలో గురువారం కేంద్ర ప్రభుత్వ మాజీ సెక్రెటరీ ఆర్.హెచ్.ఖాజా, బీహెచ్ఈఎల్ సీఎండీ కె.సదాశివ మూర్తి తదితరులు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎప్పటిలాగే ఆలస్యంగా

కేంద్ర బృందాలు

- వరద నిధుల వాడకంలో మెలిక !
- బాధితులకు సాయం అందేనా !?



(ఫైల్)

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలోని వరదలను పరిశీలించేందుకు ఎప్పటిలాగే మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు కదిలింది. అయితే నిధుల విడుదలలో మెలిక పెట్టినట్టుగా కనిపిస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయం, నీటిపారుదల, రోడ్లు, పంట నష్టాలు, ఇతరాలు అన్ని కలిపి దాదాపు రూ. 5438 కోట్ల మేర నష్టం జరిగినట్టు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. కాగా కేంద్రం తెలుగు రాష్ట్రాలకు రూ.3300 కోట్లు విడుదల చేసినట్లు వార్తలొచ్చాయి. తక్షణ సహాయక చర్యల కోసం ఈ నిధులు విడుదల చేసినట్టు కేంద్రం ప్రకటించింది. ఇందులో తెలంగాణ వాటా ఎంత అనేది స్పష్టం చేయలేదు. వరదల నేపథ్యంలో కేంద్రం ఇచ్చిన హామీలు సైతం సరిగ్గా అమలు కాలేదు. ఇంటర్ మినిస్ట్రీయల్ కేంద్ర బృందాల(ఐఎంసీటీ)ను పంపడంలో తీవ్ర జాప్యం జరిగింది. రాష్ట్రానికి ఎన్‌డీఆర్ఎఫ్ టీమ్‌లతోపాటు అవసరమైన హెలికాప్టర్లు కేటాయించలేదు. భారీ వర్షాలు ప్రారంభమైన నాలుగు రోజుల తర్వాత రెండు వైమానిక దళ హెలికాప్టర్లను ఆలస్యంగా రంగంలోకి దింపింది. రాష్ట్రవ్యాప్తంగా 40 సెంటీమీటర్ల వర్షం కురిసిన నేపథ్యంలో భారీనష్టం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పర్యటించిన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చౌహాన్ వరద బాధితులను ఆదుకునే విషయమై సావుకబురు చల్లగా చెప్పారు. ప్రకటించిన సాయంలో కేంద్రం నిధులు కూడా ఉన్నాయడం గమనార్హం. అంటే రాష్ట్రం ఖర్చుపెడితేనే కేంద్రం ఇస్తుందని చెప్పకనే చెప్పినట్టుగా అనిపిస్తున్నది. రెండు రోజుల క్రితం గతంలో ఇచ్చిన నిధులకు సంబంధించి లెక్క చెప్పాలంటూ కేంద్ర హోంశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. అలాగే జాతీయ విపత్తు నిర్వహణ చట్టం, 2015 ప్రకారం నిధులు ఇవ్వకుండా షరతులు విధిస్తున్నది. వంద శాతం రాష్ట్ర విపత్తు సహాయ నిధి(ఎస్‌డీఆర్ఎఫ్) నిధులను వాడితేనే జాతీయ విపత్తు సహాయ నిధి(ఎన్‌డీఆర్ఎఫ్) నిధులు వాడుకోవడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఇదిలావుండగా భారీ నష్టం నేపథ్యంలో కొత్తగా నిధులు మంజూరు చేయకుండా, గత ఏడాదికి సంబంధించి ఎస్‌డీఆర్ఎఫ్‌కు చెందిన రూ. 1360 కోట్లను వాడుకోవాలని చెప్పడం వెనుక పరమార్థం ఏమిటో కేంద్రమే చెప్పాలి. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ఉదారంగా ఆదుకోవాల్సిన కేంద్ర సర్కారు, నిబంధనల పేరుతో బీజేపీయేతర పాలిత రాష్ట్రాలపై కత్తికడుతున్నది. ప్రభుత్వాలను ప్రజల్లో పలుచన చేసే కుత్సిత రాజకీయాలకు ఒడిగడుతోంది. 14వ, 15 ఆర్థిక సంఘాల మార్గదర్శకాలను తుంగలో తొక్కింది. విపత్తులకు సంబంధించి 80 శాతం నిధులు కేంద్రమే భరించాలని ఆర్థిక సంఘాలు గతంలోనే చెప్పినా, మోడీ సర్కారు చెవికెక్కడం లేదు. రాష్ట్రాల నుంచి నివేదికలు రాకున్నా, కేంద్రం ఐఎంసీటీ బృందాలను పంపి సర్వే చేయించాలనే నిబంధలనూ పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసినా కూడా యుద్ధప్రాతిపదికన ఐఎంసీటీ బృందాల ద్వారా వేగంగా వరద నష్టాలను అంచనా వేయించడంలో విఫలమైంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో వరద పరిస్థితి పరిశీలించేందుకు కనీసం ఏరియల్ సర్వే కూడా జరగకపోవడం గమనార్హం.

ఏచూరి త్వరగా కోలుకోవాలి

- ఎంపీ మల్లు రవి, మాజీమంత్రి కేటీఆర్ ఆకాంక్ష

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లంగ్స్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి త్వరగా కోలుకోవాలని ఎంపీ మల్లురవి ఆకాంక్షించారు. సిద్ధాంతాలపై నిబద్ధత ఉన్న గొప్ప నాయకులని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కమ్యూనిస్టు అని తెలిపారు. కుల, మతాలు అనే తారతమ్యాం లేకుండా ప్రజాస్వామ్యం కోసం పరితపిస్తారని గుర్తు చేశారు. నమ్ముకున్న సిద్ధాంతం లక్ష్యసాధన కోసం, పేదల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించారని తెలిపారు. సీతారాం ఏచూరి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు మాజీ మంత్రి కేటీఆర్ ఆకాంక్షించారు.

CONTAINE TECHNOLOGIES LIMITED

CTPL Ideas Allowed — An ISO 9001 - 2015 Company

Regd. Office: H. No. 3-13-142/ 341P, 342, Gokul Nagar Marriguda, Mallapur, Secunderabad,Hyderabad-500076,Telangana, India
CIN: L72200TG2008PLC061063
Website: https://containe.in/; E-mail: cs@containe.in

16వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా

1. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క సభ్యుల 16వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) తేది:30,సెప్టెంబర్,2024,సోమవారం మ.గం.1-00కు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: ఇంటి నెం.3-13-142/341పి, 342, గోకుల్ నగర్, మర్రిగూడ, మల్లాపూర్, సికింద్రాబాద్, హైదరాబాద్ చిరునామా వద్ద నిర్వహించబడును.

2. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 (లిస్టింగ్ రెగ్యులేషన్స్) మరియు దీనితో పాటుగా చదవదగిన కార్పొరేట్ వ్యవహారా ల మంత్రిత్వ శాఖ వారి ద్వారా జారీ చేయబడిన ("ఎంసిఏ") సర్క్యులర్స్‌కు సమ్మతిగా అనగా సర్క్యులర్స్ తేదీ:8,ఏప్రిల్,2020, 13,ఏప్రిల్,2020, 5,మే,2020, 5,మే,2022 మరియు 28,డిసెంబర్,2022 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్ ('సెబి') తేది:12,మే,2020, 13మే,2022 మరియు 5,జనవరి,2023 (వీటన్నింటిని కలుపుకొని 'సర్క్యులర్స్'గా పిలవాలి) ప్రకారం ఏజీఎం నిర్వహించబడును.ఏజీఎం నోటీసుతో పాటుగా 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికను ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా సభ్యులందరికీ అనగా ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను కంపెనీ/డిపాజిటరీల వద్ద రిజిస్టర్ చేసుకున్నారో వారందరికీ పంపించడం జరిగింది. ఏజీఎం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://containe.in/results-reportsవద్ద మరియు వార్షిక నివేదిక https://containe.in/results-reports వద్ద అందుబాటులో ఉంటుంది.

3. కంపెనీలో వాటాలను భౌతికంగా కల్గివున్న సభ్యులంతా వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను, పేరు, రెసిడెన్షియల్ చిరునామాను కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయినటువంటి investor@cameoindia.com వద్ద పంపించాలి లేదా లెటర్ రూపంలో అయినట్టయితే మెసర్స్ కేమియో కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్, సుబ్రహ్మణియన్ బిల్డింగ్, నెం.1, క్లబ్ హౌస్ రోడ్డు, చెన్నై-600 002, తమిళనాడు, ఇండియా చిరునామాకు పంపించాలి.

4) కంపెనీలో భౌతిక రూపంలో వాటాలను కల్గివున్న వారు లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో కంపెనీలో 23,సెప్టెంబర్,2024 తేదీ నాటికి అనగా కటాఫ్ తేదీ నాటికి వాటాలను కల్గివున్న సభ్యులంతా వారి యొక్క ఓట్లను నోటీసులో పొందుపర్చబడిన నిబంధనలకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఓటును నమోదు చేయవచ్చును, ఈమేరకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్ఎల్) వారు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు, ఏజీఎం కంటే ఇతర ప్రదేశం వద్ద అనగా (రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా) ఓటింగ్ నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడమైనది.

సభ్యులంతా దిగువ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

ఎ) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం 27,సెప్టెంబర్,2024 తేదీన ఉ.గం.9-00 (ఐఎస్‌టి) ప్రారంభమవుతుంది.
బి) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం 29,సెప్టెంబర్,2024 తేదీన సా.గం.5-00 (ఐఎస్‌టి) ముగిస్తుంది.
సి) ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఓటు నిర్ధారణ కోసం లేదా ఏజీఎం కొనసాగుతున్న సమయానికి సంబంధించి ఓటు నిర్ధారణ కోసం కటాఫ్ తేదీగా 23,సెప్టెంబర్,2024 నిర్ణయించబడింది.

5) కంపెనీ నుంచి నోటీసు పొందిన సభ్యుడు మరియు కంపెనీలో కటాఫ్ తేదీ అనగా 23,సెప్టెంబర్,2024 నాటికి వాటాలను కల్గివున్న సభ్యుడు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్ helpdesk.evoting@cdslindia.com వద్ద అభ్యర్థనను పంపించి యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును లేదా 040-30722562/ 022-23023333 లేదా టోల్ ఫ్రీ నెంబర్ :1800-200-5533 వద్ద సంప్రదించాలి. ఏదేమైనప్పటికీ, ఒకవేళ సభ్యుడెవరైనా సిడిఎస్ఎల్ వద్ద ఇ-ఓటింగ్‌లో పాల్గొనేందుకు రిజిస్టర్ అయిఉన్నట్లయితే వారంతా ప్రస్తుతమున్న యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించుకొని ఓటింగ్‌లో పాల్గొనవచ్చును.

6) సభ్యులంతా దిగువ అంశాలను గమనించాల్సిందిగా కోరడమైనది.

ఎ) సిడిఎస్ఎల్ వారి ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ 29,సెప్టెంబర్,2024 తేదీన సా.గం.5-00కు నిలిపివేయబడుతుంది మరియు సభ్యుడెవరైనా ఒక తీర్మానంపై అప్పటికే ఓటు నమోదు చేసి ఉన్నట్లయితే అతడు/ఆమె దీన్ని మరోసారి మార్చేందుకు అనుమతించబడదు.
బి) ఏజీఎం కొనసాగుతున్న సమయంలో మాత్రమే బ్యాలెట్ పేపర్ విధానం ద్వారా ఓటు నమోదు చేసేందుకు అనుమతించబడును.
సి) ఏజీఎం కంటే ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసిన సభ్యుడు ఏజీఎంలో పాల్గొనవచ్చును కానీ మరోసారి ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఓటు నమోదు చేసేందుకు అనుమతించబడదు.
డి) సభ్యుల యొక్క రిజిస్టర్‌లో పేరు నమోదు చేయబడిన సభ్యుడు లేదా డిపాజిటరీల ద్వారా కటాఫ్ తేదీ నాటికి లబ్ధిదారుల యొక్క జాబితాలో పేరు నమోదయి ఉన్న సభ్యుడు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసేందుకు అర్హుడు అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఓటు నమోదు చేసేందుకు అర్హులని తెలియజేయనైనది.

7) ఇ-ఓటింగ్‌కు సంబంధించి సందేహాలున్నట్లయితే దయచేసి తరుచుగా అడిగిన ప్రశ్న జవాబులు అనగా (ఎఫ్ఏక్యూస్) మరియు ఇ-ఓటింగ్ మాన్యుయేల్ కోసం దయచేసిwww.evotingindia.comవద్ద సందర్శించాలి.దీన్ని హెల్ప్ సెక్షన్ వద్ద పొందవచ్చును లేదా helpdesk.evoting@cdslindia.comవద్ద మెయిల్ చేయాలి.

8) కంపెనీ యొక్క సభ్యుల యొక్క రిజిస్టర్ మరియు వాటాల బదిలీ పుస్తకాలు 24,సెప్టెంబర్,2024 నుంచి 30,సెప్టెంబర్, 2024 వరకు మూసివేయబడి ఉంటాయి.

కంటెయిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ కొరకు
సం/-
ఆనంద్ కుమార్ సీతాల
మేనేజింగ్ డైరెక్టర్

తేది :06-09-2024
ప్రదేశం : హైదరాబాద్

MOSCHIP TECHNOLOGIES LIMITED

Regd. Office: 7th Floor, My Home Twitza, TSIIC Hyderabad Knowledge City, Hyderabad, Telangana 500081,India. CIN: L31909TG1999PLC032184
Email: investorrelations@moschip.com; www.moschip.com
Phone:+91-040-66229292, Fax:+91-040-66229393

25వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు & ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా తేది.5 సెప్టెంబర్, 2024నాటి ఏజీఎం నోటీసు ("ది నోటీసు")లో పేర్కొన్న వ్యాపార నిర్వహణకు సంబంధించి వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ అదర్ ఆడియో విజువల్ మీన్స్ ("ఓఏవిఎం") ద్వారా మాత్రమే మోస్‌చిప్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క 25వ వార్షిక సర్వసభ్య సమావేశం("ఏజీఎం లేదా మీటింగ్") శనివారం, 28 సెప్టెంబర్, 2024న సా.50.00గం.లకు (ఐఎస్‌టి) నిర్వహించబడును.

సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ('సెబీ సర్క్యులర్స్')చే జారీచేసిన సర్క్యులర్ తేది.5 జనవరి, 2023తో చదవగల సర్క్యులర్ తేది.12 మే, 2022 మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఉమ్మడిగా 'ఎంసిఏ సర్క్యులర్లు'గా పేర్కొనబడును)చే జారీచేసిన ఇటీవలి సర్క్యులర్ తేది.28 డిసెంబర్, 2022, ఈ విషయంలో జారీచేసిన తదుపరి సర్క్యులర్స్‌తోసహా జనరల్ సర్క్యులర్ తేది.08 ఏప్రిల్, 2020, 13 ఏప్రిల్, 2020, 5 మే, 2020ను అనుసరించి కంపెనీ లేదా రిజిస్ట్రార్ &ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ('రిజిస్ట్రార్') మరియు డిపాజిటరీతో ఇమెయిల్ ఐడిలను నమోదుచేసిన అట్టి సభ్యులకు మాత్రమే ఎలక్ట్రానిక్ విధానం ద్వారా శుక్రవారం, 06 సెప్టెంబర్, 2024న వార్షిక రిపోర్టు 2023-24తోసహా 25వ ఏజీఎం నోటీసును కంపెనీ పంపించింది.

25వ ఏజీఎం యొక్క ఎక్స్‌ప్లేనెటరీ స్టేట్‌మెంట్ మరియు నోటీసు కలిగిన కంపెనీ యొక్క వార్షిక రిపోర్టు 2023-24 కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.moschip.com మరియు కెఫిన్‌టెక్ వెబ్‌సైట్: www.kfintech.com మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: www.bseindia.com నందు అందుబాటులో ఉంది.

కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 10 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42తో చదవగల కంపెనీల చట్టం, 2013 ("చట్టం") యొక్క సెక్షన్ 91ను అనుసరించి ఏజీఎం ఖాతాపై కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు శుక్రవారం, 20 సెప్టెంబర్, 2024 నుండి శనివారం, 28 సెప్టెంబర్, 2024 వరకు (రెండు రోజులతోసహా) మూసియుండును.

ఇమెయిల్ అడ్రెస్‌రిజిస్టరింగ్/ అప్‌డేటింగ్ విధానం:

సమయానుసారంగా సవరించిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 ('ది చట్టం')లోని సెక్షన్ 108 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు జనరల్ మీటింగ్‌పై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియాచే జారీచేసిన సెక్రటేరియల్ స్టాండర్డ్స్-2ను అనుసరించి ఏజీఎం వద్ద నిర్వహించబడు వ్యాపారాలకు సంబంధించి ఏజీఎం సమయంలో మరియు ఏజీఎంకు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని కంపెనీ దీని సభ్యులకు కల్పిస్తున్నది. ఇందుకోసం ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ వసతికి కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("కెఫిన్‌టెక్") వారిని కంపెనీ నియమించింది.

ఏజీఎం నోటీసులో పేర్కొన్న గమనికలు మరియు ప్రత్యేకంగా, వీసి/ఓఏవిఎం ద్వారా ఏజీఎంకు హాజరు అవుతున్న మరియు ఏజీఎం సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటును వినియోగించు విధానం, ఏజీఎంలో పాల్గొనుటకు సూచనలను అనుసరించాల్సిందిగా సభ్యులను కోరుతున్నారు మరియు గమనికలు దిగువ కలవు.

రిమోట్ ఇ-ఓటింగ్ వసతి దిగువ కాలవ్యవధిలో అందుబాటులో ఉండును.

ఇ-ఓటింగ్ ప్రారంభం	25 సెప్టెంబర్, 2024 బుధవారం ఉ.09.00గం.లు (ఐఎస్‌టి)
ఇ-ఓటింగ్ ముగింపు	27 సెప్టెంబర్, 2024 శుక్రవారం సా.5.00గం.లు (ఐఎస్‌టి)

రిమోట్ ఇ-ఓటింగ్ మోడ్యుల్‌ను ఆ తరువాత ఓటింగ్ కొరకు డిసబుల్ చేయబడును మరియు సదరు తేది& సమయం తరువాత ఎలక్ట్రానికల్లీ ఓటింగ్‌కు సభ్యులకు అనుమతి ఉండదు.

బి. శుక్రవారం, 20 సెప్టెంబర్, 2024 (కటాఫ్ తేది) నాటికి భౌతిక విధానంలో లేదా డిమేటీరియలైజ్డ్ రూపంలో కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం వారి వాటానిష్పత్తిలో సభ్యుల ఓటింగ్ హక్కులు ఉంటాయి. మీటింగ్ సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్ యొక్క వసతి కూడా అందుబాటులో ఉండును మరియు మీటింగ్ ముగిసిన 15 నిమిషాల తరువాత డిసబుల్ చేయబడును. మీటింగ్‌కు హాజరు అవుతున్న, మీటింగ్‌కు ముందుగు రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారిఓటును వేయని సభ్యులు, మీటింగ్ సమయంలోవారి హక్కును వినియోగించుకోవచ్చును. సభ్యులు ఒక్కసారి తీర్మానంపై ఓటును వినియోగిస్తే, దానిని తరువాత మార్పులకు వీలుండదు. కటాఫ్ తేది సభ్యుల రిజిస్టర్/ బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు రికార్డుకాబడిన వ్యక్తి మాత్రమే ఏజీఎం సమయంలో ఇ-ఓటింగ్/ ఏజీఎంకు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని పొందుటకు అర్హులు. మీటింగ్‌కు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ ముందు రిమోట్ఇ-ఓటింగ్‌చే వారిఓటును వినియోగించిన సభ్యులు ఎలక్ట్రానికల్లీ మీటింగ్‌కు హాజరు కావచ్చును, కానీ మళ్ళీ సదరు తీర్మానాలపై ఓటును వినియోగించుటకు అనుమతి ఉండదు.

సి. కటాఫ్ తేది అనగా 20 సెప్టెంబర్, 2024 నాటికి వాటాలను కలిగియున్న మరియు ఇమెయిల్‌చే ఏజీఎం నోటీసు పంపించిన తరువాత కంపెనీ సభ్యుడిగా మారినా ఎవరైనా వ్యక్తి, evoting@kfintech.com లేదా investorsrelations@moschip.com వద్ద అభ్యర్థనను పంపించుట ద్వారా యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. అయితే, రిమోట్ ఇ-ఓటింగ్‌కు కెఫిన్‌టెక్‌తో ఇదివరకే రిజిస్టర్డు చేసిన వ్యక్తి, ఓటును వినియోగించుటకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి &పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు.

డి. కటాఫ్ తేది నాటికి సభ్యుడిగాలేని ఎవరైనా వ్యక్తికి సమాచారం నిమిత్తం మాత్రమేగా ఈ ఏజీఎం నోటీసును పరిగణించాలి.

న్యాయమైన & పారదర్శక విధానంలో ఓటింగ్ ప్రక్రియను నిర్వహించుటకు స్క్రూటినైజర్‌గా మెసర్స్ బిఎస్ఎస్ & అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్ వారిని కంపెనీ నియమించింది.

సభ్యులు వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేయని వారిని సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారిఇమెయిల్ అడ్రస్‌లను నమోదు చేయాల్సిందిగా కోరుతున్నాం మరియు భౌతిక రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు వార్షిక రిపోర్టు, ఏజీఎంనోటీసు మరియు ఇ-ఓటింగ్ సూచనలను పొందుటకు వారి ఇమెయిల్ అడ్రస్ రిజిస్టరింగ్‌కొరకు షేర్ సర్టిఫికేట్ కాపీ మరియు ఇమెయిల్‌అడ్రస్, మొబైల్ నెంబరు, సెల్ఫ్‌అటెస్టెడ్ పాన్ కాపీ కల్పించుట ద్వారా అభ్యర్థన లేఖయొక్క సంతకంచేసిన స్కాన్‌కాపీతోసహా కంపెనీకి investor relations @ moschip.com వద్ద లేదా కంపెనీస్ రిజిస్ట్రార్, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కి einward.ris@kfintech.com వద్ద వారి మెయిల్ అడ్రస్‌లు మరియు మొబైల్ నెంబర్లను నమోదు చేసుకోవాలి.

ఎలక్ట్రానిక్ విధానంచే ఓటింగ్‌కు సంబంధించి ఏవేని ప్రశ్నలు మరియు/ లేదా సాధకబాధకల విషయంలో, హెల్ప్ & తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూస్) మరియు https://evoting.kfintech.com (కెఫిన్‌టెక్ వెబ్‌సైట్) యొక్క డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద లభించు ఇ-ఓటింగ్ యూజర్ మ్యానువల్స్ రిఫర్ చేసుకోవచ్చు లేదా ఏవేని తదుపరి వివరాలకు సంప్రదించండి: శ్రీ వి.రఘునాథ్, మేనేజర్-ఆర్ఐఎస్, evoting@kfintech.com వద్ద లేదా కాల్ చేయండి కెఫిన్‌టెక్ టోల్‌ఫ్రీ నెం.1-800-309-4001.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
సం/-
సిఎస్ సురేష్ బచ్చలకూర
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-09-2024

SRI KPR INDUSTRIES LIMITED

CIN: L20200TG1988PLC009157
5th Floor, V K Towers, Sardar Patel Road, Secunderabad-500 003; Tel: +91 40 27847121, E-mail: bwpl9@yahoo.com

36వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క ప్రకటనకు సవరణ

కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసు వద్ద షెడ్యూల్ ప్రకారం సోమవారం 30, సెప్టెంబర్ 2024న జరగాల్సిన శ్రీ కెపిఆర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క 36వ సర్వసభ్య సమావేశం (ఏజీఎం) కొరకు 5 సెప్టెంబర్ 2024న ఇచ్చిన ప్రకటనకు కొనసాగింపుగా జారీ చేస్తున్న సవరణ ఇది. వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క సమయం 30, సెప్టెంబర్ 2024న మధ్యాహ్నం 12(ఐఎస్‌టి) అని దయచేసి గమనించగలరు. సమయం మినహాయించి ఏజీఎం ప్రకటనకు సంబంధించిన విషయం/ సమాచారంలో ఎలాంటి మార్పు లేదు. ఏజీఎం ప్రకటనను సవరణతో కలిపి కొనసాగింపుగా చదువగలరు.

For Sri KPR Industries Limited
సం./-
కిషన్‌రెడ్డి నల్లా
మేనేజింగ్ డైరెక్టర్.

ప్రదేశం : సికింద్రాబాద్,
తేది : 06.09.2024.

MANOR ESTATES AND INDUSTRIES LIMITED

Regd. Office: S No. 321, Kallakal Village, Gajwel TQ, Medak District, Telangana 502336
CIN: L45400TG1992PLC014389 Phone: 8897642711 E-mail: meilmedak@gmail.com
Website: www.meilmedak.in

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా తేది.14.08.2024నాటి నోటీసులో పేర్కొన్న వ్యాపార నిర్వహణకు మనోర్ ఎస్టేట్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌యొక్క 32 వార్షిక సర్వసభ్య సమావేశం కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: సర్వే నెం.321, కల్లకల్ గ్రామం, మెదక్ జిల్లా-502336, తెలంగాణలో సోమవారం 30 సెప్టెంబర్, 2024న ఉ.11.00గం.లకు నిర్వహించబడును.

ఎంసిఏ మరియు సెబీ సర్క్యులర్స్‌ను అనుసరించి 31 మార్చ్, 2024తో ముగిసిన సంవత్సరానికి ఆర్థిక నివేదికలతోసహా 32వ ఏజీఎం నోటీసు మరియు వార్షిక రిపోర్టును కంపెనీ లేదా దీని ఆర్‌టిఏ-మెసర్స్ బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ లేదా వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో రిజిస్ట్రరైన ఇమెయిల్ అడ్రస్‌లుగల అట్టి సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే పంపబడినవి. 32వ ఏజీఎం నోటీసు మరియు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.meilmedak.in లో మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: www.bseindia.com లో మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్: www.evotingindia.comలో కుడా అందుబాటులో ఉన్నాయి.

సభ్యులు ఎవరైతే వారి ఇమెయిల్ ఐడిని రిజిస్టర్ చేయని వారు వారి మెయిల్ అడ్రస్‌ను కంపెనీ యొక్క సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్/ ఆర్‌టిఏని సంప్రదించాల్సిందిగా కోరడమైనది.

ఏజీఎం నోటీసులో పేర్కొన్న వ్యాపారంపై ఏజీఎం సమయంలో లేదా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వేయుటకు వాటాదారులకు అవకాశం ఉంటుంది. డిమేటీరియలైజ్డ్ రూపంలో, భౌతిక రూపంలో వాటాలను కలిగియున్న వాటాదారులకు ఓటింగ్ విధానం మరియు వారి ఇమెయిల్‌ఐడీలను నమోదుచేయని వారికి విధానం కంపెనీ యొక్క వాటాదారులకు ఏజీఎం నోటీసులో ఇవ్వబడినది.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరి కొరకు
Manor Estates and Industries Limited
సం/-
క్రాతి గార్గ్
సెక్రటరీ & కంప్లియన్స్ ఆఫీసర్

తేది: 05-09-2024
ప్రదేశం: మెదక్

बैंक ऑफ इंडिया Bank of India BOI

మెహిదీపట్నం శాఖ, 12-2-823/ఎ/42, జి1& జి2, సంతోష్‌నగర్, మెహిదీపట్నం, హైదరాబాద్-500028.

స్వాధీనతా ప్రకటన

ఏదైతే, బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 09.05.2024** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత **శ్రీ గాలి వినోద్ కుమార్**, తండ్రి సురేందర్, శ్రీమతి గాలి కల్పన భర్త గాలి వినోద్ కుమార్‌ను నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **రూ.63,31,190.79పై.లు(హోమ్ లోన్-రూ.17,50,121.96 పై.లు) మరియు టాప్‌అప్ లోన్ రూ.45,81,068.83పై.లు)** + వడ్డీలు + 29.04.2024 నుండి డిఫాల్టు మొత్తాలపై 2% వార్షికంగా నెలవారీగా వడ్డీని ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోసహా సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు **శ్రీ గాలి వినోద్ కుమార్ తండ్రి సురేంధర్, శ్రీమతి గాలి కల్పన భర్త గాలి వినోద్ కుమార్** మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **5 సెప్టెంబర్ 2024 న స్వాధీనంచేసుకొన్నారు.**

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, బ్యాంక్ ఆఫ్ ఇండియాకు **రూ.63,31,190.79/- (రూపాయలు అరవై మూడు లక్షల ముప్పై ఒక వేల నూట తొంభై మరియు డెబ్బై తొమ్మిది మాత్రమే)** మరియు దానిపై వడ్డీతోసహా చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

సెక్యూర్డ్ అసెట్స్ వివరణ

(ఎ) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో ఏసిసి షీట్స్‌తో 100చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి గౌలిపుర, హైదరాబాద్ వద్దగల 125చ.గ.ల ల్యాండ్ విస్తీర్ణంతో నం.18-7-94తో ఇంటి తూర్పుభాగం మొత్తం మరియు సరిహద్దులు: **ఉత్తరం:** దారి& రోడ్డు, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్డు, **తూర్పు:** వినోద్ కుమార్‌కు చెందిన ఇ.నం.18-7-94 పార్ట్ & 20" వెడల్పు రోడ్, **పడమర:** జి.ఎస్. రాజేశ్ కుమార్‌కు చెందిన ఇ.నం.18-7-94 భాగం.

(బి) కుమార్‌వాడి, గౌలిపుర, హైదరాబాద్, టి.ఎస్. వద్దగల 67.66చ.గ.లు లేదా 56.57చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో ఇంటి నం.18-7-94 మొత్తం. మరియు సరిహద్దులు: **ఉత్తరం:** లేన్, **దక్షిణం:** దారి, **తూర్పు:** లేన్, **పడమర:** రాము అంజమ్మ ఇల్లు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 05.09.2024 — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

STARLITE GLOBAL ENTERPRISES (INDIA) LIMITED

CIN: : L17110TG1962PLC000915
Reg Off:No.603, Shangri-la Plaza, Plot No:14 Road No:2, Banjara Hills, Hyderabad 500 034, Telangana, Tel: +91-40-40909988, Fax:+91-40-40909900, Email: Info@starliteglobal.in,
Website: http://www.starliteglobal.in/investors/

61వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) మరియు ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా స్టార్‌లైట్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ (ఇండియా) లిమిటెడ్ యొక్క 61వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) సోమవారం,30 సెప్టెంబర్, 2024, మ.1.00గం.లకు కంపెనీ యొక్క రిజిస్టర్ కార్యాలయం చిరునామా: 603, శాంగ్రిల్లా ప్లాజా, ప్లాట్ నెం.14, రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్- 500 034 వద్ద ఏజీఎం నోటీసులో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడును. కంపెనీ వారు ఏజీఎం నోటీసును ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా సభ్యులందరికీ అనగా కంపెనీ/డిపాజిటరీల వద్ద ఎవరైతే ఇ-మెయిల్ చిరునామాలను రిజిస్టర్ చేసుకున్నారో వారందరికీ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్‌కు అనుగుణంగా 06-09-2024 తేదీన తమ సభ్యులకు పంపించడం జరిగింది. కంపెనీ యొక్క 61వ ఏజీఎంకు సంబంధించిన సమాచారం మరియు వార్షిక నివేదిక కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://www.starliteglobal.in/investors లో మరియు మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎంఎస్ఇ) http://www.msei.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నది.

కంపెనీల చట్టం,2013లోని సెక్షన్108తో పాటు చదవదగిన కంపెనీల(మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 (సవరించబడినది) రూల్20, ఎప్పటికప్పుడు సవరించబడిన సెబీ (ఎల్ఓఆర్‌డి) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ నెంబర్44 (సవరించబడినది) ప్రకారం రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా తమ సభ్యులందరికీ ఏజీఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఈమేరకు అవసరమైన సదుపాయాన్ని సిడిఎస్ఎల్ వారు కల్పిస్తున్నారు. సభ్యుల యొక్క ఓటింగ్ హక్కులు ఈక్విటీ వాటాలకు ప్రపోర్షనేట్‌గా కంపెనీ యొక్క పెయిడ్ అప్ క్యాపిటల్‌కు అనుగుణంగా సోమవారం, 23 సెప్టెంబర్, 2024 ("రిమోట్ ఇ-ఓటింగ్‌కు కటాఫ్ తేది) ఉన్నాయి.

EVSN	240905112
రిమోట్ వ్యవధి ప్రారంభం	27 సెప్టెంబర్, 2024న ఉ.9.00గం.లు (ఐఎస్‌టి)
రిమోట్ వ్యవధి ముగింపు	29 సెప్టెంబర్, 2024న సా.5.00గం.లు (ఐఎస్‌టి)

ఈ పీరియడ్‌లో సభ్యులంతా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వారి యొక్క ఓట్లను నమోదు చేసుకోవచ్చును.నిర్దిష్ట గడువు ముగిసిన తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్ విధానాన్ని సిడిఎస్ఎల్ నిలిపివేస్తుంది. ఏజీఎంకు హాజరయిన వారు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోలేకపోయినవారు ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఓటింగ్ నమోదు చేసేందుకు అర్హులు. ఏజీఎం కంటే ముందుగా ఓటు నమోదు చేసిన సభ్యులు, ఏజీఎంకు హాజరు కావొచ్చును కానీ మరోసారి ఓటు నమోదుకు చేసేందుకు అనుమతించబడరు. న్యాయమైన & పారదర్శక విధానంలో ఇ-ఓటింగ్ ప్రక్రియను నిర్వహించుటకు స్క్రూటినైజర్‌గా శ్రీ.అఖిల్ మిట్టల్, కంపెనీ సెక్రటరీ ఇన్ ప్రాక్టీస్ (మెంబర్‌షిప్ నెం.38717 & సిపి నెం.21095) వారినిబోర్డు ఆఫ్ డైరెక్టర్లు నియమించారు.

కంపెనీలో భౌతిక రూపంలో వాటాలను కల్గివున్నవారు మరియు కంపెనీ వద్ద వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను రిజిస్టర్ చేసుకోలేకపోయినవారంతా సంతకంచేసిన పేరుతో కూడిన లేఖను కంపెనీ వారికి పంపించి రిజిస్టర్/ అప్డేట్ చేసుకోవాలి. ఈక్రమంలో ఇ-మెయిల్ ఐడి, ఫోలియో నెంబర్, ఉన్న వాటాల సంఖ్య, సర్టిఫికేట్ నెంబర్, భిన్నమైన నెంబర్ మరియు పూర్తి చిరునామాను స్వీయ ధ్రువీకరణతో కూడిన పాన్ కార్డుతో పాటుగా కంపెనీ యొక్క ఇ-మెయిల్ చిరునామా info@starliteglobal.inవద్ద లేదా కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అనగా సిఐఎల్ సెక్యూరిటీస్ వారిని rta@cilsecurities.com వద్ద పంపించాలి. సభ్యులు ఆర్‌టిఏ నుండి ఇతర సేవలను పొందుటకు దిగువ వివరాలను అనుసరించాలి

హోల్డర్ రకం	అనుసరించు ప్రక్రియ
ఫిజికల్	ఫిజికల్ హోల్డింగ్ దిగువ ఇన్వెస్టర్ సర్వీసెస్ పొందుటకు వివరాలను రిజిస్టర్/ అప్‌డేట్‌ను చేసుకోవాలి, కంపెనీ యొక్క ఆర్‌టిఏకు నిర్దిష్ట రూపంలో అభ్యర్థనను పంపించాలి, సిఐఎల్‌సెక్యూరిటీస్, రాఘవ్ రత్న టవర్స్, 214 చిరాగ్‌అలీ లేన్ అబిడ్స్, హైదరాబాద్-500001, ఇమెయిల్‌ఐడి: rta@cilsecurities.com , టెలిఫోన్ నెం.040-6901 1111, ఫారాలను హెడ్ ఇన్వెస్టర్ సర్వీసె రిక్వేస్ట్ క్రింద కంపెనీ వెబ్‌సైట్: htspp://starlitegloble.in/investors లో లభించును.
డిమాట్	దయచేసి మీ డిపిని సంప్రదించండి మరియు మీ డిపి సూచించిన ప్రక్రియ ప్రకార మీ డిమాట్ ఖాతాలోని ఇతర వివరాల అప్‌డేషన్ లేదా మీ ఇమెయిల్ ఐడి& బ్యాంకు ఖాతాను అప్‌డేట్ చేసుకోండి.

కంపెనీతో వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేయని వారు info@starliteglobal.in కు మెయిల్ ద్వారా ఇ-ఓటింగ్ వివరాలను కూడా రిమోఓట్ ద్వారా వారి ఓటు కొరకు వార్షిక రిపోర్టు మరియు నోటీసు స్వీకరణకు కంపెనీ సంప్రదించాలి. నోటీసు తరువాత సభ్యుడిగా మారినా మరియు 23.09.2024 నాటికి వాటాలను కలిగినవారికి ఏజీఎం నోటీసులోపేర్కొన్న విధానాన్ని అనుసరించాలి.

ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు లేదా సందేహాలున్నట్టయితే , తరుచుగా అడిగిన ప్రశ్నలను ఎఫ్ఏక్యూను రిఫర్ చేసుకోవాలి లేదా www.evotingindia.com లేదా helpdesk.evoting@cdslindia.com హెల్ప్‌డెస్క్ సెక్షన్‌ను సంప్రదించి ఇ-ఓటింగ్ మాన్యుయేల్‌ను పొందాలి లేదా శ్రీ నితిష్ కుందర్ (022- 23058738) లేదా శ్రీ. భవేష్ పింతుల్కర్ (022-23058543) లేదా శ్రీ రాకేశ్ దాల్వి (022- 23058542/43) పై సంప్రదించాలి.

ఏజీఎం నోటీసులో పొందుపర్చిన తీర్మానాలకు అనుగుణంగా నమోదు చేసిన ఓటింగ్ యొక్క ఫలితాలు ఏజీఎం ముగిసిన రెండు పని దినాల్లో నిర్ణయించబడుతుంది. ఫలితాలతో పాటుగా కంపెనీ యొక్క రిపోర్టును స్క్రూటినైజర్ రిపోర్టుతో పాటుగా కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://www.starliteglobal.in/investors/ వద్ద మరియు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్‌పై వైర్మన్ ద్వారా ఫలితాల వెల్లడి జరిగిన తర్వాత ప్రదర్శించబడును. దీని యొక్క ఫలితాలను స్టాక్ ఎక్స్ఛేంజ్ అనగా ఎంఎస్ఇ యొక్క వెబ్‌సైట్‌పై కూడా అందుబాటులో ఉంచబడును.

For Starlite Global Enterprises (India) Limited
సం/-
సంజయ్ పట్వారి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00253330

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-09-2024

VIRINCHI LIMITED

Regd office: 8-2-672/5 & 6, 4th Floor, Ilyas Mohammed Khan Estate, Road No. 1, Banjara Hills, Hyderabad-500 034, Telangana. Tel: 040 4372 8111.
Email id: investors@virinchi.com Website: www.virinchi.com
CIN: L72200TG1990PLC011104

35వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్, పుస్తక ముగింపునకు సంబంధించిన సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా విరించి లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క 35వ వార్షిక సర్వసభ్య సమావేశం ('ఏజీఎం') 30,సెప్టెంబర్, 2024, సోమవారం మధ్యాహ్నం 12-30 గంటలకు (ఐఎస్‌టి) వీడియో కాన్ఫరెన్స్ ("విసి సౌకర్యం")/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ("ఓఏవిఎం") ఏజీఎంలో పేర్కొన్న నియమాలకు అనుగుణంగా నిర్వహించబడును. నోటీసులో పేర్కొన్నట్లు వ్యాపార నిర్వహణకు కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలు మరియు దానిలో పేర్కొన్న రూల్స్ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్ తేదీ 8,ఏప్రిల్,2020, 13,ఏప్రిల్,2020,5,మే,2020, 13,జనవరి,2021, 14,డిసెంబర్,2021, 05,మే,2022 మరియు 28,డిసెంబర్,2022 మరియు సెక్యూరిటీ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబి")యొక్క సర్క్యులర్స్ తేదీ:12,మే,2020, 15,జనవరి,2021, 13,మే,2022, 05,జనవరి,2023 మరియు 07,డిసెంబర్,2024 (వీటన్నింటిని కలుపుకొని ఇప్పటి నుంచి సర్క్యులర్స్‌గా రిఫర్ చేయాలి) కంపెనీ వారు 35వ ఏజీఎంను 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క లింక్‌తో పాటుగా నిర్వహించనున్నట్లు ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఎవరైతే ఇ-మెయిల్ చిరునామాలను కంపెనీ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద లేదా రిజిస్ట్రార్ అఫ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ వద్ద (ఆర్టీఏ) వద్ద అనగా ఆర్తీ కన్సల్టెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్ వద్ద నమోదు చేసుకున్నారో వారందరికీ పంపించడం జరిగింది.

35వ ఏజీఎంకు సంబంధించిన సమాచారం మరియు 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికకు సంబంధించిన సమాచారం మరియు వార్షిక నివేదిక కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://corporate.virinchi.com/annualReports.php లో కంపెనీ వాటాలున్న స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్www.bseindia.com లో కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అనగా ఆర్తీ కన్సల్టెంట్ ప్రయివేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ http://www.aarthiconsultants.com/investor_services లో మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) యొక్క వెబ్‌సైట్ www.evotingindia.comలో అందుబాటులో ఉన్నది.

రిమోట్ ఇ-ఓటింగ్ :

కంపెనీల చట్టం ,2013లోని ("ద యాక్ట్") సెక్షన్108తో పాటు చదవదగిన కంపెనీలు (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 రూల్20, ఎప్పటికప్పుడు సవరించబడిన సెబీ (ఎల్ఓఆర్డీ) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ నెంబర్44, సెక్రటేరియల్ స్టాండర్డ్ 2 ద్వారా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా జారీ చేసిన దానికి అనుగుణంగా సభ్యులంతా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఏజీఎం కంటే ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మరియు ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా సభ్యులు 35వ ఏజీఎంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా తమ ఓట్లను నమోదు చేయవచ్చును.ఏజీఎం నిర్వహణ సమయంలో ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా సభ్యుల ఓట్ల నమోదు ప్రక్రియ కోసం సిడిఎస్ఎల్ సేవలను ఉపయోగించుకోనుంది. ఏజీఎం నోటీసులో పేర్కొన్న విధంగా ఇ-ఓటింగ్ విధానానికి సంబంధించిన నియమాల గురించి పేర్కొనబడినది. సభ్యులంతా దిగువ అంశాలను గమనించాలి.

ఎ) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం 26, సెప్టెంబర్, 2024, గురువారం ఉదయం 9గంటలకు (ఐఎస్‌టి) ప్రారంభమై 29, సెప్టెంబర్, 2024, ఆదివారం సాయంత్రం 5గంటలకు ముగిస్తుంది. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం మాడ్యూల్‌ను సిడిఎస్ఎల్ పైన పేర్కొన్న తేదీ మరియు సమయం తర్వాత నిలిపివేస్తుంది. నిర్దేశిత తేదీ మరియు సమయం తర్వాత సభ్యులకు ఓటింగ్ నమోదు చేసే అవకాశం ఉండదు.

బి) ఇ-ఓటింగ్‌కు సంబంధించి కటాఫ్ తేదీ : 23, సెప్టెంబర్, 2024, సోమవారం

సి) కంపెనీలో వాటాలున్న సభ్యులు మరియు కంపెనీ నుంచి ఏజీఎం నోటీసు పొందిన సభ్యులు మరియు కటాఫ్ తేదీ 23, సెప్టెంబర్, 2024నాటికి కంపెనీలో సభ్యత్వం ఉన్నవారంతా investors@vivobi.com లేదా info@aarthiconsultants.com వెబ్‌సైట్‌ను సంప్రదించి పాస్‌వర్డ్ మరియు లాగిన్‌పాస్ వర్డ్‌ను పొందాలి.ఒకవేళ సిడిఎస్ఎల్ ద్వారా గతంలో రిజిస్టర్ అయిన సభ్యుడు/ సభ్యురాలు గతంలో ఉపయోగించిన యూజర్‌ఐడీ/ పాస్‌వర్డ్‌ను ఉపయోగించి ఏజీఎంకు లాగిన్ కావొచ్చు.

డి) ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఇ-ఓటింగ్‌లో పాల్గొనవచ్చును. విసి/ ఓఏవిఎం ద్వారా ఏజీఎంలో పాల్గొనే వారు మరియు ఎవరైతే రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేయలేదో వారంతా ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్‌లో పాల్గొనవచ్చును.

ఇ) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసినవారంతా కూడా ఏజీఎంలో పాల్గొనవచ్చును కానీ మరోసారి ఏజీఎం కొనసాగుతున్న సమయంలో తీర్మానంపై ఓటింగ్ నమోదు చేసేందుకు అవకాశం ఇవ్వబడదు.

ఎఫ్) కంపెనీలో డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలున్న సభ్యులు, భౌతిక రూపంలో వాటాలున్న సభ్యులు మరియు ఎవరైతే ఏజీఎం నోటీసులో పేర్కొన్న విధంగా రిజిస్టర్డ్ ఇ-మెయిల్స్‌ను నమోదు చేసుకోలేదో అనుసరించాల్సిన పద్ధతులు ఏజీఎంలో పేర్కొనబడ్డాయి.

జి) సభ్యుల్లో ఎవరైతే వారి రిజిస్టర్డ్ ఇ-మెయిల్స్‌ను నమోదు చేసుకోలేదో వారంతా సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద రిజిస్టర్ చేసుకోవాలి మరియు కంపెనీలో భౌతిక రూపంలో వాటాలున్న సభ్యులు వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ మెసర్స్ ఆర్తీ కన్సల్టెంట్ ప్రయివేట్ లిమిటెడ్ http://www.aarthiconsultants.com/investor_services వద్ద అప్డేట్ చేసుకోవాలి.దీని ద్వారా కంపెనీ యొక్క 35వ ఏజీఎంతోపాటు 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికను పొందేందుకు అవకాశం ఉంటుంది. విసి ద్వారా ఏజీఎంలో పాల్గొనేందుకు అనుసరించాల్సిన పద్ధతులు 35వ ఏజీఎంలో పేర్కొనడం జరిగింది.

హెచ్) ఇ- ఓటింగ్‌కు సంబంధించి సందేహాలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే తరుచుగా అడిగిన ప్రశ్నలను ("ఎఫ్ఏక్యూ") మరియు ఇ-ఓటింగ్ మాన్యుయేల్‌ను www.evotingindia.comవెబ్‌సైట్‌లో, హెల్ప్ సెక్షన్ లేదా helpdesk.evoting@cdslindia.com ఇమెయిల్‌లో లేదా 1800225533 టోల్‌ఫ్రీ నెంబర్‌లో లేదా రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ మెసర్స్ ఆర్తీ కన్సల్టెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్‌ను 040-27638111, info@aarthiconsultants.com వెబ్‌సైట్‌లో సంప్రదించాలి.

ఐ) ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్‌కు సంబంధించిన ఫిర్యాదులను శ్రీ రాకేష్ దాల్వీ,మేనేజర్, (సిడిఎస్ఎల్) సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఎ- వింగ్, 25వ ఫ్లోర్, మారాథాన్ ఫ్యూచరెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ఎం జోషి మార్గ్, లోయర్ పారెల్ (ఈస్ట్), ముంబయి- 400 013 లేదా helpdesk.evoting@cdslindia.com మెయిల్‌కు పంపించాలి లేదా 1800225533 టోల్‌ఫ్రీ నెంబర్‌లో సంప్రదించాలి.

పుస్తక ముగింపు :

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91 ప్రకారం మరియు దీనితో పాటు చదవదగిన రూల్స్, సెబి (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 ఎప్పటికప్పుడు సవరించిన నిబంధనల ప్రకారం రిజిస్ట్రార్ ఆఫ్ మెంబర్స్ మరియు కంపెనీ యొక్క వాటాల బదిలీల పుస్తకాలు తేదీ 24, సెప్టెంబర్, 2024, మంగళవారం నుంచి 30,సెప్టెంబర్, 2024, సోమవారం వరకు (రెండు రోజులు కలుపుకొని) ఏజీఎం నిర్వహణ నిమిత్తం మూసివేయబడి ఉంటాయి.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆదేశాల మేరకు
Virinchi Limited
సం/-
కె.రవీంద్రనాథ్ ఠాగూర్
కంపెనీ సెక్రటరీ

తేది: 07-09-2024
ప్రదేశం : హైదరాబాద్

VIVO BIO TECH LIMITED

Regd. Off: 3rd Floor, Ilyas Mohammed Khan Estate, #8-2-672/5&6, Road No.1, Banjara Hills, Hyderabad - 500034, Telangana,India. Ph.No. 040-23313288
Email ID: investors@vivobio.com; website: www.vivobio.com
CIN: L65993TG1987PLC007163

37వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్, పుస్తక ముగింపునకు సంబంధించిన సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా మెసర్స్ వివో బయోటెక్ లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క 37వ వార్షిక సర్వసభ్య సమావేశం ('ఏజీఎం') 30,సెప్టెంబర్, 2024, సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు (ఐఎస్‌టి) వీడియో కాన్ఫరెన్స్ ("విసి సౌకర్యం")/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ("ఓఏవిఎం") ఏజీఎంలో పేర్కొన్న నియమాలకు అనుగుణంగా నిర్వహించబడును. నోటీసులో పేర్కొన్నట్లు వ్యాపార నిర్వహణకు కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలు మరియు దానిలో పేర్కొన్న రూల్స్ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) మరియు సెబీ తేది.12 మే, 2020 జారీచేయబడిన జనరల్ సర్క్యులర్ నెంబర్ల తేదీలు 8,ఏప్రిల్,2020, 13,ఏప్రిల్,2020,5,మే,2020, 13,జనవరి,2021, 14,డిసెంబర్,2021, 05,మే,2022 మరియు 28,డిసెంబర్,2022 మరియు సెక్యూరిటీ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబి")యొక్క సర్క్యులర్స్ తేదీ:12,మే,2020, 15,జనవరి,2021, 13,మే,2022, 05,జనవరి,2023 మరియు 07,డిసెంబర్,2024 (వీటన్నింటిని కలుపుకొని ఇప్పటి నుంచి సర్క్యులర్స్‌గా రిఫర్ చేయాలి) కంపెనీ వారు 37వ ఏజీఎంను 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క లింక్‌తో పాటుగా నిర్వహించనున్నట్లు ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఎవరైతే ఇ-మెయిల్ చిరునామాలను కంపెనీ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద లేదా రిజిస్ట్రార్ అఫ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ వద్ద (ఆర్టీఏ) వద్ద అనగా ఆర్తీ కన్సల్టెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్ వద్ద నమోదు చేసుకున్నారో వారందరికీ పంపించడం జరిగింది.

37వ ఏజీఎంకు సంబంధించిన సమాచారం మరియు 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికకు సంబంధించిన సమాచారం మరియు వార్షిక నివేదిక కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://www.vivobio.com/annual_report.php లో కంపెనీ వాటాలున్న స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్www.bseindia.com లో కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అనగా ఆర్తీ కన్సల్టెంట్ ప్రయివేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ http://www.aarthiconsultants.com/investor_services లో మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) యొక్క వెబ్‌సైట్ www.evotingindia.comలో అందుబాటులో ఉన్నది.

రిమోట్ ఇ-ఓటింగ్ :

కంపెనీల చట్టం ,2013లోని ("ద యాక్ట్") సెక్షన్108తో పాటు చదవదగిన కంపెనీలు (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 రూల్20, ఎప్పటికప్పుడు సవరించబడిన సెబీ (ఎల్ఓఆర్డీ) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ నెంబర్44, సెక్రటేరియల్ స్టాండర్డ్ 2 ద్వారా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా జారీ చేసిన దానికి అనుగుణంగా సభ్యులంతా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఏజీఎం కంటే ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మరియు ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా సభ్యులు 37వ ఏజీఎంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా తమ ఓట్లను నమోదు చేయవచ్చును.ఏజీఎం నిర్వహణ సమయంలో ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా సభ్యుల ఓట్ల నమోదు ప్రక్రియ కోసం సిడిఎస్ఎల్ సేవలను ఉపయోగించుకోనుంది. ఏజీఎం నోటీసులో పేర్కొన్న విధంగా ఇ-ఓటింగ్ విధానానికి సంబంధించిన నియమాల గురించి పేర్కొనబడినది. సభ్యులంతా దిగువ అంశాలను గమనించాలి.

ఎ) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం 27, సెప్టెంబర్, 2024, శుక్రవారం ఉదయం 9గంటలకు (ఐఎస్‌టి) ప్రారంభమై 29, సెప్టెంబర్, 2024, ఆదివారం సాయంత్రం 5గంటలకు ముగిస్తుంది. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం మాడ్యూల్‌ను సిడిఎస్ఎల్ పైన పేర్కొన్న తేదీ మరియు సమయం తర్వాత నిలిపివేస్తుంది. నిర్దేశిత తేదీ మరియు సమయం తర్వాత సభ్యులకు ఓటింగ్ నమోదు చేసే అవకాశం ఉండదు.

బి) ఇ-ఓటింగ్‌కు సంబంధించి కటాఫ్ తేదీ : 23, సెప్టెంబర్, 2024, సోమవారం

సి) కంపెనీలో వాటాలున్న సభ్యులు మరియు కంపెనీ నుంచి ఏజీఎం నోటీసు పొందిన సభ్యులు మరియు కటాఫ్ తేదీ 23, సెప్టెంబర్, 2024నాటికి కంపెనీలో సభ్యత్వం ఉన్నవారంతా investors@vivobi.com లేదా info@aarthiconsultants.com వెబ్‌సైట్‌ను సంప్రదించి పాస్‌వర్డ్ మరియు లాగిన్‌పాస్ వర్డ్‌ను పొందాలి.ఒకవేళ సిడిఎస్ఎల్ ద్వారా గతంలో రిజిస్టర్ అయిన సభ్యుడు/ సభ్యురాలు గతంలో ఉపయోగించిన యూజర్‌ఐడీ/ పాస్‌వర్డ్‌ను ఉపయోగించి ఏజీఎంకు లాగిన్ కావొచ్చు.

డి) ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఇ-ఓటింగ్‌లో పాల్గొనవచ్చును. విసి/ ఓఏవిఎం ద్వారా ఏజీఎంలో పాల్గొనే వారు మరియు ఎవరైతే రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేయలేదో వారంతా ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్‌లో పాల్గొనవచ్చును.

ఇ) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసినవారంతా కూడా ఏజీఎంలో పాల్గొనవచ్చును కానీ మరోసారి ఏజీఎం కొనసాగుతున్న సమయంలో తీర్మానంపై ఓటింగ్ నమోదు చేసేందుకు అవకాశం ఇవ్వబడదు.

ఎఫ్) కంపెనీలో డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలున్న సభ్యులు, భౌతిక రూపంలో వాటాలున్న సభ్యులు మరియు ఎవరైతే ఏజీఎం నోటీసులో పేర్కొన్న విధంగా రిజిస్టర్డ్ ఇ-మెయిల్స్‌ను నమోదు చేసుకోలేదో అనుసరించాల్సిన పద్ధతులు ఏజీఎంలో పేర్కొనబడ్డాయి.

జి) సభ్యుల్లో ఎవరైతే వారి రిజిస్టర్డ్ ఇ-మెయిల్స్‌ను నమోదు చేసుకోలేదో వారంతా సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద రిజిస్టర్ చేసుకోవాలి మరియు కంపెనీలో భౌతిక రూపంలో వాటాలున్న సభ్యులు వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ మెసర్స్ ఆర్తీ కన్సల్టెంట్ ప్రయివేట్ లిమిటెడ్ http://www.aarthiconsultants.com/investor_services వద్ద అప్డేట్ చేసుకోవాలి.దీని ద్వారా కంపెనీ యొక్క 37వ ఏజీఎంతోపాటు 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికను పొందేందుకు అవకాశం ఉంటుంది. విసి ద్వారా ఏజీఎంలో పాల్గొనేందుకు అనుసరించాల్సిన పద్ధతులు 37వ ఏజీఎంలో పేర్కొనడం జరిగింది.

హెచ్) ఇ- ఓటింగ్‌కు సంబంధించి సందేహాలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే తరుచుగా అడిగిన ప్రశ్నలను ("ఎఫ్ఏక్యూ") మరియు ఇ-ఓటింగ్ మాన్యుయేల్‌ను www.evotingindia.comవెబ్‌సైట్‌లో, హెల్ప్ సెక్షన్ లేదా helpdesk.evoting@cdslindia.com ఇమెయిల్‌లో లేదా 1800225533 టోల్‌ఫ్రీ నెంబర్‌లో లేదా రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ మెసర్స్ ఆర్తీ కన్సల్టెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్‌ను 040-27638111, info@aarthiconsultants.com వెబ్‌సైట్‌లో సంప్రదించాలి.

ఐ) ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్‌కు సంబంధించిన ఫిర్యాదులను శ్రీ రాకేష్ దాల్వీ,మేనేజర్, (సిడిఎస్ఎల్) సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఎ- వింగ్, 25వ ఫ్లోర్, మారాథాన్ ఫ్యూచరెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ఎం జోషి మార్గ్, లోయర్ పారెల్ (ఈస్ట్), ముంబయి- 400 013 లేదా helpdesk.evoting@cdslindia.com మెయిల్‌కు పంపించాలి లేదా 1800225533 టోల్‌ఫ్రీ నెంబర్‌లో సంప్రదించాలి.

పుస్తక ముగింపు :

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91 ప్రకారం మరియు దీనితో పాటు చదవదగిన రూల్స్, సెబి (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 ఎప్పటికప్పుడు సవరించిన నిబంధనల ప్రకారం రిజిస్ట్రార్ ఆఫ్ మెంబర్స్ మరియు కంపెనీ యొక్క వాటాల బదిలీల పుస్తకాలు తేదీ 24, సెప్టెంబర్, 2024, మంగళవారం నుంచి 30,సెప్టెంబర్, 2024, సోమవారం వరకు (రెండు రోజులు కలుపుకొని) ఏజీఎం నిర్వహణ నిమిత్తం మూసివేయబడి ఉంటాయి.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆదేశాల మేరకు
Vivo Bio Tech Limited
సం/-
ఎ.వి. కిరణ్
కంపెనీ సెక్రటరీ

తేది: 07-09-2024
ప్రదేశం : హైదరాబాద్

కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్లు

హస్తం కండువా కప్పుకున్న వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా

- హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ
- రైల్వే ఉద్యోగానికి వినేశ్ రాజీనామా



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం మధ్యాహ్నం ఆ పార్టీ జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కెసి వేణుగోపాల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, హర్యానా కాంగ్రెస్ చీఫ్ ఉదయ్‌భాను తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా ఇద్దరూ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను కలిశారు. ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో పార్టీ జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్ కూడా ఉన్నారు. రెజ్లర్లతో సమావేశానికి సంబంధించిన ఫొటోలను కాంగ్రెస్ చీఫ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. మరోవైపు రెజ్లర్ వినేశ్ ఫోగట్ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కొద్ది గంటల ముందు ఇండియన్ రైల్వేస్‌లో తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో ఆ విషయాన్ని ఫోగట్ వెల్లడించారు. జీవితంలో కీలకమైన ఈ దశలో రైల్వే ఉద్యోగాన్ని వదులుకోవాలని నిర్ణయించుకున్నానని, తన రాజీనామాను సంబంధిత రైల్వే అధికారులకు సమర్పించానని తెలిపారు. దేశానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించిన రైల్వే శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

కాంగ్రెస్‌లో చేరిన తరువాత వినేశ్ ఫోగట్ మీడియాతో మాట్లాడుతూ తనకు మద్దతు ఇచ్చినందుకు ప్రజలు, జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. రెజ్లర్ల నిరసన సమయంలో తమను రోడ్డు మీదకు ఈడ్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో బీజేపీ మినహా అన్ని పార్టీలు తమకు అండగా నిలిచాయని అన్నారు. మా కన్నీళ్లను కాంగ్రెస్ అర్థం చేసుకుందన్నారు. తన పోరాటం ముగియలేదని, భవిష్యత్‌లో కొనసాగుతుందని చెప్పారు. ప్రస్తుతం ఆ అంశం కోర్టు పరిధిలో ఉందని, కచ్చితంగా న్యాయమే గెలుస్తుందని పేర్కొన్నారు. ఇప్పుడు తనకు మరో వేదిక దొరికిందని, దేశ సేవకు శక్తివంచన లేకుండా ముందుకు సాగుతానని తెలిపారు. తాను వారితోనే ఉన్నానని నా సోదరీమణులకు చెప్పాలనుకుంటున్నానని, మీ కోసం ఎవరూ లేనప్పుడు తాను, కాంగ్రెస్ పార్టీ మీ వెంట ఉంటామని పేర్కొన్నారు. "నేను అంచనాలను అందుకోగలనని ఆశిస్తున్నాను. కాంగ్రెస్‌కు కృతజ్ఞతలు. మా బ్యాడ్ టైమ్‌లో, మాతో ఎవరు ఉన్నారో మీకు తెలుసు. మహిళలకు అండగా నిలిచే, పోరాటానికి సిద్ధంగా ఉన్న పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉంది" అని ఆమె అన్నారు.

రెజ్లర్ భజరంగ్ పునియా మాట్లాడుతూ ఈ దేశ కుమార్తెల కోసం తమ గళం వినిపించినందుకు మూల్యం చెల్లించుకుంటున్నామని, రాజకీయాల కోసమే రాద్ధాంతం చేశామని అంటున్నారని అన్నారు. గతంలో బీజేపీ మహిళా ఎంపీలందరికీ లేఖలు రాశామని, మహిళల తరపున గొంతుక వినిపించాలని వేడుకున్నామని తెలిపారు. కానీ ఎవరూ ముందుకు రాలేదని, బీజేపీ మినహా అన్ని పార్టీలు తమకు అండగా నిలిచాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ అభివృద్ధికి, దేశాభివృద్ధికి శక్తిమేర కృషి చేస్తానని అన్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో ఫోగట్ ఫైనల్‌కు చేరుకున్నప్పుడు దేశమంతా సంబరపడిందని, కానీ ఆ తరువాత రోజు ఆమెను అనర్హురాలిగా ప్రకటించినప్పుడు అందరూ బాధతో కుంగిపోయారని అన్నారు. ఒక ఐటీ సెల్ మాత్రం సంబరాలు చేసుకుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ వినేశ్ కాంగ్రెస్‌లో చేరడం అందరికీ గర్వకారణమని, ఆమె తొమ్మిదేండ్ల వయస్సులో ఉన్నప్పుడు తండ్రిని కాల్చి చంపేశారని తెలిపారు. కానీ ఆమె స్పృహ, ఆమె ధైర్యం ఆమెను ఇక్కడికి తీసుకొచ్చాయన్నారు. "ఆమె అనర్హులుగా ప్రకటించబడి నప్పుడు దేశం బాధపడింది. వినేశ్‌కి చాలా విచారకరమైన వార్త ఎదురైంది. అది ఆమెకు మాత్రమే కాదు. యావత్ దేశానికి సంబంధించినది. ఆమె ప్రయాణం మీకు తెలుసు. దేశం మొత్తం మల్లయోధులకు అండగా నిలిచింది. ఆందోళన సందర్భంగా మల్లయోధులు కూడా రైతులకు అండగా నిలిచారు. అగ్నిపథ్‌కి వ్యతిరేకంగా నిలబడ్డారు" అని అన్నారు. "కొంతమంది రెజ్లర్ల చేరిక కాంగ్రెస్ కుట్రలో భాగమని అంటున్నారు. చాలా మంది క్రీడాకారులు రాజకీయ పార్టీలతో ఉన్నారు. అది కూడా ఒక కుట్రలో భాగమేనా?" అని ప్రశ్నించారు.

హర్యానాలో అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ 5న జరగనున్నాయి. అక్టోబర్ 8న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఫోగట్ జులానా లేదా దాద్రీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసే అవకాశం ఉండగా, పునియా బద్లీ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి.

టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ వెల్లడి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా సీనియర్ నేత మహేష్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు శుక్రవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కెసి వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఇక ఇంతకాలం టీపీసీసీ అధ్యక్షుడిగా అద్భుతంగా పని చేసిన రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామని ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ వర్గానికి చెందిన నేతకే పీసీసీ పగ్గాలను కాంగ్రెస్ అధిష్టానం అప్పగించింది. దక్షిణ తెలంగాణ నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉండడంతో ప్రాంతీయ సమీకరణాల్లో భాగంగా కూడా ఉత్తర తెలంగాణ నుంచి పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్‌ను ఎంపిక చేశారు. అలాగే ఓసీ సామాజిక వర్గం నుంచి సీఎంగా రేవంత్ రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క, బీసీ సామాజిక వర్గం నుంచి పీసీసీ అధ్యక్షుడు సామాజిక సమీకరణాలు కూడా ఆయనను అధ్యక్షుడిగా చేసేందుకు కారణమయ్యాయి. ఆగస్టు 23న పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై సుదీర్ఘంగా చర్చించిన కాంగ్రెస్ అధిష్టానం, వివిధ పేర్లను పరిశీలించింది. అందులో కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల్లో పట్టున్న మహేష్ కుమార్ గౌడ్‌ను ఎంపిక చేసింది. కాంగ్రెస్ అధిష్టానంతో మహేష్ కుమార్ గౌడ్‌కు సంబంధాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఈయన ఉన్నారు.

టీపీసీసీకి నాలుగో అధ్యక్షుడిగా

టీపీసీసీ నాలుగో అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నిలిచారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ మండలంలోని రహత్‌నగర్‌లో బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మించారు. నిజామాబాద్ గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి దశలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశారు. 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డిచ్‌పల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అతి చిన్న వయస్సులోనే పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 నుంచి 2014లో వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్‌గా పని చేశారు. ఇక 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 2018 ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశించారు. కానీ అధిష్టానం మైనార్టీలకు కేటాయించడంతో ఆయన పోటీ నుంచి తప్పుకున్నారు. 2018 సెప్టెంబర్ 18న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ కన్వీనర్‌గా నియమితులయ్యారు. 2021 జూన్ 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలో ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమితులయ్యారు. 2023 జూన్ 20న టీపీసీసీ ఎన్నికల కమిటీ సభ్యుడిగా పని చేశారు. 2024 జనవరి 29న ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు. కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడా ఆయన ఉన్నారు.

గాంధీభవన్‌లో సంబురాలు

టాపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్న నేతలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

టీపీసీసీ అధ్యక్షులుగా బొమ్మని మహేష్‌కుమార్‌గౌడ్‌ను ప్రకటించిన తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధీభవన్‌కు చేరుకున్నారు. పెద్ద ఎత్తున టాపాసులు పేల్చారు. స్వీట్లు పంచుకున్నారు. సందర్భంగా బ్యాండ్‌మేళాలతో నృత్యాలు చేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. గాంధీభవన్ ఆవరణ, బయట స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి తమ అభిమాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సేవాదల్ జాయింట్ సెక్రటరీ గాండ్ల మల్లేషం, కార్యాలయం ఇన్‌చార్జి కుమార్‌రావు, నాయకులు ఎండీ కరీం, అంజనేయులు, అశోక్ తేజ, మామిడి కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి తదితరులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



మట్టి వినాయకులనే వాడుదాం



ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయనాల విగ్రహాలను వాడొద్దు :ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి

డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయనాల వినాయకులను వాడొద్దనీ, మట్టి విగ్రహాలే ముద్దని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి చెప్పారు. డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన లింబాద్రి మాట్లాడుతూ ప్రజలందరూ కూడా వినాయక చవితి పండుగను రసాయన వినాయకులతో కాకుండా మట్టి విగ్రహాలనే వాడి పూజించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయన విగ్రహాలతో పర్యావరణ దెబ్బతింటుందనీ, నీరు కలుషితమవుతుందని చెప్పారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థి, యువజన సంఘాలను ఆయన అభినందించారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం తమ సంఘం కృషి చేస్తున్నదని అన్నారు. అన్ని జిల్లాల్లో వినాయక పండుగను పర్యావరణ రహితంగా జరపాలంటూ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులు వద్దు మట్టి వినాయకులే ముద్దు అనే నినాదంతో ముందుకెళ్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్, కిరణ్, నగర అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, అశోక్‌రెడ్డి డీవైఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు హస్మిబాబు, జావీద్, నాయకులు శృతి, స్టాలిన్, శ్రీమాన్, పూజ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ చైర్మెన్‌గా నిరంజన్

- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీసీ కమిషన్ చైర్మెన్‌గా నిరంజన్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ సంక్షేమ కమిషనర్ సభ్య కార్యదర్శిగా రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి సభ్యులుగా నియమితులయ్యారు. తెలంగాణ విద్యా కమిషన్ చైర్‌పర్సన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి నియమించారు. ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మెన్‌గా ఎం.కోదండరెడ్డిని నియమించారు. ఆయన ఈ పదవిలో రెండేళ్లపాటు కొనసాగనున్నారు.

సచివాలయం డోమ్‌లు కూల్చేస్తాం

9 అంతస్తుల్లో 3 అంతస్తులు వాటికే కేటాయించారు

కేసీఆర్ రాష్ట్రానికి పట్టిన దశమ గ్రహం : బండి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో నిర్మితమైన రాష్ట్ర సచివాలయంలోని డోమ్‌లను కూల్చివేస్తామని కేంద్రమంత్రి, బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చెప్పారు. అక్కడ ఉద్యోగులకు కనీసం మౌలిక సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయకుండా, 9 అంతస్తుల భవనంలో మూడు అంతస్తుల్ని గుమ్మటాల కోసమే కేటాయించారని అన్నారు. సౌకర్యవంతంగా లేనప్పుడు కూల్చక ఏం చేస్తామని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం అంతా పదేండ్లు పదవులు అనుభవించిందనీ, ఇప్పుడాయన నవగ్రహ యాగం దేనికోసం చేస్తున్నారో చెప్పాలన్నారు. ఆయనే రాష్ట్రానికి పట్టిన దశమగ్రహం అనీ, మొన్నటి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు ఆ పీడ విరగడైందని విమర్శించారు. రాష్ట్రంలో వరదలవల్ల జరిగిన నష్టానికి కేంద్రప్రభుత్వం తప్పకుండా సాయం చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాలతో కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులతో కలిసి తాము ఏరియల్ సర్వే చేశామన్నారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఎస్డీఆర్ఎఫ్ నిధులను పక్కదారి పట్టించిందనీ, దాన్ని ప్రజల కోసం ఉపయోగించలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో చర్చ సందర్భంగా ఈ అంశం కూడా చర్చకు వచ్చిందని తెలిపారు. గతంలో కేసీఆర్ ఏనాడూ ఇలాంటి ఆపత్కాలంలో కేంద్ర మంత్రులను పిలవలేదనీ, కేంద్రం చేసిన ఆర్థిక సాయాన్ని కూడా వాడుకోలేదనీ, దానికి ఎస్డీఆర్ఎఫ్ నిధులే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా ఆ పార్టీని వీడి వలస పోతున్నారనే భయంతోనే ఆయన నవగ్రహయాగం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

వీరనారి చాకలి ఐలమ్మ జయంతోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

స్మారక భవనానికి స్థల పరిశీలన చేయండి :మంత్రి పొన్నం ఆదేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమకారిణి, వీరవనిత, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఈ నెల 26న అధికారికంగా ఘనంగా నిర్వహించటానికి వీలుగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్సవాలపై మంత్రి అధ్యక్షతన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రజక నేతలు పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు, వర్ధంతి కార్యకమం కోసం బీసీ సంక్షేమ శాఖ రూ.15 లక్షలు కేటాయించిందని తెలిపారు. ఈనెల 26 న రవీంద్ర భారతిలో జరిగే జయంతి కార్యక్రమాల కోసం రూ.12 లక్షల కేటాయించగా, పదిన జరిగే వర్ధంతి కార్యక్రమం కోసం రూ. మూడు లక్షలు కేటాయించినట్టు తెలిపారు. ఉత్సవాల కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చైర్మెన్‌గా 40 మందితో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. పాలకుర్తిలో చాకలి ఐలమ్మ స్మారక భవన నిర్మాణానికి ఉన్న అనువైన స్థలాలను అధికారులతో పరిశీలించాలని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి సూచించారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో

ఎప్‌సెట్, నీట్, జేఈఈ కోచింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఎప్‌సెట్, నీట్, జేఈఈ కోచింగ్ ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఎప్‌సెట్, నీట్, జేఈఈ కోచింగ్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఇంటర్ విద్యాశాఖ సంచాలకులు ఇందుకు సంబంధించి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.ప్రస్తుత విద్యాసంవత్సరంలో అకడమిక్ క్యాలెండర్‌లోని ప్రణాళిక ప్రకారమే కోచింగ్‌కు సంబంధించిన తరగతులను విద్యార్థులకు నిర్వహించాలని తెలిపారు. గతంలో వార్షిక పరీక్షలు ముగిసిన తర్వాత ఎప్‌సెట్, నీట్, జేఈఈ కోచింగ్‌కు ప్రత్యేక తరగతులను అధ్యాపకులు బోధించే వారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఇప్పటి నుంచే కోచింగ్ తరగతులను నిర్వహిస్తారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల విద్యార్థులకు మేలు జరగనుంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఎప్‌సెట్, నీట్, జేఈఈ కోచింగ్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల టీజీజేఎల్ఏ-475 అధ్యక్షులు వి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్, ఐఎస్‌యూ జాతీయ అధ్యక్షులు పాపని నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు పి వెంకటేశ్‌గౌడ్ హర్షం ప్రకటించారు.

ఇంటర్ కమిషనరేట్‌లో అకడమిక్, ప్లేస్‌మెంట్ సెల్

ఇంటర్ కమిషనరేట్‌లో అకడమిక్ గైడెన్స్, శిక్షణ, ప్లేస్‌మెంట్ సెల్ (ఏజీటీపీసీ)ని ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించడంతోపాటు కాలేజీల వారీగా సిబ్బంది, కోర్సులు, విద్యార్థుల వివరాలను సమగ్రంగా తయారు చేసి వాటిని పర్యవేక్షించాలని తెలిపారు. కొత్త కోర్సులను ప్రారంభించాల్సి వస్తే అందుకు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించాలని సూచించారు. విద్యార్థులకు ఎప్‌సెట్, నీట్, జేఈఈ కోచింగ్‌కు సంబంధించిన తరగతుల నిర్వహణను పర్యవేక్షించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అధ్యాపకుల అభివృద్ధి, వారికి అవసరమైన శిక్షణ కార్యక్ర మాలను నిర్వహించాలని తెలిపారు. విద్యార్థు లకు సంబంధించి కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలను, శిక్షణ, ప్లేస్‌మెంట్లతోపాటు జాబ్‌మేళాలను నిర్వహించాలని కోరారు. ఇంటర్ విద్యాశాఖలో ఉద్యోగులు, అధ్యాపకులు బయో మెట్రిక్ హాజరు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ-ఆఫీస్ నిర్వహణ, సీసీ కెమెరాల ఏర్పాటు, వెబ్‌సైట్ నిర్వహణ, డేటాను రూపొందించి అమలు చేయాలని సూచించారు.

చరిత్రను ఎలుగెత్తాలి



(మొదటిపేజీ తరువాయి)

జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. నిజాం పరిపాలనలో రజాకారులు, భూస్వాములు పేద ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. తెలంగాణ పల్లెల్లో దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటానికి చిహ్నంగా గ్రామాల్లో అమరుల స్థూపాలు నిలిచాయన్నారు. గుండ్రాంపల్లి ప్రాంతంలో సయ్యద్ మక్బూల్ అరాచకాలకు ఎంతో మంది బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం నవాబు పాలనలో పేదల నుంచి బలవంతపు పన్నులు వసూలు చేశారని, రజాకార్ల ముఠా నాయకుడు మగ్బూల్ అనుచరుడు.. పేద ప్రజల మాన ప్రాణాలు దోచిన దుర్మార్గుడు పాశం పుల్లారెడ్డి తల నరికి గుర్రంపై గ్రామాల్లో ఊరేగింపుగా తిప్పిన చరిత్ర నాటి కమ్యూనిస్టు పార్టీదన్నారు. నాటి పోరాట ఘట్టాలను, ఆ వీరుల గాథలను, గ్రామాల చరిత్రను వెలికి తీసి నేటి తరానికి అందించడమే ప్రజానాట్యమండలి చేపట్టిన ఈ శౌర్య యాత్ర ప్రధాన ఉద్దేశమన్నారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రపంచ చరిత్రలో ప్రముఖ స్థానం ఉందన్నారు. ఆ చరిత్రకు ఎలాంటి సంబంధమూ లేని నాయకులు.. ఆ పోరాటాన్ని ముస్లిం రాజైన నిజాం నవాబుకు వ్యతిరేకంగా హిందువులు జరిపిన పోరాటంగా చరిత్రను వక్రీకరించి మతాల మధ్య తగాదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారనీ, అది ఇటీవల కాలంలో ఎక్కువైందని అన్నారు. సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శౌర్య యాత్ర చేపట్టిన ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు, పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ముందుగా గుండ్రాంపల్లి గ్రామంలోని అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కత్తుల లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వేముల ఆనంద్, కట్ట నరసింహ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రమౌళి, కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



డప్పూర్‌లో ఫార్మాసిటీ పెట్టొద్దు



మూడు పంటలు పండే భూములు లాక్కోవడం అన్యాయం

ఫార్మా కంపెనీలు వస్తే సింగూరు జలాలు కలుషితం

రైతుల పోరాటానికి సీపీఐ(ఎం) అండగా నిలుస్తుంది

డప్పూర్‌లో భూనిర్వాసితుల సమావేశం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

డప్పురు, మాల్గీ, వడ్డీ గ్రామాల్లో ఫార్మా క్లస్టర్ పేరిట మూడు పంటలు పండే సాగుభూములు లాక్కొని ఊర్లను వల్లకాడు చేసే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. శుక్రవారం సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలం డప్పూర్ గ్రామంలో భూనిర్వాసితుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాణిక్ మాట్లాడారు. ఫార్మా క్లస్టర్ కోసం మూడు గ్రామాల్లో 2003 ఎకరాల పంట భూముల్ని సేకరించేందుకు ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం అన్యాయమన్నారు. మూడు పంటలు పండే సాగుభూములు లాక్కొని వేలాది కుటుంబాలను రోడ్డున పడేయడం అత్యంత దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాల్‌కల్ మండలం డప్పురు ప్రాంతంలో ఫార్మాసిటీ కంపెనీల కోసం రైతుల నుంచి బలవంతంగా భూసేకరణ చేయాలనుకోవడం అన్యాయమన్నారు. ఇప్పటికే నిమ్స్ పేరిట న్యాల్‌కల్ మండలంలోని వేలాది ఎకరాల భూముల్ని తీసుకున్నారని అన్నారు. ఇప్పుడు ఫార్మా కంపెనీల పేరిట రెండు వేల ఎకరాలు సేకరించి, ఊర్లకు ఊర్లే ఖాళీ చేయించే కుట్రలు మానుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు పెట్టడం ద్వారా డప్పూర్, మాల్గీ, వడ్డీ గ్రామాలకే కాకుండా న్యాల్‌కల్ మండలం, సంగారెడ్డి జిల్లా ప్రజానికానికి తీరని నష్టం జరుగుతుందన్నారు. సింగూర్ పరివాహక ప్రాంతం ఎగువన వేలాది ఎకరాల్లో వందలాది ఫార్మా కంపెనీలను పెడితే కాలుష్య వ్యర్థాల వల్ల సింగూరు నీరు కలుషితమై తాగునీటికి పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. అధికారులు బెదిరింపు ధోరణిలో రైతుల నుంచి భూములు లాక్కోవాలనుకోవడం సరికాదన్నారు. గ్రామంలో ఉన్న భూములన్నిటినీ కంపెనీల కోసం తీసుకుంటే ఆ ఊరి జనాలు ఏం చేసి బతకాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫార్మాసిటీ కంపెనీల కోసం భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేకపోయినా బలవంతంగా తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు సైతం పోయినా తమ భూములు ఇచ్చేది లేదని రైతులు పోరాటానికి సిద్ధమవుతున్న పరిస్థితి ఉందన్నారు.

తెల్లుకుంటాం తప్ప కన్నతల్లి లాంటి సాగుభూములను కంపెనీల కోసం ఇచ్చేది లేదని వడ్డీగ్రామం రైతాంగం, ప్రజలు స్పష్టం చేస్తున్నా, అధికారులు భూములు లాక్కునే ప్రయత్నాలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భూముల కోసం రైతులు ధైర్యంగా పోరాడాలని, రైతాంగం పక్షాన సీపీఐ(ఎం) పోరాడుతుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే, ఎంపీలతో పాటు జిల్లా నుంచి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ ఫార్మా క్లస్టర్ రద్దు కోసం ప్రయత్నించాలని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల పక్షాన కోర్టులో కేసులు వేసి పోరాడిన దామోదర్ రాజనర్సింహ.. ప్రస్తుతం తాను మంత్రిగా ఉన్న ప్రభుత్వంలో ఫార్మాసిటీ పేరిట వేలాది ఎకరాలు సేకరిస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాబోయే కాలంలో భూనిర్వాసితుల పక్షాన సీపీఐ(ఎం) సామరస్యంగా కొట్లాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింలు, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి నాగభూషణం, రైతులు శివరాజ్ రవి, రవి రామప్ప, రవీందర్, శ్రీకాంత్ రామప్ప తదితరులు పాల్గొన్నారు.

పారిస్ పారాలింపిక్స్‌లో టీమ్ ఇండియా పతక జోరు కొనసాగుతుంది. పారాలింపిక్స్ తొమ్మిదో రోజు పోటీల్లో హైజంపర్ ప్రవీణ్ కుమార్ పసిడి ప్రదర్శన చేశాడు. మెన్స్ హైజంప్ టీ64 ఫైనల్లో ప్రవీణ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించాడు. 2020 టోక్యో పారాలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ సాధించిన ప్రవీణ్ కుమార్.. 2024 పారిస్ పారాలింపిక్స్‌లో పతకం రంగు మెరుగు పర్చుకున్నాడు. దీంతో భారత పతకాల సంఖ్య 26కు చేరుకుంది. ఆరు బంగారు, 9 రజత, 11 కాంస్య పతకాలు భారత పారా అథ్లెట్లు సాధించారు.

పసిడి ప్రవీణ్

పారిస్‌లో పతకం రంగు మార్చుకున్న హైజంపర్

పారిస్ 2024 పారాలింపిక్స్





నవతెలంగాణ-పారిస్

సూపర్.. పారిస్ పారాలింపిక్స్‌లో భారత పారా హైజంపర్ ప్రవీణ్ కుమార్ ప్రదర్శన సూపర్ అంతే. నిలకడగా మెరుగైన ప్రదర్శన చేసిన ప్రవీణ్ కుమార్ వరుస పారాలింపిక్స్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. శుక్రవారం జరిగిన పురుషుల హైజంప్ టీ64 ఫైనల్లో ప్రవీణ్ కుమార్ బంగారు పతకం సాధించాడు. ఫైనల్లో ప్రవీణ్ కుమార్ ఏడు జంప్‌లను సింగిల్ ప్రయత్నంలోనే పూర్తి చేశాడు. వరుసగా 1.89 మీటర్లు, 1.93 మీటర్లు, 1.97 మీటర్లు, 2.03 మీటర్లు, 2.06 మీటర్లు, 2.08 మీటర్లను ప్రవీణ్ కుమార్ తొలి ప్రయత్నంలోనే జంప్ చేశాడు. 2.10 మీటర్లను జంప్ ప్రయత్నంలో ప్రవీణ్ కుమార్ తొలి ప్రయత్నంలో విఫలమైనా.. అప్పటికే ప్రవీణ్ కుమార్ ఖాతాలో పసిడి పతకం చేరిపోయింది. 21 ఏండ్ల వయసులోనే ప్రవీణ్ కుమార్ రెండు సార్లు పారాలింపిక్స్‌లో పతకం సాధించాడు. అదీ కూడా, వరుసగా రజతం, బంగారు పతకంతో పారాలింపిక్స్ దిగ్గజాల సరసన నిలిచాడు. పారిస్ పారాలింపిక్స్‌లో భారత్‌కు ఇది ఆరో బంగారు పతకం కాగా, ఓవరాల్‌గా 26వ మెడల్. అమెరికా పారా హైజంపర్ డెరెక్ సిల్వర్ మెడల్ అందుకోగా, ఉజ్బెకిస్థాన్ పారా హైజంపర్ కాంస్య పతకం దక్కించుకున్నాడు.

ఫైనల్లో ప్రవీణ్‌కు కుమార్‌కు ఎదురులేదు. ప్రత్యర్థుల నుంచి గట్టి పోటీ ఎదురుకాలేదు. 2.08 మీటర్ల హైజంప్‌తో ప్రవీణ్ కుమార్ ఆసియా రికార్డును బద్దలు కొట్టాడు. 2.07 మీటర్ల వ్యక్తిగత జంప్ రికార్డును సైతం మెరుగుపర్చుకున్నాడు. ఈ విజయం ప్రవీణ్ కుమార్‌కు ఈ విజయం అంత సులువుగా దక్కలేదు. ఈ ఏడాది ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో ప్రవీణ్ కుమార్ మెడల్ సాధించలేదు. 1.94 మీటర్ల జంప్‌తో నాల్గో స్థానానికి పరిమితమయ్యాడు. దీన్ని సవాల్‌గా తీసుకున్న ప్రవీణ్ కుమార్.. పారిస్ పారాలింపిక్స్‌కు కఠోరంగా సాధన చేశాడు. 2.08 మీటర్ల జంప్‌తో పారాలింపిక్స్ పసిడి పతకాన్నే సొంతం చేసుకున్నాడు.

జెస్సికా, సబలెంక ఢీ

మహిళల సింగిల్స్ టైటిల్ వేటలో సై

యు.ఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్



న్యూయార్క్: మహిళల సింగిల్స్ ఫైనల్లో అమెరికా భామ జెస్సికా పెగులాతో బెలారస్ భామ అర్యన సబలెంక తాడోపేడో తేల్చుకోనుంది. యు.ఎస్ ఓపెన్‌లో శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో జెస్సికా పెగులా, అర్యన సబలెంక విజయాలు సాధించారు. ఆరో సీడ్ జెస్సికా పెగులా (అమెరికా) 1-6, 6-4, 6-2తో కరోలినా ముచోవ (చెక్ రిపబ్లిక్)పై మూడు సెట్ల మ్యాచ్‌లో విజయం సాధించింది. ముచోవా ఆరు ఏస్‌లు కొట్టినా.. ఐదు బ్రేక్ పాయింట్లతో పెగులా అదరగొట్టింది. తొలి సెట్లో తేలిపోయిన పెగులా.. తర్వాత వరుస సెట్లలో సాధికారిక విజయం సాధించింది. మరో సెమీఫైనల్లో రెండో సీడ్ సబలెంక సూపర్ ప్రదర్శన చేసింది. 6-3, 7-6(7-2)తో అమెరికా అమ్మాయి ఎమ్మా నవారోపై గెలుపొందింది. ఎనిమిది ఏస్‌లు, మూడు బ్రేక్ పాయింట్లతో సబలెంక మెరిసింది. శనివారం జరిగే టైటిల్ పోరులో సబలెంకతో జెస్సికా పోటీపడనుంది.

దీప్తికి ఘన స్వాగతం

పారాలింపిక్స్ మెడలిస్ట్‌కు నీరాజనం



హైదరాబాద్ : పారిస్ 2024 పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన తెలంగాణ పారా స్ప్రింటర్ దీప్తి జీవాంజికి సొంతగడ్డపై అపూర్వ స్వాగతం లభించింది. మహిళల 400 మీటర్ల టీ20 పరుగు పందెంలో దీప్తి జీవాంజి కాంస్య పతకం సాధించిన సంగతి తెలిసిందే. శుక్రవారం పారిస్ నుంచి స్వదేశం చేరుకున్న దీప్తి.. ఉదయం 9 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చింది. తెలంగాణ క్రీడాకారులు, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఉన్నతాధికారులు, కోచ్‌లు, క్రీడాభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి చేరుకుని దీప్తికి ఘన స్వాగతం పలికారు. పారాలింపిక్స్‌లో తొలి ప్రయత్నంలోనే దీప్తి జీవాంజి పతకం సాధించి చరిత్ర సృష్టించింది.

పర్యావరణ నష్టాన్ని నేరంగా

పరిగణించాలి

80 శాతం మంది భారతీయుల అభిప్రాయం

ప్రస్తుత ప్రకృతి పరిస్థితిపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన

గ్లోబల్ కామన్స్ సర్వే-2024 వెల్లడి



న్యూఢిల్లీ : భారతీయులు పర్యావరణ నష్టాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నారు. ప్రకృతికి, పర్యావరణానికి తీవ్రమైన హాని కలిగించే చర్యలను నేరంగా పరిగణించాలని వారు అంటున్నారు. ప్రతి ఐదుగురు భారతీయుల్లో నలుగురు ఈ విధంగానే భావిస్తున్నారు. గ్లోబల్ కామన్స్ సర్వే 2024లో ఈ విషయం వెల్లడైంది. జీ-20లోని 18 దేశాలతో పాటు ఆ కూటమిలో లేని ఆస్ట్రియా, డెన్మార్క్, కెన్యా, స్వీడన్ నుంచి 18-75 ఏండ్ల మధ్య వయసున్న వారి అభిప్రాయాలను ఈ సర్వేలో సేకరించారు.ఈ సర్వే సమాచారం ప్రకారం.. ప్రస్తుత ప్రకృతి పరిస్థితి పట్ల 90 శాతం మంది బాధను వ్యక్తం చేస్తున్నారు. భూమి అనేది క్లిష్టమైన 'టిప్పింగ్ పాయింట్స్'కు చేరబోతున్నదని 73 శాతం మంది భావిస్తున్నారు. అంటే వర్షారణ్యాలు, హిమానీనదాలు వంటి ప్రకృతి, వాతావరణ వ్యవస్థలు అకస్మాత్తుగా మార్పులకు గురికావటం, భవిష్యత్తులో స్థిరీకరించటం మరింత కష్టతరమవుతుందని అంటున్నారు. వ్యక్తిగత జీవన శైలిలో గణనీయమైన మార్పులు లేకుండానే నూతన సాంకేతికతలు పర్యావరణ సమస్యలను పరిష్కరిస్తాయని 57 శాతం మంది అభిప్రాయం. అయితే, పర్యావరణ గురించి వస్తున్న పలు వాదనలను 54 శాతం కొట్టి పారేస్తున్నారు. వీటిని అతిగా చేసి చూపిస్తున్నారని అంటున్నారు. ఆరోగ్యకరమైన, చక్కటి ప్రకృతికి.. మానవుడి ఆరోగ్యం, క్షేమానికి దగ్గరి సంబంధం ఉన్నదని ప్రతి ఐదుగురిలో దాదాపు నలుగురు అన్నారు. సుదీర్ఘ కాలంలో మానవుడి అవసరాలు తీర్చలేనంత స్థాయిలో ప్రకృతి ఇప్పటికే చాలా నష్టాన్ని చవిచూసిందని 77 శాతం మంది అభిప్రాయం.

'పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత'

పర్యావరణం, సహజ వనరులను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీదా ఉన్నదని నిపుణులు, ప్రకృతి ప్రేమికులు అంటున్నారు. అయితే, ప్రకృతి ప్రసాదించిన పర్యావరణ సంపదను మోడీ సర్కారు కార్పొరేట్లు, బడా పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేస్తూ నష్టాన్ని కలిగిస్తున్నదని కొందరు నిపుణులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. దీని ద్వారా దేశ సంపదతో పాటు అడవి మీదే ఆధారపడి బతుకుతున్న ఆదివాసీల హక్కులు, జీవితాలు కూడా తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని అంటున్నారు. కాబట్టి, ప్రజలకు హితవు పలికే ముందు ప్రభుత్వాలే వాటిని ఆచరించి చూపాలనీ, ఆ తర్వాతే అసలైన మార్పు మొదలవుతుందని వారు సూచిస్తున్నారు.



(ఫైల్)

స్థిత ప్రజ్ఞుడు 'ఆర్ఎస్'

సంతాప సభలో తమ్మినేని వీరభద్రం

అశ్రునయనాల నడుమ అంతిమయాత్ర

తరలొచ్చిన ఉభయగోదావరి జిల్లాల ప్రజానీకం,రాష్ట్ర నేతలు

ఆర్ఎస్ స్ఫూర్తితో ఉద్యమాల విస్తరణ : పి.మధు

భీమవరం : మరణం అందరికీ వస్తుందని, ఉద్యమాలే ఊపిరిగా జీవిస్తూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కష్టాల్లో, సుఖాల్లో సైతం ఒకే విధంగా జీవించడం సామాన్య విషయం కాదని, అన్నింటినీ ఒకేలా స్వీకరించిన సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) స్థితప్రజ్ఞుడని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం కన్నుమూసిన ఆర్ఎస్ అంత్యక్రియలు అశ్రు నయనాల నడుమ ఆయన స్వగ్రామం యలమంచిలి మండలం చించినాడలో ప్రభుత్వ లాంఛనాలతో శుక్రవారం జరిగాయి. ఉభయగోదావరి జిల్లాల ప్రజలు, సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర నేతలు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తరలొచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. ఆర్ఎస్ భౌతికకాయాన్ని తమ్మినేని వీరభద్రం, ఆంధ్రప్రదేశ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ పి.మధు, ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, మంతెన సీతారాం, .ఉమామహేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, బి.తులసీదాస్ తదితరులు శుక్రవారం సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్ఎస్ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆర్ఎస్ భౌతికకాయాన్ని సందర్శించిన నివాళు లర్పించిన వారిలో ఏపీ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, జిల్లా జడ్జి అమర్, నరసాపురం మాజీ ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు, మాజీ ఎంఎల్‌సిలు అంగర రామ్మోహన్‌రావు, మేకా శేషుబాబు, టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరు రామరాజు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు కె.ఉమామహేశ్వరరావు, కె.ధనలక్ష్మి, డి.రమాదేవి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ప్రముఖ వైద్యులు వర్మ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము, సీపీఐ(ఎం) పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం, ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి తదితరులు ఉన్నారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీపీఐ(ఎం) మాజీ ఎంఎల్ఎ పాటూరు రామయ్య ఫోన్ ద్వారా సందేశాన్ని పంపి సంతాపం తెలియజేశారు.

నీతికి, నిజాయితీకి ఆర్ఎస్ నిలువుటద్దం

పుట్టడం, మరణించడం సహజమని, ఈ రెండింటి మధ్య గడిపిన జీవితం ఎవరి కోసం జీవించామో ఆలోచించాలని తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. ఆర్ఎస్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ తన కోసం పుట్టి, తన కుటుంబం కోసం పనిచేయడం గొప్ప కాదని, ఆర్ఎస్‌లాగా అంతా జీవించాలని అన్నారు. సమాజహితం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పాటుపడుతూ ఉంటారని, నిబద్ధత, నిజాయితీకి నిదర్శనం కమ్యూనిస్టులేనని తెలిపారు. సమాజంలో దోపిడీని అవగాహన చేసుకుని భూస్వాములకు వ్యతిరేకంగా జీవితాంతం ఎర్ర జెండా నీడలోనే ఆర్ఎస్ నిలిచారని వివరించారు. ఆర్ఎస్ స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. పి.మధు మాట్లాడుతూ ఆర్ఎస్ గొప్ప త్యాగాలకు బాటలు వేశారని, ఆయన మరణం తీరనిలోటని పేర్కొన్నారు. ఉద్దరాజు రామం, అల్లూరి సత్యనారాయణ వంటి ఎంతోమంది నాయకులు జిల్లాలో ప్రజాపునాది వేశారని గుర్తు చేశారు. వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ఎస్ ఆలోచనలు యువతకు కూడా అందనంత ఎత్తులో ఉండేవని పేర్కొన్నారు. సీఐటీయూ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత తరానికీ, నేటి తరానికీ, భవిష్యత్ తరానికీ ఆర్ఎస్ రోల్ మోడల్ అని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దళిత, పేదల పక్షాన ఆర్ఎస్ జీవితాంతం పోరాడారని వివరించారు.



వివేక్ ఆత్రేయ. నాని, ప్రియాంక అరుల్ మోహన్

బ్లాక్ బస్టర్ చేసిన ప్రేక్షకులకు థ్యాంక్స్

నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ కాంబోలో రూపొందిన మూవీ 'సరిపోదా శనివారం'. డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మించారు.

ఆగస్ట్ 29న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్‌తో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది.

ఈ సందర్భంగా చిత్ర బృందం విజయ వేడుక నిర్వహించింది. నిర్మాత దిల్ రాజు, దర్శకులు హను రాఘవపూడి, శివ నిర్వాణ, రాహుల్ సంకృత్యాన్ అతిథులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.

నాని మాట్లాడుతూ,'ఈ రోజు ప్రతి టీమ్ మెంబర్ మనసు విప్పి సంతోషంగా మాట్లాడుతుంటే అది నిజమైన సక్సెస్‌కి నిర్వచనం. ఈ వేడుక చూస్తుంటే మనసు నిండిపోయింది. సినిమాకి బ్రహ్మరథం పట్టిన ఆడియన్స్‌కి థ్యాంక్స్. సినిమా సక్సెస్ అవుతుందని నమ్మాను. ఆ నమ్మకాన్ని నిజం చేసి చూపించారు. ఈ సక్సెస్ తెలుగు ప్రేక్షకులది. ఈ సినిమా సక్సెస్ వివేక్ అకౌంట్‌లోనే వేస్తున్నాను' అని తెలిపారు.

'సినిమా కోసం అందరూ అహర్నిశలు కష్టపడ్డారు. ఈ సక్సెస్ టీమ్ అందరిది. నేను రాసిన దానికంటే అద్భుతంగా పెర్ఫార్మ్ చేసిన నాని, సూర్య, ప్రియాంక, సాయి కుమార్ అందరికీ థ్యాంక్స్' అని డైరెక్టర్ వివేక్ ఆత్రేయ చెప్పారు. హీరోయిన్ ప్రియాంక మోహన్ మాట్లాడుతూ.'చారు పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నానితో రెండు సినిమాలకి పని చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు.



మోక్షజ్ఞ

మోక్షజ్ఞ ఎంట్రీకి రెడీ

నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినీ రంగ ప్రవేశానికి రంగం సిద్ధమైంది.

ప్రశాంత్ వర్మ డైరెక్షన్‌లో ఆయన హీరోగా పరిచయం కాబోతున్నారు. లెజెండ్ ప్రొడక్షన్స్ నిర్మాణంలో బాలకృష్ణ కుమార్తె ఎం.తేజస్విని సమర్పకురాలిగా, ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మన ఇతిహాసాలు ఆధారంగా అద్భుతమైన కథనంతో తెరకెక్కబోయే ఈ చిత్రాన్ని మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం అధికారికంగా ప్రకటించారు.

ఈ సందర్భంగా ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్ సోషల్ మీడియా వేదికగా తాతయ్య ఎన్టీఆర్ వారసత్వాన్ని నిలబెట్టాలంటూ మోక్షజ్ఞకు అభినందనలు తెలిపారు. మోక్షజ్ఞ పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకుంటూ మోక్షజ్ఞని స్టైలిష్‌గా ప్రజెంట్ చేసే బ్రాండ్ న్యూ స్టిల్‌ను మేకర్స్ విడుదల చేశారు.

నవచిత్రం

జాక్.. కొంచెం క్రాక్



సిద్ధు జొన్నలగడ్డ

సిద్దు జొన్నలగడ్డ కథాయకుడిగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం 'జాక్'. 'కొంచెం క్రాక్' అనేది ట్యాగ్‌లైన్. సరికొత్త జోనర్ మూవీగా దీన్ని శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై నిర్మాత బివిఎస్ఎన్.ప్రసాద్ నిర్మిస్తున్నారు.

ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హైదరాబాద్‌లో జరుగుతోన్న షెడ్యూల్‌లో ప్రకాష్‌రాజ్, నరేష్, బ్రహ్మాజీపై కామెడీ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 80 శాతం చిత్రీకరణ పూర్తయ్యింది. తదుపరి షెడ్యూల్‌ను ఈనెల 15 నుంచి నేపాల్‌లో ప్రారంభించనున్నారు. వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. జాక్‌గా నటిస్తున్న సిద్దు జొన్నలగడ్డకు కొంచెం క్రాక్ ఎందుకు అనేది మాటల్లో కంటే సినిమాలోనే చూస్తే బాగుంటుందని, అలాగే సినిమాకి సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

ఆద్యంతం నవ్విస్తుంది



తేజస్ కంచర్ల

యువ కథానాయకుడు తేజస్ కంచర్ల నటించిన తాజా చిత్రం 'ఉరుకు పటేల'. 'గెట్ ఉరికిఫైడ్' అనేది ట్యాగ్ లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను నిర్మించారు. వినాయక చవితి స్పెషల్‌గా ఈ చిత్రాన్ని నేడు (శనివారం) రిలీజ్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా హీరో తేజస్ కంచర్ల మీడియాతో మాట్లాడుతూ, "హుషారు' తరువాత చాలా కథలు విన్నాను. వివేక్ ఈ పాయింట్ చెప్పినప్పుడు ఎగ్జైట్ అయ్యాను. మూఢనమ్మకాల ఘటనల నేపథ్యంలో ఈ సినిమా కథ ఉంటుంది. ఆ తరువాత ఇద్దరం కలిసి కథని పూర్తిచేశాం. తెలంగాణ బ్యాక్ డ్రాప్‌లో ఈ కథ ఉంటుంది. యాస అందరికీ అర్థమయ్యేలా ఉంటుంది. అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అవుతుంది. ట్రైలర్ చూస్తే సినిమా అంతా హీరోయిన్ చుట్టే తిరుగుతుందని అనిపిస్తుంది. కానీ సినిమాలోకి వచ్చాక వేరేలా ఉంటుంది. ఉరుకు పటేలా అనే టైటిల్ ఏంటి? ఎందుకు ఉరకడం? అనేది జస్టిఫై చేసేలా ఉంటుంది. ఆద్యంతం నవ్వించేలా సినిమా ఉంటుంది. ఫ్యామిలీ మొత్తం హాయిగా నవ్వుకుంటూ చూసే సినిమా.ఛాన్స్ వస్తే డైరెక్షన్ చేస్తాను' అని అన్నారు.

గీత రచయిత వడ్డేపల్లి కృష్ణ ఇకలేరు



వడ్డే పల్లి కృష్ణ

ప్రముఖ సినీ గీత రచయిత వడ్డేపల్లి కృష్ణ (76) కన్నుమూశారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారు. రెండు రోజుల క్రితమే తెలుగు సినీ రచయితల సంఘం ఆయన్ని జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది.

వడ్డేపల్లి కృష్ణ సిరిసిల్లలో చేనేత కుటుంబంలో జన్మించారు. హైదరాబాద్ నాగోల్‌లో స్థిరపడ్డారు. తొలుత పోస్టుమెన్ ఉద్యోగం చేశారు.

డా॥ సి.నారాయణరెడ్డి స్ఫూర్తితో సాహిత్యం, పద్యాలపై మంచి పట్టు సాధించి, సినిమాలపై దృష్టి సారించారు. 'పిలిస్తే పలుకుతా', 'భైరవద్వీపం', 'పెద్దరికం', 'యుగకర్తలు', 'అమృతకలశం', 'పిల్ల జమీందర్' వంటి చిత్రాలకు రాసిన పాటలు ఆయనకు గీత రచయితగా మంచి పేరు తీసుకొచ్చాయి. అలాగే ఆయన రాసిన 'జాతి పితా.. ఓ జగతి హితా', 'అంతులేని ఆశలున్న అంతరంగమా' వంటి వెయ్యికి పైగా లలిత గీతాలు ఆకాశవాణి, దూరదర్శన్‌లో ప్రసారం అయ్యాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 'జయ జయహే తెలంగాణ' నృత్య రూపకం రచించగా అన్ని వేదికలపైనా ఆ నృత్య రూపకం మార్మోగింది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన 'లావణ్య విత్ లవ్ బాయ్స్', 'ఎక్కడికి వెళ్తుందో మనసు' చిత్రాలకు దర్శకత్వం వహించారు. 'బలగం' సినిమాలో నటించారు. 'గోభాగ్యం' షార్ట్ ఫిల్మ్‌కి అంతర్జాతీయంగా పలు పురస్కారాలు దక్కాయి.

'బతుకమ్మ, రామప్ప రమణీయం' వంటి లఘు చిత్రాలకు నంది పురస్కారాలు అందుకున్నారు. పది వేల లలిత గీతాలను పరిశీలించి పీహెచ్‌డీ పూర్తి చేశారు. 40కి పైగా నృత్య రూపకాలు, 'పాటవెలదులు', 'చిరుగజ్జెలు', 'వడ్డేపల్లి గేయవల్లి' వంటి ఎన్నో పుస్తకాలు ప్రచురించారు.

ఆటా, తానా వేడుకల్లోని సాహిత్య చర్చల్లో పాల్గొని ప్రత్యేక గుర్తింపు పొందారు. బహుముఖ ప్రజ్ఞశాలిగా పేరొందిన వడ్డేపల్లి కృష్ణ మరణం పట్ల పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు.



విశ్వదేవ్

సర్వత్రా స్పందన అత్యద్భుతం

నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం '35-చిన్న కథ కాదు'.

సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్, డైరెక్టర్. ఈ సినిమా ఈనెల 6న విడుదలై, విశేష ప్రేక్షకాదరణతో బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది.

ఈ నేపథ్యంలో హీరో విశ్వదేవ్ మీడియాతో మాట్లాడుతూ, 'ప్రీమియర్స్ నుంచి ఫెంటాస్టిక్ రెస్పాన్స్ వచ్చింది. యునానిమస్‌గా అందరూ సినిమా అద్భుతంగా ఉందని చెప్పడం చాలా ఆనందంగా ఉంది. విమర్శకులు, ప్రేక్షకులు ముక్త కంఠంతో సినిమాని ప్రశంసిస్తున్నారు. డైరెక్టర్ నంద కిషోర్ క్యారెక్టర్‌లో ప్రతి ఆర్క్‌ని చాలా మెచ్యూర్డ్‌గా హ్యాండిల్ చేశాడు. సినిమాని అద్భుతమైన కన్విక్షన్‌తో తీశాడు. ఈ సినిమాలో నా క్యారెక్టర్‌కి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. మంచి కథలని ఎంచుకోవడంలో రానా ఎక్స్‌పర్ట్. అలాగే సృజన్, సిద్ధార్థ్ చాలా ప్యాషన్ ఉన్న ప్రొడ్యూసర్స్. నా కెరీర్‌లో అన్ని విషయాల్లో తృప్తిని ఇచ్చిన సినిమా ఇది. పిల్లల దగ్గర్నుంచి పెద్దల వరకు అందరూ చూసే సినిమా ఇది' అని అన్నారు.



6 జర్నీ టీజర్ రిలీజ్

పాల్యం శేషమ్మ, బసిరెడ్డి సమర్పణలో అరుణ కుమారి ఫిలింస్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం '6 జర్నీ'. రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్యా రెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

బసీర్ అలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సెన్సార్‌కి సిద్ధమైన ఈ సినిమాను త్వరలోనే విడుదల చేయబోతున్నారు.

ఈ నేపథ్యంలో ఈ చిత్ర టీజర్‌ను పటేల్ రమేష్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దర్శకుడు బసీర్ మాట్లాడుతూ, 'మా హీరో సమీర్, హీరోయిన్లు అద్భుతంగా నటించారు. రవి ప్రకాష్ రెడ్డి మమ్మల్ని నడిపించారు. సింహ మంచి పాటలు ఇచ్చారు. సురేందర్ రెడ్డి మా అందరికీ టీచర్. ఈ మూవీ ఇక్కడకు వచ్చిందంటే అది ఆయన వల్లే. ఛాన్స్ ఇచ్చిన నిర్మాతకు థ్యాంక్స్' అని అన్నారు.

'ఈ సినిమాను నిర్మించడం, ఇందులో నటించడం ఆనందంగా ఉంది. డైరెక్టర్ బసీర్ మంచి ప్లానింగ్‌తో ఉండటం వల్ల అనుకున్నట్లే సినిమాను బెస్ట్‌గా రూపొందించగలిగాం. టీజర్ మాదిరిగానే సినిమా కూడా అందరికీ నచ్చుతుంది' అని నిర్మాత రవి ప్రకాష్ రెడ్డి అన్నారు.

పక్కా మాస్ ఎంటర్‌టైనర్



చంద్రహాస్

చంద్రహాస్ కే, అంకిత సాహా కాంబినేషన్‌లో భాస్కర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై గుంటక శ్రీనివాస్ రెడ్డి నిర్మించిన చిత్రం 'మంగంపేట'. గౌతం రెడ్డి దర్శకుడు. శ్రీహరి చెన్నం, రాజేంద్ర పోరంకి సహ నిర్మాతలుగా, మానస్ చెరుకూరి, ప్రముఖ్ కొలుపోటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్ర గ్లింప్స్‌ను రీసెంట్‌గా విడుదల చేశారు.

'ఈశ్వర్.. 20 ఏళ్లు అయిందిరా.. ఊరిని చూడాలనిపిస్తుందిరా.. చూపిస్తావా?..', 'కొన్ని రోజులు ఆగమ్మా.. ఊరి నిండా రాక్షసులే ఉన్నారు.. వాళ్లని చంపి.. ఊరిని చూపిస్తానమ్మా..', 'రాముడు రాలేకపోవచ్చు.. శివుడు శూలాన్ని పంపిస్తే.. చేయాల్సింది యుద్ధం కాదు.. శివ తాండవం..' అంటూ సాగిన డైలాగ్స్.. చూపించిన విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్ అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి. హీరో చంద్రహాస్ చేసిన యాక్షన్ సీక్వెన్స్‌లు మాస్ ఆడియెన్స్‌కు ట్రీట్ ఇచ్చేలా ఉన్నాయి. టెక్నికల్‌గానూ హై స్టాండర్డ్‌లో ఉంది. కెమెరామెన్ ఈ మూవీ కోసం వాడిన కలర్ గ్రేడింగ్, పెట్టిన షాట్స్, మ్యూజిక్ డైరెక్టర్ ఇచ్చిన ఆర్ఆర్ గ్లింప్స్‌లో అద్భుతంగా ఉన్నాయి అని చిత్రయూనిట్ తెలిపింది.

చెరువును తలపిస్తున్న రోడ్డు..



నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

ఎడతెరపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద అంబర్‌పేట్ రోడ్లన్నీ చెరువులను, కుంటలను తలపిస్తున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి అంబర్‌పేట మున్సిపాలిటీలోని ప్రధాన చౌరస్తా వద్ద భారీగా వరద నీరు చేరుకొని జలమయంగా మారింది. అదేవిధంగా ఎల్బీనగర్ నుంచి తూప్రాన్ పేట వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో సైతం రోడ్లు ఇరుగ్గా మారడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు ఉప్పల శుభాకాంక్షలు



నవతెలంగాణ-నాగోల్

టీపీసీసీ నూతన చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త శుక్రవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా గిడ్డంగుల సంస్థ చైర్మెన్‌గా ఆయన చేసిన సేవలకు పీసీసీ అధ్యక్షుడుగా నియామకం పట్ల ఉప్పల శ్రీనివాస గుప్తా సంతోషం వ్యక్తం చేశారు.

చెరువుల కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వినతి



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన నీటి వనరుగా ఉన్న మాసాబ్ చెరువు, ఎఫ్టీఎల్ బఫర్ జోన్‌లను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ సీపీఐ(ఎం) బాధ్యులు డి.కిషన్ డిమాండ్ చేశారు. చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులతో కలిసి హైడ్రాకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ మాసాబ్ చెరువు యొక్క విస్తీర్ణం సుమారు 505 ఎకరాలు అని, స్థానికంగా ఉన్న కొంత మంది భూ కబ్జాదారులు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై, ఈ చెరువుకు అనుసంధానంగా ఉన్న గొలుసు కట్టు చెరువులు, కుంటలను, ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను కూడా ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. మన్నె ముత్యాలమ్మ కుంట, మన్నెగూడ, రాగన్నగూడ పరిధిలో ఉన్న కొచ్చేరువు, ఎర్రకుంట, గంగరాయ్ చెరువును పూర్తిగా ధ్వంసం చేయడమే గాక రాగన్నగూడ గణేష్ టెంపుల్ ప్రధాన రహదారి వెంట వెళ్ళే భారీ నాలాను కూడా ఆక్రమించి పెద్ద పెద్ద అపార్టుమెంట్లు నిర్మిస్తున్నారని మండిపడ్డారు. తుర్కయాంజాల్లోని దుబ్బకుంట, కాపుల్ చెరువు మొత్తం అడ్రస్ లేకుండా చేశారని, మాసాబ్ చెరువు ప్రధాన వాగైన నైలాను రియల్ వ్యాపారులు కబ్జాలకు గురి చేశారని తెలిపారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో చెరువులోకి వచ్చే ముంజకుంటవాగు, రేగులకుంట వాగులను ఏపిఆర్ గ్రూప్ వాళ్ళు నిబంధనలకు విరుద్ధంగా వందలాది విల్లాలను నిర్మిస్తున్నారని, కేవలం చిన్న ట్రంక్ లైన్ వేసి నీటి వనరుకు గండి కొడుతున్నారని అన్నారు. బ్రాహ్మణపల్లి చెరువు తూము గుండా తొర్రూరు చెరువులోకి వెళ్ళే కాల్వను రియల్ వ్యాపారులు పూర్తిగా ధ్వంసం చేశారని పేర్కొన్నారు.వీటితో పాటు మున్సిపాలిటీలోని వివిధ గ్రామాల్లో కబ్జాలకు గురైన చెరువులను, కుంటలను, వాగులను ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను కాపాడాలని కోరారు. వినతి అందజేసిన వారిలో చెరువుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు జి.ఆర్ కరుణాకర్, బోసుపల్లి ప్రతాప్, తుర్కయాంజాల్ మాసాబ్ చెరువు పరిరక్షణ కమిటీ ఉపాధ్యక్షులు గుత్త మహేందర్ రెడ్డి, కొంతం యాదిరెడ్డి, సహాయ కార్యదర్శులు తుర్క యాంజాల్ మున్సిపల్ కౌన్సిలర్ ఆర్.కళ్యాణ్ నాయక్, రావుల వీరేశం, వడ్డగోని అజయ్ గౌడ్ పాల్గొన్నారు.

మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలి

- సీపీ సుధీర్ బాబు



నవతెలంగాణ-హయత్ నగర్

బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు శుక్రవారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మహిళలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని పేర్కొన్నారు. బాలికలను, మహిళలను వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ తల్లీదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని వెల్లడించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 143 (మేజర్స్-77, మైనర్స్-66) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారని వివరించారు. వారికి ఎల్బీనగర్ (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు)లో కౌన్సిలర్స్‌తో కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారని చెప్పారు. గత నెల 16 నుండి 31 వరకు 175 ఫిర్యాదులు అందినాయని, రాచకొండ విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషా విశ్వనాథ్ తెలిపారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు.

అందిన ఫిర్యాదులలో..

ఫోన్ల ద్వారా వేధించినవి-26, సోషల్ మీడియా యాప్స్ ద్వారా వేధించినవి- 39, నేరుగా వేధించినవి- 110.. వాటిలో క్రిమినల్ కేసులు-10, పెట్టి కేసులు-52, 86 మందికి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు.

అవగాహన కార్యక్రమాలు...

గత నెల 16 నుండి 31వ తేదీ వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 69 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 12915 మందికి మహిళా చట్టాలు, హక్కులు, నేరాలు జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించారని చెప్పారు.

మెట్రో-రైల్ డెకాయ్ ఆపరేషన్స్..

రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, మహిళా కంపార్ట్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (06) మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా ఫైన్ వేయించినట్టు పేర్కొన్నారు.

డెకాయ్ ఆపరేషన్స్..

షీ టీమ్స్ రాచకొండ తమ పరిధి ఏరియాలలో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి రోడ్డు మీద వెళ్తున్న మహిళలను, ఆడపిల్లలను వేధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న 134 మంది పోకిరీలను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు.

ఆడవారికి ఎదురయ్యే భౌతిక పరమైన, సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే దాడులు, లైంగిక వేధింపులు, ప్రయాణ సమయాల్లో వేధింపులు వంటి ఇబ్బందుల నుంచి రక్షించేందుకు రాచకొండ షీ టీమ్ పోలీసులు 24 గంటలూ అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. పురుషులు సాటి ఆడవారి పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని, పలు రకాల అవసరాలతో ఇంటి నుంచి బయటకు వచ్చే స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదన్నారు. స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలని, ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు వేధింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్‌ని, రాచకొండ వాట్సప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ప్రాంత షీటీమ్ అధికారుల నంబర్లు భువనగిరి ఏరియా- 8712662598, చౌటుప్పల్ ఏరియా- 8712662599, ఇబ్రాహీం పట్నం ఏరియా - 8712662600, కుషాయిగూడ ఏరియా - 8712662601, ఎల్బీనగర్ ఏరియా - 8712662602, మల్కాజిగిరి ఏరియా - 8712662603, వనస్థలిపురం ఏరియా - 8712662604లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విమెన్ సేఫ్టీ వింగ్, ఏసీపీ వెంకటేశం, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు రావాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు రావాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతూ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యుల తరపున దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలను రావాలని సీఎంను కోరినట్టు తెలిపారు. అందుకు సీఎం సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఉత్సవ కమిటీ



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, సభ్యులు టేకుల శశిధర్ రెడ్డి, పన్నాల రాజేందర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఎల్‌ఆర్ కాలనీ స్వాగత ద్వారం ప్రారంభం



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్‌లో పీఎల్‌ఆర్ కాలనీ స్వాగత ద్వారాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ ఎర్ర మహేశ్వరి జైహింద్, కళ్లెం ఎల్లారెడ్డి, పన్నాల కృష్ణ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, నరహరి గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



గణేషుని ఉత్సవాల నేపథ్యంలో చాంద్రాయణగుట్ట నియోజకవర్గం పరిధిలో రోడ్డు పనులు, పార్కింగ్ ఏర్పాట్లను శుక్రవారం ట్రాఫిక్ డీసీపీ ఆర్. వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఏసీపీ కె. లక్ష్మణ్, ఫలక్‌నూమ ట్రాఫిక్ సీఐ ఎస్. సైది రెడ్డి, డెల్టా 26, చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ సీఐ జె శీను నాయక్



పర్యవేక్షించారు. ఈ పరిశీలనలో జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-చంపాపేట్



చిల్డ్రన్స్ ప్లే గ్రౌండ్ ప్రారంభం

నవతెలంగాణ- పెద్ద అంబర్‌పేట

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ 4వ వార్డు సాయి నగర్ కాలనీ ఫేస్-2లో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్స్ ప్లే-గ్రౌండ్‌ను శుక్రవారం స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ ఇటికల మహేందర్ రెడ్డి, గంట సుదర్శన్ రెడ్డి, కృష్ణా రెడ్డి, పడమటి సుధాకర్ రెడ్డి, రాఘవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నాగేష్, రాఘవ చారి, బాల్ రెడ్డి, అంజి రెడ్డి, అజయ్, ప్రమోద్, కాంట్రాక్టర్ సందీప్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రంగారెడ్డి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఖైరతాబాద్‌లోని రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక్ రెడ్డి, విద్యాశాఖ అధికారి సుసిందరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో సత్కరించినట్టు లిటిల్ ఏంజిల్స్ స్కూల్ డైరెక్టర్ వారాల నరేందర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాగోల్‌లో పోలీసుల తనిఖీలు



నవతెలంగాణ - నాగోల్

గణపతి ఉత్సవాల సందర్భంగా నాగోలు డివిజన్‌లోని రేడియల్ రోడ్డులో భారత్ పెట్రోల్ పంపు వద్ద శుక్రవారం నాగోల్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ సుధీర్ కృష్ణ మాట్లాడుతూ ఈ తనిఖీలలో వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించారు. ధ్రువపత్రాలు సరిగా లేని వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలుగా వాహనాల తనిఖీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు నిర్వాహకులు, నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు సహకరించాలని కోరారు. గణేష్ మండపాల వద్ద విద్యుత్, తదితర జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ తనిఖీలలో ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తులం బంగారం ఎక్కడ సీఎం గారు..?



- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ కల్యాణ లక్ష్మి చెక్కుతోపాటు తులం బంగారం ఎక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు హామీలు అమలు చేస్తామని చెప్పి.. అధికారంలోకి రాగానే అమలు చేయకుండా పాలన సాగుతోందని విమర్శించారు.

కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులతోపాటు తులం బంగారం కూడా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బంగారం దొరకడం లేనట్లుందని వ్యంగ్యంగా మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గణనాథుడు కనువిప్పు కల్పించి.. కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం కూడా ఇచ్చేవిధంగా చూడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బాలాపూర్ మండలం తహసీల్దార్, ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వాసవీ శ్రీ నిలయం సొసైటీ అధ్యక్షులు కట్టా భరత్ రెడ్డి అధ్యక్షతన శ్రీ చక్ర బిల్డర్స్ హైదరాబాదు సౌజన్యంతో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిటీ సివిల్ కోర్టు అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కన్నోజు మురళీ మోహన్ హాజరయ్యారు. వాసవీ శ్రీ నిలయంలో నివాసం ఉంటున్న 63 మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ప్రిన్సిపల్స్, ప్రొఫెసర్లను కన్నోజు మురళీమోహన్, సొసైటీ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం మురళీమోహన్ మాట్లాడుతూ ఏ వ్యక్తి ఎదగడానికైనా వారి ఉన్నతిలో గురువుదే ప్రత్యేక స్థానం అని పేర్కొన్నారు. మంచి ఉపాధ్యాయుడు జ్ఞానాన్ని అందించడంతో పాటు విద్యార్థి వ్యక్తిత్వాన్ని కూడా అభివృద్ధి చేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. పద్మ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, సూర్యపల్లి ఉమాదేవి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, గాజుల సర్వమంగళ పిఎస్‌హెచ్ఎం, కె పుష్పలత, కె శ్రీలక్ష్మి, ప్రొఫెసర్ డా ఎం కిషన్ కుమార్, ఇంజమూరి రఘునందన్, ఇమ్మడి వెంకటేశం, మెరిశెట్టి జానకిరాములు, సొసైటీ డైరెక్టర్లు సంజీవరావు, రవీందర్ రెడ్డి, అక్బర్, హర్షవర్ధన్ రెడ్డి, ఉమ, చావా పరమేశ్వరి, విజయ వాసవీ శ్రీ నిలయం ప్రముఖులు హనుమంతు రావు, నర్సింహా ప్రసాదు, కనకేశ్వర రావు, నాగిరెడ్డి, పల్లాటీ నాగయ్య, సతీష్, అలివేలు మంగ, కాసోజు శరణ్య, వనజా సుమన్,కందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
12
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

సీనియర్ సిటిజన్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

డా. ఏఎస్‌రావు నగర్ డివిజన్ లోని లక్ష్మి పురం కాలనీ లో సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ కి ఈ కార్యాలయం ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నేరేడ్ మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ లో రూ. 48 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతకు ముందు చిన్న చిన్న వర్షాలకు వాణి నగర్ ప్రాంతంలో వర్షపు నీరు రోడ్ల పై నిలిచి ప్రజలకు ఇబ్బందిగా ఉండేదని, ఈ బాక్స్ డ్రైన్ నిర్మాణంతో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఏఈ దివ్య జ్యోతి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, వెంకన్న, రాము యాదవ్, కిట్టు తదితరులున్నారు.

మట్టి గణపతులను ప్రతిష్టించాలి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి డివిజన్ ఓల్డ్ నేరేడ్ మెట్ లోని పాఠశాల విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీఎన్‌వీ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్ ధర్మేష్ యాదవ్, జీడి సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, వైనల ప్రవీణ్, కే చెన్నారెడ్డి, సయ్యద్ మబ్బు, ఫరీద్, మహేందర్ గౌడ్, నరేందర్ గౌడ్, రాందాస్ సంతోష్ కావలి శ్రీనివాస్ సానాది శంకర్, బాలరాజు యాదవ్, అగమయ్య, శిరిగిరి రాజు, బాబు, సత్యనారాయణ, పార్థు, భాను ప్రకాష్ యాదవ్, సంపత్ యాదవ్, కన్నా, ధరన్ కుమార్, పాండురంగ చారి, మీనా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఉప్పల్



మట్టి వినాయకులను పూజించాలి పర్యావరణాన్ని రక్షించాలని స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అన్నారు. శుక్రవారం చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో వివిధ కాలనీ ప్రతినిధులకు ఉచిత మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్, చేర్యాల శ్రీనివాస్ ,బాణాల నారాయణరెడ్డి, రామాంజ నేయులు,రవీందర్ గౌడ్,ఎండీ హనీఫ్ , బాలకృష్ణ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



వినాయక చవితి సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అందిస్తున్న మట్టి గణపతి విగ్రహాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి కలిసి డివిజన్ ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణం కలుషిత మవుతుందని, దీని నివారణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ ముఖ్య ఉద్దేశంగా ఈ బంక మట్టితో తయారు చేసిన గణనాధులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితోపాటు సంక్షేమ సంఘ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు, బాలలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఉప్పల్



ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ సత్యానగర్ లో గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్, అధ్యక్షులు జెట్ట కిషోర్ లు మట్టి వినాయకులలి పంపిణీ పంపిణీ చేశారు., ఈ కార్యక్రమంలో బాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రాంరెడ్డి, సుక్క కిరణ్, కడిగే శేఖర్, సత్యా నగర్ కాలనీ అధ్యక్షులు పోగుల ఎల్లారెడ్డి కమిటీ సభ్యులు విజయ్, సతీష్ ముదిరాజ్, సతీష్ చారి, నరేష్ గౌడ్, భాను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మల్లాపూర్ డివి జన్ వార్డ్ కార్యాలయంలో మట్టి వినాయకుల విగ్రహాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, వార్డ్ అధికారి రాజు గౌడ్ మరియు స్థానిక నాయకులు, వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలని ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. హెచ్ఎండీఏ సహకారంతో ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా వద్ద మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ కుషాయిగూడ ఎస్సై ఆర్. రాములు, ఏ. గోపాల్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సంయుక్తంగా మాట్లాడుతూ మట్టితో చేసిన వినాయకులను ప్రోత్సహించాలని, రసాయనాలతో చేసిన విగ్రహాలు అందంగా కనిపించినా పూజల అనంతరం వాటిని చెరువులు నాలాలలో నిమజ్జనం చేయడం వలన నీరంతా కలుషితమై నీటి రంగు మారడమే కాక తాగడానికి పనికి రావన్నారు. పైగా ఆయా చెరువులు నాళాలలో ఉండే చిన్నజీవులు తాగడానికి ఇబ్బంది పడతాయని తెలిపారు. పూజలు అందుకున్న మట్టి వినాయక విగ్రహాలను మన ఇంట్లోనే నిమజ్జనం చేసి ఆ నీటిని మొక్కలలో మొక్కల కుండీలలో పోయాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడుకున్న వారం అవుతామని పేర్కొన్నారు. ఇటువంటి విషయాలు పిల్లలకు తెలియజేసి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ కుమార్, ఈసీఐఎల్ టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్, విష్ణు ఏఐవైఎఫ్ నేతలు చందు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



పర్యావరణాన్ని పరిరక్షించ డానికి మట్టి వినాయకులను వినియోగించాలని మల్కాజిగిరి డీసీపీ పద్మజా పేర్కొన్నారు. కాప్రా మాజీ కార్పొరేటర్, లయన్స్ ఆసుపత్రి చైర్మన్ కొత్త రామారావు ఆధ్వర్యంలో మట్టి గణపతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా ఘనంగా నీటి కాలుష్యం లేకుండా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా తిరుపతి ప్రసాదాన్ని మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ డివిజన్ కాసం మహిపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేఆర్ కాలనీ ప్రెసిడెంట్ ఎస్ ఏ రహీమ్, లచ్చిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-నేరేడ్ మెట్



మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడతామని నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. నేరేడ్ మెట్ డివిజన్ జెజె నగర్ లోని వార్డు కార్యాలయం



లో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన మట్టి గణపతి ప్రతిమలను స్థానిక కార్పొరేటర్ పల్లి మీనా ఉపేందర్ రెడ్డి స్థానిక ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం కాకుండా మట్టి గణపతులను పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, రమేష్, శ్యామ్, నవీన్, రాజు, మంగళాల్, అవినాష్, రాములు, నరేష్, ప్రమీల, ఉమాదేవి, రేణుక, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నేరేడ్ మెట్



వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ఆనంద్ భాగ్ కమ్యూనిటీ హాల్, దీన్ దయాళ్ నగర్ కమ్యూనిటీ హాల్ లలో శుక్రవారం వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఉచిత మట్టి గణపతి ప్రతిమలు (విగ్రహాలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలను వాడి, పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు.ఓం ప్రకాష్, ఎస్వీఎస్ సుబ్రమణ్యం, రవి కుమార్, రాజేందర్, దీన్ దయాళ్ నగర్ ఉపేందర్, గోపీనాథ్, మహిళలు సంగీత, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బోడుప్పల్



పర్యావరణానికి హాని కలిగించేలా ఉన్న ప్లాస్టర్ ఆఫ్ పారీస్ వినాయక విగ్రహాలను నెలకొల్ప వద్దని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 3 వ డివిజన్ లో చార్విక్ ఫౌండేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమలను కాలనీ ప్రజలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేకల మహేందర్ రెడ్డి,కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నేరేడ్ మెట్



గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మధుసూదన నగర్ లో గల సెయింట్ మార్టిన్ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులకు విద్యార్థులకు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని, పర్యావరణ పరిరక్షణను కాపాడటం మనందరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మార్టిన్ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని పూజిద్దామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం జీహెచ్ఎంసీ సహకారంతో డివిజన్ ప్రజలకు ఎమ్మెల్యేతో కలిసి మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, వెంకన్న, జిహెచ్ఎంసి అధికారులు నాగరాజు, స్థానిక కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



డంపింగ్ యార్డ్ బారి నుంచి రక్షించండి



నవతెలంగాణ - జవహర్ నగర్

డంపింగ్ యార్డ్ భారీ నుండి చుట్టుపక్కల ప్రజల ప్రాణాలను కాపాడండి అంటూ డంపింగ్ యార్డ్ జేఏసీ నేతలు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు వినతి పత్రం అందించారు. డంపింగ్ యార్డ్ కాలుష్యం వల్ల గాలి, నీరు పూర్తిగా కలుషితమయ్యాయని, చెరువులు, వ్యవసాయ భూములు, పంటలు భూజలాలు కలుషితమై చేపలు, పశు వులు చనిపోతున్నాయని వాపోయారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తున్నారని లెగసీ డంప్‌ను బయోమైనింగ్ చేయడం, వివరాలతో కూడిన ఎన్‌జీటీ ఆర్డర్స్ బుక్‌లెట్‌ను అందజేశారు. పీసీబీ, సీపీసీబీ నిర్లక్ష్యాన్ని కూడా తెలియజేశారు. ఇటీవల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్రహరీ కూడా కట్టారని, ఫిర్యాదు చేయడంతో కాప్రా తహసిల్దార్ సుచరిత రెవిన్యూ సిబ్బంది సహకారంతో కూల్చి వేశారని గుర్తు చేశారు.

త్వరలోనే డంపింగ్ యార్డ్ ని సందర్శించి అక్కడ ఉన్న చెరువులు కాలువలు. భూగర్భ జలాల కలుషితం గురించి పరిశీలన చేస్తానని కమిషనర్ తెలిపారు. తగు చర్యలు తీసుకొని జేఏసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. డంపింగ్ యార్డ్ జేఏసీ నేతలు డాక్టర్ బి శంకర్ నారాయణన్, రంగుల శంకర్ నేత, సంజీవరెడ్డి, శ్రీధర్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ భవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కాప్రా

డా. ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జీఆర్ రెడ్డినగర్‌లో నూతనంగా 30 లక్షల నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి



శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ఏఈ కీర్తి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల అభివృద్ధికే ప్రాధాన్యత



నవ తెలంగాణ-పోచారం

పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో మౌలిక వసతులను అభివృద్ధి పరచడానికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని మున్సిపల్ చైర్మెన్ కొండల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గూడా, యమ్నంపేట్, కేటీపీసీ చౌరస్తాల్లో మునిసిపల్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలకు శంకుస్థాపన నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ పోచారం మున్సిపల్ హైదరాబాద్ మహా నగర సమీపంలో ఉండడం వల్ల శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, కొత్త కొత్త కాలనీలు అపార్ట్మెంట్లు నిర్మాణం అవుతున్నాయని తెలిపారు.

మున్సిపల్ పరిధి పెరుగుతున్నప్పటికీ ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, తాగునీటి సరఫరా తదితర అంశాలకు ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులు అన్ని కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ రెడ్డియా నాయక్, కౌన్సిలర్లు మహేష్, దానలక్ష్మి కష్యయ్యా, సింగీ రెడ్డి సాయి రెడ్డి సర్వి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార ప్యాకెట్ల పంపిణీ



నవతెలంగాణ-నేరేడ్ మెట్

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి మల్కాజిగిరి సభ్యులు కనకదుర్గ భవాని పుట్టిన రోజు సందర్భంగా 30 మంది వికలాంగులకు భోజనం ప్యాకెట్లు పంపిణి చేసారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద భోజనం ప్యాకెట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి వారు తమ వికలాంగులకు అనేక కార్యక్రమాలు చేస్తునందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏవీ స్వామి, ఎ. దుర్గ ప్రసాద్, ఎ. కనకదుర్గ భవాని, తదితరులు పాల్గొన్నారు.

గొప్ప లక్ష్యంతో ముందుకు సాగాలి

ఇంపాక్ట్ ప్రోగ్రామ్‌లో ఐపీఎస్ అధికారి హర్షవర్ధన్

నవతెలంగాణ-బోడుప్పల్

విద్యార్థులు గొప్ప లక్ష్యంతో ముందుకు వెళ్ళినప్పుడే వారు అనుకున్న విధంగా ముందుకు సాగుతారని హైదరాబాదు సైబర్ క్రైం బ్యూరో అధికారి హర్షవర్ధన్ ఐపీఎస్ అన్నారు. శుక్రవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఇంపాక్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనం నుండే క్రమశిక్షణ, అంకితభావం కలిగిన విద్యతో ముందుకు సాగాలని సూచించారు. పట్టుదలతో చదవటంతో పాటు సామాజిక బాధ్యతతో సమాజ వికాసం కోసం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్ పాఠశాల వ్యవస్థాపకుడు రితేష్,ప్రధానోపాధ్యాయులు కస్తూరి రెడ్డిలతో పాటు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

• మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-నేరేడ్ మెట్

వినాయకుల నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను కోరారు. సఫిల్ గూడ చెరువులోని నిమజ్జన ఘాట్‌ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీఎన్‌వీ సతీష్ కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, టీకే శ్రీనివాస్, ధర్మేష్ యాదవ్, జీడి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, వైనల ప్రవీణ్, కే చెన్నారెడ్డి, సయ్యద్ మబ్బు, ఫరీద్, శిరిగిరి రాజు, వెంకట్బేష్, రాందాస్ సంతోష్, కావలి శ్రీనివాస్, సానాది శంకర్, బాలరాజు యాదవ్, అగమయ్య, బాబు, సత్యనారాయణ, పార్థు, భాను ప్రకాష్ యాదవ్, సంపత్ యాదవ్, కన్నా, ధరణ్ కుమార్, పాండురంగచారి, మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
13
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

ఆధ్యకు అధ్యాపకుల అభినందనలు





నవతెలంగాణ-కూకట్‌పల్లి

చిన్నారి తనలో దాగి ఉన్న సృజనాత్మకతకు, పదును పెట్టి గీసిన వినాయకుడి చిత్రాలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. కూకట్‌పల్లి డీఏవీ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న, గోవింద్ ఆధ్య గీసిన చిత్రాలు పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పలువురుని ఆకట్టుకుంటున్నాయి. అతి చిన్న వయసులోనే పూర్తిస్థాయి చిత్రాలు గీయడం పట్ల పలువురు.. గోవింద్ ఆధ్యాను అభినందించారు. భవిష్యత్తులో వయసుతోపాటు తన చిత్రలేఖనం పూర్తిస్థాయిలో సృజనాత్మకతకు మరింత పదును పెడితే, గోవింద ఆధ్య ప్రొఫెషనల్ చిత్రకారిని కావడంలో సందేహం లేదని పలువురు అభిప్రాయపడ్డారు.

నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది



నవతెలంగాణ-కూకట్‌పల్లి

టీజీఎస్ ఆర్టీసీ కూకట్‌పల్లి డిపో బస్సులో విలువైన పత్రాలు గల తన బ్యాగ్ మర్చిపోయి వెళ్లిపోయిన ప్రయాణికుడికి... బస్ డ్రైవర్, కండక్టర్, బ్యాగ్ అందజేసి తమ నిజాయితీని చాటు కున్నారు. మాసబ్ ట్యాంక్‌లో బస్ ఎక్కిన ప్రయాణికుడు తన బ్యాగ్ మర్చిపోయి ఎస్ఆర్ నగర్‌లో దిగి వెళ్లిపోవడం జరిగింది. ఆర్టీసీ టికెట్ పై ఉన్నటువంటి టోల్ ఫ్రీ నంబర్‌కి ప్రయాణికుడు కాల్ చేయగా వారు అడ్రస్ తెలియజేయడంతో... ప్రయాణికుడు ఆ అడ్రస్‌కు వెళ్లాడు. అనంతరం కూకట్‌పల్లి డిపో డ్రైవర్ రాజ్ కుమార్, కండక్టర్ సునీతలు బ్యాగును అందజేశారు.

17 చెరువుల్లో వినాయక నిమజ్జనం

- మండలానికో చెరువు చొప్పున ఎంపిక
- మేడ్చల్, కుత్బుల్లాపూర్‌లో రెండేసి చెరువులు..
- ఒక్కో చెరువుకు ఒక ప్రత్యేకాధికారి
- నిరంతర పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్లు
- ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం



మేడ్చల్ సుతారి చెరువు ...

క్రసం	ట్యాంక్ పేరు	మండలం	స్పెషల్ ఆఫీసర్	ఫోన్ నెంబర్
1	సుతారి చెరువు	మేడ్చల్	వసంతలక్ష్మి (ఎంపీడీఓ, మేడ్చల్)	9849903330
2	పెద్ద చెరువు	మేడ్చల్	నాగిరెడ్డి (మున్సిపల్ కమిషనర్, మేడ్చల్)	7032898999
3	ప్రగతినగర్ ట్యాంక్	బాచుపల్లి	సౌజన్య (మున్సిపల్ కమిషనర్, నిజాంపేట)	7729003999
4	నల్ల చెరువు	ఉప్పల్	జి.ఆంజనేయులు (డిప్యూటీ కమిషనర్, ఉప్పల్)	8008103667
5	వెన్నెలగడ్డ చెరువు	కుత్బుల్లాపూర్	వై.నర్సింహ (కమిషనర్, కుత్బుల్లాపూర్)	9989930159
6	పరికి చెరువు	కుత్బుల్లాపూర్	ఎల్.పి.మల్లయ్య (డిప్యూటీ కమిషనర్, గాజుల రామారం)	6309529286
7	ఐడీఎల్ ట్యాంక్	కూకట్‌పల్లి	టి.శ్యామ్ ప్రకాష్ (ఆర్డీఓ, మల్కాజిగిరి)	7995073753
8.	హస్మత్‌పేట బోవెన్ చెరువు	బాలానగర్	కృష్ణయ్య (కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్)	7337557245
9	సున్నం చెరువు	కూకట్‌పల్లి	జె స్వామి (తహశీల్దార్, కూకట్‌పల్లి)	7995073755
10	శామీర్‌పేట సరస్సు	శామీర్‌పేట	ఆర్.మమతా బాయి (శామీర్‌పేట ఎంపీడీఓ)	9849903332
11	సఫిల్‌గూడ ట్యాంక్	మల్కాజిగిరి	జి రాజు (మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్)	7331189762, 9154899636
12	కొత్త చెరువు	అల్వాల్	వి శ్రీనివాస్ రెడ్డి (డిప్యూటీ కమిషనర్, అల్వాల్)	8985409173
13	సూరారం	చెర్వు (లింగం) కుత్బుల్లాపూర్	ఎ.రెహమాన్‌ఖాన్ (తహశీల్దార్, కుత్బుల్లాపూర్)	7995073757
14	ఎదులాబాద్ ట్యాంక్	ఘట్కేసర్	ఎండీ.షబీర్ అలీ (మున్సిపల్ కమిషనర్, ఘట్‌కేసర్, పి.వేమన్‌రెడ్డి (మున్సిపల్ కమిషనర్, పోచారం)	9154083769 9154812771
15	కాప్రా చెరువు	కాప్రా	ముకుంద్ రెడ్డి (డిప్యూటీ కమిషనర్, కాప్రా)	9000113021
16	రాంపల్లి చెరువు	కీసర	రాజేంద్ర కుమార్ (మున్సిపల్ కమిషనర్, నాగారం)	7075596119
17	చర్లపల్లి చెరువు	కాప్రా	సుచరిత (తహశీల్దార్, కాప్రా)	7995073748

నవతెలంగాణ-సిటీబ్యూరో

నేడు వినాయక చవితి పండుగ. అనంతరం నిమజ్జన వేడుకలు జరగనున్నాయి. ఇందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. వినాయక చవితి మొదలు నిమజ్జనం వరకు వినాయక మండపాల వద్ద నోడల్ ఆఫీసర్లను నియమించారు. ఇక జిల్లా వ్యాప్తంగా 17 చెరువుల్లో నియమజ్జనానికి ఏర్పాట్లు చేయగా.. ఒక్కో చెరువుకు ఒక ప్రత్యేకాధికారిని నియమించారు. ఈ నోడల్ ఆఫీసర్లు, ప్రత్యేకాధికారులు గణేష్ మండపాల వద్ద ఎలాంటి ఘటనలు జరగకుండా, చెరువుల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించనున్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా వేలాది గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ నెల 17వ తేదీన వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా 17 చెరువులను గుర్తించి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ చెరువుల దగ్గర జిల్లా యంత్రాంగానికి అనుసంధా నంగా ప్రత్యేకాధికారులను సైతం నియమించారు. ఈ నోడల్ అధికారులు తమ పరిధిలోని వినాయక మండపాల దగ్గర ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. పండగ మొదలు మూడో రోజు నుంచే వినాయకుల నిమజ్జన కార్యక్రమం మొదలవుతుంది. దీంతో ప్రతి ట్యాంక్‌కు నియమించిన ప్రత్యేకాధికారులు ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. పోలీసు, జీహెచ్ఎంసీ, ఎలక్ట్రికల్, ఆర్అండ్‌బీ, అగ్నిమాపక, వంటి సంబంధిత శాఖల సమన్వయం తో గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని శాంతియుతంగా సాఫీగా పూర్తి చేసేలా చూడాల్సిన అవసరం ఉంది. వైద్య, ఆరోగ్య, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, హెచ్ఎండబ్ల్యూఎస్, రవాణా, నీటిపారుదల, మత్స్య, రెవెన్యూ శాఖలు అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనల మేరకు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు తమ పరిధిలోని చెరువులే కాకుండా ఇతర కుంటలు, చెరువుల పర్యవేక్షించాలనీ, అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ఆదేశాలు అందాయి.

ట్యాంకులు, చెరువుల సంరక్షణను చూసుకోవాలి..



విధులు కేటాయించిన మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లందరూ తమ అధికార పరిధిలోని అన్ని ఇతర ట్యాంకులు, చెరువుల సంరక్షణను చూసుకోవాలి. ప్రజల శాంతి భద్రతల నిమిత్తం నిమజ్జనం కోసం సంబంధిత శాఖల వారు, వారి వారి సిబ్బందితో, అవసరమైన పరికరాలను సక్రమంగా మోహరించి ప్రాథమిక కనీస ఏర్పాట్లు చేయాలి.

-గౌతమ్, కలెక్టర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

జంట సర్కిళ్లను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ కార్యాలయాల్లో ప్రజలు తమ అవసరాల దృష్ట్యా వెళ్ళినపుడు కార్యాలయాల్లో అధికారులు ఎవరు అందుబాటులో ఉండకుండా.. ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని పలువురు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రెండు జంట సర్కిళ్ల కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. మాజీ ఎమ్మెల్యే విచ్చేసిన సమయంలో ఉదయం 11:00 గం.లు అయినప్పటికీ సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడంతో... గాజులరామారం డీసీ మల్లారెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. అదే విధంగా కార్యాలయానికి విచ్చేసిన ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ...రెండు జంట సర్కిల్ కార్యాలయాల్లో అధికారులు ఎవరూ ఉండడం లేదని, ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని ప్రజలు నా దృష్టికి తీసుకొచ్చారు. ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులను కూడా పక్కన పెట్టేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కొరకు రోజుకు 18 గంటలు పనిచేస్తే, ఇక్కడి అధికారులు మాత్రం నిద్రపోతున్నారు. మున్సిపల్ కార్యాలయంలో పలువురు అధికారులు ఇంకా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయమే చెత్త కుప్పగా మారింది.. తమ ఇండ్లు చక్కదిద్దుకోనోళ్ళు ప్రజల సమస్యలు ఎలా పరిష్కరిస్తారు..! ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా అధికారులు వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదు.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సమాజంలో గురువుల పాత్ర కీలకం



- బాపూజీ పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సమాజంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని, వారి కృషి వెలకట్టలేనిదని బాపూజీ పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట పరిధి, వెంకటేశ్వర నగర్‌లోని పాఠశాల క్యాంపస్ గ్రౌండ్లో వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం ఎంతో ఉల్లాసంగా... ఉత్సాహంగా నిర్వహించుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి పాఠశాలలో చేరిన విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ ఆచార్యదేవోభవ అన్న నానుడిని సార్ధకత చేస్తూ విద్యార్థుల భవితకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థులకు భవితకు మార్గదర్శకులుగా ఉంటూ సన్మార్గంలో నడిపిస్తూ వారి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉత్తములుగా తీర్చిదిద్దేది అధ్యాపకులేనన్నారు. అంతకుముందు విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలతో పాటు, తరగతి గదుల్లో పాఠ్యాంశాలు ఉపాధ్యాయుల వలె అనుకరణతో బోధిస్తూ అందరిని అబ్బురపరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించి బస్తీ దవాఖానాను మరింత అభివృద్ధి చేస్తా..



- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ని శుక్రవారం కలిసి వెన్నెలగడ్డలోని బస్తీ దవాఖానాలో నెలకొని ఉన్న సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలు అధికంగా నివసించే ప్రాంతాలలో బస్తీ దవాఖానాల అభివృద్ధి కోసం త్వరలోనే ప్రత్యేక నిధులు కేటాయించి బస్తీ దవాఖానాలను అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ సమావేశంలో పిహెచ్‌సి డాక్టర్లు స్వర్ణలత, మాధవి, విజయ లలిత, అమృత పాల్గొన్నారు.

లోన్ యాప్ వేధింపులకు యువకుడు బలి

- చెరువులోకి దూకి విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

లోన్ యాప్ వేధింపులకు మరో యువకుడు బలైన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. లోన్ యాప్ వేధింపులకు మరో యువకుడు బలయ్యాడు. ఆర్థిక ఇబ్బందుల వల్ల అత్యవసరంగా డబ్బు అవసరమై లోన్ అప్ ద్వారా డబ్బు తీసుకున్న ఓ యువకుడు వేళకు తీసుకున్న రుణాన్ని చెల్లించడంలో విఫలమయ్యాడు. అంతే యాప్ నిర్వాహకులు వేధింపులకు పాల్పడ్డారు. అది భరించలేక చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కుత్బుల్లాపూర్ సంజయ్ గాంధీనగర్‌కు చెందిన ఎంకే విద్యార్థి భాను ప్రకాష్ (22) కనిపించడం లేదంటూ.. గురువారం జీడిమడ్ల పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయ్యింది.

శుక్రవారం వెలుగులోకి వచ్చిన ఘటన...

వివరాల్లకి వెళితే... కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ సంజయ్ గాంధీనగర్‌కు చెందిన విద్యార్థి భాను ప్రకాష్ (22) స్థానిక ఆరోరా కాలేజీలో పీజీ చదువుతున్నాడు. ఇటీవల లోన్ అప్ ద్వారా రుణం తీసుకున్న భాను తిరిగి చెల్లించలేకపోయాడు. దీంతో లోన్ యాప్ నిర్వాహకులు నిత్యం వేధించసాగారు. వీరి వేదింపుల తాళ లేక గత కొంతకాలంగా మదన పడుతున్న భాను... ఆత్మహత్య శరణమనుకున్నాడు. ఆ క్రమంలో గురువారం సాయంత్రం జీడిమెట్ల పాక్స్ సాగర్ చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున విషయం వెలుగులోకి వచ్చింది. భాను ప్రకాష్ ఆచూకీ లభ్యం కావడంతో అతడి స్నేహితులు మొబైల్ ఫోన్ లోకేషన్ ద్వారా ఆచూకీ కనుక్కున్నారు. చెరువు వద్దకు వెళ్లి చూడగా అతని దుస్తువులు, వాహనం గట్టుపై కనిపించాయి. వెంటనే వాళ్ళు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. కొంత సమయానికి నీళ్లలో నుండి మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడి మొబైల్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు... లోన్ యాప్‌కు సంబంధించిన చాటింగ్‌ను పరిశీలిస్తున్నారు. భాను మొబైల్లో లోన్ యాప్‌కు సంబంధించిన చాటింగ్ లభ్యమైనది. దీనిపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులకు భాను ప్రకాష్ ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో షాపూర్ నగర్, సంజయ్ గాంధీ నగర్‌లో విషాదం అలముకుంది.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్‌కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలోని ఈసిఈ విభాగాధిపతి డా.ప్రొ.కె.పురుషోత్తమ్ ప్రసాద్‌ని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం వరించింది. కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కంపెటెన్సిస్ వారు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి పై కృషి చేస్తూనే పుస్తక జ్ఞానం పరిశ్రమల మధ్య ఉన్న అంతర్యాన్ని తగ్గించడానికి అందుకు తగ్గ కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి వారికి పురస్కారాన్ని అందచేస్తుంది. ఇందుకు పలు రాష్ట్రాలనుండి దరఖాస్తులు చేసుకున్న వారిలో నరసింహా రెడ్డి కళాశాలకు చెందిన డా.పురుషోత్తమ ప్రసాద్ ఎంపిక అవ్వడం విశేషం.. ఈ పురస్కారాన్ని కళాశాల చైర్మెన్ జక్కుల నరసింహరెడ్డి చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అరుదైన సత్కారం అందుకున్న ఉపాధ్యాయులు తమ కళాశాలలో ఉన్నందుకు ఎంతో గర్వంగా ఉందని, అందుకు డా.పురుషోత్తంని అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ లోకనాథం మాట్లాడుతూ.. ఒక ప్రఖ్యాత సంస్థ నుంచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోవడం గర్వకారణం అని, తమ కళాశాల వారు అవ్వడం ఇంకా అభినందనీయ మని పేర్కొన్నారు. ఇలాంటి పురస్కారాల వల్ల ఇతర ఉపాధ్యాయులందరికి ఆదర్శంగా నిలిచారని, అంతేకాక విద్యార్థులలో కూడా స్ఫూర్తిని నింపినవారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, సీఈసీ విభాగం వారు పాల్గొన్నారు.

సీఎస్‌సీ అవార్డు గ్రహీతలుగా సెయింట్ పీటర్స్ అధ్యాపకులు



నవతెలంగాణ-దుండిగల్

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కౌన్సిల్ ఫర్ స్కిల్ అండ్ కాంపిటెన్సె స్ వారు నిర్వహించినటువంటి అవార్డుల ప్రధానోత్సవంలో సెయింట్ పీటర్స్ అధ్యాపకులు ఐదు విభాగాలలో ఉత్తమ అవార్డు గ్రహీతలుగా నిలిచారు. వివిధ విభాగాలలో అధ్యాపకుల యొక్క అద్భుతమైన పనితీరు నైపుణ్యతలను గుర్తించి అవార్డులు అందజేసినట్టుగా సిఎస్‌సి సంస్థ వారు వెల్లడించారు. ఉత్తమ ప్రిన్సిపాల్ విభాగంలో డా.కే శ్రీలత, ఉత్తమ ప్లేస్‌మెంట్ విభాగంలో డా.ఎస్ శ్రీకాంత్, ఉత్తమ నాయకత్వ అభివృద్ధి విభాగంలో డా.సరిత, ఉత్తమ విద్యార్థి సహకార భాగంలో డా. నరేంద్ర, ఉత్తమ అధ్యాపకుల భాగంలో డా. సోనా దేవి అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు కళాశాల సెక్రటరీ టి.వి రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి వారి సేవలను కొనియాడుతూ అభినందినలు తెలిపారు.

దారా యాకయ్య మృతి బాధాకరం



- సీపీఐ రాష్ట్ర నాయకులు కె.యేసురత్నం
- నివాళులు అర్పించిన సీపీఐ శ్రేణులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, సోమయ్యనగర్‌లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాచమేన్‌గా పనిచేస్తున్న దారా యాకయ్య గురువారం గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని సీపీఐ రాష్ట్ర నాయకులు కే. ఏసురత్నం, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ. ఉమామహేష్‌లు విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం సీపీఐ శ్రేణులతో కలిసి శ్రద్ధాంజలి ఘటిం చి పార్థివదేహం పై పుష్పగుచ్ఛాలుతో నివాళులు అర్పించారు. యాకయ్యది పేద కుటుంబం కావడంతో వారి కుటుంబానికి సహాయం చెయ్యడం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు వి.హరనాథ్, చర్లపల్లి రాములు, శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి, బాబు, జానకిరామ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణేశులను వాడుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం




- శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మెన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రకృతి సహజ సిద్ధమైన మట్టి గణేశులనే వాడుదామని పర్యావరణాన్ని కాపాడుదామని శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ పాఠశాల చైర్మెన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి విద్యార్థులకు సూచించారు. గణేశుని పండగ పురస్కరించుకొని గాజులరామారం డివిజన్ పరిధి చిత్తరమ్మదేవి నగర్‌లో గల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గణేశుని ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి విగ్రహం అలంకరణ కోసం ఉపయోగించే రంగురంగుల కలర్లు ఎక్కువ మొత్తంలో మెర్క్యురీ, లెడ్ ఉంటుందని ఇవి మనుషుల నరాల వ్యవస్థపై, పిల్లలు, గర్భిణీ స్త్రీలపై చాలా దుష్ప్రభావం చూపిస్తాయని తెలిపారు. అందుకు కలర్ ఫుల్ గణేష ప్రతిమలకు బదులు మట్టి ప్రతిమలను వాడటం మంచిదని సూచించారు. కలర్ వినాయకుడి విగ్రహాన్ని నీటిలో నిమజ్జనం చేయాలని ప్రయత్నించినప్పుడు చర్మంపై అలర్జీలు, ర్యాషెస్‌కి కారణమవుతాయన్నారు. అనారోగ్యాలకు గురవుతామన్నారు. అందుకు మట్టి విగ్రహాలను పూజించడం శ్రేయస్కరమని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సొంటిరెడ్డి చైతన్య పున్నారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మట్టి వినయక ప్రతిమలు ప్రతిష్టిద్దాం.. పర్యావరణం కాపడుదాం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మట్టి వినాయక ప్రతిమలు పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతినీ పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన వినాయకులను నీటిలో కలపడం వల్ల నీరు కలుషితం అవుతుందని, దానివల్ల జల చరాలకే కాకుండా, భవిష్యత్ తరాలకు, ఎంతో చెడు చేసిన వాళ్ళమవుతామన్నారు. అందువల్లనే మట్టి గణపతిని పూజించి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.



వినాయక చవితి సందర్భంగా,... కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో, మరియు వెంకట్రావు నగర్ కమ్యూనిటీ హాల్లో వినాయక మట్టి ప్రతిమలను ప్రజలకు అందించారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

సెయింట్ ఆంథోనీ హై స్కూల్‌లో వినాయక చవితి వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని కొంపల్లిలోని సెయింట్ ఆంథోనీ పాఠశాలలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పట్టు వస్త్రాలు ధరించి మట్టి గణేష్ ని తయారు చేసి ఘనంగా వినాయక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థలకు గణేష్ పండుగ యొక్క విశిష్టత, పూజల ప్రత్యేకతను గురించి వివరించారు. విద్యార్థులు గణపతి ప్రతిమ వద్ద ఆరాధన నృత్యంలు ఎంతగానో అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందర్ రాజు,ప్రిన్సిపాల్ నరిశెట్టి సరిత, ఉపాధ్యయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
14
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

ఏడేండ్ల బాలుడు అదృశ్యం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఏడేండ్ల బాలుడు అదృశ్యమైన ఘటన సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పార్థి బస్తీలో ఉంటున్న శివకుమార్ అనే బాలుడు తప్పిపోయాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సనత్ నగర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల సనత్ నగర్ ఇన్‌స్పెక్టర్ నెంబర్ 94906 17132 కు , లేదా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712663234కు తెలియపరచ వలసిందిగా సనత్ నగర్ పోలీసులు కోరుతున్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించండి



నవతెలంగాణ-కంటోన్మెంట్

వినాయక చవితి నేపథ్యంలో పలు సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ కోరారు. శుక్రవారం కంటోన్మెంట్‌లో పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రోడ్లు అస్తవ్యస్తంగా గుంతలతో ఉండడంతో ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వినాయక విగ్రహాల తరలింపులో ఇబ్బందులు పడక తప్పడం లేదని చెప్పారు. మండపాల వద్ద వర్షం కారణంగా వరద నీరు నిలిచిపోయి బురదతో అపరిశుభ్రంగా ఉందని, మండప నిర్వాహక దారులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొందని, వెంటనే సీఈఓ మధుకర్ నాయక్ కలగజేసుకొని, శానిటేషన్ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ చేయించాలని కోరారు.



లాలాపేట విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన..

నవతెలంగాణ-ఓయూ

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ జి శంకర్ రాజు అన్నారు. శుక్రవారం లాలాపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మైనర్లు (18 సంవత్సరాల లోపు పిల్లలు) వాహనాలు నడపరాదని ఆది చట్టరీత్యా నేరమని తెలిపారు. అలా వాహనాలు నడిపినచో తల్లిదండ్రులు, వాహన యజమానికి జైలుశిక్ష పడే అవకాశం ఉందని, అలాగే రూ. 25,000 జరిమానాతో పాటు వాహనం రిజిస్ట్రేషన్ రద్దవుతుందన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సిగ్నల్ జంపింగ్ అతి ప్రమాదకరమని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానా, మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెడ్ మాస్టర్ ప్రతాప్ రెడ్డి, వెంకట ప్రసాద్ హెచ్‌జీ. అధికారి , టీటీఐ బేగంపేట పాల్గొన్నారు.



మట్టి గణపతులు పంపిణీ

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ అడ్డగుట్ట మెయిన్ రోడ్డు రియో పాయింట్ సర్కిల్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ ఆదేశానుసారం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానికులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణేశులను ప్రతిష్టించి పూజించాలన్నారు. కలర్స్, కెమికల్స్ తో తయారు చేసిన విగ్రహాలను ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణం పూర్తిగా కలుషితం అవుతుందన్నారు. పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షులు గంట రాజు సాగర్ , జాఫర్, కొమరమ్మ, యూసుఫ్, అంజయ్య యాదవ్, భూపతి హరి, మంద ప్రభాకర్, గోకా రమేష్, లక్ష్మీ యాదవ్, రామ్ లీలా, లలిత, నాయకులు పాల్గొన్నారు.



డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-ఓయూ

ఖైరతాబాద్ బడా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్‌రెడ్డికి శుక్రవారం డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ్ కమిటీ సభ్యులు వీణ,మాధురి,సింగరి, రాజేంద్రన్,రానా ప్రతాప్ ముదిరాజ్ పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫిర్యాదు

నవతెలంగాణ-ఓయూ

ఓయూ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగులు శుక్రవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. సంబంధిత అధికారి తెలంగాణ ప్లానింగ్ కమిషనర్ వైస్ చైర్మెన్ డాక్టర్ జి చిన్నారెడ్డికి మెమోరాండం అందజేశారు. సానుకూలంగా స్పందించి ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు ఫోన్ ద్వారా లెటర్‌ను పంపారు. ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని ఉద్యోగులు పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకుడు సీతారాం నాయక్, రాజు లక్ష్మణ్ , అనూష , పద్మ , శ్యామల పాల్గొన్నారు.



బీసీలకు టీపీసీసీ ఇచ్చినందుకు హర్షం

నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించి జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు టీపీసీసీ అధ్యక్ష పదవి మహేష్ కుమార్ గౌడ్ కు ఇచ్చినందుకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద స్వీట్స్ పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ. విద్యార్థి దశ నుంచే ఎన్ఎస్‌యూఐతో రాజకీయ ప్రయాణం ప్రారంభించి విద్యార్థి యువజన సమస్యలపై అనేక పోరాటాలు చేసిన మహేష్ కుమార్ గౌడ్ ఆ తర్వాత 90వ, దశకంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా, అలాగే కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు చేపట్టారని గుర్తు చేశారు. అతని కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని అన్నారు. ఇదే మాదరిగా కాంగ్రెస్ అన్ని ప్రభుత్వ పదవుల్లో సామాజిక న్యాయం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వనర్ వీరబోన లింగయ్య యాదవ్, కొమ్మన బోయిన సైదులు నిద్ర సంపత్ పేర్ల బాలు అశోక్ భాను సాయి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- మండపాల్లో చేనేత వస్త్రాలను ఉపయోగించాలని గణేష్ ఉత్సవ కమిటీలకు విజ్ఞప్తి
- మట్టి ప్రతిమలతో కులవృత్తులను కాపాడడంతోపాటు పర్యావరణ పరిరక్షణ
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మట్టి ప్రతిమలను ప్రతిష్టించి పూజించడం వల్ల పర్యావరణను పరిరక్షించడంతోపాటు వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించి భవిష్యత్‌తరానికి మంచి వాతావరణం కల్పించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని.. కలెక్టరేట్ ఉద్యోగులకు, ప్రజలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరికీ గణేష్ ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మట్టి వినాయకుల పూజించడం వల్ల సుప్రీం కోర్టు తీర్పు.. చట్టాన్ని గౌరవిస్తూ.. పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనక విగ్రహాలతో వాతావరణ కాలుష్యంతో చిన్న వయసులోనే క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, వ్యాధులు వస్తున్నందున ప్రజలు ఇప్పటినుంచి మార్పులు చేపట్టి భవిష్యత్ తరానికి మంచి వాతావరణం అందించాలన్నారు. గణేష్ విగ్రహాల తయారీలో కొంత సాంకేతికత ఉపయోగించి.. కొంత ఎత్తైన విగ్రహాలూ తయారు చేయడంతో అందరూ మట్టి గణపతుల ఏర్పాటుకు ముందుకొస్తారన్నారు. మట్టి ప్రతిమలు వాడడం వల్ల కుల వృత్తులు బాగుపడతాయని, వాటిని ప్రోత్సహించాలన్నారు. గణేష్ ఉత్సవాల్లో సింథటిక్ శాలువాలకు బదులుగా కాటన్ శాలువాలు వాడితే చేనేత రంగాన్ని ప్రోత్సహించినట్టు ఉంటుందన్నారు. నగర గణేష్ ఉత్సవ కమిటీ, మండల నిర్వాహకులు చేనేత వస్త్రాలనే వాడాలని కోరారు. ఈ సందర్భంగా 2వేల మట్టి విగ్రహాలను మంత్రి జిల్లా కలెక్టర్‌తో కలసి పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించుటకు గాను స్ఫూర్తిదాయకంగా మట్టి విగ్రహాల పూజ పాపులర్ అయ్యేలా ప్రోత్సహించాలన్నారు. అదనపు కలెక్టర్లు కదిరివన్ పి, ఈ.వెంకట చారి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఆశన్న, కాలుష్య నియంత్రణ మండలి ఈఈపీ. సురేష్ బాబు, జిల్లా అధికారులు పెరికే యాదయ్య, జయ శంకర్, ఆర్. కోటజీ, సీపీవో డాక్టర్ సురేందర్, వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

జన్యుపరమైన సమస్యలకు సాంకేతికతతో పరిష్కారం : డాక్టర్ జీవీ ప్రసాద్



నవతెలంగాణ-బంజారాహిల్స్

పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని పాత్‌కేర్ సంస్థ అధినేత ప్రముఖ డాక్టర్ జీవీ ప్రసాద్ అన్నారు.గతంలో సాంకేతిక పద్ధతులు అందుబాటులో లేక జన్యుప రమైన సమస్యలతో చాలా మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని కానీ ప్రస్తుత టెక్నాలజీతో గర్భస్థ శిశువులో ఉండే జన్యుపరమైన లోపాలను కూడా గుర్తించే అవకాశం లభించిందన్నారు. శుక్రవారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాత్‌కేర్ సంస్థ నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చిన పాత్‌కేర్ లైఫ్‌సైన్సెస్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్యుపరమైన సమస్యలకు అడ్వాన్స్‌డ్ పద్ధతుల ద్వారా గుర్తించడంతో పాటు వారికి అందించబోయే వైద్యం గురించి కౌన్సెలింగ్ ఇవ్వబోతున్నామని తెలిపారు. గతంలో ఎంతో మంది శిశువులు జన్యుపరమైన సమ్యలతో జన్మించి చనిపోయేవారని కానీ నేడు తల్లిగర్భంలో ఉన్నప్పుడు ఆ సమస్యను గుర్తించి తగిన వైద్యం అందించే విధంగా అవకాశాలు పుష్కలంగా వచ్చాయన్నారు. కొన్ని వ్యాధుల్లో వేలల్లో ఒకరికి వస్తే, కొన్ని వ్యాధులు లక్షల్లో ఒకరికి జన్యుపరంగా వస్తాయని అన్నారు. తమ సంస్థ తెలంగాణ వ్యాప్తంగా 56 ల్యాబ్‌లను ఏర్పాటు చేసిందని నగరంలో రెండు ల్యాబ్‌లు సేవలందిస్తున్నాయని తెలిపారు. తల్లీబిడ్డల స్క్రీనింగ్ తర్వాత సీజనల్‌గా వ్యాపించే వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు సంబంధించి వైరల్, సంబంధిత పరీక్షలు సైతం చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జి. నందినీ ప్రసాద్, అనిల్ సుంకర, డాక్టర్ రక్షిత్, డాక్టర్ పునీత్, డాక్టర్ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

గంగయ్య బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే



- సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఉమెన్ బోర్డ్ ఏడో వార్డు గంగయ్య బస్తీలో సమస్యలు తెలుసుకునేందుకు గాను ఎమ్మెల్యే శ్రీ గణేష్ గంగయ్య బస్తీలో పర్యటించారు. స్థానికులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు.ముఖ్యంగా నాలా సమస్యను స్థానికులు ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. బస్తీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. బస్తీ పాఠశాల వద్ద కొందరు యువకులు గంజాయి సేవిస్తున్నారని, మార్కెట్ వ్యర్థాలని ఓపెన్ నాలాలో పడేస్తున్నారని ఎమ్మెల్యేకి చెప్పారు దీంతో వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి యుద్ధప్రాతిపదికిన సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంతోష్, శ్రీను, సాయి కుమార్, సుధీర్ కుమార్ ,సునీల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లను బూతులు తిట్టిన ట్రాఫిక్ సీఐపై చర్యలు తీసుకోవాలి



- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. అజయ్ బాబు

నవతెలంగాణ-బేగంపేట

"స్టాండర్డ్ పోర్టుకు పర్మిషన్ అడిగితే ట్రాలీ డ్రైవర్లను బూతులు తిట్టిన బేగంపేట ట్రాఫిక్ సీఐపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, స్టాండ్ ఏర్పాటుకు వెంటనే పర్మిషన్ ఇవ్వాలని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. అజయ్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం బేగంపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో అజయ్ బాబు మాట్లాడుతూ చట్టం ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ ట్రాఫిక్ సీఐ వంటి వారు ఇలా డ్రైవర్స్ పై ఆధిపత్యం చెలాయిస్తామంటే సహించేది లేదన్నారు. వారు మీ బానిసలు కాదని హెచ్చరించారు. డ్రైవర్స్ 24 గంటలు సర్వీసు చేయడం ద్వారా సమాజానికి సేవ చేస్తున్నారని, ప్రభుత్వం వేసిన అన్ని పన్నులతో పాటు పోలీసు వారు ఇస్తున్న అన్ని రకాల చలాన్లు కట్టడం ద్వారా ఆర్థిక వ్యవస్థను పోషిస్తున్నారని, వారంటే గౌరవం లేకపోయినా కనీసం చులకనగా చూడటం మానుకోవాలని, సీఐ వెంటనే డ్రైవర్స్ కు సారీ చెప్పి తప్పును సరిదిద్దుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డ్రైవర్లను ఆర్టీఏ ట్రాఫిక్ పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్‌ల పేరుతో ఇప్పటికే చలాన్లు వేసి డ్రైవర్ల కొద్దిపాటి సంపాదన కూడా కొల్లగొడుతున్నారని, డ్రైవర్స్ పట్ల పోలీసు వారు వ్యవహరించే తీరు, రవాణా రంగాన్ని సంపాదనకు వనరుగా చూసే తీరుని ప్రభుత్వం మార్చుకోవాలని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎండీ కలీం, ముఖేష్, అల్లబకాష్ ,రవి మోయిన్ ,భిక్షపతి ,నర్సింగ్, నాగరాజు ,చారి తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం పోలీసులు సీఐటీయూ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి బేగంపేట లా అండ్ ఆర్డర్ పీఎస్‌కు తరలించారు. సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు ఎం సత్యనారాయణ, నగర నాయకులు ఏ రాజు, బి ఉమేష్ రెడ్డి పోలీస్ స్టేషన్కు వచ్చి మద్దతు పలికారు.

మహంకాళి ఆలయం వెనకున్న మూత్ర శాలను తొలగించండి



- టీపీసీసీ కార్యదర్శి కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపేట

ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయం వెనకున్న మూత్రశాలను తొలగించాలని అధికారులను టీపీసీసీ కార్యదర్శి కోట నీలిమ కోరారు. శుక్రవారం ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేసి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అలాగే అమ్మవారికి సాక సమర్పించారు. అనంతరం గుడి పరిసర ప్రాంతాలను వారు సందర్శించారు. దేవాలయం వెనుకే ఉన్న మూత్రశాల వల్ల భక్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే మూత్రశాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. చుట్టుపక్క ప్రాంతాల్లో మూత్రశాలలు లేవని అధికారులు చెప్పడంతో వెంటనే మూత్రశాలను ఏర్పాటు చేయాలని ఇక్కడి నుండి మాత్రం మూత్రశాలం తొలగించాలని ఆమె కోరారు. అలాగే బస్తీలలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూత్రశాలల వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, వర్షాకాలం వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయని వాటి అరికట్టాలని, ఇటువంటి మూత్రశాలను తొలగించాలని అధికారులను కోరారు. అలాగే పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని కొనుగోలు చేయాలని ఆమె కోరారు. కొత్త ఎల్లయ్య హైస్కూల్‌లో ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ. మట్టి వినాయకుని కొనుగోలు చేయాలని కోట నీలిమ తెలిపారు. జీహెచ్‌ఎంసీ బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, సంతోష్, ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్ అనేకమంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఆలయాల అభివృద్ధికి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-బేగంపేట

దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఏడు దేవాలయాల అభివద్ధికి చెక్కులను పంపిణీ చేశారు. రామ్ గోపాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు డి.మల్లికార్జున్ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్‌ను కలిసి డివిజన్‌లో దేవాలయాల అభివద్ధి చేయాల్సిన అవసరం ఉందని చెప్పడంతో వెంటనే తన నిధులతో దేవాలయ అభివృద్ధికి చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చలపతి రావు, రాజు యాదవ్, శ్రీధర్ గౌడ్, కిరణ్ కుమార్, ఏడు దేవాలయాలకు సంబంధించిన ప్రతినిధులు హాజరయ్యారు.

కార్పోరేటర్ ఆధ్వర్యంలో గణపతుల పంపిణీ



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ వార్డు కార్యాలయంలో ఉచితంగా మట్టి గణపతుల విగ్రహాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మట్టి గణపతి- మహాగణపతి అని మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్,రంగరవి, భరత్ జీ,బానోత్ రమేష్ నాయక్,సాదినేని గీత,కోండేరు స్రవంతి,లక్ష్మి, కాలనీ వాసులు, పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్యలు ఉండొద్దు : ఈడీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ డివిజన్ 9 కూకట్ పల్లి పరిధిలోని కేజీహెచ్ బీ, మహంకాళి నగర్, ఎల్లమ్మబండ ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఎంసీసీ ఫిర్యాదులు, నీటి నాణ్యత, మీటర్ సమస్యలు, జీఐఎస్ సర్వే అంశాలపై ఆరా తీశారు. మహంకాళి నగర్ లో క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. ఫిల్లింగ్ పాయింట్‌ను పరిశీలించారు. కలుషిత నీటి సమస్యలు రాకుండా చూడాలని అధికారుల్ని ఆదేశించారు. ఈడీ వెంట సంబంధింత జీఎం ప్రభాకర్, మేనేజర్లు ఉన్నారు.

డిప్యూటీ మేయర్‌ను కలిసిన అధికారులు



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్‌కు నూతనంగా నియమితులైన వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ మారుతి, ఏ.డి. వెటర్నరీ సద్గుణ దేవి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో కలిశారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

సంస్కతి, కిడ్జ్ స్కూల్ వారి ఆధ్వర్యంలో వెంకటగిరి యూత్ అసోసియేషన్/ డెవలప్మెంట్ కమిటీ వారి వినాయక మండపం దగ్గర సంస్కతి కిడిజ్ స్కూల్ విద్యార్థులతో కలిసి మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పొన్నాల సంతోష్ కుమారి, వరలక్ష్మి, రాణి, అసోసియేషన్ సభ్యులు పులి రామ్, బరి గేల జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, రామ్మోహన్ తదితరులు మట్టి విగ్రహాలను స్కూల్ చిన్నారులు, ప్రజలకు, కమిటీ సభ్యులకు అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా ప్రజలకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మండపాల వద్ద కరెంట్, లైటింగ్ వంటి వైర్ల దగ్గర జాగ్రత్తగా ఉంటూ, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.



ఖైరతాబాద్ బడా గణేష్ వద్ద విద్యుత్ శాఖ చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన టిజిఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ, చీఫ్ ఇంజనీర్ మెట్రో (ఐ/సి) పి.కరుణాకర్ బాబు, సైఫాబాద్ డీఈ హేం చందర్, ఇతర అధికారులు..

నవతెలంగాన-సిటీబ్యూరో

ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం


- ఎఫ్‌సీఐ, ఇన్‌కంట్యాక్స్, జీఎస్‌టీతోపాటు ఐటీ సెక్టార్‌లో ఉద్యోగాలిప్పిస్తామని గాలం
- నకిలీ అపాయింట్‌మెట్ ఆర్డర్స్ జారీ
- దేశవ్యాప్తంగా బాధితుల నుంచి లక్షలల్లో వసూళ్లు
- ముగ్గురు నిందితుల అరెస్టు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ఐటీ సెక్టార్‌లో ఉద్యోగాలతోపాటు ప్రభుత్వ టెండర్లు, పథకాలు ఇప్పిస్తామని అమయాకులను నమ్మించి భారీ మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను ఎల్‌బీనగర్ ఎస్‌ఓటీ టీం, పోచారం ఐటీ కారిడార్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి మూడు ల్యాప్‌టాప్స్, ప్రింటర్, మూడు ఫోన్లు, రబ్బర్ స్టాంప్స్, రూ.4లక్షల నగదుతోపాటు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలను వెల్లడించారు. సరూర్‌నగర్‌కు చెందిన షేక్ బడే షాహెబ్ అలియాజ్ షేక్ మున్నా, దిల్‌శుక్‌నగర్‌కు చెందిన ముత్తోజు లక్ష్మణా చారి, కొత్తాపేట్‌కు చెందిన మడక రామ స్వామితోపాటు కడపాకు చెందిన ఎండీ మల్లీక్, వెస్ట్‌బెంగాళ్‌కు చెందిన ఆకాష్ కలిసి ఒక ముఠాగా ఏర్పాడ్డారు. సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్న ఈ ముఠా ఉద్యోగాల పేరుతో సులువుగా మోసాలు చేయవచ్చని అమాయకులను, నిరుద్యోగులను టార్గెట్ చేస్తున్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలిపిస్తామని ప్రచారం చేశారు. ముఖ్యంగా ఎఫ్‌సీఐ, ఎస్‌బీఐ బ్యాంక్, జిల్లా కోర్టులు, హైకోర్టులో ఔట్‌సోర్సింగ్, ఏజీ ఆఫీస్‌లో, పోస్టాఫీస్,రైల్వే, ఇన్‌కంట్యాక్స్, జీఎస్‌టీ, రెవెన్యూ, విద్యుత్ శాఖలతోపాటు ఐటీ సెక్టార్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలిపిస్తామని దేశవ్యాప్తంగా బాధితులను నమ్మించారు. ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, జూనియర్ అసింస్టెంట్స్, లైన్‌మెన్, ప్రజాపాలన టెండర్స్, డేటా ఆపరేటర్, మద్యం దుకాణాలను ఇప్పిస్తామని గాలం వేసేవారు. డబ్బులు చెల్లించిన వారికి (నకిలీ) అపాయింట్ లెటర్స్, ఆర్డర్ కాపీలను ఇచ్చేవారు. అనుమానం రాకుండా ముందుగానే కాంట్రాక్టు ఉద్యోగమని, కొద్ది నెలల తర్వాత పర్మనెంట్ అవుతుందని నమ్మించేవారు. బాధితులకు అనుమానం రాకుండా రెండు మూడునెలలపాలు జీతాలిచ్చేవారు. ఉద్యోగాన్ని బట్టీ ఒకొక్కరి నుంచి రూ.10 లక్షల నుంచి 20లక్షల వరకు వసూళ్లు చేస్తున్నారు. ఇదిలావుండగా పోచారంకు చెందిన కే.తిరుపతి అనే వ్యాపారి తన పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని అతని స్నేహితులైన రామచందర్, సోమయ్యను కోరేవాడు. రామచందర్, సోమయ్యలను కలిసే సమయంలో (నిందితుడు) రామస్వామీతో పరిచయం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించడంతో బాధితుడు తిరుపతి రూ.12లక్షలను చెల్లించాడు. అతన్ని చూసిన ఆయన స్నేహితులిద్దరు సైతం నిందితుడికి రూ.16,00,000లను చెల్లించారు. కొద్ది నెలల తర్వాత నిందితుడు వారికి నకిలీ అపాయింట్ మెంట్ లెటర్, ఐడీ కార్డును ఇచ్చాడు. అపాయింట్‌మెంట్ లెటర్ నకిలీదని తేలడంతో బాధితులు ఆందోళనకు గుయ్యారు. తమ డబ్బులు తిరిగివ్వాలని నిందితుని కలిసిన బాధితులు కోరారు. డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులు పోచారం ఐటీ కారిడార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు ముఠా గుట్టురట్టు చేశారు. నిందితులు జాబ్ కన్సల్టెసీ పేరుతో మోసాలకు ప్పాడుతున్నారని పోలీసులు గుర్తించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు చెందిన డ్యాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేస్తున్న నిందితులు వాటిని స్కాన్ చేసి, నకిలీ రబ్బర్ స్టాప్‌లతో, కలర్ ప్రింటర్ సహాయంతో లెటర్ ప్యాడ్స్‌ను, నకిలీ అపాయింట్ మెంట్ ఆర్డర్‌ను తయారు చేస్తున్నారని తెల్చారు. నిందితులపై రెండు తెలుగు రాష్ట్రాలలో కేసులున్నాయని విచారణలో తేలింది. నిందితులు ఉద్యోగాల పేరుతోపాటు ప్రజాపాలనలో వచ్చే దరఖాస్తుదారుల ను సైతం టార్గెట్ చేసి, టెండర్లు, ప్రభుత్వ స్కీమ్‌లు, మద్యం దుకాణాలను ఇప్పిస్తామని డబ్బుల వసూళ్ల చేస్తున్నారని పోలీసులు గుర్తించారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు పరారీలోవున్న ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నామని సీపీ తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీ మురళీధర్, ఎస్ఓటీ, ఐటీ కారిడార్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో కుండపోత వర్షం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో మళ్లీ వర్షం కురిసింది. శుక్రవారం ఒక్కసారిగా కుండపోత వర్షం వచ్చింది. ఒక్కసారిగా నల్లటి మేఘాలు కమ్ముకుని నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మరోవైపు వాతావరణ శాఖ రెడ్ అలర్టె ప్రకటించింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరాన్ని మరోసారి వర్షం ముంచెత్తడంతో సిటీజనులు కాస్త ఇబ్బంది పడ్డారు. నగరంలోని పలు చోట్ల శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈ భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై వరద నీరు నిలిచిపోవడంతో.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉదయం నుంచి నగర వ్యాప్తంగా ఎండ దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఉన్నట్టుండి సాయంత్రం 4 గంటల నుంచి ఆకాశం మేఘావత మైంది. 5 గంటల సమయంలో భారీ వర్షం కురిసింది. ఇక పంజాగుట్ట, జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, మెహిదీపట్నం, లక్డీకాపూల్, బేగంపేట్, హుస్సేన్ సాగర్, సికింద్రాబాద్, తార్నాక, ఎల్బీనగర్, హబ్సిగూడతోపాటు పలు ప్రాంతాల్లో వాన దంచి కొట్టింది. భారీ వర్షం పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

జంట జలాశయాలకు చేరుతున్న వరద నీరు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ పరివాహక ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రిజర్వాయర్లకు క్రమంగా వరద నీరు చేరుతుంది. ప్రస్తుతం హిమాయత్ సాగర్ కు 1300 క్యూసెక్కుల ఇన్ ఫ్లో రాగా, ఉస్మాన్ సాగర్‌కు 1800 క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతోంది. భారత వాతావరణ శాఖ సూచన నివేదిక ప్రకారం రాబోయే కొద్ది రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మరింత వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. వరద ప్రవాహం ఇలాగే కొనసాగితే గేట్లు తెరిచే అవకాశం ఉంటుంది. దీంతో జలమండలి అధికారులు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిపాలనా యంత్రాంగంతో పాటు, జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు.

హిమాయత్ సాగర్
హిమాయత్ సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం - 1763.50 అడుగులు
ప్రస్తుత నీటి స్థాయి - 1760.60 అడుగులు
రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం - 2.970 టీఎంసీ లు
ప్రస్తుత సామర్థ్యం - 2.377 టీఎంసీలు

ఉస్మాన్ సాగర్
ఉస్మాన్ సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం - 1790.00 అడుగులు
ప్రస్తుత నీటి స్థాయి - 1787.20 అడుగులు
రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం - 3.90 టీఎంసీలు
ప్రస్తుత సామర్థ్యం - 3.264 టీఎంసీ లు

జాతీయ పోషణమాసం కార్యక్రమంలో చిరు ధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్వాడీ టీచర్ మీనాదేవి ఆధ్వర్యంలో... జాతీయ పోషణామాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సీడీపీఓ అధికారి శారద, సూపర్‌వైజర్ శోభారాణి హాజరై ముఖ్యంగా చిరు ధాన్యాలపై అవగాహన కల్పిస్తూ గర్భిణీలు, బాలంతలు, పిల్లలు సరైన పోషకాహారాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. గర్భినిలూ, పిల్లలు ఎదుగుదలకు అన్ని కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు, చిన్న పిల్లలు పాల్గొన్నారు.

చెట్టు కూలి వాహనదారుల ఇబ్బందులు...



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కోఠి లో శుక్రవారం సాయంత్రం మబ్బులు కమ్ముకొని ఒక్కసారిగా వర్షం కురిసింది. దాంతో రోడ్లన్ని జలయమై చెరువులను తలపించాయి. కోఠి 94 గల్లీలో ఓ చెట్టు కూలి కారు పై పడింది. దీంతో డీఆర్ఎఫ్ బృందాలు, సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాంబాబు నేతృత్వంలో పోలీసులు శ్రమించి ఆ చెట్టును తొలగించారు. వినాయక చవితిని పురస్కరించుకొని అటుగా వెళ్లే వాహనాలు ఉండడం,ఉద్యోగుల పని వేళలు ముగిసే సమయం కావడంతో అటుగా వెళ్ళే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.కొద్ది సేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడి స్తంభించింది.

ప్రభుత్వ సిటీ కళాశాలలో అతిథి అధ్యాపకుల ఆహ్వానం

నవతెలంగాణ - ధూల్ పేట్

2024-25 సంవత్సరానికి ప్రభుత్వ సిటీ కళాశాల (అటానమస్)లో తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తు, అర్హతల ఒరిజినల్స్, ధ్రువీకరణ పత్రాలతో సెప్టెంబర్ 10వ తేదీ సంబంధిత శాఖలలో ఇంటర్వ్యూకి హాజరు కావాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీషు-02, కామర్స్-01, కామర్స్ (ఫైనాన్స్)-01, కామర్స్(బిజినెస్ అనలిటిక్స్)-01, కామర్స్(టాక్సేషన్)-01, బీబీఏ-01, బిబిఏ(రిటైల్)-01, బీబీఏ(టూరిజం మేనేజ్మెంట్)-01, బీసీఏ-01, కంప్యూటర్ సైన్స్/అప్లికేషన్స్-04, కంప్యూటర్ సైన్స్ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్)-01, మేథమేటిక్స్- 04, స్టాటిస్టిక్స్-02, బయో టెక్నాలజీ-04, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-01, బాటనీ-01 పోస్టులకు గాను పోస్టు గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు అర్హులని, పిహెచ్ డి, ఎం.ఫిల్, నెట్, స్లెట్ వంటి అదనపు అర్హతలతోపాటు బోధనానుభావం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఇతర వివరాల కోసం డాక్టర్.వాసుదేవ రెడ్డి (9440136451)ని సంప్రదించవలసిందిగా తెలిపారు.

చిల్డ్రన్స్ పార్క్ కబ్జాపై తగిన చర్యలు తీసుకోవాలి

- సీపీఐ (ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.దశరథ్



నవతెలంగాణ-ముషీరాబాద్

బాగ్‌లింగంపల్లి డివిజన్ హౌజింగ్ బోర్డు కాలనీలో చిల్డ్రన్స్ పార్క్ కబ్జాపై తగిన చర్య తీసుకోవాలని సీపీఐ (ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ కార్యదర్శి, పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం.దశరథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగ్‌లింగంపల్లి డివిజన్ హౌజింగ్ బోర్డు కాలనీ మధ్యభాగంలో మెయిన్ రోడ్డు పక్కనే 1300 గజాల స్థలాన్ని పార్కు, ప్లే గ్రౌండ్‌గా లే అవుట్‌లో పేర్కొని ఖాళీ స్థలంగా ఉంచారని తెలిపారు. అయితే ఈ స్థలాన్ని గత అనేక సంవత్సరాలుగా ఎ.శ్యామ్ యాదవ్ తన కబ్జాలో పెట్టుకొని స్టీల్ అండ్ ఐరన్ దుకాణం, బైండింగ్ ప్రెస్, సర్వీసింగ్ సెంటర్స్, డైరి ఫారంకు అద్దెకు ఇచ్చి భారీగా వ్యాపారం చేసుకుంటున్నాడని అని తెలిపారు. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా బర్రెలను పెంచుతూ పాల వ్యాపారం చేస్తున్నాడన్నారు. ఈ వ్యాపారాల వల్ల అపరిశుభ్రత, శబ్దకాలుష్యం, ట్రాఫిక్ సమస్యలతో కాలనీవాసులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కాలనీ వాసులు అనేక సార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. గతంలో సిటీ సివిల్ కోర్టులో ఎ.శ్యామ్ యాదవ్ కేసువేసి (ఓ.ఎస్.నెం.586/93) ఓడిపోయాడని.. హైకోర్టులో స్టేఉత్తర్వులు తెచ్చుకొని తన కబ్జాను కొనసాగిస్తున్నాడన్నారు. ప్రస్తుతం కేసు నెం సీసీసీఎ నెం.159/ 2001 నడుస్తున్నదని చెప్పారు. ఈ కేసులో హౌసింగ్ బోర్డు అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు ఒకరిపై ఒకరు తోసుకొని ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదన్నారు.కావున తమరు జోక్యం చేసుకొని కబ్జాలను తొలగించాలని, చిల్డ్రన్స్ పార్కును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

గణేష్ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

- నిమజ్జనోత్సవానికి 73 లోకేషన్లలో పాండ్స్ ఏర్పాటు
- అందుబాటులోకి 22 ఎస్కలేటర్ పాండ్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో వినాయక చవితి ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. భక్తులు రెట్టింపు ఉత్సాహంతో గణేశ్ విగ్రహాలను కొనుగోలు చేశారు. ఇక గణేష్ ఉత్సవాలను నగరంలో ఘనంగా నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వీలుగా 73 లోకేషన్లలో వివిధ రకాల పాండ్‌లను జీహెచ్ఎంసీ సిద్ధం చేసింది. 73 పాండ్‌లలో 27 బేబీ పాండ్స్, 24 పోర్టబుల్, 22 ఎస్కలేటర్ పాండ్స్ ఏర్పాటు చేశారు. అందులో పెద్ద పెద్ద విగ్రహాలే కాకుండా 2 ఫీట్ల నుండి 5 ఫీట్ల చిన్న విగ్రహాలు నిమజ్జనం చేయడానికి వీలుగా ఏర్పాటు చేశారు. గణపతి ఉత్సవాలను పురస్కరించుకుని పర్యావరణ హితమైన గణనాథుల పూజ కోసం జీహెచ్ఎంసీ ప్రత్యేకంగా మట్టితో ఏర్పాటు చేసిన మూడు లక్షల పదివేల విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేసింది. ఇక మండపాల నుండి గణనాధులను నిమజ్జనానికి తీసుకువెళ్లే మార్గాల్లో ఎలాంటి అవంతరాలు తలెత్తకుండా చెట్ల కొమ్మలను తొలగించారు. సరైన విధంగా గణేష్ శోభాయాత్ర కొనసాగేందుకు రోడ్లపై గుంతలను పూడ్చివేస్తున్నారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో అన్ని వీధులలో వీధి దీపాలు వెలిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు శానిటేషన్ నిర్వహణపై కూడా శ్రద్ధ పెట్టారు. శోభాయాత్ర సందర్భంగా ప్రధాన రోడ్లలో నిత్యం శానిటేషన్ పరిరక్షించేలా ప్రతి కిలోమీటర్‌కు ఒక టీం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశాలలో అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నారు. ముఖ్యంగా వీధీ లైట్లు, తాగునీరు, మొబైల్ టాయిలెట్స్, క్రేన్ లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం చేసిన విగ్రహాలను అలాగే పూజ సామాగ్రినీ వెను వెంటనే తొంగించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడండి



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

వినాయక చవితి పండుగ సందర్భంగా అందరూ మట్టి గణపతులను ప్రతిష్టించాలని, పర్యావరణాన్ని కాపాడాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలోని డీడీ కాలనీ ఎస్.బీ.ఐ పార్క్ లో ఎస్‌బీఐ కాలనీ అసోసియేషన్ , హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణపతుల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ప్రజానీకం మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలని, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మట్టి గణపతులను, సహజరంగులతో తయారుచేసిన గణపతులను ప్రతిష్టించాలని, పర్యావరణ కోసం అందరూ తోడ్పాటు అందించాలని అన్నారు. నగరంలో హైదరాబాద్ జిందాబాద్ 9 సంవత్సరాల నుంచి మట్టి గణపతుల పంపిణీతో పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి. పద్మా వెంకట్ రెడ్డి , ఎస్‌బీఐ కాలనీ అధ్యక్షులు రాజగోపాల్ రెడ్డి , జీహెచ్ఎంసీ ఏఎంహెచ్ఓడాక్టర్ హేమలత హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి వీరయ్య, ఉపాధ్యక్షులు మల్లం రమేష్, శ్రీనివాస్, వాకర్స్ సభ్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐస్ క్రీమ్‌లో విస్కీ..!

- తయారు చేసి అమ్ముతున్న వన్ అండ్ 5 హోరి కె కేఫ్ ఐస్క్రీం పార్లర్
- 11.5 కేజీల ఐస్ క్రీమ్ డబ్బాలను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్మెంట్ అధికారులు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

హైదరాబాద్‌లో సంపన్నులు నివసించే జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 1,5 లోగల అరికో ఐస్ క్రీమ్ పార్లర్ లో విస్కీ కలిపి తయారుచేసిన ఐస్ క్రీమ్‌లను పిల్లలకు తల్లిదండ్రులకు బహిరంగంగా అమ్ముతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఐస్ క్రీమ్ పార్లర్ పై దాడులు నిర్వహించారు. ఈ మేరకు 11.5 కేజీల ఐస్ క్రీమ్ బాక్స్‌లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా యజ మానులు అయిన దయాకర్ రెడ్డి ,శోభన్ లను అరెస్టు చేశారు. ఎక్సైజ్ పోలీసుల విచారణలో యజమానులు తెలిపిన వివరాలు ప్రకారం గత కొంతకాలంగా 60 గ్రాముల ఐస్ క్రీమ్ లో 100 ఎంఎల్ (100 పైపర్) విస్కీ కలిపి తయారు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. ఒకసారి వచ్చిన వారు పదేపదే తమ ఐస్ క్రీమ్ పార్లర్ కు వస్తుంటారని, వ్యాపారం పెంచుకునే ఉద్దేశంతో ఈ విధంగా తప్పు చేశామని ఒప్పుకున్నారు. ఈ విధమైన విస్కీ కలిపి తయారు చేసే ఐస్ క్రీమ్ పార్లర్ లు సిటీలో ఎన్ని ఉన్నాయని, ఎంత కాలం నుంచి విస్కీ కలిపి ఐస్ క్రీమ్ తయారు చేస్తున్నారని ,విషయం రాబట్టేందుకు నిందితులను లోతుగా విచారిస్తున్నట్టు ఎక్సైజ్ అధికారులు తెలిపారు .ఈ దాడుల్లో ఎక్సైజ్ అధికారులు అరుణ, మౌనిక, యాదగిరి, జూబ్లీహిల్స్ ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు .



వరద బాధితులకు 'అపోలో' సాయం.

- ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి విరాళం.

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

తెలంగాణలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు, పలు ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. ఎన్నో కుటుంబాలు వరదల బారినపడ్డాయి. ఎంతో మంది నిరాశ్రయులయ్యారు. వీరి సహాయార్థం అపోలో హాస్పిటల్స్ తమ వంతుగా కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించింది. ఈ చెక్కును తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్- డాక్టర్ సంగీతా రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ, ఈ వర్షాలు ఎంతో మంది జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. వారి సహాయార్థం తమ వంతుగా ఈ విరాళం ఇచ్చామన్నారు. ఈ సవాళ్ల సమయంలో తెలంగాణ ప్రజలకు అండగా ఉంటామన్నారు. పునర్నిర్మాణ ప్రయత్నాలకు సహకరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

పండుగను పర్యావరణ హితంగా జరుపుకుందాం



- జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్

నవతెలంగాణ-అంబర్‌పేట

మట్టి గణపతులను ప్రతిష్టించి, సాంప్రదాయకంగా వినాయక చవితి పండుగను జరుపుకుందామని జీహెచ ఎంసీ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లకుంటలో హైదరాబాద్ జిందాబాద్, నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మట్టి గణపతుల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతులను, సహజరంగులతో తయారుచేసిన గణపతులను ప్రతిష్టించాలని, పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. నిమజ్జనం కూడా ఇంటిదగ్గర ఖాళీ స్థలాలలో కానీ, బకెట్‌లో కానీ చేసి వాటిని మొక్కలకు ఉపయోగించుకోవాలని అన్నారు.

హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా హెచ్ఎండిఏ సహకారంతో మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా హెచ్ఎండిఏ సహకారంతో సుమారు 40 కాలనీలు, బస్తీలలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఎన్సీఏ అడ్వైజర్ రామకృష్ణారావు, అధ్యక్షులు వి.మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి మోహన్ నాయుడు, ఉపాధ్యక్షులు భవాని శంకర్, రాజీవ్, నాయకులు శ్రీనివాసరావు, సత్యనారాయణ, ప్రభాకర్ రెడ్డి, వేణుగోపాల్, హర్ష అశ్విన్, కిరణ్, రఘు, గోపాల్, శంకర్, శివకుమార్, సోమశేఖర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

టాటా కంపెనీ లైసెన్స్ రద్దు చేయాలి

- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.సీ.హెచ్.రంగయ్య
- బ్రేక్ ఫెయిలైనా పట్టించుకోట్లేదని డీసీఐసీ ఆందోళన



నవతెలంగాణ-హిమాయత్ నగర్

టాటా కంపెనీ లైసెన్స్ వెంటనే రద్దు చేసి, నిక్సన్ ఈవీ కార్ల అమ్మకాలను ఆపాలని టాటా నిక్సన్ కారు బాధితుడు రంగ పవన్ షసం, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.సీ.హెచ్.రంగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం హైదర్ గూడలోని ఎస్ఎస్ఎస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ లక్షలు పోసి కొన్న కారు నూటొక్క తీరు సమస్యలు సృష్టించిన ఆ కారు కంపెనీ ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.కారు అమ్మకం నాటి మాటలను ఆ కంపెనీ సునాయాసంగా దాటవేసిందని, కొన్న వారం నుంచే కారు సమస్యల సుడి గుండాన్ని తలపిస్తున్నా అమ్మిన డీలర్, తయారీ కంపెనీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక సందర్భాల్లో అత్యంత ప్రమాదకర సంఘటనలు ఎదురవుతున్న కంపెనీ, డీలర్ వినియోగదారుడి ఫోన్ కాల్స్, ఈ-మెయిల్ మ్యూట్, బ్లాక్ లో పెట్టుకున్నారేగానీ తన ఆవేదనను పట్టించుకోలేదన్నారు.రూ.24 లక్షలు ఖర్చు చేసి కొన్న టాటా నిక్సన్ కారుతో ఎదురైన సమస్యలు అతన్ని మానసిక వేదనకు గురి చేసిందన్నారు.స్వదేశీ కంపెనీ అంటూ గణాంకాలు గొప్పగా చెప్పుకునే టాటా సంస్థ ఆర్భాటంగా ప్రవేశపెట్టిన 'టాటా నిక్సన్ ఈవీ' చెప్పడమే కానీ చెప్పిన హామీపై నిలబడటం తమ పని కాదన్నట్లుగా కంపెనీ నిర్లక్ష్యం, ఉదాసీనత, అబద్దాలను ఆవిష్కరిస్తుందన్నారు.ఈ నేపథ్యంలో బాధితుడు హైదరాబాద్ డీసీఐసీ ఫోరమ్ (డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్)లో ఫిర్యాదు చేయడంతో టాటా సంస్థ నిజ స్వరూపం ఆవిష్కృతమైందని, టాటా కంపెనీ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యంపై డీసీఐసీ భగ్గుమందని చెప్పారు.నాణ్యత లేని వాహనాలతో ప్రజల ప్రాణాలు హరించే తీరుపై వారు మండిపడ్డారు.టాటా సంస్థ తయారీ నిక్సన్ ఈవీ వాహనాల తయారీ ఆపాల్సిన అవసరముందని, ఆ సంస్థ లైసెన్సుపై తగిన చర్యలు చేసుకునేలా కేంద్రానికి నివేదిస్తామని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో టాటా ఈవీ వాహన తయారీ పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగేలా జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి ఫెయిల్యూర్ వాహనాలు రోడ్లపైకి వస్తే ప్రమాదాలు జరగడంతో పాటు ఈవీ వాహన నాణ్యతపై యువతలో అపోహలు ఏర్పడి కొనుగోలుకు వెనకాడతారని వారు పేర్కొన్నారు. తక్షణమే వినియోగదారుడి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన టాటా కంపెనీపై కేంద్ర ప్రభుత్వం సంస్థ లైసెన్సు రద్దు చేసి, టాటా నిక్సన్ ఈవీల నాణ్యతపై ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారు.కాగా గడచిన 9 నెలలుగా మానసిక క్షోభ అనుభవిస్తున్నా టాటా కంపెనీ ఏమాత్రం పట్టించుకోలేదని బాధితుడు రంగ పవన్ ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే బాధితునికి నష్టపరిహారం అందజేసి, న్యాయం చేయాలని కోరారు.వాహనం అమ్మిన డీలర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని, లేని యెడల హైకోర్టులో పిటిషన్ వేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఉపాధ్యక్షులు జి.ఏడుకొండలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధికి రూ.2 లక్షలు విరాళం ప్రకటించిన వీబీజీ, ఎంఎంఎన్ సంస్థలు



నవతెలంగాణ-అంబర్‌పేట

వరద బాధితుల సహాయార్థం రెండు తెలుగు రాష్ట్రాలకు వీబీజీ, ఎంఎంఎన్ సంస్థలు రూ.2 లక్షల విరాళం ప్రకటించాయి. త్వరలోనే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడులను కలిసి సీఎం సహాయనిధికి ఒక్కొక్క లక్ష చొప్పున అందజేయనున్నట్టు వీబీజీ ఫౌండర్, ఎంఎంఎన్ గ్రూప్ చైర్మెన్ మడిపడిగ రాజు శుక్రవారం తెలిపారు. వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు, సంస్థల సభ్యులు, బంధు, మిత్రులు విరాళాలు అందజేయాలని కోరారు. విరాళాల ద్వారా వచ్చిన మొత్తాన్ని సీఎం సహాయనిధికి అందించనున్నట్టు ఆయన తెలిపారు.

మట్టి గణపతి విగ్రహాలతో పండుగను జరుపుకోవాలి



- ఎంపీ డాక్టర్ లక్ష్మణ్

నవతెలంగాణ-ముషీరాబాద్

సేంద్రీయ మట్టితో తయారు చేయబడిన పర్యావరణ అనుకూల విగ్రహాలను ఉపయోగించడం ఉత్తమ ప్రత్యామ్నాయమని, మట్టి గణపతి విగ్రహాలను పూజించి, భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. డివిజన్ లోని ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీకాంత్,పి.నర్సింగ్ రావు,నర్సింహ,సాయి కుమార్,సత్యేందర్, సతీష్ శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ఈఓ లక్ష్మా రెడ్డి,ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

'జిట్టా బాలకష్ణారెడ్డి అకాల మరణం బాధాకరం'

నవతెలంగాణ-ముషీరాబాద్

మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకష్ణారెడ్డి అకాల మరణం బాధాకరం అని అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులి గారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలకృష్ణారెడ్డి కి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అవిశ్రాంతంగా పోరాడి నసహచర ఉద్యమకారుడు యువజన సమైక్య సంఘాల అధ్యక్షులు స్నేహశీలి ఉద్యమ మిత్రుడు జిట్టా బాలకష్ణారెడ్డి మరణం తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ మెంబర్ ఉపేందర్, ఫుడ్ కమిషన్ మెంబర్ కొంతం గోవర్ధన్ రెడ్డి, వీరమల్ల రామ్ నరసింహ, రవీందర్రావు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు



విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలో నిర్ణయమవుతుంది



నవతెలంగాణ-హిమాయత్ నగర్

విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలో నిర్ణయమవుతుందని పలువురు వక్తలు తెలిపారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం విద్యార్థులకు ఆదర్శమని, ఆ మహనీయుడిని స్పూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు వారు సూచించారు.హిందీ ప్రచార సభ హైదరాబాద్, లయన్స్ క్లబ్ ఈస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది జె.వెంకటరామ్, నరసింహా రెడ్డి, విశిష్ట అతిథులుగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ ఈస్ట్ అధ్యక్షురాలు విభాభారతి, జోనల్ చైర్మన్ అనంత కష్ణా, హిందీ ప్రచార సభ హైదరాబాద్ పరీక్షా సంచాలకులు, ప్రొఫె సర్ సురేష్ పురీ, సంచాలక సమితి సభ్యులు విజయా వాగ్మేడే, తెలంగాణ హిందీ ప్రచార సభ అధ్యక్షులు కె.రామ చందర్, సెక్రటరీ ఎ.కె.రాజు, కన్వీనర్ శశికాంత్ భారతి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్, లాయర్, పోలీస్, ఇంజనీర్ ఇలా అందరిని తయారు చేసే శక్తి ఒక్క ఉపాధ్యాయుడికి మాత్రమే ఉంటుందన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ముఫిదుల్ ఆలమ్, బాలికా విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు మాధురి, అల్కనందా, శ్రద్ధ, సీతా, పద్మిని, పర్వీన్ ముబీనా, రజనీ తదితరులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఆఫీసు సెక్రటరీ వెంకటేశ్, రిజిస్ట్రార్ నామ్ దేవ్ వాగ్మేడె, శివలింగం, మాయా పాండే, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ కుంట శ్రీ మైసమ్మ ఆలయంలో మట్టి గణపతులను పంపిణీ చేసిన ఆలయ కమిటీ చైర్మెన్ కోట్ల శివకుమార్, సభ్యులు కోట్ల కిరణ్ కుమార్, భాస్కర్ శర్మ, మనీష్, శశిరేఖ, అనిత, శ్వేత తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-అంబర్‌పేట

'ఇంటరార్క్ కొత్త ప్లాంట్ ప్రారంభం'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఇంటరార్క్ బిల్డింగ్ ప్రొడక్ట్స్ కంపెనీ ప్రీ-ఇంజనీర్డ్ బిల్డింగ్ ఉత్పత్తుల తయారీకి తమ 5వ ప్లాంట్ ను నెల్లూరు జిల్లాలోని అత్తివరంలో ప్రారంభించినట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అరవింద్ నందా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కంపెనీకి చెందిన ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ అత్యాధునిక సాంకేతికతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ లో ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్ ఉత్పత్తులు, ప్రీ ఇంజనీర్డ్ మెటల్ రూఫింగ్, క్లాడింగ్ వ్యవస్థలు తయారు చేస్తారు.10 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ ప్లాంట్ లో మొదటి దశలో 4 ఎకరాలను వినియోగించడంతో పాటుగా రూ.40 కోట్ల పెట్టుబడి పెట్టారన్నారు.దీంతో ఇంటరార్క్ స్థాపిత సామర్థ్యం సంవత్సరానికి 20,000 మెట్రిక్ టన్నులకు పెరుగుతుందన్నారు.ఈ ప్లాంట్ ద్వారా 250 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈ కంపెనీ ప్రారంభించటంతో పాటుగా కంపెనీ రెండో దశ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిందని, రాబోయే 8 నెలల్లో ఇది ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ దశ పూర్తయితే స్థాపిత సామర్థ్యం 40 వేల మెట్రిక్ టన్నులకు పెరిగి మొత్తం సామర్థ్యం 2 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుతుందని ఆయన వెల్లడించారు.

'నో జిడ్డు, నో మరక'

వంటగదిని శుభ్రంగా పెట్టుకోవడం కోసం ఎంతో కష్టపడుతుంటారు. వంటగది పరిశుభ్రంగా ఉంటేనే మనం ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా ఉంటాం. అయితే,



ఇంట్లోని ఇతర భాగాలతో పోలిస్తే వంటగదిని శుభ్రం చేయడం శ్రమతో కూడికున్న పని. ముఖ్యంగా గ్యాస్ స్టౌవ్, బర్నర్ క్లీనింగ్ తలనొప్పిగా మారుతుంది. గ్యాస్ బర్నర్ మీద నూనె లేదా గ్రేవీ పడితే, దాని రంధ్రాలు మూసుకుపోతాయి. దీని కారణంగా గ్యాస్ స్టౌవ్ మంట కూడా తగ్గుతుంది. దీంతో గ్యాస్ వృథా అవుతుంటుంది. కానీ, దానిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తే తిరిగి కొత్తవిలా మెరుస్తాయి. మురికి పట్టిన గ్యాస్ బర్నర్‌లను శుభ్రం చేయడంలో కొన్ని చిట్కాలను చూద్దాం...

ఆపిల్ సైడర్ వెనిగర్‌తో..

గ్యాస్ స్టౌవ్ బర్నర్‌ను మెరిసేలా చేయడానికి ఆపిల్ సైడర్ వెనిగర్‌ను ఒక పాత్రలో పోసి అందులో గ్యాస్ బర్నర్‌ను ముంచండి. కొంత సమయం తరువాత, నిమ్మకాయ, బేకింగ్ పౌడర్ అప్లై చేసి, టూత్ బ్రష్ సహాయంతో శుభ్రం చేయండి. ఇలా చేయడం వల్ల గ్యాస్ బర్నర్‌పై ఉండే మురికి శుభ్రపడి కొత్త బర్నర్‌లా మెరుస్తుంది.

నిమ్మకాయ, జిన్‌తో శుభ్రం చేయండి:

ఒక పాత్రలో వేడి నీటిని తీసుకొని అందులో నిమ్మరసం, జిన్ కలపండి. బర్నర్‌ను కనీసం రెండు గంటలు అందులో నానబెట్టండి. తర్వాత, బర్నర్‌పై లిక్విడ్ సోప్ అప్లై చేసి, టూత్ బ్రష్‌తో రుద్దండి. ఇలా చేయడం ద్వారా బర్నర్ షైన్ తిరిగి వస్తుంది.


నీళ్లు, వెనిగర్‌తో..

బర్నర్ వెనిగర్ సహాయంతో సులభంగా శుభ్రం చేయవచ్చు. దీని కోసం మీరు ఒక పాత్రలో నీరు, వెనిగర్ కలపాలి. ఆ తరువాత అందులోనే బేకింగ్ సోడా వేసి బర్నర్‌ను ఒకటి నుండి రెండు గంటల పాటు నానినివ్వండి. తరువాత బర్నర్ను తీసి టూత్ బ్రష్‌తో శుభ్రం చేయండి. ■

కోడలూ ఆడపిల్లే కదా..!

పెండ్లి తర్వాత ఆడపిల్లకు అత్త ఇల్లే తన ఇల్లు అవుతుంది. దాన్నే తన కుటుంబంగా భావించి జీవిస్తుంది. కానీ కొందరు కోడలిని ఎప్పటికీ పరాయి వ్యక్తిగానే భావిస్తారు. అక్కడ తన భావాలను పంచుకునే వాతావరణమే ఆమెకు ఉండదు. దాంతో ఎంతో మంది మానసికంగా కుంగిపోతున్నారు. ముఖ్యంగా మరదులు, ఆడపడుచులు ఆమెకు మంచి స్నేహితులుగా, అక్కతమ్ముళ్లుగా ఉండాలి. కానీ కొన్ని కుటుంబాల్లో వదిన అంటే పరాయి వ్యక్తిగానే చూస్తుంటారు. అలాంటి ఓ సమస్యతో బాధపడుతున్న మహిళ జీవితమే ఈ వారం ఐద్వా అదాలత్...

ఐద్వా అదాలత్
సెల్: 9490098024



స్వాతికి 32 ఏండ్లు ఉంటాయి. రాకేష్‌తో 12 ఏండ్ల కిందట ఆమె పెండ్లి జరిగింది. ఇద్దరూ ఉద్యోగస్తులు. ఇద్దరు పిల్లలున్నారు. అత్తమామ ఇద్దరూ ఊరిలో ఉంటారు. వీరు మాత్రం ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నారు. రాకేష్‌కు ఇద్దరూ తమ్ముళ్లు, ఒక చెల్లి. అందరూ హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. అప్పుడప్పుడు అందరూ కలుస్తుంటారు. అత్తమామలు వీరి దగ్గరకు వచ్చి 5,6 నెలలు ఉండి వెళుతుంటారు.

రాకేష్‌కు చెల్లి సునీత అంటే విపరీతమైన ప్రేమ. చెల్లి ఏది చెప్పినా కాదు అని చెప్పలేడు. ఆమె ఏం అడిగినా క్షణాల్లో జరిగిపోవాలి. కానీ ఆమెకు వదినతో మాట్లాడటం ఇష్టం ఉండదు. కనీసం వదిన అని కూడా పిలవదు. ఇద్దరికీ ఏదైనా గొడవ జరిగిందా అంటే అదీ లేదు. సునీత వాళ్ల ఇంట్లో ఏదైనా ఫంక్షన్ జరిగితే రాకేష్‌కు ఫోన్ చేసి చెబుతుంది. కానీ స్వాతికి మాత్రం చెప్పదు. కానీ ఆమె మాత్రం వాళ్ళ ఇంటికి వెళ్ళి అన్ని పనులు చేసి పెట్టాలి. వంట చేయడం, గిన్నెలు కడగడం, వారి ఇంటికి వచ్చిన బంధువులకు కూడా స్వాతినే చాకిరి చేయాలి. సునీత తన ఇంటికి రమ్మని రాకేష్‌కి చెబితే ఒక వేళ అతను మరిచిపోయినా స్వాతిదే తప్పు అన్నట్టుగా మాట్లాడుతుంది. ఏదైనా ఫంక్షన్‌కి రేపు ఉదయం వెళ్ళాల్సి ఉంటే ఈ రోజు రాత్రికి స్వాతికి చెబుతారు. దాంతో ఆఫీసులో లీవ్ తీసుకోవడం ఆమెకు ఇబ్బంది అయ్యేది. ఈ విషయం చెప్పినా భర్త అర్థం చేసుకోడు. కచ్చితంగా వెళ్లాల్సిందే అంటూ ఆర్డర్ వేస్తాడు. ఆడపడుచు ఇంటికి వస్తున్నా కనీసం స్వాతికి చెప్పదు. సునీత ఇంటికి వస్తే ఆమెతో పాటు ఆమె ఇద్దరు పిల్లలు కూడా వస్తారు. వాళ్ల రావడం ఆమెకు ఇష్టమే. కానీ ముందే చెబితే తను కూడా సర్దుబాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది కదా అని ఆమె వాదన.

'సునీత ఇంటికి వస్తే కనీసం ఒక్కపని కూడా చేయదు. వాళ్ల పిల్లలను కూడా నేనే చూసుకోవాలి. ఏమైనా అంటే తను వాళ్ళ అత్తగారింట్లో పని చేసి బాగా అలసిపోయింది. ఇక్కడ రెస్ట్ తీసుకోవడానికి వచ్చింది. ఆమెకు ఏ పనీ చెప్పకూడదు అంటారు. సునీత ఇంటికి వస్తే గెస్ట్ రూంలో పడుకోవాలి కదా! కానీ అలా చేయదు. మా పిల్లలను హాల్లో పడుకోబెట్టి ఆమె రూంలో పడుకుంటుంది. ఏమైనా అంటే సునీత ఫీల్ అవుతుంది అంటారు. కానీ ఇక్కడ నేను ఫీల్ అయ్యేది ఎవ్వరికీ కనిపించడం లేదు. మా ఇంటికి వచ్చినా కూడా నాతో మాట్లాడదు. వాళ్ల అన్నయ్యతోనే మాట్లాడుతుంది. మాట వరుసకైనా 'వదినా ఎలా ఉన్నాం' అని పలకరించదు.

కానీ నా చీరలు ఏవైనా నచ్చినా, నగలు నచ్చినా, ఇంట్లో ఏ వస్తువు నచ్చినా ఆమెకు ఇచ్చేయాల్సిందే. నచ్చినవి తీసుకోవడం నాకేమీ ఇబ్బంది లేదు కానీ నన్ను పలకరించకుండా ఉంటేనే బాధగా అనిపిస్తుంది. నాతో మాట్లాడడం ఇష్టం లేని ఆమె నేను సంపాదించుకున్న డబ్బులతో కొన్న వస్తువులు ఎందుకు తీసుకోవాలి. తిరిగి వెళ్లేటపుడు ఆమెకు గిఫ్టులు కూడా నా డబ్బుతోనే కొంటారు. చెల్లెలికి రెస్ట్ కావాలి కాబట్టి అన్నయ్య దగ్గరకు వచ్చింది. మరి నాకు రెస్ట్ అవసరం లేదా? నన్ను మాత్రం మా పుట్టింటికి పంపించరు. కనీసం మా అమ్మవాళ్లు ఇక్కడికి వచ్చినా మర్యాద ఇవ్వరు. రాకేష్‌కు ఎన్ని సార్లు చెప్పినా అర్థం చేసుకోడు. ఇవన్నీ పక్కన పెడితే కనీసం ఆ ఇంట్లో నన్ను ఓ మనిషిగా చూడమని చెప్పండి' అంటూ కన్నీళ్లు పెట్టుకుంది.

స్వాతి చెప్పింది విన్న తర్వాత మేము రాకేష్‌ను పిలిపించి 'మీకు చెల్లితో పాటు భార్య కూడా ఉంది. ఆమెకూ మీరు విలువ ఇవ్వాలి. మీ చెల్లి దగ్గరకు మీరు వెళ్లాలి అన్నా, ఆమె మీ ఇంటికి రావాలన్నా మీ భార్యతో కూడా ఈ విషయం చెప్పాలి. అది మీ బాధ్యత. ప్రతి విషయాన్ని భార్యాభర్తలు ఇద్దరూ మాట్లాడుకొని చెయ్యాలి. అప్పుడే ఇంట్లో ఎలాంటి సమస్యా రాదు. ముందే మాట్లాడుకుంటే ఉద్యోగం చేసే స్వాతికి ఇబ్బంది లేకుండా ఉంటుంది. పర్మిషన్ తీసుకొనే అవకాశం ఉంటుంది. మీ ప్రవర్తనతో ఇద్దరి మధ్య దూరం పెంచుకుంటున్నారు. మీ చెల్లి స్వాతితో మాట్లాడకపోవడం తప్పు కదా! వారిద్దరూ అక్కచెల్లెళ్ల వలె కలిసి ఉంటే మీకే మంచిది. కాబట్టి ఇద్దరూ ప్రేమగా ఉండేలా మీరే చూడాలి. స్వాతి తల్లిదండ్రులు వచ్చినప్పుడు కనీసం మర్యాద ఇవ్వకపోవడం మంచిది కాదు. మీరు కూడా అప్పుడప్పుడు వాళ్ల ఇంటికి వెళ్ళాలి. స్వాతిని పుట్టింటికి పంపించాలి. మీ చెల్లి మీ ఇంటికి రావాలి, కానీ స్వాతిని తన పుట్టింటికి పంపించరు. ఇది సరైన పద్ధతి కాదు.

మీ ప్రవర్తన వల్ల స్వాతి చాలా ఇబ్బంది పడుతుంది. ఆమె జీతం మొత్తం కూడా మీకే ఇస్తుంది. అంటే మీపైన ఆమెకు ఎంత ప్రేమ, నమ్మకం లేకపోతే అలా చేస్తుంది. ఇన్నేండ్లు మీరేం చెప్పినా కాదనకుండా చేస్తూనే ఉంది. మీకూ, మీ కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎంతో ఓపికతో అన్నీ చేసిపెడుతుంది. ఆమె మీ నుండి పెద్దగా ఏమీ కోరుకోవడం లేదు. కాస్త ప్రేమా, గౌరవం. అవి ఇస్తే చాలు తనూ సంతోషంగా ఉంటుంది. ఆమెను మీరు బాధ పెడుతున్నారు. ఆమె మానసికంగా కుంగిపోతుంది. ఇదే కొనసాగితే తర్వాత కాలంలో చాలా సమస్యలు వస్తాయి. అప్పుడు మీ కుటుంబ పరిస్థితి దారుణంగా ఉంటుంది. కాబట్టి బాగా ఆలోచించుకోండి. భార్యగా మీరూ, వదినగా మీ చెల్లెలు స్వాతికి ఇవ్వవల్సిన గౌరవం, ప్రాధాన్యత ఇవ్వాలి. లేదంటే పరిస్థితి మీ చేయి దాటిపోవడం ఖాయం' అని చెప్పాము.

స్వాతితో 'మీరు కూడా సునీతను మాట్లాడించే ప్రయత్నం చేయండి. అప్పుడు మీరూ సంతోషంగా ఉంటారు. ఎంతైనా తను మీ ఆడపడుచు. ఈగో పక్కన పెట్టి మీరే పలకరించండి. ఇప్పటి నుండి రాకేష్ కూడా మీకు సపోర్ట్ చేస్తాడు' అని చెప్పి పంపించాము. ఆరు నెలల తర్వాత సునీత, స్వాతి ఇద్దరూ కలిసి మా ఆఫీస్‌కు వచ్చి 'ఈరోజు మీ వల్లనే మేము సంతోషంగా కలిసి మెలిసి ఉంటున్నాం. మీరు మాలాంటి ఎన్నో కుటుంబాల సమస్యలు పరిష్కరిస్తున్నారు' అంటూ లీగల్‌సెల్ సభ్యులకు ధన్యవాదాలు చెప్పారు.

('వారం వారం నవతెలంగాణ మానవిలో వచ్చే ఐద్వా అదాలత్ చదివి మేము మీ దగ్గరకు వచ్చాం. ఈ వారం మా గురించి కూడా రాయండి. కొంతమందిలోనైనా మార్పు వస్తుంది' అని వారు కోరడంతో ఈ వారం ఈ కథనం రాశాను)

ఏదైనా ఫంక్షన్‌కి రేపు ఉదయం వెళ్ళాల్సి ఉంటే ఈ రోజు రాత్రికి స్వాతికి చెబుతారు. దాంతో ఆఫీసులో లీవ్ తీసుకోవడం ఆమెకు ఇబ్బంది అయ్యేది. ఈ విషయం చెప్పినా భర్త అర్థం చేసుకోడు. కచ్చితంగా వెళ్లాల్సిందే అంటూ ఆర్డర్ వేస్తాడు. ఆడపడుచు ఇంటికి వస్తున్నా కనీసం స్వాతికి చెప్పదు.

నాతో మాట్లాడడం ఇష్టం లేని ఆమె నేను సంపాదించుకున్న డబ్బులతో కొన్న వస్తువులు ఎందుకు తీసుకోవాలి. తిరిగి వెళ్లేటపుడు ఆమెకు గిఫ్టులు కూడా నా డబ్బుతోనే కొంటారు. చెల్లెలికి రెస్ట్ కావాలి కాబట్టి అన్నయ్య దగ్గరకు వచ్చింది. మరి నాకు రెస్ట్ అవసరం లేదా? నన్ను మాత్రం మా పుట్టింటికి పంపించరు.

- వై వరలక్ష్మి
9948794051

అవినీతి సంస్థతో సెబీ చీఫ్ చెట్టాపట్టాల్

(మొదటిపేజీ తరువాయి)

బుచ్ తన సొంత ప్రయోజనాల కోసం వ్యవస్థలను ఉపయోగించుకుంటుంది. ఇది అవినీతికి సంబంధించిన కేసు. ముంబయిలోని ఓ ప్రాపర్టీని 2018-19లో క్యారల్ ఇన్ఫో సర్వీసెస్ అనే సంస్థకు అద్దెకు ఇచ్చారు. దీని మాతృసంస్థ వోక్హార్ట్ లిమిటెడ్ ఇన్‌సైడర్ ట్రేడింగ్ సహా అనేక ఆరోపణలు ఎదుర్కొంటుంది. ఆ రెండు కంపెనీల ప్రమోటర్లు కూడా ఒకరే. 2018-19 నుంచి 2023-24 వరకు అద్దె రూపంలో మాధబి మొత్తంగా రూ.2.16 కోట్లు ఆర్జించారు. దీనిపై ప్రధానీ మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు." అని కాంగ్రెస్ నేత పవన్‌ఖేడా అన్నారు. 2017 నుంచి 2021 వరకు సెబీ సభ్యురాలిగా ఉన్న మాధవి, 2022 మార్చి 2న సెబీ ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గుర్తు చేశారు. 2017 నుంచి కూడా ఆమె ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి ఆదాయం పొందుతున్నారనే విషయం ప్రధాని మోడీకి తెలియదా అని ప్రశ్నించారు.

చౌకగా రూ.10.3 కోట్ల షేర్లు సొంతం

(మొదటిపేజీ తరువాయి)

మూడు సార్లు ఇఎస్ఒపి ద్వారా చౌక ధరకు షేర్లను కొట్టేశారు. కేవలం రూ.2.86 కోట్లు చెల్లించి రూ.10.3 కోట్ల విలువ చేసే 1,71,875 షేర్లను పొందారు. సాధారణంగా గ్లోబల్ రెగ్యులేటరీ ప్రమాణాలు కఠినంగా ఉంటాయి. ఉదాహరణకు అమెరికా మార్కెట్ రెగ్యులేటర్ అయినా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఉద్యోగులు అక్కడి కమీషన్ ద్వారా నేరుగా నియంత్రించబడే సంస్థలతో ఆర్థిక లావాదేవీలు కలిగి ఉండరాదు. సెబీ కూడా ఇదే తరహా నిబంధనలు కలిగి ఉంటుంది. అయినప్పటికీ సెబీ ఛైర్‌పర్సన్ స్వయంగా నిబంధనలు ఉల్లంఘించడం, అదానీ విదేశీ ఫండ్ కంపెనీల్లోనూ పెట్టుబడులను కలిగి ఉండి.. పారిశ్రామిక వర్గాలతో అంటకాగడం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది.

ప్రాణం తీసిన రీల్స్ సరదా

(మొదటిపేజీ తరువాయి)

పాములు కనిపిస్తే సమాచారం ఇస్తే వారు వచ్చి పట్టుకునేవారు. శుక్రవారం తండ్రి పామును పట్టుకొని కొడుక్కు ఇచ్చాడు. పాముతో రీల్ చేసేందుకు నోట్లో పెట్టుకోగా.. కాటు వేసింది. దీంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు బాన్సువాడ టౌన్ సిఐ కృష్ణ తెలిపారు.

త్వరలో తెలుగు రాష్ట్రాలకు కేంద్ర బృందం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వరదలతో అతలాకుతలమైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం అన్ని విధాలా సాయం చేస్తోందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. వరద సాయం, సహాయ చర్యల కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు అవసరమైన, సకాలంలో సహాయాన్ని కేంద్రం అందజేస్తోందని అన్నారు. రెండు రాష్ట్రాల్లోని ప్రభావిత ప్రాంతాలను త్వరలో ఇంటర్ మినిస్టీరియల్ కేంద్ర బృందం సందర్శిస్తుందని తెలిపారు. ఇంటర్ మినిస్టీరియల్ కేంద్ర బృందం నష్టంపై అక్కడికక్కడే అంచనా వేస్తుందని అన్నారు. రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్స్ కోసం నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్ఎఫ్)కు చెందిన 26 బృందాలు, భారత వైమానిక దళానికి చెందిన ఎనిమిది హెలికాప్టర్లు, మూడు హెలికాప్టర్లు, భారత నావికాదళానికి చెందిన ఒక డోర్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఆంధ్రప్రదేశ్‌కు పంపించినట్టు హోం మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ తెలిపారు.తెలంగాణలో ఎన్‌డీఆర్ఎఫ్‌కు చెందిన ఏడు బృందాలు, ఐఏఎఫ్‌కు చెందిన రెండు హెలికాప్టర్ల ను కూడా సమీకరించినట్టు ఆయన తెలిపారు. "సహాయ చర్యలలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని సకాలంలో అందిస్తోందని అన్నారు. సెప్టెంబరు 1 రాత్రి అనేక ప్రాంతాలలో వరదలు ప్రభావితమైనప్పుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు సహాయక చర్యలలో రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం చేయడానికి అదనపు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్) హెలికాప్టర్లను సమీకరించినట్టు ఆయన చెప్పారు. "హోం మంత్రి ఆదేశాల మేరకు వరద నిర్వహణ, రిజర్వాయర్ నిర్వహణ, డ్యామ్ భద్రత, తక్షణ ఉపశమనం కోసం సిఫారసులు చేయడం వంటి అంశాలను అక్కడికక్కడే అంచనా వేయడానికి కేంద్ర నిపుణుల బృందాన్ని విజయవాడ (ఆంధ్రప్రదేశ్) కోసం పంపించినట్టు" జిందాల్ చెప్పారు.

ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటి వరకు 350 మందిని రక్షించాయని, ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 15,000 మందిని తరలించాయని, తెలంగాణలో 68 మందిని రక్షించాయని, సుమారు 3,200 మందిని తరలించాయని తెలిపారు. ఇప్పటికే అంతర్ మంత్రిత్వ శాఖల కేంద్ర బృందాన్ని ఏర్పాటు చేశామని, త్వరలో రెండు రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి నష్టంపై అక్కడికక్కడే అంచనా వేయనున్నట్టు తెలిపారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్‌డీఆర్ఎఫ్) నుంచి అదనపు ఆర్థిక సహాయం కోసం కేంద్ర బృందం హోం మంత్రిత్వ శాఖకు తన సిఫారసులను చేస్తుందని తెలిపారు. ఐఏఎఫ్, నేవీ హెలికాప్టర్లు 65 సోర్టీలను నిర్వహించాయని, ఆంధ్రప్రదేశ్‌లోని బాధిత జనాభా కోసం సుమారు 71,000 కిలోగ్రాముల ఆహారం, సహాయక సామగ్రిని అందించాయని తెలిపారు. ఎన్‌డీఆర్ఎఫ్ డైరెక్టర్ జనరల్ కూడా సెప్టెంబర్ 2, 3 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లో రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్‌లను పర్యవేక్షించడానికి సందర్శించారని తెలిపారు.

రైతులకు అండగా ఉంటాం

పాలేరులో ఫొటో ఎగ్జిబిషన్ సందర్శన

నవతెలంగాణ-కూసుమంచి

వర్షాలు, వరదలకు పంటలు కోల్పోయిన రైతులకు కేంద్రం అండగా ఉంటుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం పరిసర ప్రాంతాల్లోనే వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. కూసుమంచి మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పంటలను పరిశీలించారు. ఆయన వెంట కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ ఆర్.రఘురాంరెడ్డి, అధికారులు ఉన్నారు. పాలేరు అలుగు ప్రాంతంలో వరదలకు దెబ్బతిన్న పంటలను, పొలాల్లో మేట వేసిన ఇసుకను పరిశీలించారు. అనంతరం మండలంలోని పాలేరు గ్రామంలోగల జవహర్ నవోదయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రులతో కలిసి తిలకించారు. రైతులతో మాట్లాడారు. వరదల వల్ల పంటలు బాగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. వరదల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, గత రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని రైతులకు చేయించలేదని, ఆ పథకం రైతులకు వర్తింపజేసి ఉంటే ఈరోజు అది కొంత ఆసరాగా ఉండేదని అన్నారు. రైతులకు ఆర్థికంగా ఇంత నష్టం జరిగి ఉండేది కాదని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చిన విపత్తు నిధులను వాడుకోకుండా పక్కదారి పట్టించిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి రైతులను ఆదుకుంటాయని భరోసా కల్పించారు. తాను రాజకీయాలు చేయడానికి రాలేదన్నారు. రైతుల కోసమే వచ్చానన్నారు. నష్టాన్ని తెలుసుకునేందుకే ప్రధాని మోడీ తనను పంపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిలాన్, డీఏవోలు పుల్లయ్య, విజయనిర్మల, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అదనపు కలెక్టర్ శ్రీజా, ఐబీ సీఈ విద్యాసాగర్, ఈఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, కూసుమంచి ఏడీఏ సరిత, ఏఓ వాణి, కాంగ్రెస్ నాయకలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ వక్రీకరణలను తిప్పికొట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలందరూ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్-17న చారిత్రక తెలంగాణ విలీన దినాన్ని వివాదం చేస్తూ బీజేపి వక్రీకరిస్తున్నదని విమర్శించారు. సాయుధ పోరాటంలో ఎలాంటి పాత్ర లేని బీజేపీ, ఆర్ఎస్ఎస్ వక్రీకరణలకు పూనుకుంటున్నాయని చెప్పారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లిం ప్రజల మధ్య మత ఘర్షణగా చిత్రీకరిస్తున్నాయని అన్నారు. ముస్లింల నుంచి విమోచనగా సాగిన పోరాటంగా దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, ఓట్ల కోసం వక్రబాష్యాలు చెబుతున్నాయని అన్నారు. అందుకే కొత్తతరానికి వాస్తవ చరిత్రను తెలియజెప్పే ఉద్దేశ్యంతో పుస్తకాన్ని తీసుకొచ్చామని వివరించారు. పక్షోత్సవ కార్యక్రమాలను ఈనెల 17 వరకు నిర్వహిస్తున్నామని చెప్పారు. నాడు సాయుధ పోరాటం ముగిసింది కానీ నేడు భూస్వామ్య దోపిడీ కొనసాగుతున్నదని అన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో కొత్తతరం ఉద్యమించాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

విస్కీ ఐస్ క్రీంల గుట్టురట్టు..

(మొదటిపేజీ తరువాయి)

విస్కీ ఐస్ క్రీమ్ అమ్మకాలు సాగిస్తున్నారు. ఒక కేజీ ఐస్ క్రీమ్‌లో 60ఎంఎల్ 100 పేపర్ విస్కీ కలిపి అధిక ధరలకు అమ్మకాలు సాగిస్తున్నారు. తయారీదారులు మరో అడుగు ముందుకేసి ఫేస్‌బుక్‌లో యాడ్స్ ఇచ్చి తమ అమ్మకాలు జోరు అందుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పక్కా సమాచారంతో ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ పోలీసులు వల పన్ని శుక్రవారం ఈ చీకటి దందాను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 11.5 కేజీల విస్కీ ఐస్ క్రీమ్‌లను స్వాధీనం చేసుకుని దయాకర్ రెడ్డి శోభన్‌లను అరెస్ట్ చేశారు.

నవగ్రహ మహాయాగం

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, నాయకులు ప్రతాప్ రెడ్డి, అంజిరెడ్డి, జహంగీర్, మదాసు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ యెంబరి రాంచంద్రం యాదవ్, రాజేశ్వరరావు (రాజురావు) ఎర్రవల్లి కమ్మరి బాలరాజు, అనిల్ మొగిలి, గీసు మల్లేశం, నవీన్ తదితరులున్నారు.

ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరపాలి : మాస్‌లైన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గుండాల-కరకగూడెం అడవి ప్రాంతం రఘునాథపాలెం ప్రాంతంలో గ్రేహౌండ్స్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులను కాల్చి చంపడాన్ని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణను ప్రజలు కోరుకున్నారని తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్‌కౌంటర్లను చేపట్టి రాష్ట్రంలో రక్తపాతానికి పూనుకోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈ ఎన్‌కౌంటర్‌పై నిరసన తెలిపాలని కోరారు.

బూటకపు ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి : న్యూడెమోక్రసీ

ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణే ప్రజాపాలనకు నిజమైన అర్థమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శి సాదినేని వెంకటేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే ఎన్‌కౌంటర్లు ఉండబోవంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ హామీకి పూర్తి విరుద్ధంగా ఎన్‌కౌంటర్ చేశారని తెలిపారు. ఇలాంటి హత్యలు ప్రజాపాలనకు దర్పణం పట్టబోవని పేర్కొన్నారు. అరెస్టులు, కూంబింగ్‌లు, తుపాకులతో కాల్చి చంపడం వంటి ఫాసిస్టు పాలన ద్వారా ప్రజా ఉద్యమాలను అణచలేరని తెలిపారు.

సాయమందించండి

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సంభవించిన వరద నష్టాల తీవ్రతను సీఎం, కేంద్ర మంత్రులకు వివరించారు. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేటతో పాటు పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెంటీమీటర్ల వరకు వర్షం కురిసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించటంతో భారీ ప్రాణ నష్టం తప్పిందనీ, కానీ వరద నష్టం భారీగా జరిగిందని సీఎం చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని దశ్యాలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తోపాటు ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా కేంద్ర మంత్రులకు చూపించారు. ఒకే రోజులో అంచనాకు మించిన వర్షం పడటంతో ప్రధాన రహదారులతో పాటు రోడ్లు, ఇండ్లు, బ్రిడ్జిలు చాలాచోట్ల పూర్తిగా దెబ్బతిన్నాయనీ, రాకపోకలు స్తంభించాయని గుర్తుచేశారు. మహబూబాబాద్ జిల్లాలో వరదలో కట్ట కొట్టుకుపోవటంతో వేలాడుతున్న రైల్వే ట్రాక్ పరిస్థితిని, రైళ్ల రాకపోకలు నిలిచిపోయిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. వరద ప్రభావిత జిల్లాల్లోని గ్రామాల్లో బాధిత కుటుంబాలు కోలుకోలేని విధంగా నష్టపోయారనీ, ఇప్పటికీ ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని సీఎం గుర్తుచేశారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10 వేల చొప్పున పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందనీ, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు వివరించారు. తెగిన చెరువులు, కుంటలు, దెబ్బతిన్న రోడ్లు, వంతెనల తాత్కాలిక మరమ్మతులకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. వీటిని శాశ్వతంగా పునరుద్ధరించే పనులకు తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. విపత్తు నిధులను రాష్ట్రాలకు విడుదల చేసే విషయంలో ఇప్పుడు అమల్లో ఉన్న నిబంధనలను వెంటనే కేంద్ర ప్రభుత్వం సడలించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దష్టికి తీసుకెళ్లారు. ఎస్డీఆర్ఎఫ్ నిధుల్లో 50 శాతం ఉపయోగిస్తే.. ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకునేలా గతంలో రాష్ట్రాలకు వెసులుబాటు ఉండేదనీ, 2021 వరకు ఇదే విధానం అమల్లో ఉందన్నారు. కాగా ఇప్పుడు వంద శాతం ఎస్డీఆర్ఎఫ్ నిధులు రాష్ట్రాలు వినియోగిస్తేనే, శాశ్వత మరమ్మతులకు ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకోవాలనే నిబంధన విధించడం సరికాదన్నారు. గతంలో ఉన్నట్టుగా ఈ నిబంధనను మార్చాలని కోరారు. వరద బాధిత ప్రాంతాల్లో తక్షణ మరమ్మతులు, శాశ్వత పునరుద్ధరణ పనులకు అంశాల వారీగా నిర్దేశించిన యూనిట్ రేట్లను కూడా పెంచాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వరదలతో దెబ్బతిన్న చెరువులు, కుంటల తక్షణ మరమ్మతులకు కనీసం రూ.60 కోట్లు అవసరమవుతాయనీ, ఇప్పుడున్న నిర్ణీత రేట్ల ప్రకారం రూ.4 కోట్లు కూడా విడుదల చేసే పరిస్థితి లేదని అధికారులు వివరించారు.

ఆంధ్రప్రదేశ్ లోనూ భారీ నష్టం జరిగిందనీ, రాష్ట్రంలో ఎక్కువగా వరద నష్టం సంభవించిన ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు ఏపీకి సమీపంలోనే ఉన్నాయన్నారు. అందుకే ఏపీకి ఎలా సాయం అందిస్తారో అదే తీరుగా తెలంగాణకూ కేంద్ర ప్రభుత్వం సాయం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. రెండు తెలుగు రాష్ట్రాలలో జరిగిన వరద నష్టాన్ని ఒకే తీరుగా చూడాలని కోరారు. విపత్తులు సంభవించినప్పుడు ఆపదలో ఉన్న ప్రజలకు సాయం చేసే విషయంలో పార్టీలు, రాజకీయాలకు తావు లేదని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌చౌహాన్ స్పష్టం చేశారు. కలిసికట్టుగా బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర ప్రజలకు చవితి శుభాకాంక్షలు : సీఎం

సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుందని సీఎం ప్రకటించారు.

ఘన.. గణనాథులు...

- కొనుగోలుదారులతో కిక్కిరిసిన ధూల్ పేట్
- ఆకట్టుకుంటున్న గణపతులు..
- కళాకారుల చేతుల్లో రూపు దిద్దుకున్న ప్రతిమలు
- వివిధ జిల్లాలకు తరలింపు..
- అడ్వాన్స్ బుకింగ్‌లతో మండపాల నిర్వాహకులు
- పెరిగిన ధరలు, గతంతో పోల్చితే తక్కువే అంటున్న విక్రయదారులు..
- నేడు గణేష్ చవితి..

నవతెలంగాణ - ధూల్ పేట్

గణపతులు అనగానే రాష్ట్ర నలుమూలల గుర్తుకొచ్చేది ధూల్ పేట్. విగ్రహాల తయారీలో, రూపకల్పనలో ప్రసిద్ధి. నేడే గణేష్ చవితి కావడంతో గత వారం నుండే ధూల్ పేట్ పరిసర ప్రాంతాలు కొనుగోలుదారులతో కిటకిట లాడింది. ధరలు



పెరిగాయని మండపాల నిర్వాహకులు చెబుతుంటే గతంతో పోల్చితే తక్కువే అంటున్నారు విక్రయదారులు. శుక్రవారం పండుగకు ఒక్క రోజే ఉండడంతో వర్షంలో సహితం గణపతులను మండపాలకు తరలించారు.

కిక్కిరిసిన ధూల్ పేట్..

ధూల్ పేట్ కళాకారుల చేతుల్లో రూపు దిద్దుకున్న గణేష్ విగ్రహాలు విక్రయాలు జోరుగా కొనసాగాయి. నగరం, ఔటర్ రింగ్ రోడ్లపై విగ్రహాలు తయారవుతున్నప్పటికీ ధూల్‌పేట్ విగ్రహాలు విక్రయాలు ఏ మాత్రం తగ్గలేదు. ఎంతో కళాత్మకంగా రూపుదిద్దుకున్న చిన్న గణపతి విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. ఇక్కడ సుమారు 50 ఏండ్ల నుంచి తయారు, అలంకరణ చేయడంలో సాటిలేరు అని చెప్పవచ్చు. అంతగా నిర్మాణ తయారీ ప్రత్యేకత కలిగింది. లోద్ క్షత్రీయుల చేతుల్లో రూపుదిద్దుకున్న విగ్రహాలు విదేశాలకు సైతం తరలుతున్నాయి. ఇతర రాష్ట్రాలు, జిల్లాలకు నగరం నుంచి పెద్ద ఎత్తున గణేష్ మండపాల నిర్వాహ కులు ధూల్ పేటకు వచ్చి అడ్వాన్సులు ఇచ్చి తయారు చేస్తారు. వాటిని పండుగకు రెండు రోజుల ముందు మండపాలకు తరలిస్తున్నారు.

వివిధ రూపాల్లో విగ్రహాలు....

ధూల్‌పేట్ కళాకారులు ఆరు నెలల నుంచి వివిధ రూపాలలో వినాయక విగ్రహాలు సిద్ధం చేశారు. ఫీట్ నుంచి 15 ఫీట్ల ఎత్తులో, ముఖ్యంగా పగిడితో మహారాజ గణేష్, గజముఖ రూపంలో తబలా వాయిస్తున్న గణేష్ సింహాసనంపై ఆసీను డైన, జలందరుడు రాక్షసుడుతో యుద్ధం చేస్తున్న, ఉగ్ర శివుడిగా, గరుఢ వాహనం, నందివాహనంపై, చిన్ని కృష్ణుడుగా, అయోధ్య బాలరామ్లుగా, చిన్న విగ్రహాలు సైతం అందుబాటులో ఉన్నాయి. వాటిని కొనుగోలు చేయడానికి ఫ్యామిలీ సభ్యులు కలిసి తరలి రావడంతో ధూల్‌పేట్ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి.

పెరిగిన ధరలు..

గణేష్ విగ్రహాల తయారీకి వినియోగించే వివిధ రకాల ముడిసరుకుల ధరలు పెరగడంతో విగ్రహాల ధరలు కూడా పెరిగాయి. 12 నుంచి 15, 16 ఫీట్ల విగ్రహాలు రూ.1.30 లక్షలపైనే ధరలు పలుకుతున్నాయి. ఇక మిగతా విగ్రహాలు ఎత్తు డిజైన్లను బట్టి ధరలు అందుబాటులో ఉన్నాయి. విగ్రహాల సందడి ఉన్నా గత ఏడాదితో చూస్తే తక్కువే కొనుగోలు అయ్యాయని విక్రయదారులు పేర్కొంటున్నారు. ఇక్కడ ప్రత్యేకత ఉన్న నగర నలుములాలే కాక జిల్లాలో కూడా తయారు చేస్తున్నారు. దీంతో అనుకునేంత విక్రయాలు , లాభాలు లేవని వారు అభిప్రాయం వ్యక్తం పరుస్తున్నారు.

గణపతుల తరలింపుతో ట్రాఫిక్..

ధూల్ పేట్‌లో విగ్రహాల విక్రయాలు పెరుగు తుండడంతో ట్రాఫిక్ సమస్య మొదలైంది. గోషామహల్ ట్రాఫిక్ విభాగం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు ముఖ్యంగా పురానాపూల్, గాంధీ బొమ్మ, గంగాబౌలి, లోయర్ ధూల్‌పేట్, మంగళ్ హాట్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య పెరిగింది. లోపలి నుండి బయట వాహనాల పై విగ్రహాలను ఎక్కించేందుకు క్రేన్ ల సహాయం తీసుకుంటూ వాహనాల పై తరలిస్తున్నారు.



ఉన్నతమైన ప్రమాణాలను పాటిస్తున్న నవతెలంగాణ



నవతెలంగాణ దినపత్రిక 9 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 10వ వసంతంలో అడుగు పెడుతున్న సందర్భంగా నవ తెలంగాణ యాజమాన్యానికి, శ్రేయోభిలాషులకు నా ప్రత్యేక హార్ధిక శుభాకాంక్షలు. అలాగే వినాయక చవితి సందర్భంగా గణేష్ పండుగ శుభాకాంక్షలు. ఒక నిబద్ధతతో వార్తను వార్తగా ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ఎన్నో ఉన్నతమైన ప్రమాణాలను నవతెలంగాణ పాటిస్తోంది. మీడియా ఫోర్త్ ఎస్టేట్ అని మనం ఎప్పటినుంచో చదువుకున్నాం. సమాజంలో ప్రెస్ అనేది ఓ ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తోంది. నవతెలంగాణ ప్రతి విలేకరీతో ఎంతో ఆత్మీయ బంధం ఉంటుంది. అధికారులతో సైతం మంచి సంబంధాలను కొనసాగిస్తారు. ప్రజలను చైతన్య పరుస్తూనే తన ధర్మాన్ని పాటిస్తోంది. జర్నలిజంలో ప్రొఫెష్నలిజంతోపాటు మానవీయ కోణంలో వార్తా కథనాలను తీసుకొస్తూ నవతెలంగాణ విజయవంతంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నాను.

\- సైదాబాద్ ఏసీపీ డి. వెంకన్న నాయక్

ప్రజా పత్రికకు గణేష్ పండుగ, వార్షికోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-చంపాపేట్

ప్రజాపత్రిక నవతెలంగాణకు వినాయక చవితి, 9వ వార్షికోత్సవ హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు. అంకితభావంతో పని చేస్తున్న విలేకరులు, సిబ్బంది ఈ పత్రికకు ఆయువు పట్టు. సమాజం పట్ల గౌరవంతో, ప్రజల పట్ల నిబద్ధతతో పని చేస్తున్న పత్రిక నవతెలంగాణ. ప్రజా కోణంలో వార్తలు, విశ్లేషణలు అందిస్తూ ఎప్పటికప్పుడు నూతన ఉత్తేజంతో నవతెలంగాణ పాఠకులకు చేరువవుతోంది. 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పత్రిక ఉన్నతికి కారణమైన ప్రతి ఒక్కరికీ అభినందనలు. భవిష్యత్తులో ఇది మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను.



\- హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతి లాల్ సుభాష్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

రూ.5 లక్షల కోట్ల సంపద ఆవిరి



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మకాల ఒత్తిడితో భారీ నష్టాలను చవి చూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. దీంతో బీఎస్‌ఈ సెన్సెక్స్ 1,017 పాయింట్లు పతనమై 81,183 కు దిగజారింది. ఇదే బాటలో ఎన్ఎస్ఈ నిఫ్టీ 292 పాయింట్లు కోల్పోయి 24,852 వద్ద ముగిసింది. కాగా.. ఒక్క పూటలోనే మదుపర్ల సంపద రూ.5లక్షల కోట్లు ఆవిరయ్యింది. సెన్సెక్స్-30లో ఎస్‌బీఐ, బీపీసీఎల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటీసీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి.

షావోమికి కత్రిన కైఫ్ ప్రచారం



న్యూఢిల్లీ : ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల బ్రాండ్ షావోమి తన బ్రాండ్ అంబా సీడర్‌గా ప్రముఖ నటీ కత్రిన కైఫ్‌ను నియమించుకుంది. వినియోగదారులకు మరింత చేరవ కావడానికి కత్రినతో ప్రచారం దోహదం చేయనుం దని షావోమి ఇండియా చీఫ్ మార్కెటిం గ్ ఆఫీసర్ అనూజ్ శర్మ పేర్కొన్నారు. భారత్‌లో తమ సంస్థ దశాబ్ద కాలంగా వినూత్న ఉత్పత్తులను అందిస్తుందన్నా రు. కత్రినతో ప్రచారం తమ సంస్థను మరో స్థాయికి చేర్చనుందన్నారు.

సామ్‌సంగ్ నుంచి క్రిస్టల్ 4కె డైనమిక్ టివి

గూర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ఇండియా కొత్తగా క్రిస్టల్ 4కె డైనమిక్ టీవీని ఆవిష్కరించినట్లు తెలిపింది. దీని ప్రారంభ ధరను రూ.41,990గా నిర్ణయించింది. ఇది డైనమిక్ క్రిస్టల్ కలర్, ఎయిర్ స్లిమ్ డిజైన్, మల్టీ వాయిస్ అసిస్టెంట్, క్రిస్టల్ ప్రాసెసర్ 4కె, నాక్స్ సెక్యూరిటీ తదితర ఫీచర్లను కలిగి ఉందని ఆ సంస్థ వెల్లడించింది.

బజాజ్ ఫ్లెక్సి కాప్ ఫండ్ ఎయుఎం రూ.3500 కోట్లు

న్యూఢిల్లీ : తమ బజాజ్ ఫిన్‌సర్వ్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చి ఏడాది పూర్తి చేసుకున్నట్లు బజాజ్ ఫిన్‌సర్వ్ ఎఎంసి తెలిపింది. ఏడాదిలో తమ ఈ ఫండ్ ఖాతాదారులకు 41.30 శాతం రిటర్న్‌లు అందించినట్లు పేర్కొంది. ఈ ఫండ్ రూ.3,500 కోట్ల ఎయుఎం మార్క్‌కు చేరిందని బజాజ్ ఫిన్‌సర్వ్ ఎఎంసి సిఇఒ గణేష్ మోహన్ తెలిపారు.

రైతుల సాధికారత లక్ష్యం

- సమున్నతి డైరెక్టర్ ప్రవేస్ శర్మ

హైదరాబాద్

నేషనల్ అసోసియేషన్ ఫర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎన్ఎన్ఎఫ్‌పిఒ)తో కలిసి దేశంలోనే తొలిసారి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అయిన 'భారత్ ఎఫ్‌పిఒ ఫైండర్'ను అగ్రి చైన్ ఎనేబులర్ అయిన సమున్నతి ప్రారంభించింది. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో దీన్ని సమున్నతి డైరెక్టర్ ప్రవేష్ వర్మ ఆవిష్కరించారు. ఇది ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్‌కు సంబంధించిన ఒక సమగ్ర ఎన్సైక్లోపీడియా అని తెలిపారు. దేశ వ్యాప్తంగా 42,000 ఎఫ్‌పిఒలు తమ జాబితాలో నమోదై ఉన్నాయన్నారు. రైతులకు సాధికారత కల్పించడం కోసం దీన్ని ఏర్పాటు చేశామన్నారు. భౌగోళిక ప్రాంతం, పండించిన పంటలు, అందించే సేవలు, మార్కెట్‌ల సమాచారం కోసం ఇందులో శోధించవచ్చన్నారు. ఈ వేదిక మార్కెట్‌లోని అవకాశాలను కల్పిస్తుందన్నారు.

టికెఎం కొత్తగా టికేర్ సేవలు

బెంగళూరు : వినియోగదారుల అంచనాలను అధిగమించాలనే తమ నిరంతర ప్రయత్నంలో భాగంగా కొత్తగా టి కేర్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) తెలిపింది. ఈ బ్రాండ్ క్రింద విలువ-ఆధారిత ప్రతిపాదనతో అనేక రకాల మద్దతులను అనుసంధానిస్తున్నట్లు పేర్కొంది. ప్రీసేల్స్ నుంచి ఆఫ్టర్‌సేల్స్ వరకు, పునః కొనుగోళ్ల వరకు ప్రతిదానిని కవర్ చేస్తూ టి కేర్‌లో సేవలందించనున్నట్లు వెల్లడించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని తమ విలువైన కస్టమర్ల అవసరాలు తీర్చటానికి ఇది తోడ్పాటును అందిస్తుందని టికెఎం ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు.

ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు

- డాక్టర్ రాజీవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పరిష్కారం చూపిన ప్రభుత్వానికి తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజూడా) మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ రాజీవ్ కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు సేవలందిస్తున్న ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవన నిర్మాణం కోసం కూడా నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు.

వడ్డేపల్లి మరణం బాధాకరం: మంత్రి జూపల్లి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సినీ గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ మరణం పట్ల పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి తెలుగు సినీ, సాహితీ రంగాలకు తీరని లోటని పేర్కొన్నారు. లలిత గీత రచయితగా, టెలివిజన్ ధారావాహికల దర్శకుడిగా, వివిధ డాక్యుమెంటరీల రూపకర్తగా నాలుగు దశాబ్దాలుగా తెలుగు సాహిత్యానికి సేవ చేశారని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

తెలుగు సినీ రంగానికి తీరని లోటు: కేటీఆర్

సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ సినీ గేయ రచయిత వడ్డెపల్లి కృష్ణ మరణం తెలుగు సినీ రంగానికి తీరని లోటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్‌లో సంతాపం ప్రకటించారు. నిరుపేద చేనేత కుటుంబంలో పుట్టిన ఆయన కష్టపడి ఉన్నతస్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. "రచయితగా, పరిశోధకుడిగా, దర్శకుడిగా పలు రంగాల్లో అద్భుతమైన ప్రతిభతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారు. సాహిత్య రంగంలో ఆయన సేవలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కడం విశేషం. ఆయనతో ఎప్పుడు మాట్లాడినా సాహిత్యానికి మరింత సేవ చేయాలనే తపన కనిపించేది. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని కేటీఆర్ పేర్కొన్నారు.

పిల్లలను వేధింపులకు గురిచేయొద్దు : సమగ్ర శిక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వివిధ పండుగల పేరుతో పిల్లలను వేధింపులకు గురిచేయొద్దని సమగ్ర శిక్ష స్పష్టం చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఈవి నరసింహారెడ్డి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. రాఖీ కట్టుకోవడం, తిలకం పెట్టుకోవడం, మెహందీ ఉండకుండా కొన్ని పాఠశాలల్లో విద్యార్థులను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. విద్యార్థులు వివక్షకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యాహక్కు చట్టం-2009లోని సెక్షన్ 17 ప్రకారం పాఠశాలల్లో శారీరక దండన నిషేధించబడిందని స్పష్టం చేశారు.

పీఆర్టీయూ తెలంగాణ అసోసియేట్ అధ్యక్షులుగా శ్రావణ్‌కుమార్‌రెడ్డి, చక్రారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్టీయూ తెలంగాణ అసోసియేట్ అధ్యక్షులుగా ఎం శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కె చక్రారెడ్డి నియమితులయ్యారు. వారిని నియమిస్తున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉమాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ, వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మట్టి, రాళ్లతో నింపి.. నిర్మాణాలు చేపట్టి..

కరీం'నగరం'లో చెరువులు, కుంటలు మింగేసిన భూబకాసురులు

కొన్ని కరుమరుగై.. మరికొన్ని అవశేషాలుగా మిగిలి..

- బిల్డర్ల నిర్మాణాలు, పేరు మోసిన నేతల ఫంక్షన్‌హాళ్లు, విద్యాసంస్థల భవనాలు
- రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ ఆఫీసర్ల చేతివాటం

మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్.. ఆపై స్మార్ట్‌సిటీగా అనతి కాలంలోనే ఎదిగిన కరీం'నగరం'లో భూబకాసురుల కబ్జాపర్వం అంతా ఇంతా కాదు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ ఆఫీసర్ల చేతి వాటానికితోడు ప్రభుత్వాలు మారినా.. పాలకులు ఎవరొచ్చినా.. వీరి భూదాహంలో సాగిన చెరువులు, కుంటల ఆక్రమణ పర్వంలో కొన్ని మాయం కాగా.. మరికొన్ని అవశేషాలుగా మిగిలాయి. తొలుత చెరువు భూముల్లో రాళ్లు రప్పలు, మట్టితో నింపుకుంటూ తప్పుడు సర్వేనెంబర్లతో పట్టాలు సృష్టిస్తూ బిల్డర్లు బిల్డింగ్‌లు కట్టి అమ్ముకుంటే.. పేరుమోసిన లీడర్లు, పలుకుబడి ఉన్న ప్రముఖులు ఫంక్షన్‌హాళ్లు, విద్యాసంస్థల భవనాలు నిర్మించిన కరీంనగర్ చెరువుల కబ్జాకహానీపై స్పెషల్ స్టోరీ.



జిల్లా కేంద్రంలోని మెల్లకుంట చుట్టూ వెలిసిన భారీ భవనాలు, మిగిలిన భూమిలోనూ రోడ్డు వేసేందుకు మట్టిపోసిన అక్రమదారులు



ఈ చిత్రంలో కనిపిస్తున్నది కరీంనగర్ శివారులోని రేకుర్తి, సీతారాంపూర్ మధ్యన ఆరెపల్లి సమీపంలోని మెల్లకుంట. సర్వేనెంబర్ 71లోని ఈ కుంట విస్తీర్ణం సగానికిపైగా తగ్గింది. ఓ మాజీ ప్రజాప్రతినిధి కన్వెన్షన్ పేరుతో పెద్ద ఫంక్షన్‌హాల్‌ను ఈ కుంట భూముల్లోకి చొచ్చుకుని భారీ గోడ నిర్మించాడు. తూమును ఆనుకునే నీళ్లు బయటకు వెళ్లే వీలులేకుండా నిర్మాణం చేపట్టాడు.



సీతారాంపూర్ పరిధి సర్వేనెంబర్ 26లోని పాల సముద్రం కుంటలోనే ఈ గుడిని నిర్మించారు. అందులోనూ ఈ ప్రాంతం మెయిన్ రోడ్డుకు దగ్గరలో ఉండటం, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కలవడంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ గుడి చుట్టూ విల్లాలు, పెద్దపెద్ద భవనాలే వెలిశాయి. స్థానిక ప్రజాప్రతినిధి సారథ్యంలోనే కుంటను ఆక్రమించి రాళ్లు, మట్టితో నింపి మరీ గుడి నిర్మించారన్న విమర్శలు ఉన్నాయి.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రస్తుతం హైదరాబాద్‌లో హైడ్రా చేపడుతున్న చెరువుల ప్రక్షాళన నేపథ్యంలో ప్రభుత్వం చెబుతున్నట్టుగా.. ప్రతి చెరువూ పూర్తిస్థాయి నిల్వ, నీరు విస్తరించే ప్రాంతాలను ఎఫ్‌టీఎల్‌గా, 25ఎకరాలు, అంతకుమించి విస్తీర్ణంలో ఉన్న చెరువులు, కుంటల ప్రాంతాన్ని బఫర్‌గా జోన్‌లుగా పరిగణిస్తోంది. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ల పరిధిలో సొంత భూమి ఉన్నా.. సాగు తప్ప వీటికి 30మీటర్ల దూరం వరకు ఎలాంటి నిర్మాణాలూ ఉండకూడదని చెబుతోంది. ప్రస్తుతం కరీం'నగరం'లో, శివారు ప్రాంతాల్లో ఏ చెరువును చూసినా, ఏ కుంటను చూసినా.. సగానికిపైగా కబ్జాకుగురై బహుళ అంతస్తులు, ఫంక్షన్‌హాళ్లు, ఫ్యాక్టరీలే దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా నగర శివారులోని బొమ్మకల్, తీగలగుట్టపల్లి, ఆరెపల్లి, సీతారాంపూర్, రేకుర్తి, చింతకుంట, అల్గునూర్, గోపాల్‌పూర్ ప్రాంతాల చెరువుల్లో నూటికి 70శాతం మాయమయ్యాయి. మిగిలిన 30శాతం అక్కడక్కడా అవశేషాలుగా ఉన్నాయి.

'శిలాపాపం తలా పిడికెడు' అన్న చందంగా..

ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం భూముల్లో అక్రమ నిర్మాణాలు గుర్తించి కూల్చేయాల్సిన రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీసు, ఇరిగేషన్ శాఖల అధికారులు సభ్యులుగా ఉండే డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ కమిటీ రాజకీయ ఒత్తిళ్లతో నామ్‌కేవాస్తేగా మారింది. గతంలో ఉన్నవారు ఇష్టానుసారంగా అనుమతులు ఇచ్చారు. వారిలో ఇప్పుడు ఎంతమంది ఉన్నారో తెలియదు. ఏసీబీ దాడిలో ఎంతోమంది పట్టుబడుతున్నా ఈ అక్రమణలకు అడ్డుకట్టలేదని పలువురు అంటున్నారు. ఫలితంగా బొమ్మకల్ పరిధిలో 46.21 ఎకరాల్లో ఉన్న జక్కప్ప చెరువు, 28.10 ఎకరాల్లో ఉన్న గోపాల్ చెరువు, 16.10 ఎకరాల్లో ఉన్న నల్లచెరువు, 12 ఎకరాల్లో ఉన్న గోధుమకుంట, 9.10 ఎకరాల్లో ఉన్న రావికుంటలు సగానికి తక్కువ విస్తీర్ణానికి పరిమితమయ్యాయి. నగరంలో ఉన్న మాలకుంట, ఉడతకుంట, అవుసుల కుంటలు అవశేషాలుగా మిగిలాయి.

కండ్లెదుటే కనిపిస్తున్న ఆక్రమణలు

- బొమ్మకల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కనే ఓ మాజీ ప్రజాప్రతినిధికి చెందిన విద్యాసంస్థ ఉంది. చెరువు శిఖం భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారనే ఫిర్యాదులు రాగా.. గత సర్కారు హయాంలో సర్వే చేసిన అధికారులు హద్దులు చూపినట్టే చూపి మళ్లీ ఆవైపు కన్నెత్తి చూడలేదు. సరికదా.. ఆ నిర్మాణాలు శిఖం భూమిలో ఉన్నాయా? లేదా? అన్న స్పష్టతా లేదు.

- అల్గునూర్ మామిడికుంటలో అక్రమ నిర్మాణాలు, బొమ్మకల్ గోపాల్ చెరువులో రెండు గోదాములు, ఓ ఫంక్షన్‌హాల్ ఉన్నాయి. తీగలగుట్టపల్లి మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న ఊరకుంటలో ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టినా కన్నెత్తి చూడని అధికారులు.. ఫిర్యాదులు వచ్చినా పట్టించుకున్న పాపాన పోలేదు.

- కరీంనగర్ నుంచి సిరిసిల్లకు వెళ్లే మార్గంలోని కమాన్‌పూర్ పరిధిలో తూంకుంట, దీన్ని ఆనుకుని మాలకుంట ఆపై మానేరు డ్యామ్ బ్యాక్‌వాటర్ వచ్చే ఏరియాలో శిఖం భూములు ఉండేవి. ఇప్పుడు ఆ భూములు లేవు. ప్రస్తుత అధికారుల వద్ద సమాధానం లేదు.

- ప్రభుత్వ రికార్డుల్లో 592 సర్వేనెంబర్‌లో 240.12 ఎకరాల్లో విస్తరించి ఉన్న కొత్తపల్లి చెరువు దశాబ్దకాలంగా కుచించుకుపోయింది. 2013వరకూ ఎలాంటి నిర్మాణాలూ లేని ఈ చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఇప్పుడు భారీ కట్టడాలు దర్శనమిస్తున్నాయి.

రాజకీయ పార్టీలకతీతంగా చర్యలు చేపట్టాలి

మిల్కూరి వాసుదేవరెడ్డి, సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి

భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ పార్టీల కతీతంగా అక్రమ కట్టడాలను తొలగించాలి. చెరువు, కుంటల శిఖం భూముల్లో ప్లాట్లుగా మలిచి అమ్ముతున్న భూఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. జిల్లా కేంద్రంలో పదికిపైగా చెరువులు అన్యాక్రాంతమయ్యాయి. ఎస్ఆర్ఎస్పీ భూములు సైతం రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారి నివాస స్థలాలయ్యాయి. లోతైన విచారణ చేసి బాధ్యులను కఠినంగా శిక్షించి, పేదలకు న్యాయం చేయాలి.

ఫార్మాసిటీపై స్పష్టత ఇవ్వండి : హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ఫార్మాసిటీ ఏర్పాటు కోసం భూసేకరణ జరిపిన భూముల్లో ఏమి ఏర్పాటు చేసేదీ చెప్పాలని హైకోర్టు కోరింది. ఫార్మాసిటీ రద్దయినట్టుగా సీఎం, మంత్రులు చెబుతుంటే సేకరణ చేసిన భూములపై ఏం చేయబోయేదీ వివరణ ఇవ్వకపోవడంపై అసంతృప్తిని వ్యక్తం చేసింది. వివరణ ఇవ్వడంలో అధికారుల తీరు సమర్థనీయంగా లేదని చెప్పింది. తదుపరి విచారణ ఈ నెల 20న చేపడతామనీ, అప్పటిలోగా భూమి సేకరణ చేసిన ల్యాండ్స్‌లో ఫార్మాసిటీ ఏర్పాటు చేసేదీ లేనిదీ చెప్పాలని కోరింది. భూసేకరణపై సింగిల్ జడ్జి తీర్పుకు అనుగుణంగా భూములు తిరిగి తమకు ఇప్పించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ రామచంద్రయ్య ఇతరులు దాఖలు చేసిన కేసులో రెవెన్యూ కార్యదర్శికి నోటీసులు ఇచ్చింది.

పీసీబీ ఉందా? లేదా? : హైకోర్టు

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) అధికారులు పనిచేస్తున్నారో? లేదో? అర్థం కావడం లేదని హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని వ్యవసాయ సాగు భూముల్లో ఏర్పాటు చేసిన స్పాంజ్ ఐరన్ ఇండస్ట్రీస్ వల్ల కాలుష్యం వెలువడి పంటలకు, ప్రజలకు ఇబ్బందిగా ఉందంటూ సుమారు 20 ఏండ్ల క్రితం నాటి పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ బెంచ్ శుక్రవారం విచారించింది. ఈ కేసులో కౌంటర్ వేసేందుకు సమయం కావాలని పీసీబీ న్యాయవాది కోరడంపై హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. పీసీబీ పనిచేయడం లేదని, క్లోజ్ చేసేలా ప్రభుత్వానికి ఆర్డర్స్ ఇవ్వాల్సివస్తుందని హెచ్చరించింది. విచారణను ఈనెల 9వ తేదీకి వాయిదా వేసింది.

పాల్ పిల్‌పై విచారణకు హైకోర్టు నిరాకరణ

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనీ, వారికి జీతాలు, ఇతర సౌకర్యాలు రద్దు చేయాలనీ, ఈ మేరకు ఈసీకి ఉత్తర్వులు ఇవ్వాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ దాఖలు చేసిన పిల్‌ను విచారణ చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్లను సింగిల్ జడ్జి విచారణలో ఉందనీ, అదే అంశంపై పిల్‌ను విచారణ చేయపట్టలేమని చీఫ్ జస్టిస్ బెంచ్ ప్రకటించింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేసిన తరువాత ఈ పిటిషన్‌పై ప్రస్తావన తీసుకురావచ్చని తెలిపింది.

పౌరసరఫరాల సంస్థ ఈటెండర్లలపై నోటీసులు

సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లో ధాన్యం సేకరణ పేరుతో భారీ నష్టం జరిగేలా అధికారుల చర్యలు తీసుకున్నారనే పిల్‌లో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులిచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ఈ టెండర్లను పొందిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్, మంచుకొండ ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, హిందుస్థాన్ ఎంటర్‌ప్రైజెస్, ఎల్‌జీ ఆగ్రి ఇండస్ట్రీస్‌లకు నోటీసులు జారీ చేసింది. ధాన్యం సేకరణ, కొనుగోలు వ్యవహారంలో జరిగిన అవకతవకల వల్ల రూ.1,100 కోట్లు నష్టం వచ్చిందని పిటిషనర్ వాదన. విచారణ వాయిదా పడింది.

వరద బాధితులకు అండగా బీజేపీ

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- పంట పొలాల పరిశీలన



నవతెలంగాణ -తాడ్వాయి /గోవిందరావుపేట

వర్షాలు, వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ములుగు జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం తాడ్వాయి మండలంలోని జలగలంచ వాగును ఆయన పరిశీలించారు. మేడారం తాడ్వాయి అడవుల్లో ఇటీవల విధ్వంసానికి గురైన అడవి ప్రాంతాన్ని సందర్శించారు. అటవీశాఖ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందల ఏండ్ల నాటి భారీ వృక్షాలు సైతం నేల కూలాయని, 500 ఎకరాల్లో లక్షల మొక్కలు కూలిపోయి ఉంటాయని అన్నారు. ఆ ప్రాంతంలో అదే జాతి మొక్కలను నాటి సంరక్షించాలని అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ప్రకృతి వైపరీత్యాలతో జరిగిన నష్టాన్ని అంచనా వేసి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం నార్లాపూర్‌లో పిడుగుపాటుకు మృతిచెందిన పుట్ట మహేష్ కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి రూ.10వేల ఆర్థికసహాయం అందజేశారు.

ముంపు ప్రాంతాల పరిశీలన

బీజేపీ జాతీయ నాయకులు, ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికీ బాగుపడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నారు కాబట్టి ములుగు నియోజకవర్గంలో నష్టపోయిన ప్రతి రైతుకూ పంట నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. కోతకు గురై మేటలు వేసిన పొలాలను ప్రభుత్వమే బాగుయాలన్నారు. దయ్యాలవాగు, గుండ్ల వాగు వెంట ఉన్న పొలాలకు కరకట్టలు నిర్మించి పంటలను కాపాడాలని కోరారు. ఈ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాంనాయక్, రాష్ట్ర నాయకులు గరికపాటి మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ డాక్టర్ ప్రహ్లాద్, బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్, ఆర్డీవో, ఎంపీడీఓ సుమనవాని తదితరులు ఉన్నారు.

మరణించిన వారి సంఖ్య విషయంలో మౌనమెందుకు? : కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు కారణంగా మరణించిన వారి సంఖ్య విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? ఈ విషయంలో ముఖ్యమంత్రి సహా ప్రభుత్వ పెద్దలు ఎవరు కూడా ఒక్క మాట ఎందుకు మాట్లాడటం లేదు? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. వరదల కారణంగా మరణించిన 31 మంది వివరాలను బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ముందు పెట్టిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 16 మంది మాత్రమే మరణించినట్టు ఏ విధంగా నిర్ధారణకు వచ్చింది? అని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే మరణాలు చోటు చేసుకున్నాయని విమర్శించారు. బాధితుల పేర్లు, వివరాలు ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలు చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను అపహాస్యం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి గతంలో డిమాండ్ చేసిన విధంగా ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షలు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని నిలదీశారు.

ఎప్పటికి తేరుకునేనో..

- తండా వాసుల కన్నీటి సుడులు
- కట్టుబట్టలే మిగిలాయంటూ ఆవేదన
- ఎటు చూసినా బురద.. తెగిన వైర్లు
- ఇసుక దిబ్బలుగా మారిన పొలాలు
- తండాల తరలింపుపై భిన్నాభిప్రాయాలు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో 'నవతెలంగాణ' బృందం విజిట్



వరదలు సృష్టించిన విలయం.. ఆ భయానక పరిస్థితి నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే తేరుకునేలా లేదు.. ఎవరిని కదిలించినా కన్నీరే.. గ్రామాలు, తండాలు ఎటు చూసినా బురద.. విరిగిన విద్యుత్ స్తంభాలు, కొట్టుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిన వైర్లు అలాగే ఉన్నాయి.. వరదల్లో కొట్టుకుపోయిన పశువుల కళేబరాలు మామిడి తోటల్లో చెట్ల మధ్య ఉండిపవోయి వాసన వస్తున్నాయి. ఇండ్లన్నీ బురదతో నిండిపోయాయి.. ఎవరిని కదిలించినా.. 'మళ్లీ మేం ఎప్పుడు కోలుకుంటామో' అనే ఉద్వేగమే.. వరదలు తగ్గడంతో ఇండ్లలో తడిచిన ధాన్యం, పెసళ్లు, మొలకెత్తిన పచ్చజొన్నలను ఇండ్ల ముందు ఆరపెట్టారు. ఇదీ ఆకేరు వాగు బాధిత ఉల్లెపెల్లి, సీతారాంనాయక్ తండాల దుస్థితి. ఈ క్రమంలో శుక్రవారం 'నవతెలంగాణ' బృందం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లెపల్లి, తేజావత్‌తండా, పురుషోత్తమాయగూడెం, సీతారాంనాయక్ తండాలను సందర్శించింది. వరదలతో మాకు ఏమీ మిగలలేదని వారు వాపోయారు.

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



అర్ధరాత్రి ఆకేరు వాగు సృష్టించిన భయానక వరదతో తండావాసులు చెల్లాచెదురయ్యారు. గొర్లను కాపాడే ప్రయత్నంలో కొట్టం గేటు రేకు తీయగానే 60 గొర్లు వరదలో కొట్టుకుపోయాయని ఉల్లెపల్లికి చెందిన చింతల లింగయ్య ఆవేదన చెందాడు. ట్రాక్టర్లు, మోటార్లు సైతం వరదలో కొట్టుకుపోయి సీతారాంనాయక్ తండాలో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. పురుషోత్తమాయగూడెం నుంచి ఉల్లెపల్లి వరకు ఎక్కడ చూసినా పొలాల్లో ఇసుకమేటలు.. చెట్లపై సుమారు 15 అడుగుల ఎత్తున వరద పోయిన ఆనవాళ్లు కనిపించాయి. తండావాసులు వారు పడిన బాధలను చెబుతుండే.. వారి కండ్లలో కన్నీరు ఉబికి వచ్చింది. తండాలోకి ఏ వాహనం వచ్చినా ఆ శబ్దాలకు సాయం కోసం పరుగుపెట్టడం కనిపించింది. తండాకు వచ్చిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల వద్ద, అధికారులు, మీడియా, సిబ్బంది వద్ద చేతులు జోడించి 'మమ్మల్ని ఆదుకోండి' అంటూ కన్నీళ్లపర్యంతమవుతుండటం కలచివేసింది. కట్టుకోవడానికి బట్టలు లేవు.. తినడానికి తిండి లేదు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న సరుకులతోనే పొట్టనింపుకుంటున్న దైన్యస్థితి వారిది. ఉల్లెపల్లిలో చింతల లింగయ్య ఇంట్లో 8 క్వింటాళ్ల బియ్యం కొట్టుకుపోయాయి. ట్రాక్టర్ కొట్టుకుపోతుంటే వరదలోనే లింగయ్య కొడుకు యాకన్న తాడుతో చెట్టుకు కట్టేసి కాపాడుకున్నాడు. 'పురుషోత్తమాయగూడెం వద్ద బ్రిడ్జి తెగకపోతే మా తండాలన్నీ పూర్తిగా మునిగిపోయి అందరం చచ్చిపోయేటోళ్లం' అని తేజావత్ తండాకు చెందిన తేజావత్ గంగారాం అన్నారు. ఈ వరదతో 5-6 ఏండ్ల దాకా కోలుకోలేమని చెబుతున్నప్పుడు గంగారం కళ్లల్లో కన్నీరు ఉబికి వచ్చింది. '10 ఎకరాల పొలంలో వరద ఒర్రె కోసింది.. రాళ్ల రప్పలతో పొలాలు పనికిరాకుండా పోయాయి' అని పురుషోత్తమాయగూడెంకు చెందిన వంగూరి విజయ్ అన్నారు. చెక్‌డ్యామ్‌లు నిర్మించడంతో వరద వెనక్కి తన్నిందని, దీంతో తీవ్ర నష్టం జరిగిందని వాపోయారు.

వరదలో కోళ్ల గల్లంతు..

సీతారాంనాయక్‌తండాలో కోళ్లు గల్లంతవడంతో తండాలో ఎక్కడా ఒక్క కోడి కనిపించకపోవడం గమనార్హం. వరదలో నా రెండు ఎడ్లు కొట్టుకుపోయినయంటూ గుగులోత్ ద్వాలి గద్గద స్వరంతో చేతులు జోడించి చెప్పింది. తండాలో ఒక్కో ఇంటికి రెండెకరాల నుంచి నాలుగెకరాల భూములుండగా.. ఇసుకమేటలతో అందరూ తీవ్రంగా నష్టపోయారు. 'అర్ధరాత్రి ప్రాణాలు కాపాడుకోవడానికి నా పెళ్లం ధ్వాళిని ఎత్తుకొని ఇంటిపైకి ఎక్కినా.. తెల్లారి సీరోల్ ఎస్ఐ, పోలీసులు వచ్చి తాళ్లు కట్టి నన్ను బయటకు తెచ్చారు. నా భార్యను ఎత్తుకొని కిందకు తీసుకొచ్చారని' గుగులోతు భిక్యా ఆకాశం వైపు చూసి దండం పెడుతూ చెప్పాడు. ఇంట్లో దాచిపెట్టుకున్న నగదు కూడా కొట్టుకుపోయిందన్నారు. మా తండాకు నాలుగుసార్లు వరదలొచ్చినయ్.. ఇప్పుడొచ్చిన వరద ఎప్పుడూ చూడలేదని 60 ఏండ్ల భిక్యా చెప్పడం గమనార్హం. మరిపెడ -మహబూబాబాద్ నడుమ పురుషోత్తమాయగూడెం వద్దనున్న బ్రిడ్జి రెండువైపులా 250 మీటర్ల నుంచి 300 మీటర్ల మేర తెగిపోయి పక్కనున్న పొలాలన్నీ ముంపుకు గురయ్యాయి.

ఈ నష్టం కోట్లలో వుండే అవకాశముంది. మరిపెడ మండలంలోని ఆకేరు వాగు సమీపంలో వున్న సీతారాంనాయక్‌తండా, తేజావత్‌తండా, జమ్మికుంటతండాలతోపాటు సీరోల్ మండలంలోని మోదుగలగడ్డ తండాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వం భావించినా, దానిపై తండావాసుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం.



సమస్యలు పరిష్కరించి ఉపాధి కల్పించాలి

- వర్కర్ టూ ఓనర్ పథకాన్ని ప్రారంభించాలి
- కార్మికుల సమస్యలపై సీఎం స్పందించాలి : పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

పవర్‌లూమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ అధ్యక్షతన పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. కార్మికుల ఉపాధి, 2023 బతుకమ్మ చీరలకు సంబంధించి యారన్ సబ్సిడీ, వర్కర్ టూ ఓనర్ పథకం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మూషం రమేష్ మాట్లాడుతూ.. తొమ్మిది నెలలుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఏర్పడిన సంక్షోభంతో పవర్‌లూమ్, అనుబంధ రంగాల కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే 12మంది ఆత్మహత్య చేసుకున్నారని, సమస్యలు పరిష్కరించి ఉపాధి కల్పించాలని పోరాటాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పవర్‌లూమ్ కార్మికులకు 2022సంవత్సరానికి సంబంధించి 10శాతం యారన్ సబ్సిడీ డబ్బులను తగ్గించి ఇవ్వడం వల్ల కార్మికులు నష్టపోతున్నారన్నారు. ప్రస్తుతం 2023కి సంబంధించి 10శాతం యారన్ సబ్సిడీ డబ్బులను తగ్గించకుండా మీటర్‌కు రూ.1.42పైసల చొప్పున అందించాలని డిమాండ్ చేశారు. వర్కర్ టూ ఓనర్ పథకాన్ని అమలు చేస్తే ఎంతోమంది కార్మికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే వర్కర్ టూ ఓనర్ పథకాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే సీఎంను కలుస్తామన్నారు. అనంతరం కార్మికులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. బెజుగం సురేష్, స్వర్గం శేఖర్, వేముల శ్రీధర్, మిట్టపెల్లి రమేష్, గణేష్, శ్రీనివాస్, సదానందం, రమేష్, స్వామి, రాజేశం, నారాయణ పాల్గొన్నారు

గోదావరిలో దూకిన కానిస్టేబుల్



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

కుటుంబ పోషణ భారంగా మారడంతో ఓ కానిస్టేబుల్ భద్రాచలం వద్ద గోదావరిలో కానిస్టేబుల్ దూకాడు. ఈ ఘటన శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో జరిగింది. భద్రాచలం బ్రిడ్జి 3వ స్తంభం వద్ద ఓ వ్యక్తి గోదావరిలో దూకినట్టు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. భద్రాచలం సీఐ సంజీవరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బ్రిడ్జి గోడపై గోదావరిలో దూకిన వ్యక్తి సెల్‌ఫోన్, చెప్పులు ఉన్నాయి. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. వాటి ఆధారంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్లూస్ టీంలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న రమణారెడ్డిగా గుర్తించారు. పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టారు. కుటుంబ పోషణ భారంగా మారడంతో ఆత్మహత్య చేసుకుంటున్నట్టు అతని సెల్ఫీ వీడియో బయటకు వచ్చింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వరద బాధితులకు అండగా ఉంటాం

- రాజకీయాలకతీతంగా స్పందించాలి : వీహెచ్
- ముంపు ప్రాంతాల్లో పర్యటన



నవతెలంగాణ-ఖమ్మం

రాష్ట్రంలో రాజకీయాలక తీతంగా వరద బాధితులను ఆదుకోవాలని మాజీ పార్లమెంటు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.హనుమంతరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం సంజీవరెడ్డి భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్‌తో కలిసి మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో పర్యటించామని, ప్రజల కష్టాలు చూశామని అన్నారు. ముంపునకు గురైన వరద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయాన్ని త్వరగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనుకోని ఉపద్రవం వల్ల ఖమ్మం జిల్లా అంతా అతలాకుతలం అయిందని, ముంపు ప్రాంతాల పరిస్థితిని చూసి గుండె బరువెక్కిందని అన్నారు. బాధితులు ఎవరూ అధైర్యపడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ముగ్గురు మంత్రులు నిద్రాహారాలు మాని ముంపు ప్రాంత వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు. డిప్యూటీ సీఎం వేరే పర్యటనలో ఉండి కూడా ఖమ్మం జిల్లా సమాచారం అందగానే హుటాహుటిన బయల్దేరి వచ్చి అధికారులతో వరదలపై సమీక్ష నిర్వహించారని తెలిపారు. ప్రభుత్వం ముందు చూపుతో ఉండబట్టే అంత పెద్ద మొత్తంలో వరదలు వచ్చినా, ప్రజలను కాపాడగలిమరని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఎప్పటికప్పుడూ సమాచారాన్ని ప్రజలకు సెరవేసిన మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత ముఖ్యమంత్రికి ఖమ్మం జిల్లా పర్యటన అంటేనే జ్వరం వచ్చేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వతహాగా ముఖ్యమంత్రి ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితుల కష్టాలను చూశారని, వారి సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని అన్నారు. అంతకు ముందు వీహెచ్ పాలేరు, ఖమ్మం, మధిర నియోజకవర్గాల్లో కలియ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూసుమంచి మండలం నాయకన్‌గూడెం గ్రామంలో వరద తాకిడికి కొట్టుకుపోయిన యాకుబ్ సైదాబీ కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. సమావేశంలో కాంగ్రెస్ నగర కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాష్ట్ర మైనారిటీ నాయకులు రబ్బాని, ఐఎన్టీయుసీ జిల్లా సేవాదళ్, మైనారిటీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మహేష్‌కుమార్ నియామకం హర్షణీయం

- జాజుల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీపీసీసీ అధ్యక్షులుగా బీసీ సామాజిక తరగతికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను నియమించటం పట్ల బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీలను గౌరవించిన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. సామాన్యమైన కుటుంబంలో పుట్టి అచలంచెలుగా పీసీసీ స్థాయికి ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్‌కు రాష్ట్రంలోని సమస్త బీసీ సమాజం అభినందనలు తెలుపుతున్నదని పేర్కొన్నారు

వినాయకచవితి శుభాకాంక్షలు

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజల సౌభాగ్యం అవిఘ్నంగా కొనసాగాలని గణనాథుని మనసారా కోరుకుంటున్నట్టు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. సకల జనులకు ఆయన వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయకచవితిని సంప్రదాయబద్ధంగా చేసుకుంటూ ఆడంబారాలకు, ఆర్భాటాల జోలికి పోకుండా మిగిలే నిధులను వరద బాధితులను ఆదుకునేందుకు వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పవన్ కళ్యాణ్ కోరారు.

ఏఐ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం

- రెండో రోజు భవిష్యత్ కార్యచరణపై చర్చలు
- తెలంగాణ ప్రభుత్వం, టాస్క్, హైసీయాల మధ్య ఒప్పందం
- 10 వేల మందికి ఏఐ, ఇతర సాంకేతికలో శిక్షణ
- ఏఐలో గ్లోబల్ లీడర్‌గా తెలంగాణ: శ్రీధర్‌బాబు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండు రోజుల పాటు నిర్వహించిన ఏఐ గ్లోబల్ సమ్మిట్ :శుక్రవారం హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిసింది. ఏఐ నిపుణులు, విధాన నిర్ణేతలు, పరిశ్రమల ఆవిష్కర్తలు, విద్యావేత్తల నుంచి బారీ స్పందన లభించింది. ఈ రంగంలోని అన్ని విభాగాల నుంచి ఏఐ భవిష్యత్‌ను సదస్సు ఆవిష్కరించింది. రెండో రోజు కార్యక్రమాన్ని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ప్రారంభించారు. తెలంగాణ యువత కోసం నైపుణాభివృద్ధి ఫ్రేమ్‌వర్క్‌ను నిర్మించడమే లక్ష్యంగా సదస్సులో చర్చలు జరిగాయి. రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న సర్కార్ ఏఐ, ఏఐ అనుబంధ రంగాలకు చెందిన దాదాపు 20 కంపెనీలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది. ప్రతిఒక్కరికీ కృత్రిమ మేధస్సును అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ సదస్సుకు ప్రపంచం నలుమూలల నుంచి ఈ రంగంలో పేరొందిన ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు దాదాపు 2వేల మంది హాజరయ్యారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సమాజానికి ఎలా ప్రయోజనం చేకూరుస్తుందో, ఎలా సాధికారత కల్పిస్తుందో అన్వేషించటమే లక్ష్యంగా మేథోమధనం జరిగింది. సమాజంపై ఏఐ ప్రభావం నియంత్రణ, సవాళ్లపై సదస్సులో చర్చించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టే పరిశోధనలు, స్టార్టప్ డెమోలు, అభివృద్ధి దశలో ఉన్న వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, టాస్క్, హైసీయాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పది వేల మందికి ఏఐతో పాటు ఇతర సాంకేతక రంగాల్లో శిక్షణ అందించనున్నారు. యువతను అత్యాధునిక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం, టెక్ ఎకోసిస్టమ్‌లో ఆవిష్కరణల వృద్ధికి ఈ ఒప్పందరం దోహదం చేస్తుందని భావిస్తున్నారు.

ఏఐలో గ్లోబల్ లీడర్‌గా తెలంగాణ: శ్రీధర్‌బాబు

ఏఐలో గ్లోబల్ లీడర్‌గా తెలంగాణ సత్తా చాటనుందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. రెండో రోజు సెషన్ ప్రారంభిన అనంతరం మాట్లాడుతూ డేటా గోప్యత, నైతిక విలువల్లో పూర్తిగా పారదర్శకంగా ఉంటామని చెప్పారు. సాంకేతికత పక్కదారి పట్టకుండా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతేకాకుండా ఏఐ-ఆధారిత పాలన, పాఠశాలల్లో ఇంటర్నెట్ విద్యాబోధన, యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయం ఏఐ పట్ల రాష్ట్ర నిబద్ధతను చాటుతుందని పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలను అంది పుచ్చుకోవడం ద్వారా తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

పాత ఫ్యాకల్టీనే కొనసాగించండి



- గౌలిదొడ్డి గురుకుల కళాశాల విద్యార్థుల నిరసన
- మద్దతు తెలిపిన మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జగదీశ్‌రెడ్డి, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్,ఎస్ఎఫ్ఐ నాయకులు
- సిబ్బందిని కొనసాగిస్తున్నట్టు ప్రభుత్వం నుంచి ఆదేశాలు : బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వెల్లడి

నవతెలంగాణ-గండిపేట్

పాత ఫ్యాకల్టీనే తిరిగి నియమించాలని, బాలుర పాఠశాలకు ప్రిన్సిపాల్‌ను కేటాయించాలని రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డి గురుకుల కళాశాల విద్యార్థులు గురువారం కూడా నిరసన తెలిపారు. మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు గురుకుల కళాశాలను సందర్శించి విద్యార్థులకు మద్దతు తెలిపి మాట్లాడారు. గౌలిదొడ్డి గురుకులంలో తొలగించిన సిబ్బందిని వెంటనే తిరిగి నియమించాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులను సరైన సదుపాయాలు కల్పించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. అకస్మాతుగా ఉపాధ్యాయులను మార్చడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఎందరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక గురుకులాలను పూర్తిగా పట్టించుకోవడం లేదని విమర్శించారు. బాలుర కళాశాలకు ప్రిన్సిపాల్ లేకపోవడంతో విద్యార్థులు తమ ఇబ్బందులను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా, కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అయితే, అధైర్యపడొద్దని, సిబ్బందిని తిరిగి కేటాయిస్తామని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని బాలికల ప్రిన్సిపాల్ వచ్చి చెప్పడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుమన్, గువ్వల బాలరాజ్, రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బైరు మల్లయ్య స్ఫూర్తితో హక్కుల కోసం పోరాటం



- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బైరు మల్లయ్య స్ఫూర్తితో కల్లు గీత కార్మికుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలని కల్లు గీత కార్మిక సంఘం (కేజీకేఎస్) అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బైరు మల్లయ్య నాలుగో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ బైరు మల్లయ్య కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని తెలిపారు. దున్నే వానికి భూమి, గీచేవానికే చెట్టు నినాదంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని చెప్పారు. వేలం పాటల విధానం రద్దు, సొసైటీల ఏర్పాటు ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ తదితర హక్కులను పోరాటాల ద్వారానే సాధించారని గుర్తు చేశారు. వృత్తిని నమ్ముకుని నేటికి లక్షలాది మంది గీత కార్మికులు జీవిస్తున్నారని తెలిపారు. వారి ఉపాధి మెరుగుపరిచే విధంగా, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు.కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నరేష్, పెద్ది రాణా ప్రతాప్, కాసాని రజిత, ఇందిరా, పొన్నం రాజయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాలేదని రైతు ఆత్మహత్య

- బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరామర్శ



నవతెలంగాణ- మేడ్చల్

రుణమాఫీ కాలేదని ఆవేదన చెందిన రైతు వ్యవసాయ అధికారి కార్యాలయం ఆవరణలోనే ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన రైతు సురేందర్ రెడ్డి(52) మేడ్చల్ పట్టణం లో కుటుంబ సభ్యులతో కలసి నివాసం ఉంటు న్నాడు. కాగా, తనకు రుణమాఫీ కాలేదని మన స్తాపం చెందిన సురేందర్ రెడ్డి గురువారం ఉదయం 5.30గంటల సమయంలో మేడ్చల్ డివిజన్ వ్యవసాయ అధికారి కార్యాలయ ఆవరణలో ఉరేసు కున్నాడు. మృతుని వద్ద నుంచి ఓ పేపర్‌ను పోలీసు లు స్వాధీనం చేసుకున్నారు. అందులో "నా చావుకు కారణం చిట్టాపూర్ బ్యాంక్.. క్రాప్ లోన్ మాఫీ కానందు వల్ల, నా అమ్మ కారణం" అని రాసి ఉంది. ఘటనా స్థలాన్ని ఏసీపీ బి.శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. రైతు సురేందర్ రెడ్డికి, ఆయన తల్లికి కలిపి ఒకే రేషన్ కార్డు, రెండు లక్షలకు పైగా రుణం ఉందని తెలిపారు. దీంతో టెక్నికల్‌గా సమస్య ఏర్పడి రుణమాఫీ కాలేదన్నారు. మనస్తాపా నికి గురైన సురేందర్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్టు ప్రాథమికంగా నిర్ధారించినట్టు ఏసీపీ వెల్లడించారు. దర్యాప్తులో పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు.

కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

రైతు మృతదేహాన్ని నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తన్నీరు హరీశ్‌రావు, చామకూర మల్లారెడ్డి, సునిత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్, ఎర్రోల్ల శ్రీనివాస్ వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాల వల్ల బలైన రైతు కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.50లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

మళ్లీ పెరిగిన బుడమేరు వరద

- ఇళ్లకు చేరిన బాధితులు
- ఇంతలోనే తిరిగి సహాయక శిబిరాలకు



విజయవాడ : వరద వచ్చి వారం రోజులైనా విజయవాడ ప్రజలకు కష్టాలు తీరలేదు. బుడమేరు వరద తగ్గినట్టే తగ్గి శుక్రవారం మళ్లీ పెరిగింది. దీంతో, దాని పరీవాహక ప్రాంత ప్రజలతోపాటు విజయవాడలో ముంపునకు గురైన ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గురువారం కొద్దిగా వరద తగ్గడంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలోనూ, వరద సహాయక శిబిరాల్లోనూ తలదాచుకున్న వేలాది మంది బాధితులు తమ ఇళ్లకు చేరుకున్నారు. మరికొందరు ఇళ్లకు వస్తున్నారు. ఈ తరుణంలో గురువారం కంటే శుక్రవారం మరో అడుగుకుపైగా మళ్లీ వరద పెరగడంతో ఆయా ప్రాంతాలను వీడుతున్నారు. ఇళ్లకు చేరిన కొందరు వృద్ధులు, రోగులు, గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తీసుకురావడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. అజిత్‌సింగ్ నగర్ పైపుల రోడ్డు, ఉడా కాలనీ, కండ్రిక, వాంబే కాలనీ, సుందరయ్య నగర్, ప్రకాష్ నగర్, ప్రజాశక్తి నగర్, ఎల్‌బిఎస్ నగర్, సితార రోడ్డు, విద్యాధరపురం, జక్కంపూడి కాలనీ, రాయనపాడు, గొల్లపూడి తదితర ప్రాంతాల్లోకి మళ్లీ వరద నీరు చేరింది. నగర శివారు రాయనపాడులో ఇళ్లు మళ్లీ నీట మునిగాయి. అక్కడి రైల్వేస్టేషన్లో ట్రాకులపైకి వరద నీరు చేరడంతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. దీంతో, ఆయా ప్రాంతాల్లో ఇళ్లకు వెళ్లిన వారు తిరిగి సురక్షిత ప్రాంతాలకు పరుగులు పెట్టారు. కొందరు పునరావాస కేంద్రాలకు వెళ్లగా, మరికొందరు బంధువులు, స్నేహితుల ఇళ్లకు చేరుకున్నారు. నడవలేని వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చాల్సిందిగా విజయవాడ కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు వందలాది మంది ఫోన్లు చేశారు. విజయవాడ రామకృష్ణాపురం, రాజరాజేశ్వరిపేట ప్రాంతాల్లో వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో, రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. బుడమేరు, కృష్ణా వరదల కారణంగా లక్షలాది ఎకరాల్లోని పంటలు ఇంకా ముంపులోనే ఉన్నాయి.

పామాయిల్‌కు సరైన ధర ఇవ్వండి

కేంద్రమంత్రికి తుమ్మల వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పామాయిల్ రైతులకు సరైన ధర కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈమేరకు శుక్రవారం కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి వినతిపత్రం సమర్పించారు. గతంలో పామాయిల్ టన్ను రూ. 20వేలు ఉండగా ఇటీవల కాలంలో కష్టమ్స్ డ్యూటీని ఎత్తివేసారనీ, దీంతో టన్ను ధర రూ.12 వేలకే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. టన్నుకు రూ 15వేలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రీజనల్ కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు, కొబ్బరి రీజినల్ సెంటర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆర్గానిక్ ఫార్మింగ్‌ను అశ్వారావుపేట (ట్రైబల్, నాన్ ట్రైబల్ శిక్షణ)లో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్లాస్టిక్ వ్యర్థాలకు కేరాఫ్ భారత్

ప్రపంచవ్యాప్తంగా ఐదో వంతు ఇక్కడి నుంచే

- ఏడాదికి తలసరి ఉత్పత్తి 6.6 కేజీలు
- తాజా అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ : ప్రపంచాన్ని భయపెడుతున్న అంశాల్లో ఒకటి కాలుష్యం. మరీముఖ్యంగా, భూమిపై ప్లాస్టిక్ వ్యర్థాల పెరుగుదల పర్యావరణవేత్తలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నది. ఇది మానవ మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చేస్తుందని పర్యావరణ నిపుణులతో పాటు పలు అధ్యయనాలు సైతం ఇప్పటికే హెచ్చరించాయి. అయినప్పటికీ.. ప్రపంచంలో ప్లాస్టిక్ వాడకంలో ఎలాంటి తగ్గుదలా కనిపించలేదనీ, వీటి వ్యర్థాల మొత్తం రోజురోజుకూ పెరిగిపోతున్నదని తాజా అధ్యయం తెలిపింది. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలో అధికం భారత్ నుంచే వస్తున్నదని వివరించింది. అనేకమంది పరిశోధకులు నిర్వహించిన ఈ అధ్యయనం సైంటిఫిక్ జర్నల్ నేచర్‌లో ప్రచురితమైంది. ప్రపంచవ్యాప్తంగా 50 వేల మునిసిపాలిటీల నుంచి ఈ సమాచారాన్ని సేకరించారు.

ఆ రెండు కారణాలతో అధికం

ఈ అధ్యయనం ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్లాస్టిక్ వ్యర్థాలలో ఐదో వంతు భారత్ ఉత్పత్తి చేస్తున్నది. సేకరణ కాని వ్యర్థాలు, వాటిని బహిరంగంగా కాల్చటం వంటివి ప్రపంచ కాలుష్య విపత్తుకు దారి తీసే అంశాలవుతున్నాయి. అయితే, ఇవి భారత్‌లో ఎక్కువగా ఉన్నాయి. భారత్‌లో దాదాపు 53 శాతం ప్లాస్టిక్ కాలుష్యం సేకరణ కాని వ్యర్థాల నుంచే వస్తున్నది. డంపుయార్డులలో బహిరంగంగా కాల్చటం ద్వారా 38 శాతం నమోదవుతున్నది. భారత్ తర్వాతి స్థానాల్లో అత్యధిక కాలుష్య కారక దేశాల జాబితాలో నైజీరియా, ఇండోనేషియాలు ఉన్నాయి. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ 2020-21 ఘన వ్యర్థాల నిర్వహణ నివేదికను కూడా ఈ అధ్యయనం ఉటంకించింది.

అధిక జనాభా ఎఫెక్ట్

భారత్‌లో అత్యధిక స్థాయిలో జనాభా అధిక వ్యర్థాలకు కారణమవుతున్నది. ఇక్కడ ఏడాదికి తలసరి ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి దాదాపు 6.6 కేజీలుగా ఉన్నది. తలసరి ప్లాస్టిక్ కాలుష్యం విషయంలో భారత్ 127వ స్థానంలో ఉన్నది. పరిశోధకుల అంచనా ప్రకారం భారత్‌లో ప్రతి ఏడాదీ 56.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను మండిస్తున్నారు. ఇందులో 5.8 మిలియన్ మెట్రిక్ టన్నులు ప్లాస్టిక్ కావటం ఆందోళనకరం.

పరిశోధకుల సూచనలు

ప్రపంచవ్యాప్తంగా ఈ ప్లాస్టిక్ కాలుష్య రక్కసిని నివారించటానికి పరిశోధకులు అనేక పరిష్కార మార్గాలను సూచిస్తున్నారు. వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్



వ్యవస్థల మౌలిక సదుపాయాలు, సేవలను మెరుగుపర్చాలని అంటున్నారు. ప్లాస్టిక్ ఉత్పత్తుల రీడిజైనింగ్ ద్వారా ఉద్గారాలను తగ్గించాలంటున్నారు. ముఖ్యంగా, సరైన పద్ధతిలో వ్యర్థాలను సేకరించకపోవటం పెద్ద సమస్యగా మారుతున్నదనీ, ఆ విధానంలో సానుకూల మార్పులు రావాలని పరిశోధకులు సూచిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వాలు కూడా ప్రత్యేక చొరవను చూపి పలు అవగాహనా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని పర్యావరణవేత్తలు, నిపుణులు కోరుతున్నారు.